ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమ వారము, సెప్టెంబరు 15, 2008

12 వ శా. స. XIV (II) స. వాల్యూం -- VIII సంబరు -- 5

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 24

**MONDAY, THE 15th SEPTEMBER, 2008**

**12 L.A. XIV (II) S. VOL-- VIII No. - 5**

**24 - Bhadra, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశ కాలంలోని రెండవ సమావేశపు మొదటి రోజు)
సోమ వారము, సెప్టెంబరు **15, 2008**
సభ ఉ. గం. **11.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

**1.** కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 71వ నియమం క్రింద తీర్మానం

------------

## కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 71వ నియమం క్రింద తీర్మానం

MADAM DEPUTY SPEAKER: I request Dr.N.Janardhana Reddy to move the Resolution on behalf of Sri Kadiam Srihari.

DR.N.JANARDHANA REDDY (Deputizing Sri Kadiam Srihari) (Nagarkurnool ): With the permission of the Chair, I beg to move:

“ That this House expresses lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House and failure to be impartial in conducting the business of the House.”

MADAM DEPUTY SPEAKER: Resolution moved. The question is:

“ That this House expresses lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House and failure to be impartial in conducting the business of the House.”

Then, the House divided thus:

(AYES:53)

The motion was adopted and leave was granted to take up the Resolution for discussion.

SRI ETALA RAJENDER(Kamalapuram): With the permission of the Chair, I beg to move:

“ That this House resolves to remove the Speaker for his (1) failure to implement the Anti- Defection Law under X Schedule of the Constitution of India, (2) failure to maintain the dignity and decorum of the House and (3) failure to be impartial in conducting the business of the House.”

MADAM DEPUTY SPEAKER: Resolution moved. The question is:

“ That this House resolves to remove the Speaker for his (1) failure to implement the Anti- Defection Law under X Schedule of the Constitution of India, (2) failure to maintain the dignity and decorum of the House and (3) failure to be impartial in conducting the business of the House.”

Then, the House divided thus:

(AYES:53)

The motion was adopted and leave was granted to take up the Resolution for discussion.

MADAM DEPUTY SPEAKER: Since the number of Members who are in favour of each Resolution is more than 50, leave is granted. Now, we will take up the Discussion on both the Resolutions together. Time allotted for discussion for each party is as under. Total time is two hours.

| | | |
|---|---|---|
| Telugu Desam Party | - | 25 minutes |
| Indian National Congress | - | 40 minutes |
| Telangana Rastra Samithi | - | 15 minutes |
| Communist Party of India (Marxists) | - | 8 minutes |
| Communist Party of India | - | 5 minutes |
| AIMIM | - | 5 minutes |
| BJP | - | 5 minutes |
| JP | - | 4 minutes |
| SP | - | 4 minutes |
| BSP | - | 4 minutes |
| Independents | - | 4 minutes |
| TOTAL | | 2 hrs. |

---

(అంతరాయం)

మీరు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో ఒకరి తర్వాత మరొకరు మాట్లాడదలచు . అందరూ ఒకేసారి మాట్లాడితే ఏమి వినిపిస్తుంది? యనమల రామకృష్ణుడు గారూ, మీరు ఏమి మాట్లాడదలచుకున్నారో మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, లాస్ట్ టైమ్ ఈ అంశం మీద బిఏసి జరిగింది. బిఏసికి అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచారు. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్ల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత స్పీకర్‌గారు వోట్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్ తీసుకుంటామని నిర్ణయించడం జరిగింది. ఆ రోజు అన్న ప్రకారంగా చూస్తే మా అందరి అభిప్రాయాలు తీసుకొన్నప్పుడు, సభ ఉ.10.00 గంటలకు ప్రారంభమవుతుందని, ఎంత రాత్రి అయినా సభ కొనసాగుతుందని చెప్పారు. కాని సమయాన్ని ఉ.11.00 గంటలకు మార్పు చేసినట్లు మాకు తెలియదు. ఒకసారి బిఏసి జరిగి, సమయం నిశ్చయించిన తర్వాత, రోశయ్య గారు మరియు పెద్దలు చెప్పినట్లుగా అందులో ఏమైనా మార్పులు చేయదలచినప్పుడు అందరు ఫ్లోర్ లీడర్లను పిలిచి ఉ.11.00 గంటలకు మార్పు చేస్తున్నామని చెప్పాలి. డిబేట్ టైమ్ అలొకేషన్ కూడ అందరు ఫ్లోర్ లీడర్లను పిలిచి స్పీకర్ గారు చెప్పాలి. కనీసం మమ్మల్ని కన్‌సల్ట్ చేయవలసిన అవసరం ఉంది. మా రిక్వెస్ట్‌లు మేము చెపుతాము. నాలుగు గంటలు అంటాము, ఐదు గంటలు అంటాము. స్పీకర్‌గారు మమ్మల్ని కన్‌సల్ట్ చేసే ప్రొసీజర్‌లో కూడా ఫెయిల్ అయ్యారు. Suo motu గా, యూనిలేటరల్‌గా నిర్ణయం తీసుకున్నారు. మాకు మాట్లాడడానికి 25 నిముషాల సమయం కేటాయించి, వారికి 40 నిముషాలు కేటాయించడం జరిగింది. మేము నోటీసు ఇచ్చాం. నోటీసు ఇచ్చిన వారికి 25 నిముషాలు, నోటీసు ఇవ్వని వారికి 40 నిముషాలు కేటాయిండం ఇదెక్కడి న్యాయం? అంచేత మీరు సభను వాయిదా వేసి, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను కన్‌సల్ట్ చేసి టైమ్ అలొకేషన్ చేయవలసిన అవసరం ఉంది. అందరు ఫ్లోర్ లీడర్స్ పిలిచి కన్‌సల్ట్ చేసిన తర్వాత సభ ఏ విధంగా ఎప్పటి వరకూ జరపాలనే విషయంలో నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది తప్ప, యూనిలేటరల్‌గా మీరు వచ్చి అనౌన్స్ చేసి మీరు 25 నిముషాలు, మీరు ఐదు నిముషాలు, మీరు ఒక నిముషం, రూలింగ్ పార్టీ 45 నిముషాలు అని అనౌన్స్ చేయడం పూర్తిగా objectionable.

ఉ.11.10

శ్రీ కె. రోశయ్య : నోటీసు మరి గౌ.రామకృష్ణుడుగారికి వచ్చిందో లేదో నాకు తెలియదు. కాని, as a Member of the Assembly, నాకు నోటీసు వచ్చింది. 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని నాకు నోటీసు వచ్చింది. నాకు తెలిసినంతవరకు అందరికీ నోటీసులు వచ్చాయి. వారికి ఏదైనా మిస్ అయిందేమో వారిని వెరిఫై చేసుకోమనండి....

SRI Y.RAMAKRISHNUDU: I want to clarify that. అధ్యక్షా, wrong గా interpret చేయడం అంటే ఇదే. ఆనాడు బిఏసి మీటింగ్ జరిగినపుడు మమ్మల్నిందర్నీ కన్సల్ట్ చేసినపుడు, ఈరోజు 15వ తారీఖున No Confidence Motion against the Speaker అనే అంశం మీద సమావేశం అవుదామనుకున్నాము. దానికి అందరూ సమ్మతించారు. ఆ సందర్భంగా సమావేశం ఉదయం పది గంటలకు ప్రారంభం కావాలనే నిర్ణయం తీసుకున్నారా, లేదా? నోటీసు గురించి నేను మాట్లాడలేదు. నోటీసులు అందరికీ వచ్చాయి. కాని నోటీసులో 11 గంటలు అని పెట్టారు, బిఏసిలో 10 గంటలకు అని నిర్ణయం తీసుకున్నాము. టైమ్ మార్చేటప్పుడు మాకు చెప్పాలి కదా అధ్యక్షా? మమ్మల్ని కన్సల్ట్ చేసి, పది గంటలు కాదు, పదకొండు గంటలకు అని చెప్పి, అప్పుడు నోటీసులు ఇవ్వాలి. ఓ.కే. మీరు నోటీసు ఇచ్చారు కాబట్టి, మేము వస్తాము. కాని టైమ్ ఎందుకు మార్చవలసి వచ్చింది? పది గంటలకు మొదలైతే ఒంటిగంటన్నర వరకు చర్చించుకోవచ్చు, ఎక్కువ టైమ్ ఉంటుంది. అదే విధంగా రెండు రోజుల పాటు డిస్కస్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు మీరు రెండు గంటలు అన్నారు. రెండు గంటల్లో ఒక గంట వాళ్లకే పోతుంది. అయితే మేమూ నోటీసు ఇచ్చాం, టిఆర్ఎస్ వాళ్లు కూడా ఇచ్చారు. అయితే మాకు టైమ్‌లేదు మాట్లడటానికి. మీరు ఈ విధంగా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని దాన్ని మా మీద రుద్దడం సరైనటువంటి నిర్ణయం కాదు. అదే విధంగా రెండూ డిఫరెంట్ మోషన్స్. మేము ఇచ్చిన పాయింట్స్ టిఆర్ఎస్ వాళ్ల దాంట్లో లేదు. మేము ఇచ్చిన రిజల్యూషన్ వేరే ఉంది, వాళ్లు ఇచ్చిన రిజల్యూషన్ వేరే ఉంది. వీళ్లయితే రెండూ కూడా వేర్వేరుగా టేకప్ చేసి డిసకస్ చేయాలని మన కౌల్ అండ్ షక్దర్‌లో కూడా ఉంది. అంచేత నేను చెప్పేదేమిటంటే, ఆరోజు బిఏసి లో చెప్పిన దానికి, ఇప్పుడు ఇచ్చిన నోటీసుకు తేడా ఉంది, అలా ఉండటానికి వీల్లేదు, మీరు యూనిలేటరల్‌గా నిర్ణయం తీసుకోవడానికి వీల్లేదు, మమ్మల్ని సంప్రదించాలి. అంచేత సభను వాయిదా వేసి, మమ్మల్ని కన్సల్ట్ చేసి నిర్ణయం తీసుకోండి.

శ్రీ కె. రోశయ్య : వారికి నోటీసు రాలేదని కాదంట. నోటీసు అందరికీ వచ్చి ఉంటుంది. వారికి కూడా వచ్చి ఉంటుంది. కాదూ, మీరూ స్పీకర్‌గా పని చేశారు అయిదేళ్లు. నోటీసు స్పీకర్ కార్యాలయం నుండి వస్తుంది. నోటీసు వచ్చింది అందరికీ, ఒకవేళ మీకు రాకపోతే నేను చెప్పలేను అనే మాట కూడా చెప్పాను. బిఏసిలో పది గంటలకు అనుకున్నాము, కాని పదకొండు గంటలకు పెట్టారు, అలా మార్చే ముందు మమ్మల్ని అందర్నీ కన్సల్ట్ చేయాలని అన్నారు. నాకు తెలిసినంతవరకు, subject to correction, నిన్నటి గణేష్ నిమజ్జనం ఈ రోజు ఉదయం వరకూ జరుగుతుందని, పోలీసుల్ని అక్కడా ఇక్కడా సర్దుబాటు చేయడంలో సమస్యలుంటాయని, వచ్చే వాళ్లకు కూడా ప్రయాణంలో కొద్దిగా ఇబ్బందులుంటాయని, కాబట్టి పదకొండు గంటలకు పెట్టారని విన్నాను. దాన్ని మిమ్మల్ని కాని మరొకర్ని కాని అడగలేదు, అదొకటి. విషయం ఏమిటంటే, 10 గంటలకు చర్చ మొదలుపెడితే 12 గంటలకు ముగుస్తుంది, పదకొండు గంటలకు మొదలుపెట్టి రెండు గంటలపాటు చర్చిస్తే, ఒంటిగంటకు ముగుస్తుంది. కాబట్టి మనకు అలాట్ అయిన సమయాన్ని సవ్యంగా

వాడుకుని, చేస్తే పరవాలేదు. అట్లా కాకుండా,సబ్జెక్టుతో సంబంధం లేకుండా, అభ్యంతరాలతో మొదలుపెట్టి, ఫ్లోర్ లీడర్స్ అందర్నీ పిలవాలి, మా ఒపీనియన్ తీసుకోవాలి, సభను వాయిదా వేయాలి, మళ్లీ ఎప్పుడో కూర్చొందాం అంటే అది సరైన వాదన కాదు. మేడమ్ ఇంకొక విషయం కూడా చెపుతున్నాను. ఈ దేశ చరిత్రలో ఒక్క మెంబరే నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక్క సభ్యుడు ఉన్న ఆయన మొత్తం సమయం నాకు కావాలి, రూలింగ్ పార్టీకి సగం చాలు, లేకపోతే, అర అంగుళం చాలు అంటే ఇదెక్కడి వాదనండీ, మీరు స్పీకర్‌గార్ని అభిశంసిస్తూ, మీరు తీర్మానం పెట్టారు. అట్లాగే మిత్రులు రాజేందర్‌గారి నాయకత్వంలో టిఆర్ఎస్ వాళ్లు ఇచ్చారు. భాష మారొచ్చు, అక్షరాలు మారొచ్చు. కాని అదే అర్థం వచ్చేటట్లుగా పెట్టారు. కాబట్టి రెండింటిని కలిపి డిస్కస్ చేసుకుంటే టైమ్ సేవ్ అవుతుంది. నేను కోరేది ఒక్కటే. మీరు ఇచ్చిన నోటీసు మీద సీరియస్‌గా మాట్లాడాలనుకుంటే, ప్రొలాంగ్ చేసి వాదోపవాదాలతో టైమ్ వేస్ట్ చేయకుండా చర్చ మొదలుపెట్టండి. మీరు మాట్లాడిన తర్వాత, స్పీకర్‌గారి ఆదేశాన్ని మేము ధిక్కరించేందుకు తయారుగా లేము. ఆ స్థానంలో ఎవరున్నా కూడా. రామకృష్ణుడుగారు కూర్చొన్న రోజుల్లో కూడా. స్పీకర్‌గారి ఆదేశం స్పీకర్‌గారి ఆదేశమే. ఎవరు కూర్చొన్నా, స్పీకర్‌గారి ఆదేశం ప్రకారం సభను నిర్వహించుకోవాలి. పది గంటలా, పదుకొండు గంటలా అని కాదు. ఎన్ని సందర్భాల్లో టీ బ్రేక్ పది నిమిషాలు అని చెప్పి గంటల తరబడి మనం కూర్చోలేదు. అరగంట తర్వాత పిల్చిన సందర్భాలు లేవూ రామకృ ష్ణుడుగారూ. మీరు చెప్పండి. సభ అభిప్రాయం ప్రకారం పది నిమిషాలు అని చెప్పి, అరగంట, ముప్పావుగంట తర్వాత సమావేశం అయిన సందర్భాలు లేవా? ఇటీవల తీసుకోలేదా? అది ఇష్టమేనా? పది నిమిషాలు అని చెప్పి, మీరు మేము గంటల తరబడి లోపల కూర్చొంటే తప్పు లేదు. వద్దండీ, విషయానికి రండి. చాలా సీరియస్ ఇష్యూ మీద మీరు మాట్లాడాలి. మేము వినాలి. దేశం కూడా వింటుంది. కాబట్టి విషయానికి వస్తే, మీకు ఇచ్చిన టైమ్ మీరు తీసుకోండి, మాకు ఇచ్చిన టైమ్‌లో ఒక్క క్షణం కూడా వేస్ట్ చేయకుండా మేము మాట్లాడుతాము.

(శ్రీ పై. రామకృష్ణుడు నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : టైమ్ అలాట్‌మెంట్ ఇచ్చాం రామకృష్ణుడుగారూ. మీ పార్టీకి 25 నిమిషాలు ఇచ్చాం. కాబట్టి ఆ టైమ్ లోపల ఎంత మంది మాట్లాడదలచుకున్నారో అంత మంది మాట్లాడండి.

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, చాలా సీరియస్ ఇష్యూ కాబట్టే మేము నోటీసు ఇచ్చాం. Abuse of rules and procedures జరుగుతున్నాయి కాబట్టి మా మెంబర్స్ అంతా నోటీసులు ఇచ్చారు. నోటీసు ఇచ్చిన తర్వాత మాకు సీరియస్‌నెస్ ఉంటుంది. దాని గురించి రోశయ్యగారు మాకు చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆ నోటీసు ఏ విధంగా వీగిపోవాలి, ఎలా వీగిపోయేటట్లు చేయాలని చెప్పి పాపం చాలా సీరియస్‌గా ప్రయత్నాలు చేశారు. వీలు పడలేదు. అనుకున్నట్లుగా 53 మంది వచ్చారు, నోటీసును మీరు అలౌ చేశారు. అధ్యక్షా, రోశయ్యగారు ఒప్పుకున్నారు. ఇంతకీ టైమ్ అలొకేషన్ ఎవరు చేశారు? రోశయ్యగారు ఏం చెప్పారు -- గణేష్ నిమజ్జనం ఉంది, ట్రైన్ లేటు కావొచ్చు అని అన్నారు. అంటే ఆ మాటలు చెపుతుంటే టైమ్‌ను రోశయ్యగారు ఫిక్స్ చేశారా? స్పీకర్‌గారు ఫిక్స్ చేశారా? అందుకే నోటీసు ఇవ్వడం జరిగింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రోశయ్యగారు చెప్పింది టైమ్ పది గంటలకు అనుకున్నారు కాని 11 గంటలకు ఎందుకు ప్రారంభించవలసి వచ్చింది అనే దాని మీద క్లారిఫికేషన్ ఇచ్చారు. అంతేతప్ప టైమ్ అలొకేషన్ గురించి రోశయ్యగారు చెప్పలేదు.

శ్రీ పై. రామకృష్ణుడు : రోశయ్యగారు చెప్పినట్లుగా గణేష్ నిమజ్జనం ఉంది, వచ్చే వాళ్లు లేటుగా రావొచ్చు అనే మాటల్ని బట్టి , రోశయ్యగారు అందర్నీ కన్సల్ట్ చేసి టైమ్ ఫిక్స్ చేసి, దాని ప్రకారం టైమ్ అలొకేషన్ చేయాలి. చేయకపోగా, రోశయ్యగారే టైమ్ ఫిక్స్ చేసినట్లుగా చెపుతున్నారు. అంతేకాకుండా ఒక్కరు మూవ్ చేసినా సరిపోతుందని రోశయ్యగారు అంటున్నారు. ఒకరు మూవ్ చేస్తే సరిపోదు అధ్యక్షా, not less than 2 members మూవ్ చేయాలి. అది లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్గారు తెలుసుకోవాలి. మేమందరం కూడా నోటీసులు ఇచ్చాము. 50 మెంబర్స్ కన్సెంట్ ఉండాలి. ఆ ప్రకారం అందరం వచ్చాము. కాబట్టి మాకు సీరియస్నెస్ ఎక్కువగా ఉంది కాబట్టే, మాకు ఎక్కువ టైమ్ అలాట్ చేయమని కోరుతున్నాము. వాళ్లకు ఎందుకు అధ్యక్షా? వాళ్లకు ఏం ఉంది హక్కు ? వాళ్లకు ఇవ్వాలనుకుంటే ఇవ్వండి. We have no objection. కాని వాళ్లు నోటీసు ఇవ్వలేదు. మా నోటీసులో వాళ్లు పార్టీ కాదు. స్పీకర్గారి గురించి మాట్లాడుతున్నాం. వారి గురించి మాట్లాడటం లేదు. మీకు మేము సమాధానం చెప్పుకోవలసిన అవసరం లేదు. ఒకవేళ డిబేట్లో వస్తే, మీరు అప్పుడు మాట్లాడండి. అంతేతప్ప, స్పీకర్ తరపున మీరు ఎట్లా సమాధానం చెపుతారు? టైమ్ను మార్చడం, టైమ్ను అలొకేట్ చేయడంలో ప్రతిపక్షాలను సంప్రదించకుండా చేశారు కాబట్టి అది కూడా abuse of powers and procedures కిందకు వస్తుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నోటీసు ఇచ్చినా కూడా, “with the permission of the Speaker or the person presiding, speech on the Resolution is not permitted to exceed 15 minutes in duration. The mover of the Resolution when moving the same, may, however speak for a longer time with the permission of the Chair.”

అంటే 15 నిమిషాలు ఉన్నప్పటికీ, మీకు 25 నిమిషాలు ఇచ్చాం. జనార్దనరెడ్డిగారూ మాట్లాడండి.

(ఈ దశలో శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎం.ఏ.గఫూర్ల నుండి అంతరాయం)

మీకు 8 నిమిషాలు టైమ్ ఇచ్చి ఉన్నామండీ. కాదండీ, దీని మీద డిస్కషన్ ఏమిటి? మీకు టైమ్ ఎంత ఇచ్చానో చెప్పాను.

(అంతరాయం)

నర్సింహయ్యగారూ మీరు ఒక్క నిమిషం వినండి. టోటల్ టైమ్ చెప్పాను. టైమ్ అలాట్మెంట్ చెప్పాను. మళ్లీ చెప్పమంటే చెపుతాను. దాని మీద ఏం మాట్లాడుతారు? మీకు ఇచ్చిన టైమ్లో మీరు మాట్లాడండి. మొత్తం రెండు గంటలు. పార్టీల వారీగా ఎంత టైమ్ అలాట్ అయింది చెప్పాను. మీరు ఎం చెపుతారు? చెప్పండి.
ఉ . 11 . 20

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) : మేడమ్ స్పీకర్, సమావేశానికి సంబంధించి ఉ . 11 .00 గం . అని చెప్పారు . నేను ఆ రోజే చెప్పాను . నిమజ్జనం ఉంటుంది కదా, 16వ తేదీన పెడితే బాగుంటుంది అని అంటే లేదని అందరూ అన్నారు . 11 గంటలకు పెడితే మాకు అభ్యంతరం లేదు . తమరు 25 నిముషాలు, 40 నిముషాలు, 8 నిముషాలు, 9 నిముషాలు అని మీరే అంటున్నారు . ఇది చరిత్రలో, గత 60 సంవత్సరాలలో ఇప్పటివరకు ఇటువంటి తీర్మానం సభ ముందుకు రాలేదు . ఇప్పుడు రావడానికి కారణాలు ఏమిటి ? సభా పక్షానికి సంబంధించి దానికి కారణమా, మూలమా, అవునా కాదా అని తేల్చాలి . ప్రతిపక్షాలకు సంబంధించి ముందు తేల్చాలి . మనకున్న నిబంధనలు

ప్రెసెడెన్షియల్ రూల్స్, చట్టం, మూలాధారమైన రాజ్యాంగం వీటికి సంబంధించి అవసరం లేదంటే, 8 నిముషాలు మాట్లాడేదానికంటే వూరుకుంటే మంచిది . కనీసం మీరు మమ్ములను అడగాలి . గవర్నరు ప్రసంగంలోగానీ బడ్జెటు సమావేశాలలో కానీ ఎంత టైం తీసుకుంటారని మీరు అడుగుతున్నారు, ఇక్కడ మీరు 8 నిముషాలు 3 నిముషాలు అంతకంటే మాట్లాడవద్దు అంటే, అసలు ఈ తీర్మానం ఏ పంచాయతీ కొరకు చేశాము ? మీరే చెప్పండి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మాట్లాడవద్దని అనలేదు . టైంలోపల మాట్లాడండి .

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): మేడమ్, మనం ఈ రో జు ప్రధానంగా స్పీకర్‌పైన అభిశంసన తీర్మానానికి సంబంధించి సమావేశమయినాము . టైం ఎలొకేషన్ మీరు చేశామని ప్రకటించారు . మేము అడిగేది మీ ఛాంబర్స్‌కు ఫ్లోర్‌లీడర్స్‌ను పిలిచి మాట్లాడి టైం ఫిక్సప్ చేస్తే , మీ స్థానంలో గతంలో ఎవరున్నా కూడా పదే పదే శాసన సభాపతికి చెప్పాము . స్పీకర్స్ కూడా అందరు ఫ్లోర్‌లీడర్స్ అభిప్రాయం మేరకు కొనసాగిస్తామని , ఆ ప్రకారంగా నిర్ణయిస్తామని చెప్పారు . మీరు కనీసం మా అభిప్రాయం తెలుసుకోకుండా, మూడు నిముషాలు, అయిదు నిముషాలు , పది నిముషాలు అంటే ఏమి మాట్లాడుతాము ? ఇది చాలా అన్యాయం . ఉ . 10 గం లకు అని చెప్పి 11 గంటలకు సభ ప్రారంభించారు . కనీసం సభ ఇప్పుడయినా వాయిదా వేసి ఫ్లోర్‌లీడర్స్‌ను మీ ఛాంబర్స్‌కు పిలవండి . ఎవరెవరికి ఎంత టైం ఇచ్చారనేది చెబితే, దానిపై మా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మా వైపున మిమ్ములను ప్రత్యేకంగా కోరుతున్నాము .

శ్రీ ఇ . రాజేందర్ : అధ్యక్షా, ఇది మాపార్టీకి చాలా ముఖ్యమైన విషయమని ఫస్ట్‌పాయింట్‌లోనె చెప్పడం జరిగింది . ఎంతో చరిత్ర కలిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులు కదిలిపోతున్న సందర్భంలో వచ్చిన యాంటి డిఫెక్షన్ లా గురించి వచ్చిన చర్చ కాబట్టి అయిదు నిముషాలు, పది నిముషాలు అని టెక్నికాలిటీకి పోకుండా టైం ఇచ్చి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత మీమీద ఉంది కాబట్టి టైం ఎక్కువ కేటాయించమని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): మేడమ్ స్పీకర్ , వారు చాలా సీరియస్‌గా మేము నోటీసు ఇచ్చామని చెప్పారు . వారు ఇచ్చిన నోటీసులోని మాటలు చదివి వినిపిస్తాను . "This House expresses lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House and failure to be impartial in conducting the business of the House." ఎంత సీరియస్‌గా ఇచ్చారో వారి వర్డింగ్ బట్టి తెలుస్తున్నది . రెండవది సంతకాలలో అసలుపేరు టైప్‌చేసి, వారి నంబరు వేసి సిస్టమ్యాటిక్‌గా సంతకం పెట్టి ఇవ్వాలి . ఎట్లా ఇచ్చినా చాలనే ఉద్దేశ్యంతో మేము అభ్యంతరం చేయలేదు . వాళ్లు అంత సీరియస్‌గా ఉంటే ప్రభుత్వం వారికంటే కూడా సీరియస్‌గా ఉంది . ఆ అంశాన్ని స్పష్టంగా ఈ హౌస్‌లో చెప్పడం జరిగింది . టైం బార్ అయినా, 25వ తేదీ బిఏసిలో 6వ తేదీ వరకు అసెంబ్లీ జరుగుతుందని ఫిక్స్‌చేసిన తరువాత 27వ తేదీ వాళ్లు ఏదయితే నోటీసు ఇచ్చారో, దానికి 14వ తేదీ క్లియర్ కేసు, ఆ రోజు, ఈ రోజు తీసివేస్తే వాయిదా తీర్మానానికి 16 రోజులు కావాలి . టిఆర్ఎస్ వారు 28వ తేదీన ఇచ్చారు . ప్రిసిడెంట్స్‌తో ఏదయితే టైం బార్ అయిందో అది రిజెక్ట్ చేయడం జరిగింది . ఆ రోజు మౌలంకర్ ఇష్యూలో

నెహ్రూగారు టెక్నికాలిటీస్‌కు పోకుండా మనం ఇంత సీరియస్ ఇష్యూ డిస్కస్ చేస్తున్నాము కాబట్టి ఎడ్మిట్ చేస్తామని పార్లమెంటులో చెప్పిన సందర్భాన్ని తీసుకుని, ఈ కాన్ఫిడెన్స్ సబ్‌స్టాన్షియల్ మోషన్ ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. ఇది కాకుండా 104, 105, మనకు అసెంబ్లీలో రూల్స్ లేవు. ఈ మోషన్‌పైన పార్లమెంటు రూల్స్ ప్రకారం ఏవిధంగా ఉందో, పార్లమెంటు ఏమి పాటించారో ఒక్కసారి కోట్ చేస్తున్నాను. “The time fixed for speech in the Resolution regarding removal of the Speaker Mulgaonkar was 15 minutes except in the first speaker in support of the Resolution who was given 20 to 25 minutes”. దాంట్లో స్పష్టంగా లాస్ట్ స్పీకర్ సప్లయి చేసేవారు, ఫస్ట్ స్పీకరుకు 20, 25 నిముషాలు ఇచ్చారు. మిగతావారికి పార్టీబలాన్ని బట్టి 15 నిముషాలు, దానికంటే తక్కువ ఇవ్వడం జరిగింది. ఇది దయచేసి టేకప్ చేయాలని కోరుతున్నాను. వాళ్లు చాలా సీరియస్‌గా ఉన్నామని చెబుతున్నారు. ఇదేకాదు, డిస్కషన్‌కు వచ్చినపుడు we would like to quote lot of other things also.

శ్రీ యనమల రామకృష్ణుడు ః మేడమ్, కౌల్ అండ్ షక్ధర్‌లో చాలా క్యాటగరికల్‌గా ఉంది. ఫస్ట్ స్పీకర్ ఎవరయితే మూవ్ చేస్తారో వారికి 25 నిముషాలు, అరగంట ఉంటుంది. రైట్ టు రిప్లయి మూవర్‌కు ఉంటుంది కాబట్టి వారికి అరగంట. అంటే మొత్తం మాకు ఒక గంట వస్తుంది. మిగతావారందరికీ కలిపి 15 నిముషాలు అని ఉంది. మీకు 40 నిముషాలు ఏవిధంగా వస్తుంది ? మౌలంకర్ టైంలో 1954 లో ఇచ్చిన విషయం చెబుతున్నాను. ఫుట్‌నోట్స్‌లో చాలా క్లియర్‌గా ఉంది, మూవర్‌కు 25 నుండి 30 నిముషాలు ఇవ్వాలి. రైట్ టు రిప్లయి మళ్లీ అరగంట ఇస్తే మొత్తం ఒక గంట మాకు వస్తుంది. మిగతా అందరికి 15 నిముషాలు అనుకున్నపుడు దానికి పూర్తి వ్యతిరేకంగా రూలింగ్‌పార్టీకి 40 నిముషాలు ఇచ్చి, ప్రతిపక్షాలకు టైం ఇవకుండా , వాళ్ల టైం తీసుకుని మళ్లీ సప్రెస్ చేయాలనే తతంగంతో, స్పీకరుగారు ఈ టైం ఎలోకేషన్ ఇచ్చారా ? రూలింగ్ పార్టీ ఇచ్చారా మాకు అనవసరం. మమ్ములను కన్సల్ట్ చేయలేదు. ఆ విధంగా కన్సల్ట్ చేసి టైం ఫిక్స్ చేయాలని మా రిక్వెస్ట్ .

శ్రీ కె. రోశయ్య ః మేడమ్, గౌరవనీయులు రామకృష్ణుడుగారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు, చాలా జాగ్రత్తగా ఫాలో కావాలని చెబుతున్నారు. వారి మాట గౌరవించవలసిందే. మోషన్ మూవ్‌చేసిన తరువాత హౌస్‌ను ఎడ్జర్న్‌చేసి ఫ్లోర్‌లీడర్స్‌తో మాట్లాడి టైం ఫిక్స్‌చేసిన ఉదంతం భారత పార్లమెంటులో గానీ, లేక డెప్యూటీ స్పీకరు మీద తీర్మానం పెట్టిన రెండు రాష్ట్రాలలో ఎక్కడయినా ఉందా, ఒక ఉదాహరణ చెప్పాలని కోరుతున్నాను. స్పీకరు టైం ఫిక్స్ చేశానని చెప్పిన తరువాత , చాలనప్పుడు చాలా మాట్లాడాలని అడుగుతూ, ఓపెన్‌గా రిక్వెస్ట్ చేయవచ్చు. తమరు అనుమతించి మీకు ఎంత టైం ఇచ్చినా మేము అభ్యంతర పెట్టడంలేదు.

( అంతరాయం )

ఏమి అడిగింది, కనపడుతూనే ఉంది, వినపడుతూనే ఉంది, మేడమ్, రామకృష్ణుడు గారు చాలా జాగ్రత్తగా అసలు విషయానికి కాకుండా, సమయం ఒక అరగంట ఐపోయింది, ఇంకొక అరగంట ఐపోయిన తరువాత చివరకు ఏ 5 నిముషాలలో మాట్లాడి, మమ్ములను మాట్లాడనివ్వలేదు అని అనడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఒకటే మనవిచేస్తున్నాను. రామకృష్ణుడుగారూ, మీరు గౌరవప్రదమైన వారు, ఎన్‌టిఆర్‌గారి విషయంలో నేను ఒక్క మాట మాట్లాడుతాను, నన్ను దించివేసిన

చీఫ్ మినిస్టరుగా ఒక్క మాట మాట్లాడుతాను అంటే, ఎందుకు కాదన్నారు ? ఒక్కమాట, నన్ను ఎందుకు ముఖ్యమంత్రిగా ఏ పరిస్థితులలో దించివేశారో నేను ఒక్కమాట మాట్లాడుతాను అంటే, నో అని చెప్పిన మీరు , ఈరోజు ఇన్నిమాటలు మాట్లాడితే పద్ధతిగా ఉండదు . ఇది పద్ధతి కాదు .
ఉ.11.30

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

MADAM DEPUTY SPEAKER: Now, we will take up discussion on both the Resolutions.

( తిరిగి అంతరాయం )

లేదండీ please, there is no further discussion on this జనార్ధన రెడ్డి గారూ మీరు దయచేసి మాట్లాడండి.

( తిరిగి అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : నా గురించి మాట్లాడారు కాబట్టి నాకు ఒక్క చిన్న క్లారిఫికేషన్ ఇచ్చేందుకు ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీరు వాదప్రతివాదాలు చేసుకునేందుకా ?

( తిరిగి అంతరాయం )

మీరెందుకండీ మధ్యలో మాట్లాడతారు ? మీరు మాట్లాడాలంటే పర్మిషన్ తీసుకుని మాట్లాడండి. మీరు ఇట్లా మాట్లాడితే మీకు అలాట్ చేసిన టైమ్‌లో తగ్గుతుంది. నేను రోశయ్య గారికి పర్మిషన్ ఇచ్చాను, ఆయన మాట్లాడారు. మరి మనం డిస్కషన్ బెగిన్ చేయాలా వద్దా ?

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

మీరందరూ ఆయనకు పర్మిషన్ ఇవ్వమంటారా ? ఒ.కె. రామకృష్ణుడు గారూ, మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము ఎన్ని గంటలైనా మాట్లాడతాము. మేము అడిగిన ఏ క్వశ్చన్‌కు కాని, క్లారిఫికేషన్‌కు కాని రోశయ్య గారు కాని, మిగతా వారు కాని సమాధానం చెప్పలేకపోయారు. చెప్పలేక ఇష్యూను డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నేను లాస్ట్ అసెంబ్లీలో కూడా చెప్పాను. మీకు ఇది సందర్భం కాదు, రేపు ఏదైనా స్పెషల్ మీటింగ్‌కు పిలవండి, మీ దగ్గర అసెంబ్లీలో రికార్డు వుంది. ఆ రోజున చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఓటాఫ్ కాన్ఫిడెన్స్ జరిగినప్పటి రికార్డులను చదవండి రోశయ్య గారూ. మీరు చదివి అర్థం చేసుకున్న తరువాత మీరు మాట్లాడండి. అప్పుడు సమాధానం చెబుతాను రోశయ్య గారికి.

అంతే కాని ఇక్కడ అసలు ఇష్యూను తప్పించడానికి ప్రయత్నం చేయవద్దు. మేము రెండు గంటల టైమ్ అడుగుతున్నాము. రెండు గంటల టైమ్‌లో ఏ మాత్రం తక్కువ ఇచ్చినప్పటికీ కూడా స్పీకర్ గారు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అందువల్ల మాకు రెండు గంటల టైమ్ ఇవ్వండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఈ రాష్ట్రంలో ఇటువంటి చర్చ ఇంతకు ముందు జరిగి వుండకపోవచ్చు. దేశంలో కాని, ఇతర రాష్ట్రాలలో కాని జరిగిన సందర్భాలను పరిశీలించిన మేరకు, 500 మంది కంటే ఎక్కువగానే సభ్యులు వున్న పార్లమెంట్‌లో కూడా 2 గంటల కంటే టైమ్ ఇచ్చిన దాఖలాలు లేవు. ఆ మేరకు మన వద్ద రికార్డులు వున్నాయి. 294 మంది సభ్యులున్న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో రెండు గంటల కన్నా సమయం తగ్గించవలసిన అవసరం వున్నా కూడా తగ్గించకుండా నిర్ణయం జరిగింది. అందువల్ల మీకు 25 నిమిషాల సమయం ఇచ్చాను, జనార్ధన రెడ్డి గారు స్టార్ట్ చేయాలి.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

డా. నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మూవర్‌కు కనీసం గంట సమయాన్ని ఇవ్వమని నేను కోరుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : అసలు టోటల్ టైమే మనకు రెండు గంటలు.

డా. నాగం జనార్ధన రెడ్డి : మేడమ్, నాకు ఒక గంట సమయం ఇవ్వండి. I am requesting you one hour. ఏదో ఒక ప్రశ్నకు సమాధానం రాలేదనో, ఎడ్జర్నమెంట్ మోషన్ చర్చకు రాలేదనో అయితే మాకు 10, 15 నిమిషాల సమయం సరిపోతుంది. మరి ఇక్కడ రోజూ మీరు చేస్తున్నది చూస్తూ వుంటే, గంటల తరబడి చెప్పినా చాలదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీరు రూల్స్ అంటారు. ఆ రూల్స్‌ను మీరు సక్రమంగా ఫాలో అయితేనే సభ సజావుగా జరుగుతుంది. "Except with the permission of the Speaker or a person Presiding, a speech on the Resolution is not permitted to exceed 15 minutes in duration. Mover of the Resolution, when moving the same, may however, speak for a longer time with the permission of the Chair." చెయిర్ పర్మిషన్ తోనే. చెయిర్ పర్మిషన్ ఇచ్చిన తరువాతనే మాట్లాడాలి. ఇక్కడ చెయిర్ పర్మిషన్ ఇవ్వలేదు. అందువల్ల మీరు 25 నిమిషాలు మాట్లాడండి జనార్ధనరెడ్డి గారూ. మీకు ఇక్కడ చెయిర్ పర్మిషన్ ఇవ్వడం లేదు కాబట్టి మీరు అంతసేపే మాట్లాడాలి.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ) : మూవర్‌కు 25 నిమిషాల సమయం ఇస్తే, మరి వారికి 45 నిమిషాలు ఎట్లా ఇస్తారు ?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీరు మధ్యమధ్యలో మాట్లాడితే ఎట్లా ? అవసరమైతే నేను పర్మిషన్ ఇస్తాను. మీరు కాస్త ఓపికతో వ్యవహరించండి. మీకు ఇచ్చిన టైమ్‌ను అవెయిల్ చేసుకోండి. దయచేసి మాట్లాడండి. మీ సభ్యులను దయచేసి కోపరేట్ చేయమని చెప్పండి. ఆ తరువాత మీకు ఇచ్చిన టైమ్ కన్నా ఎక్కువ ఇవ్వాలా వద్దా అనేది నేను ఆలోచిస్తాను. రూల్స్‌లో ' విత్ ది పర్మిషన్ ఆఫ్ ది చెయిర్ ' అని వుంది.

డా. నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో శాసన సభ అత్యున్నతమైన ప్రజా వేదిక. అదే విధంగా ప్రజల ఆశలకు, ఆశయాలకూ ఇది దర్పణం . దాదాపుగా 8 కోట్ల మంది ప్రజలకు ప్రతిబింబం ఈ శాసన సభ. శాసన సభకు సంబంధించినంతవరకూ స్పీకర్ సర్వోత్తముడు. స్పీకర్ పోస్టు అతి పవిత్రమైనది,

అతి గౌరవప్రదమైనది. అటు ప్రభుత్వపక్షం, ఇటు ప్రతిపక్షం, రెండు పక్షాల మధ్యా స్పీకర్ ఎంపైర్ వంటి వారు. నియమనిబంధనల ప్రకారం వ్యవహరించాలి. రూల్స్ బుక్‌ను త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. ఈ సందర్భంలో స్పీకర్ పోస్టు గురించి జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన ఒక మాటను నేను ఉటంటిస్తాను. "The Speaker represents a House. He represents the dignity of the Hose, freedom of the House and because the House represents the Nation, in particular way, the Speaker becomes symbol of the Nation's freedom and pride. Therefore, it is right that it should be an honoured position, a free position and should always be occupied by men of outstanding ability and impartiality."

ఇది ఆనాడు పార్లమెంట్‌లో స్పీకర్ గురించి మన మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన విషయం. ఇది మొదటిసారి కాదు. గతంలో లోక్‌సభలోను, అనేక శాసన సభలలో కూడా అవిశ్వాశ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. కాని చాలా మటుకు అవి చర్చలకు రాలేదు. మనం రీసెంట్‌గా కూడా చూసాము. లోక్‌సభలో ఇప్పుడున్న స్పీకర్ సోమనాధ ఛటర్జీ గారి మీద ఎన్‌డిఎ పక్షం అవిశ్వాశ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆలోచిస్తే, స్పీకర్‌గారు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి గారు ఎన్‌డిఎ తో మాట్లాడి, ఆ చర్చను రాకుండా ఒక అవగాహనకు వచ్చి, ఆ సమస్యకు పరిష్కారాన్ని కనుగొన్న విషయాన్ని తమ దృష్టికీ, సభ దృష్టికీ తీసుకువస్తున్నాను.

అంతే కాకుండా, ఈ రోజు కోర్టులలో లాయర్లు, కక్షిదారుల తరపున వాదించుకుంటారు. ఆర్గ్యుమెంట్లు జరుగుతాయి. బయటకు వచ్చిన తరువాత వారు లాయర్లుగానే వ్యవహరిస్తారు. అటువనంటిది ఇక్కడ మనం ప్రతిపక్ష సభ్యులము కాని, అధికార పక్ష సభ్యులం కాని, మాట్లాడినపుడు చాలా హీటెడ్ ఆర్గుమెంట్లు జరుగుతూ వుంటాయి. ఆ తరువాత, సభ అయిపోయిన తరువాత మనం స్నేహపూర్వకంగా వుండవలసిన అవసరం వుంది.

కాని ఈ సభలో ఆ విధంగా జరగడంలేదు. అటువంటి సమయం వచ్చినపుడు అత్యున్నతమైన స్థానంలో వున్న స్పీకరు గారు ఆ సంఘటనలోని తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. మేము ' నో కాన్ఫిడెన్స్ మోషన్ ' ను ఇస్తున్నామంటే సంతోషంతో ఇస్తున్నామా ? మాకేమైనా ఆనందమా ? ఇక్కడ వుండే శాసన సభా వ్యవహారాల మంత్రి కాని, సభా నాయకుడు కాని, స్పీకరు గారు కాని, దీనిని అవాయిడ్ చేయడానికి ఎటువంటి ప్రయత్నమూ చెయ్యకపోగా, పైగా ప్రభుత్వం చర్చిండానికి సిద్ధంగా వుందని కొంత మొండి వైఖరితో చెప్పడంవల్లనే ఇక గత్యంతరం లేక, ఇంకొక మార్గం లేక ' నో కాన్ఫిడెన్స్ మోషన్ 'ను ప్రవేశపెట్టడం జరిగిందని మీకు మనవి చేస్తున్నాను.

ఉ.11.40

అధ్యక్షా, ఈ రోజు సభలో చర్చ సరిగ్గా జరగడం లేదు. ముఖ్యంగా ప్రజా సమస్యల మీద, ఎటువంటి సమస్యల మీద కూడా చర్చ జరగడం లేదు. ప్రతిఒక్కరూ ఈ రోజు ఆందోళనతో ఉన్నారు. ఒకవైపు గిరిజనుల మరణాలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్స్ , వైద్యులు, పశువైద్యులు, పంచాయితీరాజ్ ఉద్యోగస్తులు, విద్యార్థులు మొత్తం వారి సమస్యలతో రోడ్ల మీదకు వచ్చారు. ఒకవేళ వారి సమస్యలు ఇక్కడ చర్చించి ఉంటే, వారు రోడ్ల మీదకు వచ్చే అవకాశం ఉండేది కాదు. మా సలహాలు, సూచనలు విని ఉంటే బాగుండేది. వారి సమస్యలకు పరిష్కార మార్గాలు ప్రభుత్వానికి సూచించేవారము. అటువంటి అవకాశం మాకు రాలేదు. అలా జరిగి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాష్ట్రంలో ఉండేది కాదు. ఈ శాసనసభ ప్రజలకు జవాబుదారి . అది

సరిగ్గా జరగడం లేదనేదే మా ఆందోళన. గత నాలుగు సంవత్సరాలుగా ఈ స్పీకర్ స్థానం యొక్క పవిత్రతను కాపాడడానికిగాను మేమంతా ఈ తీర్మానాన్ని పోస్ట్‌పోన్ చేసుకుంటూ వచ్చాము. ఇక్కడ మాకు ఇన్ని విధాలుగా ఆటంకాలు కలిగిస్తున్నా, మేము ఈ తీర్మానాన్ని పోస్ట్‌పోన్ చేస్తూనే వచ్చాము. సంవత్సర సంవత్సరానికీ ప్రభుత్వ నిరంకుశ ధోరణి వల్ల చట్ట సభల స్థాయి తగ్గుతోంది. ప్రజా సమస్యల పరిష్కారంపట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం, ప్రభుత్వ అవినీతి పరాకాష్టకు చేరడంవల్ల ఈ నోటీస్ ఇచ్చాము. ఆ తరువాత ఇప్పటికి కూడా స్పీకర్‌గారు చివర వరకూ పిలుస్తారని అనుకున్నాము. అదీ జరగలేదు. 56 సంవత్సరాల ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ కూడా ఈ విధంగా స్పీకర్ తొలగింపు తీర్మానం ప్రవేశపెట్టడం జరగలేదు. ఈ రోజు ఈ తీర్మానం ప్రవేశపెట్టే పరిస్థితికి వచ్చామని బాధతో చెబుతున్నాము. మొట్టమొదట వారు స్పీకర్‌గా ఎన్నిక అయినప్పుడు ఈ సభలో తొలి ప్రసంగాన్ని మేమంతా విన్నప్పుడు చాలా సంతోషించాము. ఆ నాలుగు వాఖ్యాలు నేను ఇప్పుడు చదివి వినిపిస్తాను. Irrespective of political affiliation each and every member of the House is very dear and near to me. Rules and conventions will be followed judiciously in a non-partisan manners of decorum and decency shall be our priority I will endeavor to justice to all the members with equal treatment and balance on merits. ఈ మాటలు ఆ రోజు స్పీకర్‌గారు చెప్పారు. అయితే మొట్టమొదటి రోజు నుండే వారు చెప్పింది ఆచరించడం లేదు...

మేడం డెప్యూటీ స్పీకర్ః విత్‌ది కోఆపరేషన్ ఆఫ్‌ది మెంబర్స్‌అని అనలేదా?

డా. నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఇది తమరు సప్లై చేసిన పుస్తకము. ఇందులోనుండి చదువుతున్నాను. అది లేదు.

మేడం డెప్యూటీ స్పీకర్ః ఆ మాటలు ఉంటే బాగుండేది.

డా. నాగం జనార్ధనరెడ్డిః స్పీకర్‌గారికి చెప్పండి. వారు మొదటి రోజు అలా మాట్లాడారు. గతంలో ఇక్కడ, అక్కడ, (టి.వి.ఛానల్స్ వారిని చూపిస్తూ) అన్ని టి.వి. ఛానల్స్ ఉండేవి. భారతదేశ చరిత్రలో తొలిసారిగా యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఈ డైరెక్ట్ ప్రసారాలకు అవకాశం ఇచ్చారు. ప్రజలకు సభలో జరుగుతున్న విషయాలు ఉచితంగా ఛానల్స్‌కి అవకాశం ఇస్తే, గత అసెంబ్లీలో ఒకసారి తేజ టి.వి.నుండి ప్రసారం ఆగిపోయింది. అప్పుడు రాజశేఖరరెడ్డిగారు పెద్దగా గొంతు విప్పి ఆందోళన చేశారు. వాస్తవం తెలుసుకుంటే, ఎక్కడో దాని వైర్ తొలగిపోయింది. అప్పుడు స్పీకర్ ప్రసారాలు చేయవద్దని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదట స్పీకర్‌గారి నిర్ణయం టి.వి.ఛానల్స్‌కి అసెంబ్లీలో స్థానం లేకుండా చేసి, ప్రసారాల పారదర్శకత లేకుండా ఏదో కంట్రోల్డ్ టి.వి పెట్టి చేస్తున్నారు. ఉదయం భక్తి ఛానల్‌లో చూపించారు. అపోజిషన్ ఆందోళన చేస్తూ ఉంటే స్పీకర్‌వైపు కెమెరా పెడుతున్నారు. మామూలుగా భక్తి ఛానల్ చూస్తూ ఉంటే, వెంకటేశ్వరస్వామివారిని చూసినట్లే ఉంటుంది. అయితే ఈ రోజు సగానికన్నా ఎక్కువసార్లు స్పీకర్‌ని చూపించారని తమద్వారా తెలియచేస్తున్నాను. అప్పుడు ఆఫీస్ లాబీస్‌లో కూడా ఎలక్ట్రానిక్ మీడియా రాకుండా నిరోధించడం జరిగింది. రెండు రోజులు పోరాడితేకానీ అవకాశం ఇవ్వలేదు. అప్పటి నుండే స్పీకర్‌ని కంట్రోల్ చేసేది ప్రభుత్వమనీ, రాజశేఖరరెడ్డిగారి ముద్ర ఆ రోజు నుండి స్పీకర్ మీద పడింది. ఇప్పుడే చెప్పాము. స్పీకర్ పాత్ర ఎలా ఉంటుందో చెప్పాము. వారు ఎంపైర్‌గా పని చేయాలని అనడం జరిగింది. మా స్నేహితుడు నాతో మొన్న చెబుతున్నారు. పాకిస్తాన్, ఇండియా క్రికెట్

మ్యాచ్ నడుస్తోంది. ఇండియన్ టీమ్‌లో 11 మంది ఆటగాళ్లు ఉన్నారు. పాకిస్తాన్ టీమ్‌లో 12 మంది ఆటగాళ్లు ఉన్నారని చెప్పారు. అటువైపు 12 మంది ఎలా వచ్చారని అడిగితే, అది ఎంపైర్‌అని చెప్పారు. ఈ రోజు ఎంపైర్‌గా ఉండవలసిన స్పీకర్‌గారు మా గొంతులు నొక్కుతూ ఉంటే, ప్రజాస్వామ్యానికి ఏమయినా అర్థం ఉంటుందాఅని అడుగుతున్నాను. ప్రజాస్వామ్య మనుగడ ఎలా ఉంటుంది? ప్రతిపక్షం అంటే ఏమిటి? మొన్ననే ఇదే స్పీకర్ అధ్యక్షతన స్పీకర్స్ కాన్ఫరెన్స్ జరిగింది సోమనాథ్ ఛటర్జీగారు వచ్చారు. వారు ఒక్కటే చెప్పారు. ప్రతిపక్షాలు ప్రజల సమస్యలను సభ దృష్టికి తెస్తారు, ఎక్కువ సమయాన్ని ప్రతిపక్షాలకు కేటాయించాలనీ, ప్రజా సమస్యలు చర్చించడానికి ప్రతిపక్షాలకు సమయం ఇవ్వాలనీ, ప్రభుత్వంతో సమాధానం చెప్పించాలనీ చెప్పారు. అది ఎక్కడ ఉంది అధ్యక్షా? వారి అధ్యక్షతన జరిగిన దానికే లేదు. ప్రతిపక్షాలకు మైక్ కావాలని పోడియం దగ్గరకు పోయి పోరాడే పరిస్థితి గతంలో ఎప్పుడయినా ఉన్నదా? ఒక ప్రతిపక్ష నాయకుడి మైక్ కోసం ప్రతి రోజూ మీతో పోరాడాలని మాకు ఏమయినా ఇష్టమా అధ్యక్షా? ఇది దురదృష్టకరమని చెబుతున్నాను. ఇప్పుడే మనము చూసాము. ఇక్కడ లీడర్ ఆఫ్‌ది హౌస్ లేరు. వారి బాధ్యత లేదా? కౌల్ అండ్ షక్థర్‌లో 141వ పేజీలో ఒక పేరా చదివి వినిపిస్తాను.

"The responsibility of the Leader of the House is not only to the Government and its supporters in the House but to the Opposition and the House as a whole. He maintains liaison between the Government and the Opposition groups in the House. He is the guardian of the legitimate rights of the Opposition as well as those of the Government. As such, he should be among the foremost champions of the rights of the House as a whole and see that the House is not denied, despite pressure from any quarter, its rightful opportunities. "

అధ్యక్షా, మొట్టమొదటి దినం నుండి అసలు ఈ సభను నిర్వర్తించేదానిలో మొత్తం, లీడర్ ఆఫ్‌ది హౌజ్, వారి ఇష్టం వచ్చినట్లు నడుపుతుంటారు. సభలో సభ్యుల క్వశ్చన్ అవర్ ఉంది, కాల్ అటెన్షన్ ఉంది. 304 ఉంది. షార్ట్ డిస్‌కషన్ ఉంది. అవేమీ చర్చకు రావడం లేదు. దాని మీద ఎటువంటి శ్రద్ధ చూపించడం లేదు. ఈరోజు ఒక పద్ధతి ప్రకారంగా ప్రజలకు అనుకూలంగా ప్రజా అభిప్రాయంమేరకు చర్చ జరిపించవలసిన బాధ్యత మీదే. చైర్‌ది.

SRI N.KIRAN KUMAR REDDY: When they want to make some allegation I draw the attention of 320. No allegation of a differmative shall be made by a member against any person unless the member given intimation to the Speaker and also the Minister concerned. ఏమయినా అలిగేషన్ ఎవరి మీద అయినా చేయాలంటే they have to give a notice.

**ఉ.11.50**

ఇప్పుడు వారు చేసే అలిగేషన్స్ ఎవరిపైన చేస్తున్నారు? సబ్‌స్టాన్షియల్ మోషన్ ఎవరిపైన ఉంది? ఇవన్నీ మనసులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది.

డా. నాగం జనార్ధన రెడ్డిః అధ్యక్షా, వీరి ఇంటర్‌ఫియరెన్స్ ఇట్లాగే వుంటుంది వారి బాధ్యత ఏమిటి అధ్యక్షా? He has to coordinate with the Leader of the House. ఓన్లీ నోరొక్కటేవుంది. ఆయనకు వాయిస్ ఒక్కటే వున్నది. ప్రతిదానికి ఇంటర్‌ఫియర్ అవుతాడు. సభను ఎట్లా డిస్టర్బ్ చేయాలనే ఆలోచనలో వున్నారు తప్ప ఇంకో ఆలోచనే ఈ చీఫ్ విప్‌కు లేకపోవడం దురదృష్టకరం.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీరు ఎవరి పేరైనా తీస్తే మళ్లీ వాళ్లు మాట్లాడతామంటారు. కాబట్టి మీరు సబ్జెక్ట్‌పైనే మాట్లాడితే బాగుంటుంది.

డా.నాగం జనార్ధన రెడ్డిః నేను ఎవరిపైనా అలిగేషన్స్ పెట్టడం లేదు మేడమ్....... జరుగుతున్నవాస్తవాలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా, ఇవ్వాళ వారు ప్రభుత్వ పక్షం. సోమ్‌నాథ్ చటర్జీ గారు ఇక్కడికి వచ్చినప్పుడు ఏం చెప్పారు మేడమ్? ప్రతిపక్షం ప్రజల పక్షం అన్నారు. ప్రతిపక్షం వారికి ప్రజల సమస్యలు చర్చించడానికి అవకాశాన్ని మీరివ్వాలి కదా మేడమ్? అట్లా ఇవ్వకపోతే ఎలా? ఇప్పుడు ఈ హౌస్‌లో అరగంట పైన అంటే 37, 38 నిమిషాలు వృధా చేశారు ఇక్కడున్న బాధ్యత కలిగిన నాయకులు. ఇవ్వాళ సభ అంటే వీరికి గౌరవం లేదు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అంచెలంచెలుగా చెప్పుకుంటున్నప్పుడు ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాను, ప్రింట్ మీడియా కానివ్వండి, ఎలక్ట్రానిక్‌మీడియా కానివ్వండి దానిని కంట్రోల్ చేయాలని మీడియా వాచ్ పేరుతో జీవో 38 తీసుకొచ్చినప్పుడు ఆరోజున ఈ హౌస్‌లో ఆ విషయమ్మై చర్చ జరుగుతున్నప్పుడు మీరు అడ్డు చెప్పలేదు. ఇదేసభలో మనందర్నీ అగౌరవపరుస్తూ సభా సంఘాలంటే గొట్టాల దగ్గరికెళ్లి మాట్లాడడానికే తప్ప దాని తో ఉపయోగం లేదని అంటే అది సభా హక్కులకు, గౌరవ సభ్యుల హక్కులకు భంగం కాదా? ఈ సభను అగౌరవపరచడం కాదా? ఒక్కనాడైనా ఈ విధంగా ఎందుకు మాట్లాడుతున్నారని మీరు ఒక్క చిలుకపలుకైనా పలికారా? ఒకవేళ సభా నాయకుడిని ఎన్నడైనా నివారించే ప్రయత్నం చేశారా? సభానాయకునిగా దారితప్పుతున్న ఆయనను కంట్రోల్‌చేసే బాధ్యత చైర్‌కు లేదా అని మీ ద్వారా నేను సభకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇవ్వాళ సభలో గొడవలకు మూలకారకులైన చీఫ్‌విప్‌ను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు ఆ చైర్ నుంచి? ఇవ్వాళ చీఫ్ విప్ బాధ్యత ఏమిటి? During the course of actual working Whips of the Government party and the parties in the opposition come into contact with each other to sort out matters of common interest and to understand and to accommodate each other on crucial occasions when it is convenient for both sides to arrive at mutual understanding. అది జరుగుతోందా అధ్యక్షా? చర్చల సందర్భంలో చీఫ్‌విప్ గారు స్పీకర్ గారికి సైగల ద్వారా ఈ సభా సమయాన్ని వృధా చేయడం, సభను వాయిదా వేయించడం, ప్రతిపక్షాల నోరు నొక్కించడానికే ఈ చీఫ్ విప్‌పోస్ట్ వుంది కాని ఇంకొకదానికి కాదని మనవి చేస్తున్నాను. చీఫ్‌విప్ రన్ చేస్తున్నారా ఈ హౌస్‌ను లేక స్పీకర్ గారు రన్ చేస్తున్నారా?

22.2.2005న పరిటాల రవీంద్ర హత్యోదంతంపై తెలుగుదేశం పార్టీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది. కాని తెలుగుదేశం సభ్యులను మీరు పది రోజులు సస్పెండ్ చేశారు. మా గౌరవ సభ్యుణ్ణి పోగొట్టుకున్న బాధలో మేముంటే మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చకు అవకాశం లేకుండా 23వతేదీన 304 క్రింద చీఫ్ విప్ ప్రవేశపెట్టినప్పుడు మీరు చర్చకు అనుమతించారు. ఇది భావ్యమా? మా సభ్యుడిని పోగొట్టుకొని, ఆయన చనిపోయిన బాధలో మేముంటే ఈయన 304 ఇస్తే దానిని చర్చకు తీసుకోవడం మంచి సాంప్రదాయమా చెప్పమని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః మేడమ్ స్పీకర్ .......

DR.NAGAM JANARDHAN REDDY: I am not yielding.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః  మీకు ఆ సమయాన్నికాంపెన్సేట్ చేస్తాను .......

శ్రీ ఎన్..కిరణ్ కుమార్ రెడ్డిః మేడమ్‌స్పీకర్, జనార్ధన రెడ్డి గారి మాటలు వింటుంటే నాకు ఆశ్చర్యం వేస్తోంది. సబ్‌స్టాన్షియల్ మోషన్ వారు నాపైన ఇచ్చారా లేక స్పీకర్ గారిపైన ఇచ్చారా? హాస్యాస్పదమేమంటే టోటల్ ఫ్యాక్ట్స్ డిస్టార్ట్ చేసి మాట్లాడుతున్నారు. అసత్యాలు చెబుతున్నారు. వారు మీడియా గురించి చెప్పిందేమిటి? మీడియా అడ్వైజరీ కమిటీ మీటింగ్ లో .........

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ పికేశవ్ గారి నుంచి అంతరాయం)

Yes, he is distorting the facts. మీడియా అడ్వైజరీ కమిటీ మీటింగ్ స్పీకర్ గారి అధ్యక్షతన జరిగినప్పుడు రోశయ్య గారున్నారు. నేనున్నాను. All Journalists were there. దానిలో ఒక్క టీవీ ఛానల్‌కు సంబంధించిన కెమెరా మాత్రమే లోపల వున్నది. మీరు వేరే కెమెరాలను కూడా అలా చేయాలి. మీరు ఒక్క కెమెరాకే పర్మిషన్ ఎట్లా ఇస్తారు? పర్మిషన్ ఇస్తే అన్నింటికీ ఇవ్వండి అని ప్రెస్ వారు లేవనెత్తారు. స్పీకర్ గారికి అప్పటివరకు తెలియదు. వారందరూ ఏకగ్రీవంగా పెడితే అన్ని కెమెరాలూ పెట్టండి. లేకపోతే ఆ కెమెరాను తీసేయండని కోరటం జరిగింది. అప్పుడు స్పీకర్ గారు సెక్రటరీ గారిని ఆ కెమెరాను తీసివేయమని కోరటం జరిగింది. కాని వారు అంతకుముందు ఏం చేశారు? గత ఏడు సంవత్సరాలుగా ఈటీవీ వారి కెమెరా ఏదైతే అప్పుడున్న స్పీకర్ గారి అనుమతి లేకుండా లైవ్ టెలికాస్ట్ చేయటం జరుగుతున్నదో అది మా తప్పు ఎట్లా అవుతుంది? దానితో మా ప్రభుత్వానికేం సంబంధం? స్పీకర్ గారికేమి సంబంధం? మీడియా అడ్వైజరీ కమిటీలో వున్న అందరు సభ్యులు టీవీ9, జెమినీ లాంటి ఇతర మీడియా సభ్యులందరూ కోరితే అలా చేయటం జరిగింది. ఇక రెండవ విషయమేమంటే మా తోటి శాసనసభ్యులు పరిటాల రవీంద్ర గారు చనిపోయినప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి వాళ్లు మొట్టమొదట ఈటీవీని ఎందుకు అలా చేయటం లేదంటూ సస్పెండై బైటికెళ్లిపోయారు తప్పితే పరటాల రవీంద్ర గారి ఇష్యూలో సస్పెండ్ కాలేదు. మా తోటి శాసనసభ్యులు పరిటాల రవీంద్ర గారు హత్యకు గురై చనిపోతే దానిపై వాళ్లు చర్చకు లేవనెత్తకుండా వుండిపోతే మేం 304 ద్వారా చర్చకు పెట్టటం జరిగింది. వారి పార్టీకి చెందిన తోటి శాసనసభ్యులు చనిపోతే దానిపై చర్చించటానికి కాకుండా ఈ టీవీని లైవ్ టెలికాస్ట్ ఇవ్వకుండా ఎందుకు ఆపేశారంటూ సస్పెండ్ అయ్యారంటే వాళ్ల పార్టీకి చెందిన తోటి శాసనసభ్యుని మరణం పట్ల వారికి ఎలాంటి దయాదాక్షిణ్యాలున్నాయో అర్థం చేసుకోవాలని పరిటాల రవీంద్ర గారి కుటుంబసభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అంటే మీకు ఈటీవీ కెమెరా ముఖ్యమైంది కాని ఆ సభ్యుడు ముఖ్యం కాదు. ఇదా మీరు చెప్పేది ఇక్కడ? మీరు చర్చిస్తున్నది స్పీకర్ గారిపై ఇచ్చిన సబ్‌స్టాన్సియల్ మోషన్ మీద. అంటే స్పీకర్‌గారు రాజ్యాంగాన్ని ఏమైనా వయొలేట్ చేశారా లేకపోతే రూల్స్‌ను వయొలేట్ చేశారా అవేమైనా వుంటే చెప్పండి. అలాంటి వాటికి సమాధానం చెప్పటం జరుగుతుంది.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, .......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీ సభ్యులైన నాగం జనార్ధన రెడ్డి గారే మాట్లాడుతున్నారు కదా? ఆయన మాట్లాడుతూ చీఫ్ విప్ గారి పేరు ప్రస్తావించారని చీఫ్‌విప్ గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడుదురు లేండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: I want a clarification Madam జనార్ధన రెడ్డి గారు మాట్లాడుతున్నారు. బాగానే వుంది. కాని కిరణ్ కుమార్ రెడ్డి గారు ప్రతి దానికి అభ్యంతరం చెబుతూ కొన్ని రూల్స్ కోట్ చేస్తున్నారు. ఆయన పేరు తీసుకున్నప్పుడు పర్సనల్ ఎక్స్ప్లనేషన్‌కు మీరు అవకాశమివ్వొచ్చు. కాని is it a personal explanation Madam or quoting the old issues. ఈవిధంగా మీరు అలౌ చేస్తూవుంటే పర్సనల్ ఎక్స్ప్లనేషన్‌పేరుతో ఈయన మొత్తం పాత కథలు తీసుకొచ్చి మాట్లాడుతున్నారు. ఈ విధంగా ఆయనే మా టైం అంతా మింగేస్తూ పర్సనల్ ఎక్స్ప్లనేషన్ రూల్‌కు అర్థం లేకుండా చేస్తే మీరు రక్షించాలంటున్నాం.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీరు మాట్లాడుతున్నప్పుడు దయచేసి ఇతరుల పేర్లు తీయకుండా మాట్లాడండి. మీరిచ్చిన నోటీసుకు అనుగుణంగా దానికి సంబంధించిన విషయాలు మాత్రమే మాట్లాడండి.

డా.నాగం జనార్ధన రెడ్డిః మేం స్పీకర్ గురించే మాట్లాడుతున్నాం అధ్యక్షా. స్పీకర్‌ను నడిపిస్తున్నవారెవరనేదాని గురించే మాట్లాడుతున్నాం అధ్యక్షా.

మ. 12.00

డా. నాగం జనార్ధన్ రెడ్డి ః మేము స్పీకర్‌గారి గురించే మాట్లాడుతున్నాం మేడమ్. స్పీకర్‌గారిని ఎవరు ప్రభావితం చేస్తున్నారన్న దాని మీద కూడా మాట్లాడుతున్నాం . ఈరోజు సభలో లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ రోశయ్యగారున్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః నాపేరు తీశారని మళ్లీ రోశయ్యగారు లేస్తారు.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః వారిని లేవనీయండి, వారు ఎప్పుడూ లేస్తుంటారు కదా !

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మీరు తీస్తారు, వారు లేస్తారు, బాగానే ఉంటుంది. మధ్యలో టైమ్ అడ్జస్ట్ కావాలి కదా . పార్టీలకు టైమ్ ఎలాట్‌మెంటు జరిగింది. కాబట్టి ఒకరి మీద మరొకరు మాట్లాడకుండా సబ్జెక్టుకు అనుబంధంగా మాత్రమే మాట్లాడండి. ఈరోజు సబ్జెక్టు ఏమిటో మీకు తెలుసు . మీరు రెజల్యూషన్ మూవ్ చేశారు, మీరంతా ఓటింగులో పాల్గొన్నారు, రెజల్యూషన్ అడ్మిట్ అయింది. రెజల్యూషన్ అడ్మిట్ చేశాం . మీరు మాట్లాడుతున్నారు కాబట్టి దానికి సంబంధించే మాట్లాడండి. స్పీకర్‌గారి వల్ల మీకు కలిగిన బాధ ఏమిటో చెప్పండి.

డా. నాగం జనార్ధన్ రెడ్డి ః ఈ సభను నడిపించే తీరు మీద కూడా మాట్లాడాలి కదా మేడమ్ ! రోశయ్యగారు లేవగానే స్పీకర్‌గారు మైకు ఇస్తారు. రోశయ్యగారి కథ ఏమిటో గానీ మేడమ్, ప్రక్కన వున్న వారి ప్రభావం పడినట్లుంది. ఒకరోజు నామీద ఒక్కసారిగా లేచి, చెయ్యి తీస్తా, నరికేస్తా మని రోశయ్యగారు మాట్లాడినా కూడా స్పీకర్‌గారు .. ……

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఇది అవసరమా ఇప్పుడు? ఈ సమయంలో అది అవసరమా? మీరు మాటల్లోనే చెప్పండి, పేరు చెప్పి తీసేస్తామన్నారు, పూడ్చేస్తామన్నారంటే ఎలా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల) : Madam, I am on a Point of Order. మేము గౌరవ స్పీకర్‌గారిపై ఇచ్చిన అభిశంశన తీర్మానంపై చర్చ వస్తే, స్పీకర్‌గారు ఒక్కరే ఒంటరిగా ఈ ప్రపంచమంతా నడపలేరు. హౌస్‌లో Leader of the House, Chief Whip of the House, Opposition Leader, Legislative Affairs Minister వీరందరి సంబంధం చాలా దగ్గరగా వుంటుంది, అత్యంత సన్నిహిత సంబంధం ఉంటుంది. కాబట్టి మేము గౌరవ స్పీకర్‌గారి మీద అభియోగం పెట్టినపుడు వారి గురించి వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం కాదు, అధికార పక్షానికి చెందిన వారి జోక్యం వల్ల, ప్రమేయం వల్ల ఇలా జరిగిందని చెప్పడానికి మాకు అధికారం లేకపోతే , కేవలం స్పీకర్ సురేష్‌రెడ్డి గారి గురించి చెప్పాల్సి వస్తే, చెప్పడానికి ఏమీ లేదు మాకు . Suresh Reddy garu is the Speaker of the House. అయితే సురేష్ రెడ్డి గారి కార్యక్రమాలను ప్రభావితం చేసే వ్యక్తు లు అందులో చట్టబద్ధమైన, శాసనబద్ధమైన వ్యక్తులు ఇక్కడ వున్నారు. సభలో వారి యొక్క ప్రవర్తన కూడా చర్చనీయాంశంగా వస్తోంది. వారి పేర్లు పెట్టి గాకుండా, వారి పదవి పేరుతో తప్పకుండా చర్చిస్తాం .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : అయితే స్పీకర్ సురేష్ రెడ్డి గారి మీద చెప్పాల్సింది ఏమీ లేదని మీరు క్లీన్ చిట్ ఇచ్చినట్లుగా మేము భావించవచ్చా, అంగీకరించవచ్చా? రాజేశ్వర్‌రావుగారూ, నేను సొంతంగా చెప్పడం లేదు, మీరు మాట్లాడిందే చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : సురేష్ రెడ్డిగారికి మనస్పూర్తిగా క్లీన్‌చిట్ ఇచ్చే వారిలో నేను ఒకణ్ణి . కానీ వారి కార్యక్రమాలలో అడుగడుగున అభ్యంతరం పెట్టి, ఆటంకపరచి, అందులో నేను చెప్పిన గ్రహాలు సరైన సమాచారం రాకుండా, సరైన నిర్ణయాలు రాకుండా చేయడం చర్చనీయాంశం .

శ్రీ కె.రోశయ్య : Madam, I am on a Point of Order. అమ్మా, పెద్దలు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ, మమ్ములను ఏదో గ్రహాలని, ఉపగ్రహాలని అన్నారు, ఫర్వాలేదు. సంతోషం ఏమంటే, స్పీకర్‌గారి గురించి మాట్లాడవలసింది ఏమీ లేదని, నేను క్లీన్ చిట్ ఇస్తున్నానని చెప్పారు. రాజేశ్వరరావుగారు, దయచేసి మీరు కూడా వినాలని కోరుతున్నాను. M.N.Kaul & S.L.Shakdher, Practice and Procedure of Parliament, in Page No.105.

" A resolution for removal of the Speaker or the Deputy Speaker must be specific with respect to charges and the members should refer to specific points while speaking on such a resolution."

అమ్మా, ఇది జరుగుతోందా ఇక్కడ? స్పీకర్‌గారిని చెడగొట్టిన వారెవరి గురించో మాట్లాడాలని అన్నారు. మంచిదే. మేము ఏదైనా డైరెక్షన్ ఇస్తుంటే, మా గురించి మాట్లాడాలి. నేను ఏమంటున్నానంటే – ఇది వరకు ప్రభుత్వం మీద లాస్ట్ బడ్జెట్ సెషన్‌లో నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారు కదా, మళ్లీ మూవ్ చేయండి, ఎవరొద్దన్నారు? Specific Resolution Speaker గారి మీద ఇచ్చి, ఆయన గురించి మాట్లాడవలసింది ఏమీ లేదు, స్పీకర్‌గారికి మేము క్లీన్ చిట్ ఇస్తున్నాం అంటూ, ఆయనను చెడగొట్టుతున్న వాళ్లు వీళ్లు అని అంటే ఇదెలా సమంజసం? మీకేమైనా నిబంధనలతో పని వుందా? వాటి పట్ల మీకేమైనా గౌరవం వుందా లేదా? మన శాసనసభ నియమ నింబంధనలకు గౌరవం ఇస్తారా లేదా? ఉంటే దయచేసి కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో వున్న రీతిలో సభను నడుపుకుందాం . మీరు మాట్లాడండి, మేము జవాబు చెప్పేటప్పుడు అన్నింటికీ జవాబు చెబుతాం .

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు కౌల్ అండ్ షక్ధర్ రూల్స్, రాజ్యాంగం తదితర వాటిపై మీకు గౌరవం వున్నదా లేదా అని ప్రశ్నిస్తున్నారు. స్పీకర్‌గారి పేరు సురేష్ రెడ్డి, వారిపై మీకు గౌరవం వుందా లేదా? అని అడిగారు. మేము స్పెసిఫిక్‌గా చెబుతున్నాం, నూటికి నూరు పాళ్లు మీరు చెప్పినట్లుగానే, ఈ నిబంధనలకు సంబంధించినటువంటి గ్రంథాలన్నింటిపై కూడా మాకు అవగాహన వుంది. అర్థం చేసుకున్నాం . అన్వయించుకున్నాం . దాని వెలుతురులోనే ప్రసంగిస్తున్నాం, మా నాయకులు కూడా ప్రసంగిస్తున్నారు. అలాగే సురేష్ రెడ్డిగారిని వ్యక్తిగతంగా as I appreciate him, I like him. అయితే మా పార్టీ తరపున దాన్ని మళ్లీ పునశ్చరణ చేస్తున్నాం . As a Speaker, ఆయన మంచి వారు, మీరు కూడా చాలా మంచి ఉత్తములు . మీరు అధ్యక్ష పీఠంలో వున్నపుడు , మిమ్ములను గైడ్ చేయవలసిన వాళ్లం కొంతమందిమి వున్నాం . దురదృష్టమో, అదృష్టమో మీరు స్పీకర్ పదవి ఒప్పుకున్నపుడు, మీరు కొన్ని నిబంధనలకు, కొన్ని పరిస్థితులకు లోనై నిర్ణయాలు చేయవలసి వస్తోంది. మా అభియోగం ఏమంటే, సురేష్‌రెడ్డిగారు స్పీకర్‌గా వున్న సందర్భంలో నిర్ణయాలు చేసేటపుడు, వారికి అధికార పక్షంలో వున్న వాళ్లు ఇచ్చే సలహాలు గానీ, వాళ్లు విపరీతంగా ఒత్తిళ్లు చేయడం వల్ల విధి లేక అనేక నిర్ణయాలు చేశారు. అవి సభకు, వ్యక్తిగతంగా మా పార్టీకి అననుకూలంగా ఉండడం వల్ల వాటిపై మేము విధిలేని పరిస్థితుల్లో అసంతృప్తి ప్రకటిస్తున్నాం . దానికి కారకులైన వారి పేర్లు పెట్టి గాకుండా, కేవలం వ్యక్తిగతంగా గాకుండా, అభియోగాలు గాకుండా, ఈ ఆటలో ఎవరైతే ప్లేయర్స్, ప్రముఖులున్నారో వారి పదవులను ప్రస్తావిస్తూ చర్చించే అధికారం మాకుంది. వ్యక్తిగతంగా స్పీకర్‌గారి గురించి మాకేమీ లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు మాట్లాడినా, ఎవరు మాట్లాడినా there are certain rules and regulations in conducting the lack of confidence…… అభిశంశన తీర్మానం గానీ మరేదైనా గానీ దాని మీద చర్చించడానికి కొన్ని నిబంధనలున్నాయి. ఆ నిబంధనలను పాటించి సభను నడుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకటి I will read out.

A resolution for the removal of the Speaker or the Deputy Speaker should be specific with respect to charges which should be clearly and precisely expressed further it should not contain arguments, inferences, imputations on differmative statements. This is very clear so far as that aspect is concerned. Speaker Suresh Reddy garu మంచి వారని రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ అన్నారు. అయితే సురేష్ రెడ్డిగారి నిర్ణయాలను మంత్రులు influence చేస్తున్నారని అలిగేషన్ ఎక్కడైనా వుంటే , అప్పుడు మీరు మాట్లాడితే ధర్మంగా వుంటుంది. దీనిలో అలిగేషన్ లేదు, ఏమీ లేదు. I will read out the Resolution.

" This House expressed lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House and failure to be impartial in conducing the business of the House."

దీనికి సంబంధించినంత వరకు పరిమితమై మాట్లాడాల్సిన అవసరం వుంది గానీ , రోశయ్యగారు, ముఖ్యమంత్రిగారు గానీ influence చేసి, ఒక సంజ్ఞ చేసి ప్రభావితం చేస్తున్నారనే వాదన అర్థం లేని వాదన. ఇంకొకటి ఈ సందర్భంగా చదివి వినిపిస్తాను. The Scope of discussion. The discussion and resolution shall be strictly confined to the charges preferred in the resolution. How can you go on adding? How can you discuss about the conduct of the Chief Minister and the conduct of the Rosaiah garu and Kiran Kumar Reddy. It is absolutely not necessary.

Especially, I can say that this Resolution itself is defective. You ought to have been rejected.
మ.12.10

ముఖ్యమంత్రిగారి గురించి, రోశయ్యగారి గురించి మాట్లాడడం ధర్మం కాదు. It is against the spirit of the resolution. You give ruling or give direction to the members with all defective resolution. వాళ్లకు డైరెక్షన్ ఇవ్వండి రిజల్యూషన్ ఇంత డిఫెక్ట్‌గా ఉన్నప్పటికీ ఆయన మీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించినప్పుడు విత్ ఆల్ డిఫెక్టివ్ రిజల్యూషన్ ఆయన మాగ్నానిమస్‌గా ఒప్పుకొని చర్చకు అనుమతించారంటే we must appreciate the impartiality of the Speaker. అది మరచిపోయి ఈవిధంగా మాట్లాడడం బాగాలేదు. దానికి స్పీకర్‌గారు పార్షియల్‌గా ఉన్నారు. ఆయన వ్యక్తిగతంగా మంచివాడు, తక్కిన విషయాలు లేవని చెప్పడం పద్ధతి కాదు, భావ్యం కాదు. సిహెచ్. రాజేశ్వరరావుగారులాంటి వారు ఈ విధంగా ఇంటర్‌ప్రిట్ చేసి ఈ రెజల్యూషన్‌ను తప్పుదోవ పట్టించి, అవకాశం కల్పించడం ధర్మంకాదని మనవి చేస్తున్నాను.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, అవన్నీ చదువుకొని వచ్చాము. పార్లమెంటరీ ప్రొసిజర్, ఏడవ చాప్టర్‌లో Independence and impartiality are the two important attributes of the Office of the Speaker. అది లేదని మేము ఒక్కొక్కటి పాయింట్‌గా చెప్పాము. లీడర్ ఆఫ్ ది హౌస్ ఒంటెద్దుపోకడ పోతుంటే స్పీకర్‌గారు కంట్రోల్ చేయడం లేదని చెప్పాము. శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రిగారు, నిండు సభలో నా చేయి తీసివేస్తాను, నరికి వేస్తాను అంటే నిస్సహాయుడై స్పీకర్‌గారు కుర్చీలో కూర్చుంటే ఏమనాలి? ఆ అభియోగం వారికి వినపడలేదా? గౌరవ స్పీకర్ సురేష్ రెడ్డిగారు మంచివారే. ఇంటికి వెళితే ఒక కప్పు కాఫీ ఇస్తారు కాని ఇక్కడ మైకు ఇవ్వరు. ఇంటికి వెళితే గౌరవిస్తారు, ఇక్కడ అగౌరవానికి గురవుతుంటే అడ్డం చెప్పరు. ప్రజా సమస్యల గురించి చర్చించాలంటే మాకు అవకాశాలు ఇవ్వరు. ఇక్కడ వ్యంగ్యాస్త్రాలతో, అవహేళనతో మాట్లాడుతుంటే కంట్రోల్ చేయవలసిన బాధ్యత స్పీకర్‌గారికి లేదా? బిఎసిలో ప్రతిపక్ష నాయకులకు ఎన్నిసార్లు అవమానాలు జరిగాయి? వారిని ఎన్నిసార్లు అవహేళనకు గురిచేశారు?

డిప్యూటీ స్పీకర్ః పది నిమిషాలలో ముగించండి. మధ్యలో ఇంటరప్షన్స్ టైమ్ కూడా ఇచ్చాను.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః నాకు ఇంకా సుమారు అర్ధ గంట సమయం కావాలి. తే.16.6.2007నాడు బిఎసిలో ఏమన్నారంటే 60 రోజులు సభ నడిపిస్తారా అంటే అరవై కాదు వంద అంటామా అని అవహేళనగా మాట్లాడుతారు. మరల తే22.05.2007నాడు ప్రతిపక్ష నాయకులు శీతాకాల సమావేశాలను పొడిగించమని కోరితే నీవు పుట్టినప్పటి నుండి నీ బ్రతుకు ఏమిటో తెలుసు, నోర్ముయ్, అధికారం మాది, మా ఇష్టం వచ్చినట్టు చేసుకుంటామంటే దానిని కంట్రోల్ చేయవలసిన అవసరం, బాధ్యత స్పీకర్‌గారికి లేదా? ఈ రోజు కౌల్ అండ్ షక్దర్, పార్లమెంటరీ ప్రొసిజర్స్ చెప్పేది ఏమిటంటే the Leader of the Opposition if he feels that the Government is trying to slide over an important issue. he can rightfully demand debate on that issue. ఎప్పుడైనా స్పీకర్‌గారు ఆలోచించారా? ప్రతిపక్ష నాయకునికి హక్కులున్నాయి. ఒక సమస్య చర్చకు పెడతామంటే మైకు కోసం పోరాడే దుస్థితి ఈ సభలో రావడం దురదృష్టకరం . క్వశ్చన్ అవర్‌కు స్పీకర్‌గారు సభలో కొత్త భాష్యం చెప్పారు. 12వ సభలో క్వశ్చన్ అధికారం పక్షం వేయడం గంటల కొద్దీ మమ్ములను తిట్టడం, ఆఖరికి సభా సంఘం లేదా కమిటీ వేయడం లేదా జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయడం ఈ విధంగా గతంలో ఎన్నోసార్లు జరిగింది. సింగిల్ సప్లిమెంటరీ కావచ్చు, మల్టిపుల్ ఆన్సర్స్, షార్ట్ నోటీస్

క్వశ్చన్స్ ఎన్ని వచ్చాయి? అదే విధంగా షార్ట్ డిస్కషన్స్, 304లు ఎన్ని వచ్చాయి? ఉదయం 8.30కు సభ ప్రారంభం అయితే నాలుగు గంటల వరకు మమ్ములను తిట్టి తిట్టి సభా సంఘాలు వేశారు. ఇప్పటికి 18 సభా సంఘాలు వేశారు. అవి రిపోర్టులు ఇచ్చాయా? క్వశ్చన్ అవర్ దుర్వినియోగం అవుతూవుంటే దానిని స్పీకర్‌గారు అరికట్టలేకపోయారు. మొన్న తే.1.9.2008 నాడు జగతి పబ్లికేషన్ గురించి క్వశ్చన్ ఉంటే ఆ క్వశ్చన్ రాకుండా అడిగిన దానినే అడిగి పది గంటలకు క్లోజ్ చేశారు. ఆ విధంగా ఎప్పుడైనా జరిగిందా? సభా సంఘాలు వేయడానికి ఎన్ని గంటలైనా చర్చిస్తారు. ఈ రోజు జగతి పబ్లికేషన్సు గురించి , సాక్షి పేపర్ గురించి , వాటి పెట్టుబడుల గురించి, అక్రమ పుట్టుక గురించి మాట్లాడుతామంటే మాకు అవకాశం ఇవ్వరు. మరల తే5.9.2008నాడు ఎస్‌సి, ఎస్‌టి ఉప ప్రణాళిక క్రింద షెడ్యూల్డ్ కులాల నిధుల మళ్లింపు గురించి మూడవ ప్రశ్న ఉంటే మొదటి ప్రశ్నకు సంబంధించి మూడు గంటలు డిస్కస్ చేసి వాటిని చర్చించే అవకాశం రాకుండా చేశారు. అటువంటి వాటికి స్పీకర్‌గారు సహకరిస్తే ఎలా? పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్‌కు సంబంధించి రూల్47 ప్రకారం పోస్ట్‌పోన్ చేస్తున్నారు. కాని మరల వాటిని అదే శాసనసభలో పోస్ట్ చేయాలి. కాని వాటి గురించి పట్టించుకోరు. 2001లో ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ వంద రోజులు సభ ఉండాలని అన్నారు. వారు కొత్తగా ముఖ్యమంత్రి అయినప్పుడు 80 రోజుల వరకు సభ నడిపిస్తామని చెప్పారు. కౌల్ అండ్ షక్దర్ నుండి ఒకటి మనవి చేస్తున్నాను. The Leader of the House makes proposal for the dates of summoning and prorogation of the House for the approval of the Speaker. ఎన్నడైనా ఈ ముఖ్యమంత్రిగారు 80 రోజులు సభ జరిపిస్తామని అన్నప్పుడు ఆ విషయాన్ని సభా నాయకుని దృష్టికి స్పీకర్‌గారు తెచ్చారా? నాలుగు సంవత్సరాల ఐదు నెలల్లో 237 రోజులు సభ జరిగింది. 500 స్వల్ప వ్యవధి ప్రశ్నలు, 304 క్రింద 500 రావాలి. కాని 179 ప్రశ్నలు, 304లు 25 , కాల్ అటెన్షన్‌లు 500 రావలసి ఉంటే 11 మాత్రమే వచ్చాయి. 304ను 344గా మార్చారు. 344 ఏ సెషన్‌లో రెండు, మూడుకు మించి రాకుండా చేశారు. ఆ విధంగా చర్చకు రాకుండా చేసింది ఛైర్ కాదా? ఈ లీడర్ ఆఫ్ ది హౌస్‌ను కూర్చోపెట్టి నడిపించే విధంగా చేశారు. ఈ విధానం మంచిది కాదని, తప్పని చెప్పలేని అసమర్థత స్పీకర్‌గారికి ఉంటే ఎలా అని అడుగుతున్నాను. మొన్న బిఎసిలో కూడా అనుకున్నాము. ఏ రోజు సబ్జక్ట్ ఆ రోజు పూర్తి చేయాలని చెప్పాము. గిరిజనుల సమస్యల గురించి, గ్రామ సేవకుల సమస్యల గురించి, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల గురించి, పంచాయితీ రాజ్ ఉద్యోగుల సమస్యలు, పశు వైద్యులు, వైద్యులు, ఉపాధ్యాయులు, చేతి వృత్తులు, పెరిగిన ధరలు మొదలైన సమస్యల గురించి చర్చించలేకపోయాము. పది రోజులలో 304 ఒక్కటి కూడా పోస్ట్ చేయలేదు. ఇది కరెక్టా? ధరలు పెరిగాయని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. వాటి గురించి చర్చించలేకపోయాము. 1700 సమస్యల మీద చర్చించే అవకాశం ఈ నాలుగు సంవత్సరాలలో ఉంది. ఎరువులు, కరెంట్ మొదలైన వాటి గురించి చర్చించి ఉంటే కొంతలో కొంత ప్రజలకు మేలు జరిగేది. రు.1.14000 కోట్లు బడ్జెట్ పెట్టారు. చాలమంది సభ్యులున్నారు. మొన్న క్యాబినెట్ మీటింగ్‌లో మా సభ్యులు అందరూ రెండవ, మూడవ స్థానానికి పడిపోయారు.

మ 12.20

ఇవాళ చర్చించినట్లు తెలుస్తుంది. ఒకవేళ స్పీకరు గారు ప్రభుత్వానికి సరైన అడ్వయిజ్ ఇచ్చి వుంటే, ఒక లక్షా పధ్నాలుగు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌పై చర్చలకు మీరు అనుమతించి వుంటే ప్రజల సమస్యల మీద పదహేను వందల చర్చలు ఒకవేళ జరిగే అవకాశం ఇచ్చి వుంటే కొంతలో కొంత వీళ్లు మెరుగుపరుచుకొనే అవకాశం వుండేది కదా. ఆ అవకాశం కూడా మీరు ఇవ్వలేదని చెప్పి తెలియజేస్తున్నాను. లీడర్ ఆఫ్ ది హౌస్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. బాధ్యత మొత్తం వారిదే. ఇవాళ శాసన సభ్యులది అంటే కూడా

తప్పు. వేరే వాళ్ల మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ అన్ని పద్దులు గిలిటన్ అవుతున్నాయి, ప్రభుత్వం దానికి సిగ్గు పడాలి. అలాంటి దానికి మీరు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదు. గతంలో లీడర్ ఆఫ్ ది హౌస్ స్పీకరు గారి దగ్గరకు వచ్చి పద్దులు ఈ విధంగా గిలిటన్ కావద్దు, ఈవెనింగ్ సెషన్ అయినా పెట్టండని స్పీకరు గారికి చెప్పేవాళ్లము మేము. మేము మంత్రులుగా వున్నప్పుడు చెప్పి ఈ పద్దుల మీద చర్చలు జరిపించే వాళ్లము. రాత్రి పదకొండు, పన్నెండు గంటల వరకూ కూర్చున్న దినాలు వున్నాయి. కానీ ఎన్నడూ మీరు ఆ ప్రయత్నం చేయలేదని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. ఒకటిన్నర గంటలు అయింది అంటే ముఖ్యమంత్రి గారు గడియారం చూపించి మీకు చేయి జాపితే ఎంత ప్రాముఖ్యత వున్న చర్చ అయినా ఇక్కడ జరుగుతున్న దానిని పక్కన పెట్టాలి, అడ్జర్న్ చేసుకొని వెళ్లిపోవాలి, ఒకటిన్నరకు ఆకలి అవుతుంది. తరువాత హౌస్ వుండదు. 2006వ సంవత్సరంలో కూడా అప్రొప్రియేషన్ బిల్లును ప్రతిపక్షాలు ఏవీ లేకుండానే ఆమోదింపజేసుకొన్న ఘనత కూడా ఇవాళ మీకే దక్కుతుంది. ఈ రోజు స్పీకరు గారు ఒకటి చెప్పాలి. గౌరవనీయులైన సభ్యులు శ్రీమతి డి.కె. అరుణ గారు, శ్రీ కె. రాములు గారు, శ్రీ పటోళ్ల శశిధర్ రెడ్డి గారు వున్నారు సమాజ్‌వాదీ పార్టీలో. వాళ్లు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పబడుతున్నారని చెప్పి ఆ యొక్క పార్టీలో లెటర్లు ఇచ్చారు వాళ్ల మీద. వీళ్లు సియల్‌పిలో కూర్చుంటారు. అది స్పీకరు గారికి తెలిసిన నగ్న సత్యం. ఇక్కడేమో అసెంబ్లీలో ప్రతపక్ష హోదా అనుభవిస్తారు. బయటకు వెళితే మాత్రం ప్రభుత్వ సహకారాలు అనుభవిస్తారు. ఈ రోజు ఎట్లా వుందంటే - "Thanks for the Speaker. Those Hon'ble Members are enjoying the privileges of the ruling party and prestige of opposition." ఎట్లా అధ్యక్షా ఇది? ఇదింకా ఘోరమైనది. ఎన్నికలకు ముందు టిఆర్‌యస్‌తో పొత్తు పెట్టుకున్నారు.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : వాళ్లు మాట్లాడతారు కూర్చోండి.

డా.యన్. జనార్ధన రెడ్డి : ఎన్నికల ముందు టిఆర్‌యస్‌తో పొత్తు పెట్టుకొని కుర్చీలో కూర్చునేంత వరకూ ఓడ మల్లయ్య, కుర్చీలో కూర్చున్నాక బోడ మల్లయ్య. ఈ రోజు వీళ్ల అవసరం తీరిపోయింది. ఇవాళ ముఖ్యమంత్రి గారు కుర్చీలో కూర్చోబెట్టిన వాళ్లనే చీల్చి, పూర్తిగా అప్రజాస్వామికంగా చేస్తే ......

( అంతరాయం )

ఏ పర్పస్‌తో ఎన్నికయ్యారు? ఎన్నికలయ్యాక దానిని చూపించే కార్యక్రమాన్ని స్పీకరు గారికి అది తగునా అని నేను సూటిగా మిమ్ములను అడుగుతున్నాను. ఈ ఛైర్‌కు తగునా ఇది? టిఆర్‌యస్‌ను ఈ విధంగా మీరు వినియోగించుకోవడం కరెక్ట్ కాదని చెప్పి నేను అడుగుతున్నాను. అదే విధంగా స్పీకరు గారు సభలో Anti Defection Bill కు సంబంధించి ........

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, ఒక్క మాట. మీరు చెప్పేది చెప్పేసి గమ్మున అయిపోతే ఎట్లా? టిఆర్‌యస్ వాళ్లు అంటున్నారు. వాళ్లు పిటీషనర్‌లు. మళ్లీ ప్రతివాదులు. వాళ్లు వాయిదాలు అడిగారా? వాళ్లు ఆ వాయిదాలు అడిగి వాళ్లలో వాళ్లు చర్చించుకొని కూడా కరెక్ట్ సమాచారం స్పీకరు గారికి ఇస్తే దాని మీద నిర్ణయం తీసుకోరా? ఇంతవరకూ అటువంటి ప్రతిపాదన గానీ, ఒక నిర్ణయం గానీ స్పీకరు గారికి రాలేదు.

పిటీషనర్స్ వాయిదా అడిగారు. ప్రతివాదులైన వాళ్లూ వాయిదా అడిగారు. వాళ్లు చర్చలలో వున్నారు, కన్‌ఫర్మ్‌గా ఏమీ చెప్పలేదు. పాయింట్ రెయిజ్ చేశారు కాబట్టి చెప్పవలసి వచ్చింది. వేరే ఏమీ లేదు, మీరు మాట్లాడండి.

డా.యన్. జనార్ధన రెడ్డి : రెండు సంవత్సరములు పట్టింది.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : నేను చెప్పాను, మీరు మాట్లాడండి. కూర్చోండి రాజేందర్ గారూ. మీ సమస్య కాదండీ. మీరు మళ్లీ రిటన్‌గా ఇవ్వాలి. మీరు చెప్పండి.

డా.యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రెండు సంవత్సరముల క్రింద వీళ్లు నోటీసులు ఇచ్చారు. సుప్రీం కోర్టు కూడా తీర్పు ఇచ్చింది. స్పీకరు గారిని డిసైడ్ చేయమనలేదు. ఇక్కడ ముఖ్యమంత్రి గారు డిసైడ్ చేయలేదు. లీడర్ ఆఫ్ ది హౌస్ కూడా ఏమీ చర్యలు తీసుకోని అసమర్ధత కూడా వుంటే ఎట్లా? ఈ రోజు నేను ఒకటి అడుగుతున్నాను. దీనిలో పక్షపాత ధోరణికి, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించినందుకు Kaul & Shakdhar ఒక పేరాగ్రాఫ్ చదివి వినిపిస్తాను.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : రాములు గారూ, కూర్చోండి.

DR.N. JANARDHANA REDDY: Though his powers and duties have been laid down in the rules and to some extent in the Constitution, the rules, which he has to administer are of a elastic character and in some matters he has to exercise his discretion. His duties are very arduous and in their discharge he must be actuated by a sense of a justice and fairness uninfluenced by without prejudice. He has to impress the House generally with confidence in the soundness and impartiality of his judgements with the conviction that he considers himself the conscience and guardian of the House. ఇక్కడ ఏమి జరుగుతుంది? ఎక్కడైనా మీరు ఛైర్‌లో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారా? ఇవాళ ప్రతిపక్ష సభ్యులకు మైకు ఇవ్వరు. మాకు మైకులు ఇచ్చినా కట్ చేస్తున్నారు. ఇదే జరుగుతా వుంది. మేము మాట్లాడుతూ వుంటే మధ్యలో మీరు వస్తారు. మేము రెండు వర్డ్స్ మాట్లాడితే దానిలో ఒకటి, రెండు మీవి వుంటాయి. అధికార పక్షం వాళ్లు మాట్లాడుతూ వుంటే మాత్రం ఫ్రీగా మైకు ఇస్తారు. ఇవాళ అధికార పక్షం వాళ్లు మాట్లాడుతూ వుంటే వాళ్లకు మీరు ఉదారంగా మైకు ఇస్తారు. ఇంకొకటి ఏమంటే ఈ రోజున నేను మనవి చేస్తున్నాను. ఈ అధికార పక్షం సభ్యులు మంత్రుల మాదిరిగా సమాధానాలు ఇస్తూ వుంటే, మీరు వారించరు. వారు మంత్రులు కాదు. వారు ఓత్ తీసుకోలేదు. కేవలం మా మీద ఆరోపణలు చేసేటందుకు, వాళ్ల యొక్క సమస్యలు మాట్లాడడానికి హౌస్‌కు రాలేదు. కేవలం మా మీద దాడి చేయడం, ఎదురు దాడి చేయడం, మా మీద ఆరోపణలు చేయడానికి వస్తున్నారు. కానీ దాని మీద మీరు సభలో అనుమతిస్తున్నారని మా బాధ. ఈ రోజున మంత్రులు వాళ్ల సబ్జెక్ట్ మీద క్వొశ్చన్‌కు ఆన్సర్ ఇవ్వరు. కానీ మా మీద ఎదురు దాడి చేస్తున్నారు, మీరు ఎలౌ చేస్తున్నారు. ఏనాడూ మీరు సమాధానం ఇప్పించేటటువంటి ప్రయత్నం చేయడం లేదనేది మా బాధని మనవి చేస్తున్నాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : స్పీడ్‌గా చెప్పండి.

డా.యన్. జనార్ధన రెడ్డి ః ఒక పది, పదిహేను నిమిషాలు ఇవ్వండి. వేంపల్లి ఇడుపులపాయ భూముల గురించి మాట్లాడుతూ వుంటే రోశయ్య గారు ఒంటికాలి మీద లేచారు. ఏ విధంగా మమ్ములను వారు మాట్లాడారు. 14.12.2006నాడు నా మీద లేచారు. వాటిని ఒకసారి గుర్తు చేసుకోవాలని చెబుతున్నాను. 18.12.06నాడు ప్రతిపక్ష నాయకులపై ముఖ్యమంత్రి గారు మామీద సభ్యులతో ఆరోపణలు చేయిస్తారు. ఇక్కడ నాకు ఒకటి మీరు క్లారిఫై చెయ్యాలి. In Lok Sabha the Parliamentary Affairs Minister will act as the Whip and in Rajya Sabha the State Minister for Parliamentary Affairs will act as the Whip. ఇక్కడ కిరణ్‌కుమార్ రెడ్డి గారు Chief Whipగా వున్నారు, విప్స్ వున్నారు. ప్రతి దానికీ రోశయ్య గారు లేస్తారు. He is only the Minister for Legislative Affairs. శాసనసభా వ్యవహారాల మంత్రి. మాకు కావలసిన వసతులుకు సంబంధం కానీ, ప్రతి దానికీ ఆయన లేచి మాట్లాడతారు. ఇవాళ దానిపైన వారు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. చెబితే మీరు చెప్పండి, మాకు అది లేదు. తరువాత మైకు ఇవ్వరు. 4.10.2005 నాడు 10.15 గంటలకు సభ ప్రారంభమైంది. సభ్యులందరూ ఎంత గగ్గోలు పెట్టినా ఒక్క నిమిషం కూడా మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వలేదు. మీరు 20 నిమిషాలు మాట్లాడారు. ఇవ్వాళ టి.వి.లు చూస్తూ వుంటే వాళ్లంతా కేవలం ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గరకు వచ్చినప్పుడు ఈటివి వాళ్లు, వాళ్లు ఏమి చెబితే అది ప్రసారం చేస్తారు. భక్తి ఛానల్ ప్రసారం చేస్తారు. కానీ ఇక్కడి ప్రజల సమస్యల కోసం మేము పోరాడుతున్న విషయాలు మాత్రం చూపడం లేదని చెప్పి, అదే విధంగా చాలాసార్లు ఏకాగ్రతకు భంగం చేసే విధంగా స్పీకరు గారి ఛైర్ ప్రవర్తిస్తూ వుంటుంది. మేము చాలా మంచిగా సబ్జెక్ట్‌లోకి పోతూ వుంటే మధ్యలో ఏదో కలుగజేసుకొని మా యొక్క సబ్జెక్ట్ అంతా డీవియేట్ చేయడానికి ప్రయత్నం చేయడం, ఇది కూడా బాధాకరంగా వుంది, ఇది కూడా తగదు.

మ. 12.30

అదే విధంగా సభ్యులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారు. పరిటాల రవి గారు తనకు రక్షణ కల్పించమని మా నాయకుడితో వచ్చి మీకు అనేక సార్లు మొర పెట్టుకున్నారు. ఆయనకు రక్షణ కల్పించండి అని మీ నోటి వెంట రాకపోవడం దురదృష్టకరం. ఈరోజు మేము ఒక సభ్యుడిని పోగొట్టుకున్నాము. దానికి బాధ్యత వహించవలసింది ఛైర్ కాదా అని సూటిగా అడుగుతున్నాను. సభ్యుల యొక్క హక్కులను మీరు కాపాడలేకపోతున్నారు. మేము ఎన్నో సార్లు ప్రివిలేజ్ మోషన్స్ ఇచ్చాము. అవన్నీ మీ దగ్గర ఉన్నాయి. సీతాపతి గారి మీద మా గౌరవసభ్యులైన మారుతి గారు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. మేము వరంగల్ కలెక్టర్ పైన ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. అవి ఎక్కడికి వెళ్లాయో తెలియదు? ముఖ్యమంత్రి గారి మీద మేము ప్రివిలేజ్ మోషన్స్ ఇచ్చాము. అవి ఎక్కడికి వెళ్లాయో తెలియదు? మంత్రుల మీద ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్స్ ఎక్కడికి వెళ్లాయో తెలియదు. మొన్న, మీ మీద ...... శాసనసభలో ఏదో చర్చ జరిగింది అని ఆయన డైరెక్ట్‌గా స్పీకర్‌ని అన లేదు, చర్చ ఇట్లా జరిగిందని కార్యకర్తలకు వివరించారు. ఆ విషయం పత్రికలలో వచ్చింది, టీవీ ఛానెల్స్‌లో వచ్చింది. దానిని తొందరగా, ఆగమేఘాల మీద ముందుకు తెచ్చారు. ఎందుకంటే, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు ప్రకాశం జిల్లా ఆయన, ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ ప్రకాశం జిల్లా ఆయన, ఆ కమిటీలో నలుగురు మెంబర్స్ ప్రకాశం జిల్లాకు చెందిన వారు. వారు పర్సనల్‌గా తీసుకొని, ఆగమేఘాల మీద చర్య తీసుకున్నారు. ఎందుకు ఆ సమ్మరీ ట్రయల్ చేశారని అడుగుతున్నాను. మీకు చట్టాలు లేవా? కమిటీకి విట్‌నెస్‌లను విచారించే హక్కు లేదా? హౌస్ బయట జరిగిన విషయం పై టీవీ ఛానెల్స్ వాళ్లను పిలిచి విచారించారా? పేపర్స్ వాళ్లను పిలిచి విచారించారా? ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని అమలు చేశారు. డిబేట్ లేకుండా చెయ్యడం, మాకు మాట్లాడే

అవకాశం ఇవ్వకుండా చెయ్యడం న్యాయమా అని స్పీకర్ గారిని ప్రశ్నిస్తున్నాను. మీరు చదువుకున్న వారు, అడ్వొకేట్. విట్‌నెస్‌ను విచారించే అధికారం మీకు ఉన్నప్పుడు ఎందుకు చెయ్యలేదని అడుగుతున్నాను. సుప్రీంకోర్టులో ఇటువంటివి జరగలేదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : ప్రివిలేజ్ కమిటీ ఒక నిర్ణయం తీసుకొని, హౌస్ ముందు పెట్టిన తరువాత హౌస్ ఒక నిర్ణయం తీసుకుంది. దానిని as it is గా స్పీకర్ అంగీకరిస్తారు. దానిని రద్దుపరచడానికి, ఆల్టర్ చెయ్యడానికి స్పీకర్ గారికి ఎటువంటి అవకాశం లేదు.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, మనం డిబేట్ చేసుకోలేదు. మాకు అవకాశం ఇవ్వలేదు. "Parliamentary Procedures by Subhash C. Kashyap - Page No.286" - **'Period of Suspension' - 16.1 - Maximum period of suspension of a Member from the service of the House can be for the remainder of the session only.'**

On 13th April, 1963 a Member viz., Joechim Alwa moved a motion that Mr. Ajwail be suspended from the service of the House till the end of the year. The Speaker observed that the longest period for which a Member could be suspended was for the remainder of the session and not till the end of the year. The motion was then amended by the Member and adopted by the House in the amended form.

మీకు ఈ విషయం క్లియర్‌గా తెలిసిందే. స్పీకర్ గారికి తెలియదా?

(ఈ సందర్భంగా శ్రీ గాదె వెంకటరెడ్డి తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

DR.N.JANARDHAN REDDY: I am not yielding. వారికి అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడమనండి. మేము అలిగేషన్స్ పెట్టలేదు. నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడిని విమర్శించడం, హేళనగా మాట్లాడడం లీడర్ అఫ్ ది హౌస్‌కు తగునా అని వారు అనలేదు. దానికి మీరు నిశ్శబ్ధంగా కూర్చున్నారు. దానిని మీరు ఏ విధంగా అడ్డుకోలేదు. ఇదేనా డిగ్నిటీ అండ్ డెకోరమ్‌కి నిదర్శనం? అధ్యక్షా, మహాభారతంలో ఒక సంఘటన చెబుతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : మీరు రెండు నిమిషాలలో ముగించండి.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : పది నిమిషాలలో ముగిస్తాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : మీరు రెండు నిమిషాలలో ముగించండి. ఛైర్‌కి కో ఆపరేట్ చెయ్యాలి మీరు.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, మహాభారంలో ఒక కథ చెబుతాను. యమధర్మరాజు భీష్ముడిని నరకానికి తీసుకెళ్లాడంట. అక్కడ దుర్యోధనుడు ఉన్నాడు, అప్పుడు భీష్ముడు దుర్యోధనుడితో ఏమయ్యా, నేను ఏ పాపం చేసానని నన్ను దుర్యోధనుడితో సమానంగా నరకానికి తీసుకొచ్చావు, నేను పెళ్లి కూడా చేసుకోలేదు అని అన్నాడంట ! అప్పుడు యమధర్మరాజు, నీవు ద్రౌపది వస్త్రాపహరణ రోజు సిగ్గుతో తలవంచుకొని కామ్‌గా ఉన్నావు, దానిని అడ్డుకోలేదు, అనేక పాపాలు దుర్యోధనుడు చేస్తుంటే దానిని అడ్డుకోలేదు, అందుకే నీకు ఈ

పాపం అంటగట్టాము, అందుకే ఈ నరకానికి తీసుకురావలసి వచ్చింది అని చెప్పాడంట ! దుర్యోధనుడి లాంటి వారిని సపోర్ట్ చేసినందుకే, స్పీకర్ గారి మీద ఈ తీర్మానం పెట్టవలసి వచ్చింది, యమధర్మ రాజు మాదిరిగా తనను కూడా నరకానికి తీసుకురావలసి వచ్చింది. గౌరవనీయులైన కిషన్ రెడ్డి గారు మీ ప్రవర్తన వల్ల హౌస్‌లో అవమానానికి, అవహేళను గుర్తై రాజీనామా చేసి ఆ పత్రాన్ని మీ టేబుల్ మీదకి పంపిస్తే, మీ ప్రవర్తన ఏ విధంగా ఉందో మీరు ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పై 18 రోజులు చర్చ జరిగింది. స్పీకర్ ముందు ఫైల్స్ పెట్టమన్నాము. ఫైల్స్ పెట్టించలేదు. లోకాయుక్త లో ఉన్నాయి అన్నారు. కాగ్ రిపోర్ట్ వచ్చింది. ముఖ్యమంత్రి గారికి కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లెటర్ రాసినా, దానిపై ఇక్కడ చర్చకు అవకాశం ఇవ్వలేదు. పి.ఏ.సికి ఫైల్స్ పంపించారా? లోకాయుక్త ఆఫీసు ఇక్కడే బషీర్‌బాగ్ దగ్గర ఉంది. ఒక క్షణంలో సర్టిఫైడ్ కాపీస్ ఇవ్వమంటే ఇస్తారు. వారి దగ్గర ఒకే కాపీ ఉంటుందా? అయిదారు కాపీలు ఉంటాయి కదా ! 359 కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని ఏ ఫైల్స్ ఆదారంగా పి.ఏ.సి నిర్ణయానికి వచ్చిందో ఆ ఫైల్స్‌ను కూడా పెట్టకపోవడం, మీరు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నేను మనవి చేస్తున్నాను. ఇక సరసాదేవి విష యం. సర్వ శిక్ష అభియానో లేక సర్వ భక్ష అభియానో తెలియదు. ఫైల్స్ రాకాపోవడం పై చర్యలు ఉండవు. ఇక ఓబుళాపురం మైనింగ్. మీరు మమ్మల్ని ఓబుళాపురం పంపించారు. పంపించక ముందు ఫైల్స్ ఇవ్వమని అన్నాము. ఇక్కడ ఇవ్వలేదు. అక్కడకు వెళ్లినతరువాత ఇస్తామని అన్నారు. అనంతపూర్‌లో కూడా ఇవ్వలేదు. అక్కడ నుండి వచ్చినతరువాత ఇస్తామని అన్నారు, ఇవ్వలేదు. మీకు లెటర్ పెట్టినా ఇవ్వలేదు. వేల కోట్ల రూపాయలు దోపిడీ జరుగుతుందని చెప్పాము. మీరు ఫైల్స్ పెట్టించలేదు. 4.10.07 నాడు ఆ ఫైల్స్ తెప్పించ లేదు. ఇంతకు ముందు సభలో ఫైల్స్ పెట్టిన సందర్భాలు లేవా? మా మీద అయితే కమిటీల మీద కమిటీలు వేస్తారు. ప్రభుత్వం మీద ఎప్పుడైనా హౌస్ కమిటీ వేశారా? ఒక ఫైల్ అయినా పెట్టించారా? పేద ప్రజలకు సంబంధించి వేల కోట్ల రూపాయాల దుర్వినియోగానికి బాధ్యత మీది కాదా అని అడుగుతున్నాను. ఇంకొకటి ఉంది. మేము ఎంత మొర పెట్టుకున్నా మాకు మైక్ ఇవ్వరు.

మ.12.40

లేకపోతే ప్రభుత్వ వెర్షన్ ఉంటే ఒకటిన్నరవరకు తీసుకవెళతారు. ఆ తరువాత ఒకటిన్నర అయింది కాబట్టి భోజనానికి సమయం అయిందని వెళతారు. దానితో మా వెర్షన్ రాకుండా పోతుంది. ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారు చెబుతారు. ఎన్నో విషయాల్లో హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసింది. సుప్రీంకోర్టు ఆ స్ట్రిక్చర్స్‌ను తీసివేయలేదు. మీకు కావాలంటే ఆ తీర్పు ప్రతులను నేను పంపిస్తాను. ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రతిసారి మాట్లాడినపుడు చెబుతారు. సుప్రీంకోర్టు మమ్మల్ని తప్పు పట్టిందని అంటారు. కానీ వారికి మాత్రం హైకోర్టు క్లీన్ చిట్ ఇచ్చినట్లు చెబుతారు. రికార్డ్సు స్ట్రైట్ చేసే అవకాశం మాకు అసెంబ్లీలో ఇవ్వాలి. ముఖ్యమంత్రి మాట్లాడడానికి సమయమిస్తారు కానీ మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదు.

మేడం డిప్యూటీ స్పీకర్ : జనార్ధనరెడ్డిగారూ, మీరు తొందరగా ముగించండి. మైక్ కట్ చేస్తే మీరు బాధపడతారు.

డా. నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, అయిదు నిమిషాలు సమయం ఇవ్వండి.

(మంత్రి శ్రీ కె.లక్ష్మీనారాయణ మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ : జనార్థనరెడ్డిగారూ, రెండు నిమిషాల్లో ముగించండి.

( రవాణా శాఖ మంత్రి శ్రీ కె.లక్ష్మీనారాయణ నుంచి అంతరాయం)
ఆయన ఈల్డ్ కావడంలేదు. మీరు తరువాత మాట్లాడుదురు కూర్చోండి.

డా. నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, వారిని తరువాత సమయం తీసుకొని మాట్లాడమని చెప్పండి. నేను ఈల్డ్ కావడంలేదు. స్పీకర్‌గారు అసెంబ్లీలో.................

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, జనార్థనరెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం మీద అనేక ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణల్లో స్పీకర్‌గారు చూస్తున్నారు కాబట్టి, మేం స్పీకర్‌గారిమీద అవిశ్వాస తీర్మానం పెట్టామని చెప్పారు. వారు చేసిన ఆరోపణలమీద ప్రభుత్వం తరపునుంచి సమాధానం ఇవ్వడానికి సమయమివ్వాలి. నాలుగున్నర సంవత్సరాలలో ఈ సభలో జరిగిన ప్రొసీడింగ్స్ మొత్తంమీద కూడా వారు చెబుతూ వచ్చారు. రెఫర్ చేసినపుడు ప్రభుత్వంనుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది. ఈ విషయంలో ప్రభుత్వ వివరణ కూడా ప్రజలకు తెలియాలి.

మేడం డిప్యూటీ స్పీకర్ : ఆ విషయాన్ని సభా వ్యవహారాల మంత్రి చూసుకుంటారు. జనార్థనరెడ్డిగారూ, మీరు మాట్లాడి తొందరగా ముగించండి.

డా. నాగం జనార్థనరెడ్డి : అధ్యక్షా, నేను చిన్న ఉదాహరణ చెబుతాను. ఈ సభలోని ఒక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రాజారాంచందర్ తప్పుడు మెడికల్ బిల్లులు పెట్టి మూడు లేదా నాలుగు లక్షల రుపాయలు రీయింబర్స్ చేసుకొన్న విషయంలో హైకోర్టు సదరు సభ్యులపై తగు చర్య తీసుకోమని చెప్పింది. కానీ అతనిమీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. ఎందుకంటే అతను వారి పార్టీ సభ్యుడు. కానీ కరణం బలరామ కృష్ణమూర్తి అవతలి పార్టీ సభ్యుడు కాబట్టి వారిమీద చర్య తీసుకోవచ్చు. పార్లమెంట్‌లో ప్రశ్నలు వేయడానికి యాభై వేల రూపాయలు తీసుకుంటే తక్షణమే వారిని సభనుంచి డిస్మిస్ చేసి వారి స్థానాల్లో మరలా ఎన్నికలు పెట్టారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటువేసిన ముగ్గురిని ఇప్పటికే సస్పెండ్ చేశారు. మిగిలిన సభ్యుల విషయమై ఇంకా విచారణ జరుగుతున్నది. అక్కడ జరిగిన విషయంలో డిస్క్వాలిఫై చేశారు గానీ, అసెంబ్లీలోని సభ్యులు ఎవరికైనా ఓటు వేసుకోవచ్చు. వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరినైనా బలపరచవచ్చు. అటువంటివారిమీద చర్యలు ఉండవు. ఈ స్పీకర్‌గారిని ఈ సభలో ముఖ్యమంత్రిగారు సపోర్ట్ చేస్తున్నారు కాబట్టే, వారి కనుసన్నల్లో వీరు మెలుగుతున్నారు. వారి ఆదేశాలమేరకు సభ నడుస్తుంది గానీ, ప్రజాస్వామ్యబద్ధంగా నడవడంలేదు.

నేను లేవనెత్తిన అంశాలు ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తాయని, ప్రజల పక్షాన పోరాడే పార్టీల హక్కులు పరిరక్షిస్తాయని భావిస్తున్నాను. సభ్యులందరూ ఈ విషయంపట్ల రాజకీయాలకు అతీతంగా ఆలోచించమని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయమని, చరిత్రలో నిలచిపొమ్మని కోరుతున్నాను. ఇప్పటికైనా స్పీకర్ గారు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే దిశగా ఆలోచించమని, నైతిక విలువలు కాపాడమని కోరుతూ, ఉన్నత ప్రమాణాలను నిలబెట్టేందుకు తక్షణమే స్పీకర్ బాధ్యతలనుంచి వైదొలగాలని కోరుతున్నాను. ఒక్క నిమిషం కూడా మీరు పదవిలో ఉండడానికి అర్హత లేదని నేను స్పీకర్‌గారికి మనవిచేస్తున్నాను. తక్షణమే ఇక్కడకు వచ్చి స్పీకర్‌గారు

మేం అడిగిన ప్రశ్నలన్నింటికీ నేరుగా సమాధానం చెప్పమని డిమాండ్ చేస్తున్నాను. మీకు అర్హత లేదని, ఒక్క క్షణం కూడా ఈ సీటులో కూర్చోడానికి అర్హులు కారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరచసాగారు)

(శ్రీ గాదె వెంకటరెడ్డి మాట్లాడే అవకాశం ఇవ్వాలని పదే పదే కోరసాగారు)

(వారికి అవకాశం ఇస్తే మాకు కూడా అవకాశమివ్వాలని తెలుగుదేశం సభ్యులు కూడా కోరసాగారు)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఇవాళ ఏ రాజకీయ కారణాలకోసమో, పార్టీ ప్రయోజనాలకోసమో ఈ అవిశ్వాస తీర్మానం .......

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, నాగం జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ ప్రివిలెజ్ కమిటీ సభ్యులమీద ఆరోపణ చేశారు. కమిటీ సభ్యులలో ఎక్కువ మంది ఒంగోలుకు చెందినవారనే పద్ధతిలో మాట్లాడడం జరిగింది. అలా మాట్లాడడం పద్ధతిగా లేదు కావున నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ కమిటీలో ఒంగోలువారే కాదు, మిగతా జిల్లాలవారు కూడా ఉన్నారు. రౌతు సూర్యప్రకాశరావు తూర్పుగోదావరి జిల్లాకు, శ్రీమతి కె.ప్రభావతమ్మ కడప జిల్లాకు, ఎస్.రంగరాజు విశాఖపట్నం జిల్లాకు, సుజయకృష్ణ రంగారావు విజయనగరం జిల్లాకు, ఎన్.సుబ్రహ్మణ్యంగారు నెల్లూరు జిల్లాకు, ఎస్వీ సుబ్బారెడ్డి కర్నూలు జిల్లాకు శ్రీ జూలకంటి రంగారెడ్డిగారు నల్గొండకు చెందినవారు. కరణం బలరామకృష్ణమూర్తిగారు ప్రకాశం జిల్లాకు చెందనవారు. ప్రకాశం జిల్లాకు చెందినవారు రవికుమార్ మార్టూరుకు, పగడాల రామయ్యగారు గిద్దలూరుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరంతా కమిటీలో శాశ్వత సభ్యులు. ఈ కమిటీలో ప్రత్యేకాహ్వానితులుగా చిట్టెం రామ్మోహనరెడ్డి, ద్రోణంరాజు శ్రీనివాసరావు, డి.సి.గోవిందరెడ్డి ఉన్నారు. వారందరూ కూడా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందినవారు. ఈ విషయంలో చాలా స్పష్టంగా బలరామకృష్ణమూర్తిగారికి యాంపుల్ ఆపర్చ్యునిటీస్ ఇచ్చాం . కర్టెసీగా నేను అన్న మాట తప్పు అని క్షమాపణ కోరితే, క్షమించాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డిగారు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రంగారెడ్డిగారు మరొక పార్టీనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వారందరూ కూడా ఈ కమిటీలో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయమేమంటే ఆవిషయంలో బ్రీచ్ ఆఫ్ ప్రివిలెజ్ ఉందని, కంటెంప్ట్ ఆఫ్ ద హౌస్ ఉందని నిర్ణయించారు. కానీ ఇదేదో కాంగ్రెస్ పార్టీవారు, ప్రకాశం జిల్లాకు చెందిన సభ్యులని చెప్పడం కాదు.

(అంతరాయం)

కమిటీలోని పదమూడు మంది సభ్యులు కలసి తీసుకొన్న నిర్ణయం . అంతేగానీ పనిష్మెంటును నేను వ్యక్తిగతంగా ఇవ్వలేదు. సభ్యులందరి అభిప్రాయలు తెలుసుకొని, రికార్డు చేయించి తీసుకొన్న నిర్ణయమే గానీ, ఒంగోలువారు కావాలని చేశారనే అభియోగం తప్పు. ఈ నిర్ణయంతో స్పీకర్‌గారికి సంబంధంలేదు. ప్రివిలెజ్ కమిటీ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాం . ఆది పూర్తిగా సభా ధిక్కారం. The Committee's proceedings cannot be questioned here. అయిపోయిన విషయాన్ని మరలా లేవనెత్తి, ఇప్పుడు స్పీకర్‌గారిని ఈ విషయంలోకి లాగే ప్రయత్నం చేయడం పద్ధతిగాలేదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఈ విషయంలో స్పీకర్‌గారికి సంబంధంలేదు. ఇది కేవలం అసెంబ్లీ తీర్మానం మాత్రమే. (మైక్ కట్ చేయబడింది).

మేడం డిప్యూటీ స్పీకర్ : కమిటీ మీద, కమిటీ సభ్యులమీద ఇప్పుడు చర్చ జరగడంలేదు. మీరు కూర్చోండి. ఒంగోలు అని ప్రస్తావించినందుకు మీరు సమాధానం చెప్పారు.

(తెలుగుదేశం సభ్యులు ఒకసారి మాట్లాడే అవకాశమివ్వాలని పదే పదే కోరసాగారు)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి.

మేడం డిప్యూటీ స్పీకర్ : వారు అరుస్తారు. మీకు సమయం, మైక్ ఇచ్చాం కాబట్టి మీరు మాట్లాడండి.

(శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డి ఒక్క నిమిషం మాట్లాడడానికి సమయం ఇవ్వాలని కోరసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ : కమిటీలో ఉండే సభ్యులందరూ మాట్లాడతారు. వారు కూడా లేస్తారు. వారి క్లారిఫికేషన్ అయిపోయింది కాబట్టి మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

Kindly co-operate with me.

(అంతరాయం)

ఏమిటండీ, బెదిరించినట్లు ఎందుకు అరుస్తారు?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడం డిప్యూటీ స్పీకర్ : ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్. ముందు మీ పార్టీ సభ్యులను కూర్చోపెట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి. (తెలుగుదేశం పార్టీకి చెందిన ఇతర సభ్యులనుద్దేశించి) నేను ఆయనకు అనుమతిచ్చాను, మీరు కూర్చోకపోతే ఎట్లా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డికి మైక్ ఇవ్వాలని పదే పదే కోరసాగారు)

మీ పార్టీ శాసనసభా పక్ష నాయకులు, ప్రతిపక్షనాయకులు కూడా సభలో ఉన్నారు. ఆయనకు (అచ్చెన్నాయుడుకు) అనుమతిచ్చాను కాబట్టి మీరు కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డికి మైక్ ఇవ్వాలని పదే పదే అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

సుబ్బారెడ్డిగారూ, మీరు కూర్చోండి.

మ.12.50

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, పెద్దలు గాదె వెంకటరెడ్డి గారు ప్రివిలేజ్ కమిటీ గురించి తాము చేసిన విషయాలన్నీ చెప్పారు. ఆయన పెద్దలు, ఆయనంటే నాకు చాలా గౌరవం. మీరు చరిత్రలో నిలిచి పోతారని కూడా ఆయన గురించి చెప్పాను. ప్రివిలేజ్ కమిటీకి మేము కొన్ని వందల నోటీసులు ఇచ్చాము.నాలుగున్నర సంవత్సరాలు అయింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆ విషయం జనార్ధనరెడ్డి గారు చెప్పారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు, ఏ పాయింటో కరెక్టుగా చెప్పండి.

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, దాని గురించే చెబుతున్నాను. మేము కొన్ని వందల నోటీసులు ప్రివిలేజ్ కమిటీకి ఇచ్చాము. ఇంత వరకూ ఒక్క దాని మీద కూడా చర్యలు తీసుకోలేదు. మా జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లుగా రాజా రాంచందర్ గారి మీద హైకోర్టు డైరెక్షన్ ఇచ్చినా సరే చర్య తీసుకోలేదు. టిఆర్ఎస్ సభ్యులు పది మంది విప్‌ను వయొలేట్ చేసి బయటికెళితే వారి మీద కూడా చర్య తీసుకోలేదు. మాకు ఈ నీతి కథలు ......... (మైక్ కట్ చేయబడింది)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేందర్ గారూ మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా ........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : సపరేట్ మీటింగు పెట్టుకొన్నప్పుడు మాట్లాడిస్తాను, కూర్చోండి. రాజేందర్ గారూ మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేందర్‌గారూ, మీకు సమయమిచ్చాను, మైకు ఇచ్చాను మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) బెదిరిస్తున్నారా? ఎందుకు అంత పెద్దగా అరుస్తున్నారు? మీరు సభ్యతగా అడగలేరా? నాకు వినపడుతున్నది. ఎందుకు మీరు అంత పెద్దగా అరుస్తారు? పెద్దమనిషి అన్నారు, పెద్ద మనిషిని గౌరవించటం మాకు కూడా తెలుసు. సుబ్బారెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డి : మేడమ్, ప్రివిలేజ్ కమిటీలో నేను కూడా సభ్యుణ్ణి. ఆరోజు కరణం బలరాం గారి మీద అభియోగం వచ్చినప్పుడు, ప్రివిలేజ్ కమిటీలో చర్చకు వచ్చినప్పుడు ఇది ప్రివిలేజ్ కమిటీ క్రిందకు రాదని నేను మొదటే చెప్పాను. ఎందుకంటే కరణం బలరాం గారు సభలో ఎక్కడా స్పీకర్ గారిని కామెంట్ చేయలేదు. సభ బయట స్పీకర్ గారిని కామెంట్ చేశారని 'hearsay' ఎవరూ కూడా ప్రత్యక్ష సాక్షులు లేరు. మా ఎదురుగా మాట్లాడారని చెప్పిన సాక్షులు ఎవరూ లేరు. ఒక క్యాసెట్ వేసి దాంట్లో కరణం బలరాం గారు ఏదో మాట్లాడారని చెప్పి దాన్ని ఆధారంగా చేసుకొని బలరాంని మనం సస్పెండ్ చేయడం తప్పని చెప్పాను. బలరాం గారు కూడా

ఆయన ఎవిడెన్సులో నేను ఎక్కడా స్పీకర్ గారిని కామెంట్ చేయలేదు, రోశయ్య గారిని కామెంట్ చేశాను దీన్ని మీరు మిస్‌కోట్ చేశారని చెప్పారు. కానీ నేను ఏమి చెప్పానంటే అసలు ఇంత వరకు అసెంబ్లీ చరిత్రలో ఒక సభ్యుణ్ణి ఆరు మాసములు సస్పెండ్ చేయాలని కమిటీలో నిర్ణయం తీసుకోవడం తప్పు ఇది ఇంత వరకూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరగలేదని చెప్పాను. ఒకవేళ బలరాం గారు క్షమాపణ అడిగితే దాంతో ముగించాలి తప్ప దీని మీద ఇంత పెద్ద చర్చ పెట్టి వివక్షత చూపడం తప్పని చెప్పడం జరిగింది. అది రికార్డులో ఉంది. కావాలంటే వాళ్లను చూసుకోమనండి. ఇది తప్పని చెప్పడం జరిగింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అది అయిపోయిన సబ్జెక్టు. ఇప్పటి సబ్జెక్ట్ మీద చర్చించండి.

శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డి : అందరూ రిసొల్యూషన్ సపోర్ట్ చేశారని అందులో నేను కూడా సపోర్ట్ చేశానని వెంకటరెడ్డి గారు చెప్పడం తప్పని చెబుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మెంబర్లు ఫలానా జిల్లా నుంచి ఫలానా జిల్లా నుంచి ఉన్నారని వెంకటరెడ్డి గారు చెప్పారు. ఒంగోలు జిల్లా వాళ్లు ఒక్కళ్లే కాదూ, వివిధ జిల్లాల నుంచి సభ్యులున్నారని చెప్పారు.

శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డి : కాదు మేడమ్, అందరూ ఆ రిసొల్యూషన్‌ని ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఎస్వీ సుబ్బారెడ్డి గారూ కూర్చోండి. వెంకటరెడ్డి గారూ కూర్చోండి. రాజేందర్ గారూ మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నాకు 45 నిముషాల టైమివ్వండి.

(శ్రీ గాదె వెంకటరెడ్డిచే సభకు అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ ఆ చర్చ ఇప్పుడు అవసరం లేదు కూర్చోండి. దాని మీద క్లారిఫికేషన్ ఎవరూ అడగలేదు, దయచేసి కూర్చోండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఏ రాజకీయ ప్రయోజనం కోసమో, పార్టీ ప్రయోజనం కోసమో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్ట లేదు. పార్లమెంటరీ ప్రజాస్వామిక మౌలిక సూత్రాలను, విలువలను పెంపొందించడానికే ఈ అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. వ్యక్తులు వస్తుంటారు, పోతుంటారు కానీ వ్యవస్థలు మాత్రం శాశ్వతంగా ఉంటాయి. వాటి విలువలు శాశ్వతంగా ఉంటాయి. ప్రజాస్వామిక వ్యవస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారినప్పుడు......

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేందర్‌గారూ మీరు 15 నిముషాలలో ముగించండి.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్ నాకు 45 నిముషాలు టైము కావాలి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : 15 నిముషాలలో ముగించండి.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, Anti-Defection Law కి సంబంధించిన అతి పవిత్రమైన దాని గురించి చర్చించే ఆస్కారం ఉంది కాబట్టి దయచేసి మాకు 45 నిముషాలు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : 15 నిముషాలలో ముగించండి. మీరు ఎంత సమయం అడిగితే అంత సమయం ఇవ్వడానికి అవకాశం ఉండదు.

శ్రీ ఈటెల రాజేందర్ : ప్రజాస్వామిక వ్యవస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారినప్పుడు మౌనంగా ఉండడం నేరాన్ని అంగీకరించినట్లు అవుతుంది కాబట్టి బాధ్యత కలిగిన వ్యక్తిగా, వ్యక్తిగతంగా వ్యక్తుల మీద కాకుండా, పార్టీల మీద కాకుండా భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు వ్యవస్థ అత్యంత గౌరవప్రదమైన టువంటి, ప్రతిష్టాత్మకమైనటువంటి శాసన సభాపతి హోదాను శుష్క రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారనే, ఆవేదన తోటి ఈ అభిశంసన తీర్మాన్ని ప్రవేశపెడుతున్నాం. మీకు తెలుసు, సభాపతి గారి హోదా ఎంత గొప్పదో, ఎంత విశిష్టమైనదో నేను మాటల్లో చెప్పాల్సిన అవసరం లేదు. సభాపతి గారు ఈ సభలో ఉన్నటువంటి అన్నీ పక్షాల, అన్నీ రాజకీయ పార్టీలకు సంబంధించిన సభ్యులయొక్క అభిప్రాయాలను స్వేచ్ఛగా, నిరాటంకంగా, నిర్విరామంగా చెప్పుకొనే అవకాశం కల్పించడం ఆయన బాధ్యత. దాన్ని కల్పించడం ద్వారా ఇక్కడ ఉన్న సభ్యుల స్వేచ్ఛను మాత్రమే కాదు ఆ సభ్యులను ఎన్నుకొన్న ప్రజల స్వేచ్ఛను కూడా గౌరవించేవారు, కాపాడేవారు అవుతారు కాబట్టి ....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేందర్ గారూ, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటున్నారు, ఒక్క నిమిషం.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : అధ్యక్షా, మేము రిక్వెస్ట్ చేసేదేమంటే ఈ Anti-defection క్రింద మేము మాట్లాడేటప్పుడు మరలా మాట్లాడతాం. It is the quasi-judicial power of the Speaker. వీళ్లు సుప్రీంకోర్టుకి వెళ్లారు. The Supreme Court has dismissed the petition on 29.08.2008 saying that the Courts cannot direct Speaker to decide a matter either way and it is the exclusive prerogative of the Speaker to render a judgment in a matter seized by him. స్పీకర్ దగ్గర ఉన్నప్పుడు మేము ఇంటర్‌ఫియర్ కాకూడదని సుప్రీంకోర్టే చెప్పినప్పుడు ఆయన జుడిషియల్ పవర్స్‌ని క్వశ్చన్ చేస్తూ మనకు ఈ సభలో మాట్లాడేదానికి అధికారం ఉందా? Sub judice కాదా? స్పీకర్‌గా ఈ సభను నడిపే విధంగా గానీ లేక Constitution విషయంలో గానీ ఏమన్నా ఉంటే మనం మాట్లాడవచ్చు. నేను మాట్లాడేటప్పుడు వాటన్నిటికి ఎన్ని వాయిదాలు ఉన్నాయి? గతంలో anti-defections ఏ విధంగా ఉన్నాయి? అవి కూడా నేను మాట్లాడేటప్పుడు మాట్లాడతాను. కానీ ఈ సభలో Judicial powers of the Speaker ని క్వశ్చన్ చేయవచ్చా? I want a ruling from you, madam.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేందర్ గారూ మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్ మేము స్పెసిఫిక్‌గా ఇచ్చాం. మేము ఇచ్చిన అభిశంసన తీర్మానంలో మొట్టమొదటి పాయింటు Anti-defection Law ని impartial గా implement చేయడంలో స్పీకర్ గారు ఘోరంగా విఫలమయ్యారు?

(శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావుచే సభకు అంతరాయం)

మ.1.00

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, మేము స్పెసిఫిక్‌గా ఇచ్చాం. మేము ఇచ్చిన అభిశంసన తీర్మానంలో మొట్టమొదటిది – Anti Defection Law ని, ఇంపార్షియల్‌గా ఇంప్లిమెంట్ చేయడంలో స్పీకర్ గారు ఘోరంగా విఫలమయ్యారని చెప్పి మేము నోటీస్ ఇచ్చాము. అందుకని వారికేమన్నా వుంటే, త రువాత మాట్లాడుకోవాలి తప్ప..

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారు తమ స్థానం వద్ద నిలబడి మైకు ఇవ్వాలంటూ గౌరవ డిప్యూటీ స్పీకర్‌ను అభ్యర్థించగా, గౌరవ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు తమ స్థానంలో కూర్చున్నారు)

మేడమ్ డిప్యూటీస్పీకర్ : రాజేందర్ గారూ, మీ సమయంలోనే, వారు (శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు) మాట్లాడిన సమయం కట్ అవుతుంది. అది గుర్తుంచుకోండి. మీరు ఒప్పుకుంటారా?

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, ఇదేంటి ?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వారు (శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు) మిమ్మల్ని అడిగారు, మీరు కూర్చున్నారు. నేను మిమ్మల్ని కూర్చోమని చెప్పలేదు, మీకు మైక్ కట్ చేయలేదు.

శ్రీ ఈటెల రాజేందర్ : వారు (అధికార పక్ష సభ్యులు ) పదే,పదే మాట్లాడుతున్నారు. మరి, వారి టైం కూడా కట్ అవుతుందా మేడమ్?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వారి అభ్యర్థనకు మీరు ఈల్డ్ అవుతున్నారా అని అడుగుతున్నాను, అవ్వకపోతే మీరు మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, వారు అనుభవజ్ఞులుగా ఒక సూచన చేస్తారని ఈల్డ్ అవుతున్నానే తప్ప, వేరే దానికి కాదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేశ్వర్ రావు గారూ.. మాట్లాడండి.

శ్రీ సిహెచ్ రాజేశ్వర్‌రావు : మేడమ్ స్పీకర్ గారూ.. ఈ విధంగా గౌరవ సభ్యులను... మీరనుమతిస్తే, నేను అనుమతిస్తాను, మీ సమయంలో కేటాయింపులు దృష్టిలో పెట్టుకోమని అనడం....

MADAM DEPUTY SPEAKER: I am not yielding అంటారు కదండీ మీరు.. సభ్యులుగా వున్న వాళ్లని...ఇందాక జనార్ధనరెడ్డి గారిని ఒక్క నిమిషం కూర్చోమనంటే, I am not yielding అన్నారు. అలాంటప్పుడు ఏం చెప్పాలండీ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : మేడమ్, నేను, గౌరవ విప్ గారు లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు సంబంధించి చెబుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అందుకే పర్మిషన్ ఇచ్చానండీ. మాట్లాడండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, అదే మీకు చెబుతున్నాను. మీ అనుగ్రహంతో, మీరు టైమిస్తేనే చెబుతున్నాను. వారితో నేను అంగీకరిస్తున్నాను, స్పీకర్ గారివి క్వాసీ జుడీషియల్ పవర్స్ అని. అందులో సందేహం లేదు. అందుకొరకే జడ్జిమెంట్ వారే చెయ్యాలి. సుప్రీంకోర్టుకు వెళ్లిందెందుకంటే, ఆలస్యమౌతున్నది, త్వరగా కావాలని, డైరెక్షనిమ్మని వారు వెళ్లారు. సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది – ' సంపూర్తిగా ఇది స్పీకరు గారి జడ్జిమెంట్ పరిధి లోనిది, మేమందులో జోక్యం చేసుకోకూడదు ' అని చక్కని సరైన నిర్ణయాన్ని చేసి, శాసనసభ ఔన్నత్యాన్ని నిలబెట్టారు. అందుకు అభినందనలు. అయినా, స్పీకర్ గారి దగ్గర పెండింగులోవున్నప్పటికీ, వారేమీ స్టే చేయలేదు. కానీ, దాన్ని డిలే చేయడం వల్ల, విపరీతమైన జాప్యం జరిగి, దాదాపు రెండు సంవత్సరాలు జరిగి, ఎవరినైతే, యాంటీ డిఫెక్షన్ యాక్టు క్రింద సభ్యత్వాలను రద్దు చేయాలో, చెయ్యవలసిన బాధ్యత స్పీకరుగారికి వున్నప్పటికీ, స్పీకరు గారు నిర్వహించలేదు. ఇవాళ కూడా స్పీకరు గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను ఏదో నిర్ణయం చేయదలుచుకున్నాను, కానీ చేయడానికి సమయం లేకపోయింది అని. ఒక నిర్ణయం చేయడానికి, సమయం సుమారు రెండు సంవత్సరాలు ఉండింది. ఆనాడు, ప్రివిలేజ్ మోషన్ మీద సరైన చర్చ జరక్కుండానే, ఇందాక సుబ్బారెడ్డి గారు చెప్పినట్లుగా, సరైన చర్చ జరగకుండానే ఆఘమేఘాల మీద నిర్ణయం చేసారే, ఇది రాజకీయం కాదా? ఎందుకని, ఈ పద్ధతిలో మీరు డిలే చేసారు? స్పీకరు గారు డిలే చేయడం, ఒక విధంగా ఉద్దేశపూర్వకంగా వాళ్లను డిస్ క్వాలిఫై చేయకూడదనేటువంటి ఉద్దేశంతో చేసారని ఆరోపిస్తున్నాము.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు హౌస్ కండక్ట్ చేసిన విధానం కూడా మేమందరం చూస్తున్నాం. మీకు అప్పీలు చేస్తున్నాం. స్పీకరు గారిపైన నో కాన్ఫిడెన్స్ పెట్టాం. అనేక కారణాల వల్ల నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాం. 60 సంవత్సరాల్లో ఎప్పుడూ పెట్టని విధంగా మొట్టమొదటి సారి, స్పీకరు గారిపైన నో కాన్ఫిడెన్స్ మేం పెట్టాం. నో కాన్ఫిడెన్స్ పెట్టిన తరువాత, మేము కూడా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాం. అలాగే, రాజేందర్ మాట్లాడారు, అప్పుడు ఛీఫ్ విప్ లేచారు, ఆయన అబ్జర్వేషన్స్ ఆయనిచ్చారు. అప్పుడు మీ టైంలో కట్ అవుతుందని మీరు చెప్పలేదు. అదే, రాజేశ్వరరావు గారు అడిగితే, మీ టైంలో కట్ అవుతుందని రాజేందర్ గారితో అంటే, ఆయనేం సమాధానం చెప్పలేకపోయారు. అధ్యక్షా, ఒక్క విషయం ఆలోచిద్దాం...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆయనొక్కరే కాదు. రోశయ్య గారు లేచారు, వెంకట్ రెడ్డి గారు లేచారు, అందరూ లేచారు, అదే జనార్ధనరెడ్డి గారు లేచినప్పుడు మాత్రం...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : సుబ్బారెడ్డి గారు లేచినప్పుడు, అవకాశం ఇచ్చాం కదండీ. రాజేశ్వర్‌రావు గారు ఇందాక కూడా లేచారు, వారికీ అవకాశమిచ్చాం కదండీ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : దాన్ని వదిలిపెట్టండి అధ్యక్షా.. ఇదే హౌస్‌లో ఆయన యాంటీ డిఫెక్షన్ గురించి మాట్లాడారు. ఈ దేశంలో పార్లమెంట్ వుంది, ఇంకా అనేక సభలున్నాయి. పార్లమెంట్‌లో జరిగింది అధ్యక్షా, ఒక క్వశ్చన్ పార్లమెంటులో ప్రస్తావించడానికి పేపర్‌కు డబ్బులు తీసుకున్నారని, అది ప్రూవ్ అయినవెంటనే, 11 మందిని డిస్ క్వాలిఫై చేసి, ఎలక్షన్లు కూడా అయిపోయాయి. అదే ఒక ఎంఎల్‌సి, రాజారాంచందర్‌రావు అవినీతికి పాల్పడ్డారని, తప్పుడు బిల్లులు పెట్టి, ఆరోగ్య శాఖలో డబ్బులు డ్రా చేసిన దాన్ని హైకోర్టు కన్ఫర్మేషన్ చేసింది. అదే స్పీకర్ దానిపైన యాక్షన్ తీసుకోలేకపోయారు. అధ్యక్షా, ఈ రోజు నేను అడుగుతున్నాను. మొన్న పార్లమెంట్‌లో వోట్ ఆన్ నో కాన్ఫిడెన్స్ ప్రధానమంత్రిపైన పెట్టినపుడు, అపోజిషన్ పార్టీలకు చెందిన 24 మంది పార్లమెంట్ మెంబర్స్‌ని కొన్నారని ఆరోపణలొచ్చి, యాంటీ డిఫెక్షన్ క్రింద మేము నోటీస్‌లిచ్చాం. అప్పుడే, ముగ్గురిని డిస్‌క్వాలిఫై చేసారు. ఈ రోజు, పది మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు యాంటీ డిఫెక్షన్‌లో వున్నారని నోటీస్ ఇచ్చి రెండేళ్లయ్యింది. ఈ రోజు మేము నోటీస్ ఇచ్చాం. మా మెంబర్లందరికీ, మీక్కూడా లెటర్‌లు పంపించాం, టిఆర్ఎస్ వాళ్లకు కూడా లెటర్‌లు పంపించాం. ఈ రోజు మీరు చూస్తే, ఎవరైతే, పది మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గాని, తెలుగుదేశం పార్టీ ఒక ఎమ్మెల్యే రాలేదు, కమలాపూర్ ఎమ్మెల్యే గాని, యాంటీ డిఫెక్షన్‌లో వాళ్ల పదవి కూడా పోతుంది. ఆ విషయంలో కూడా మీరు స్పీకర్‌గా సరైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అందుకనే మేము ఈ అభిశంసన తీర్మానం పెట్టాల్సి వచ్చింది. అధ్యక్షా, మీరు స్పీకరుగా ఇక్కడున్నారు. మేము ఒక్కటే మిమ్మల్ని కోరుతున్నాం. హుందాతనాన్ని కాపాడాల్సింది, నైతిక విలువలను కాపాడాల్సింది, ఎథిక్స్ కాపాడాల్సింది, ఆ కుర్చీ కాపాడాల్సిందే తప్ప, ఈ ముఖ్యమంత్రి గారో, లేకుంటే ఇంకో మంత్రి గారో, ఛీఫ్ విప్ గారో చెప్పడం కాదు, అది కాపాడమని కోరుతున్నాం, అందుకనే మేమీ రోజు నో కాన్ఫిడెన్స్ పెట్టాం.

SRI N.KIRAN KUMAR REDDY: Madam Deputy Speaker, little correction. Here Speaker is the judicial authority. నేను ఇంతకుముందు చెప్పినట్లు క్వాసీ జ్యుడీషియల్ అన్నాను, కాదు.. జ్యుడీషియల్ అథారిటీ. Under Xth Schedule, he is the judge and not a Speaker while hearing the case. ఆయన ముందర వున్న కేసుని, డిస్పోజ్ చేయమని గాని, అది చర్చ చేసేందుకుగాని లేదనేది నా అభిప్రాయం. మీరు దయచేసి రూలింగ్ ఇవ్వండి. అమ్మా, నేను కోరేది, చంద్రబాబు నాయుడు గారు టిఆర్ఎస్ వాళ్ల మీద చాలా మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఇదే హౌస్‌లో రామారావు గారు, యాంటీ డిఫెక్షన్ క్రింద నోటీస్ ఇచ్చినపుడు ఎన్ని హియరింగ్‌లు పెట్టారు? ఎన్ని సంవత్సరాలు జరిగింది? డిఫెక్షన్‌లో, వేరే వాళ్లు మాట్లాడితే సరే, కమ్యూనిస్టులు మాట్లాడితే సరే... కానీ, మీరు.. సొంత మామను మోసం చేసి, ఆయన పేరుతో గెలిచిన వ్యక్తులు....

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు )

ఆయన పేరుతో గెలిచిన వ్యక్తులు, మోసం చేసి, కుర్చీని లాక్కుని, ఆయన్ను వెన్నుపోటు పొడిచి, మధ్య సీట్లో కూర్చోబెట్టారు. అప్పుడు, యాంటీ డిఫెక్షన్ గుర్తురాలేదమ్మా? అదే పిటీషన్, స్పీకర్ గారిపైన వారు కూడా ఫైల్ చేసారు.ఎందుకు జడ్జిమెంట్ ఇవ్వలేదు? ఎన్ని సంవత్సరాలు జరిగింది, ఎందుకు జడ్జిమెంట్ ఇవ్వలేదని అడుగుతున్నాను.

(ప్రధాన ప్రతి పక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆ చర్చలు ఇప్పుడనవసరమండీ.. ఇప్పుడు చర్చకు పెట్టిన సబ్జెక్టు మీద మాట్లాడండి. రాజేందర్ గారూ... మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : సభను ఆర్డర్‌లో పెట్టండి మేడమ్.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు చర్చ అది కాదండీ. దాని మీద ఇప్పుడు చర్చొద్దు. ఇప్పుడు సబ్జెక్టు మీద రాజేందర్ గారు మాట్లాడతారు. రాజేందర్ గారూ.. మాట్లాడండి.

(' పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్' అంటూ ప్రధానప్రతిపక్ష సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడిచ్చిన సందర్భానికే కన్‌ఫైన్ అయి వుండండి.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ : సభను ఆర్డర్‌లో పెట్టండి మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మాట్లాడండి రాజేందర్ గారూ...

శ్రీ ఈటెల రాజేందర్ : ఎట్లా మాట్లాడాలి మేడమ్? ఛీఫ్ విప్ గారు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ గురించి చెప్పారు. సుప్రీంకోర్టు చాలా క్లియర్‌గా, we expect that orders will be passed within a reasonable time అని చెప్పింది. అంతకుముందు కూడా, సుప్రీంకోర్టు వేరే సందర్భంలో స్పీకర్ గారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి, ఏడు వారాల్లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. అంతకంటే ముందు....

(ప్రధాన ప్రతి పక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వారు మాట్లాడిన తరువాత మీకొస్తుందండీ.. అవును, కోపరేట్ చెయ్యాల్సిందెవరండీ? సభ్యులు అందరూ కోపరేట్ చెయ్యాలి. మీరు సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నారు, సమయం వృధా చెయ్యకుండా, సబ్జెక్టు గురించే మాట్లాడండి. రాజేందర్ గారు మాట్లాడుతున్నారు కదండీ.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, సభ ఆర్డర్‌లో లేకుండా ఎట్లా మాట్లాడతాం? సభను ఆర్డర్‌లో పెట్టండి మేడమ్.

(తిరిగి ప్రధానప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఏం మాట్లాడతారండీ, ఏ సబ్జెక్టు మీద మాట్లాడతారు. ఇప్పుడది చర్చించాల్సిన అంశం కాదు. రాజేందర్ గారూ... మీరిజొల్యూషన్ అడ్మిట్ అయ్యింది, మీరు మాట్లాడుతున్నారు, మాట్లాడండి.

శ్రీ ఈటెల రాజేందర్ : మేడమ్, అసలే కొత్త సభ్యులం. సభను ఆర్డర్‌లో పెట్టకపోతే, మాట్లాడే ఆస్కారమే లేదు....

( తిరిగి ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః మీరు తీసుకొచ్చిన సబ్జెక్టు మీదంతా పర్మిషన్ కావాలని మీరడిగితే, అవకాశం రాదు. దయచేసి సబ్జెక్టుకే కన్ఫైన్ అయ్యి మాట్లాడండి, రాజేందర్ గారూ.. మాట్లాడ ండి. మీకిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోండి.

శ్రీ ఈటెల రాజేందర్ ః అందుకే మేడమ్, స్పీకరు గారి గురించి, స్పీకర్ స్థానాన్ని గురించి, స్పీకర్ బాధ్యతలు గురించి, జవహర్‌లాల్ నెహ్రూ గారి నుంచి మొదలుపెట్టి, రాజీవ్ గాంధీ గారు, మౌలాంకర్ గారి వరకు అనేక రకాల సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. పుస్తకాలు వాళ్ల దగ్గరే కాదు, సమాచారం మా దగ్గర కూడా వుంది. అధ్యక్షా, మొన్న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పులో కూడా క్లియర్‌గా చెప్పడం జరిగింది. We expect that orders will be passed within a reasonable time అని ఉంది. రీజనబుల్ టైం అంటే, రెండు సంవత్సరాలా మేడమ్? ఇది ఎంత దుర్మార్గం మేడమ్. ఇంత వైలేట్ చేసుకుంటూ, నోరు నొక్కుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసుకుంటూ, ఇంకా మమ్మల్ని గురించి మాట్లాడతారా మేడమ్.

మ. 1.10

జవహర్‌లాల్ నెహ్రూ గారు ఇలా మంద బలం వుంటుందనే ఉద్దేశ్యంతోనే చాలా గొప్పగా చెప్పారు. శ్రీ జనార్ధన రెడ్డి గారు ఒక పార్ట్ చెప్పారు. నేను మరొక పార్ట్ చెపుతాను. "No Sir. On behalf of the Government, may I say that we would like the distinguished occupant of the Chair now and always to guard the freedom and liberties of the House from every possible danger; even from the danger of intrusion. There is always a danger from majority; that it may choose to ride roughshore over the opinions of minority and it is there that the Speaker comes into protect each single Member or each single group from any such unjust activity by a dominant group or a dominant Government. ఈ రోజు జరుగుతోంది అది కాదా? డామినేట్ చేయడం లేదా? మా నోరు నొక్కడం లేదా? ఇది ఎవ్వరో చెప్పింది కాదు, ఇది జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిందే. వారికి వారుసులుగా కొనసాగుతున్న ఈ ప్రభుత్వం, వారి ఆశయాలను కొనసాగిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం, వారి ఆశయాలను తుంగలో తొక్కడం కాదా అని ప్రశ్నిస్తున్నాను. నాదగ్గర పూర్తి సమాచారమున్నది కాబట్టి నేను చెప్పేది మొత్తం వినాలి. కొత్త సభ్యుడిని కాబట్టి, నిజంగా బాధాకరంగా వున్న సందర్భం కాబట్టి, అవసరం కాబట్టి న్యాయం కోసం అడుగుతున్నాం కనుక మీరు దయచేసి వీలైనంత ఎక్కువ టైం ఇవ్వండని వేడుకుంటున్నాను.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : మీరు కొత్త సభ్యులు అంటే ఎట్లా? మీరు టీ ఆర్ ఎస్ తరపున మీరు ఫ్లోర్ లీడర్.

శ్రీ ఈ. రాజేందర్: భారత తొలి పార్లమెంట్ సభాపతి శ్రీ మవలంకర్ గారు ఎంత చక్కగా చెప్పారంటే "Once a person is elected as a Speaker, he is expected to be above parties, above politics. In other words, he belongs to all the Members or belongs to none." "ఒక సందర్భంలో అందరి వారు. ఒక సందర్భంలో ఎవ్వరికి చెందని వారు" అని ఒక గొప్ప నిర్వచనాన్ని ఇచ్చారు. ఒక మాటలో చెప్పాలంటే స్పీకర్ స్థానం నిష్పక్షికతకు నిలువుటద్దం. ఈ రోజు ఇటువంటి నిష్పక్షికతను నిలబెట్టుకోవడంలో మన సభాపతి గారు విఫలమైనందువల్లనే అసాధారణమైన, అరుదైన ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి వచ్చినందుకు మీ ద్వారా సభకు ఆవేదనతో తెలియచేస్తున్నాను. భారతదేశ పార్లమెంటు

వ్యవస్థను బలోపేతం చేసేందుకు, పరిపుష్టం చేసేందుకు గాను తీసుకువచ్చిన ఈ 'పార్టీ ఫిరాయింపుల చట్టం' చాలా గొప్ప చట్టం. ఇది ఏదో ఒక రోజులో వచ్చింది కాదు. 1967-68 వ సంవత్సరంలో పార్లమెంట్‌లో ఒకే సంవత్సరం 1967 మార్చి మొదలుకొని ఫిబ్రవరి 1968 వ సంవత్సరం వరకు సభ్యులు 438 సార్లు ఒక పార్టీ నుండి మరో పార్టీకి ఫిరాయిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిపోతుందని, దీనిని నియంత్రించవలసిన అవసరముందని ఆ రోజు ఆలోచన చేసి తీసుకువచ్చినటువంటిది ఈ చట్టం. అంతకు ముందు, దాదాపు 20 సంవత్సరాల్లో నాలుగు సార్లు సాధారణ ఎన్నికలు జరిగితే 542 సార్లు పార్టీ డిఫెక్షన్ జరిగితే ఒక్క సంవత్సరంలోనే ఇంత జరిగింది కాబట్టి ఈ దుర్మార్గాన్ని ఆపకపోతే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవడానికి ఆస్కారం వుంది కనుక అందరం పార్టీలకు అతీతంగా దీని గురించి ఒక నిర్ణయం తీసుకుని ఆపాలనే ఉద్దేశ్యంతో ఒక తీర్మానాని ప్రవేశపెట్టాలని ఆలోచన చేసారు. ఆ సమావేశంలోనే మొట్టమొదటిసారిగా స్వర్గీయ పెండేకంటి వెంకటసుబ్బయ్య గారు ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాజకీయాల నుండి బయటపడి, చట్ట సభల మీద ప్రజలకు విశ్వాసం, గౌరవం ఏర్పడాలనే సదుద్దేశ్యంతో బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరముందని , పార్టీ ఫిరాయింపుల పద్ధతిని నిరోధించడానికి సభలో చర్చను ప్రవేశపెడుతూ తగు సూచనల కోసం అన్ని పార్టీల సభ్యులతో ఒక అఖిల పక్ష కమిటీని నియమించవలసిందిగా ప్రతిపాదించడం జరిగింది. ఆ కమిటీ సూచనల మేరకు 1973 లో ఒక బిల్లును రూపొందించినా ఆ నాడు వున్న పరిస్థితుల్లో అది ఆమోదం పొందలేదు. 1973 తరువాత మరల సుదీర్ఘమైన చర్చలు జరిగిన తరువాత, 1985 వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారి నాయకత్వంలో తుది మెరుగులు దిద్ది రాజ్యాంగంలోని 10 వ షెడ్యూల్లో చేర్చబడింది. రాజకీయ అవకాశవాదాన్ని అరికట్టాలనుకున్న పెద్దల స్ఫూర్తిని కాపాడడంలోనూ. ఎంతో చర్చ కల్గిన 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' స్ఫూర్తిని కాపాడడంలోనూ సభాపతి గారు ఘోరంగా విఫలమయ్యారని చెప్పడానికి చింతిస్తున్నాం. ఏ విలువల కోసం ఈ చట్టం ఏర్పడిందో అర్ధం చేసుకోవాలంటే, చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల మాకు కల్గిన బాధలు ఏమిటో, నష్టమేమిటో నేను చెప్పదలచుకున్నాను. 'పార్టీ ఫిరాయింపుల వంటి రుగ్మతులను రూపుమాపకపోతే దేశ ప్రజాస్వామ్య పునాదులు కదలిపోతాయని, పార్లమెంటరీ వ్యవస్థ మౌలిక స్వరూపాలే మారిపోతాయని' ఈ చట్టం యొక్క లక్ష్య ప్రకటనలోనే పేర్కొనడం జరిగింది. ఈ లక్ష్యాలను ఆ నాటి సుప్రీం కోర్టు కూడా చాలా గొప్పగా అభివర్ణించి సపోర్ట్ చేయడం జరిగింది. రాజకీయ పార్టీలు ఒక నిర్ధిష్టమైన కార్యాచరణతో ఎన్నికలకు పోతాయి. ఒక్కొక్క రాజకీయ పార్టీకి ఒక్కొక్క ఆర్థికపరమైన, రాజకీయ పరమైన ఏజెండా వుంటుంది. ఏ పార్టీ ఏజెండా మీద, ఏ పార్టీ ఆశయాల మీద, ఏ పార్టీ ఆలోచనల మీద ఏ సభ్యుడైతే ఎన్నుకోబడతాడో ఆ పార్టీలోనే కొనసాగడం ధర్మం తప్ప ఆ సిద్ధాంతాల మీద గెలిచిన అభ్యర్ధి, ఆ సూత్రాల మీద గెలిచిన అభ్యర్ధి, ఆ మేనిఫెస్టోల మీద గెలిచిన అభ్యర్ధి వేరే పార్టీకి కనుక మారితే ఆ పార్టీ సభ్యునికి అర్హత వుండదు. పార్టీకి వ్యతరేకంగా పోయిన వాడు అవుతాడు కాబట్టి వెంటనే ఆయనను తొలగించాల్సిన అవసరం వుంది లేదా సభ్యుడు ఆ పార్టీకి , పదవికి రాజీనామా చేసి మరోసారి ప్రజల తీర్పును కోరవలసిన అవసరముంది. ఈ సభలో 9 మంది శాసనసభ్యులు పార్టీ ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా వేరే పార్టీకి వోటు వేసి మా పార్టీ విప్‌ను ఉల్లంఘించినా కూడా వాళ్ళను తొలగించకపోవడం, ఈరోజు వరకు కూడా వారిని పార్టీ ఫిరాయింపుల చట్టం క్రింద అనర్హులుగా ప్రకటించకపోవడం అనేది నిజంగా అత్యంత బాధాకరమైనది, అత్యంత దుర్మార్గమైనదిగా నేను భావిస్తున్నాను. అధ్యక్షా, సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం "These provisions in the X Schedule give recognition to the role of political parties. In the political process, a political party goes before the electorate with a particular programme and it sets up candidates in the election on the basis of such programme." ఈ విధంగా క్లియర్‌గా సుప్రీం కోర్టు చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు కూడా ఏ పార్టీ తరపున

అభ్యర్థి గెలుస్తాడో ఆ పార్టీలోనే వుండడం న్యాయమని చెప్పడం జరిగింది. చట్టం ఏమి చెపుతుందంటే "ఎన్నికైన పార్టీ పైన విమర్శలు చేసినా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, పార్టీ ఆదేశాలను బేఖాతరు చేసినా పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారౌవుతారని" పేర్కొన్నది. ఇంత క్లియర్‌గా చెప్పినా కూడా స్పీకర్ గారికి ఆ విషయం అర్థం కావడం లేదా? చట్టాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే, 'సభ్యుడు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాని, చేయకుండా కాని, హౌస్‌లో కాని, బయట కాని పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని భావిస్తే, నిర్ధారిస్తే పార్టీ ఫిరాయింపు దారుడు అవుతాడని" సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వున్నది.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల అంతరాయం)

మేడమ్ డెప్యూటి స్పీకర్ : మీరు ఇచ్చిన రిజల్యూషన్ మీద మాట్లాడుతున్నారా? లేక సభ్యత్వాల మీద మాట్లాడుతున్నారా? రిజల్యూషన్ మీద మాట్లాడండి.

శ్రీ ఈ. రాజేందర్: స్పీకర్ గారు ఆ 9 మంది మీద ఇంత వరకు చర్య తీసుకోలేదు.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ఒక పాయింట్ చెప్పితే సరిపోతుంది.

శ్రీ ఈ. రాజేందర్: నేను చాలా క్లియర్ గా చెప్పాను. సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్ వున్నాయి. ఇవన్నీ చెప్పితే కాని అర్థం కాదు.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : స్పీకర్ మీద ఇచ్చిన రిజల్యూషన్ మీద మాట్లాడండి. ఎక్కడా ఆ పాయింట్ రాకుండా సభ్యులు, సభ్యత్వం, పార్టీలు అని మాట్లాడుచున్నారు.

శ్రీ ఈ. రాజేందర్: Anti defection law ప్రవేశపెట్టినప్పుడు దానిలో స్పీకర్ గారి బాధ్యతల గురించి వివరించే సందర్భంలోనే పూర్తి అధికారాలను స్పీకర్ గారికి కట్టబెడితే, ఎల్లవేళలా అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తే స్పీకర్‌గా ఎన్నిక అవుతారు కాబట్టి అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి, స్పీకర్ మీద అధికార పార్టీ ఉద్దేశ్యాలు రుద్ది దీనిని నాశనం చేసే ఆస్కారం వుందని ఆ రోజే పెద్దలు అనుమానాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

మ.1.20

అది ఈ సభలో అక్షరాలా నిజమని తేలిపోయింది. అధ్యక్షా, ఈ సందర్భంగా శ్రీ రాజీవ్‌గాంధీగారు చెప్పిన మాటను మనవి చేస్తాను – The whole process of the Constitution putting the responsibility on the shoulders of the Presiding Officer was to ensure expeditious decision. In fact, during the debate on the Floor of Raj Sabha, then Prime Minister Sri Rajiv Gandhi has said on 31-1-1985 that the authority to decide matters of decision was entrusted to the Speaker to ensure quick decision. అంటే ఆ రోజు స్పీకరుగారికి ఈ అధికారం ఎందుకు కట్టబెట్టారంటే, ఆయన సభ్యుల ప్రవర్తనను రోజూ గమనిస్తూ ఉంటారు కాబట్టి వారు మాత్రమే సరిగ్గా అంచనా వేయగలరు కాబట్టి వారికి అప్పజెప్పారు. కానీ, ఇప్పుడు జరిగింది మాత్రము ఆయన స్ఫూర్తికి విరుద్ధము. He said the decision should be automatic and the operation of the bill

should be quick so that there is no time in which horse trading can be taken place, if so that dilatory procedure under the Rules completely defeat that purpose. ఇంత స్పష్టంగా రాజీవ్‌గాంధీగారు చెప్పిన తరువాత, ఇప్పటికి సంవత్సరం మీద ఆరునెలలు గడిచినా కూడా తొమ్మిది మంది యొక్క ప్రవర్తనను స్పీకరుగారు చూడలేకపోయారా? అని మొత్తం ప్రజలందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విధంగా స్పీకరు యొక్క బాధ్యతలను, స్థాయిని, స్థానాన్ని ప్రజలందరూ ప్రశ్నించే విధంగా తయారయింది. పెద్దలందరూ అనుమానించినట్లుగానే అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని , ఔన్నత్యాన్ని, గౌరవాన్ని అపహాస్యం చెయ్యడం ఎంతవరకు సమంజసమో గౌరవ సభ్యుల అంతరాత్మ సాక్షిగా ఆలోచించమని కోరుతున్నాను.

అనేక లోపభూయిష్ట విధానాలవల్ల మా తెలంగాణా ప్రాంతం ఎంతగా నష్టపోయిందో తెలుసుకోవాలంటే తెలంగాణా ప్రాంత చరిత్ర కొంత తెలుసుకోవలసిన అవసరమున్నది. మాది కేవలం ఒక రొటీన్ పొలిటికల్ పార్టీ మాత్రమే కాదు. మాకు సామాజిక ఆర్థికపరమైన ఎజెండా ఉంది, అన్నింటికంటే ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అనాదిగా బానిస సంకెళ్లలో బ్రతికిన చరిత్ర ఉంది. ఆ సంకెళ్లను తెంచుకొని స్వతంత్రంగా బ్రతకాలని అనాదిగా అనేక ఉద్యమాలను కొనసాగిస్తున్నాము. 1890 వ సంవత్సరంలో మొట్టమొదటి ఉద్యమం మొదలైంది. 1919 లో తొలిసారిగా మాకు ముల్కీ రూల్స్ వర్తించాలని, అమలు చెయ్యాలి, స్థానికంగా ఉన్నవాళ్లకే ఉద్యోగాలు ఇవ్వాలని పోరాటం చేస్తే, ముల్కీ రూల్స్‌ను ఇదే రంజాన్ మాసంలో ఆనాటి ప్రభుత్వం అంగీకరించింది, కానీ అమలు చెయ్యలేదు. 1930 వ సంవత్సరంలో మరోసారి ఉద్యమం చేస్తే అప్పటి నుండి ముల్కీ రూల్స్ అమలులోకి వచ్చాయి. అంతేకాదు, ఈ దేశానికి స్వతంత్రం 1947, అగష్టు 15 నాడు వస్తే తెలంగాణాకు మాత్రం అప్పుడు రాలేదు. అప్పుడు తెలంగాణా ప్రాంతం నైజాము పాలన క్రింద ఉన్నది. సర్దారు వల్లభయి పటేల్ సైన్యాన్ని తీసుకువచ్చి తెలంగాణా ప్రాంతాన్ని నైజాము పాలన నుండి విముక్తి చేశారు. 1948, సెప్టెంబరు 10 వ తేదీనాడు మాకు స్వతంత్ర్యం వచ్చింది.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడుతున్నారు రాజేందర్ గారు?

శ్రీ ఇ. రాజేందర్ : మా తెలంగాణా అంశం మీద అధ్యక్షా.

మేడం డిప్యూటీస్పీకర్ : తెలంగాణా అంశం మీద ఎందుకు మాట్లాడుతున్నారండీ? స్పీకరు మీద మీరు రిజల్యూషన్ ఇచ్చారు. ఇక్కడ అడ్మిట్ అయిన సబ్జెక్ట్ ఏమిటి ? మీరు మాట్లాడేమిటి ? తెలంగాణా అంటారు పూర్తిగా సంబంధంలేని విషయం మాట్లాడుతున్నారు, సంబంధం ఉన్న విషయంపై మాట్లాడండి.

శ్రీ ఇ. రాజేందర్ : మా తెలంగాణా అంశం లేకుండా మాకింకో ఆశయం లేదు మేడం. మా ఎజెండా అంతా కూడా తెలంగాణాయే కాబట్టి ....

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరిచ్చిన రెజల్యూషన్‌లో ఆ పాయింట్ లేదు. ఏదో ఒకటి మాట్లాడి కూర్చుంటామంటే మీ ఇష్టం . యాంటీ డిఫెక్షన్ ఇక్కడెందుకు వస్తుంది? ఇది హౌస్‌కు సంబంధం లేని విషయం .

(టిడిపి సభ్యులనుండి అంతరాయం )

శ్రీ ఇ. రాజేందర్ : మేడం, ఇక్కడున్న సభ్యులు పదిమంది మా పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా, ఇండిపెండెట్లమని చెప్పుకుంటున్నారు. వాళ్ల సొంత ముఖాలపై వాళ్లు గెలవలేదు. తెలంగాణా అమరవీరుల స్ఫూర్తితో , వారి ఆశయాలను కొనసాగిస్తున్న తెలంగాణా రాష్ట్రసమితి పార్టీ వల్ల వాళ్లు గెలిచారు. 1952 వ సంవత్సరంలో ముల్కీ ఉద్యమానికి ముక్కుపచ్చలారని 7 మంది పసిబిడ్డలు తమ ప్రాణాలను బలిపెట్టిన సందర్భం ఈ తెలంగాణా ఉద్యమానికి ఉన్నది. ఫజల్ అలీ కమిటీ రీ–ఆర్గనైజేషన్ కోసం వేస్తే అనేక ప్రాంతాలనుండి మేధావులు, విద్యావంతులు తమ తమ గళాలను వినిపించారు. మేము అడుక్కుతినైనా బతుకుతాము గానీ ఉమ్మడి రాష్ట్రంలో ఉండము, బతికుంటే బలుసాకు తింటాముగానీ కోస్తా ప్రాంతముతో కలవమని స్పష్టంగా చెప్పడమే కాదు ఒక తీర్మానం చేసి అప్పటి ప్రభుత్వానికి సబ్‌మిట్ చెయ్యడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉంటే తెలంగాణా ప్రాంత ప్రజల యొక్క ప్రయోజనాలు పూర్తిగా నాశనమవుతాయని ఆరోజు చెప్పడం జరిగింది. ఆంధ్రప్రాంత నాయకులు ఇచ్చిన హామీలు, కల్పించిన రక్షణలు అన్నీ నీటి మూటలయ్యాయి. తెలంగాణా ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయాలు, ఈసడింపులను ఏ పార్టీ నిలువరించలేకపోయింది. ఈ నేపధ్యంలో తెలంగాణా ప్రాంత ప్రజలు ముఖ్యంగా విద్యార్థిలోకం మా ఉద్యోగాలు మాకు కావాలి, మా ఆత్మగౌరవం మాకు దక్కాలని 1968 డిసెంబరులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. 1969 వ సంవత్సరం వరకు కొనసాగిన ఆ ఉద్యమంలో 370 మంది ముక్కుపచ్చలారని బిడ్డలు తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం బలిదానం పెట్టినటువంటి చరిత్ర మనది. కానీ, ప్రయోజనం లేకపోయింది. అందుకని ఈ ఉద్యమాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాము. 2001 లో తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పడ్డప్పుడు కూడా గతంలో జరిగిన వాటినుండి గుణపాఠాలు నేర్చుకుని ఇప్పుడు ఎంతో నైపుణ్యంతో ఈ ఉద్యమాన్ని నడపాలని నిశ్చయించుకొని ఈ పార్టీని స్థాపించడం జరిగింది. 2001నుండి 2004 వరకు తెలంగాణా రాష్ట్ర సమితి అనేక రకాల ఉద్యమాలు చేసి దేశ చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా మా కే.సి. ఆర్ నాయకత్వంలో అనేక సభలు ఏర్పాటు చేసి ప్రజలను ఎడ్యుకేట్ చెయ్యడం జరిగింది.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీకు ఇచ్చిన విషయంమీద మాట్లాడండి, దయచేసి సబ్జెక్ట్ డీవియేట్ చెయ్యవద్దు . మీరు కంక్లూడ్ చెయ్యండి. I will go to the next Member.

మ.1.30

చీఫ్‌విప్‌గారు ఇంతకుముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెప్పి మాట్లాడినారు. నేను ఒకటి అడుగుతున్నాను. 2004 ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకున్నారు అది ఒక పొలిటికల్ పార్టీ అని మీకు గుర్తులేదా?

మేడమ్ డిప్యూటి స్పీకర్: స్పీకర్‌గారి మీదనా, చీఫ్ విప్‌గారి మీదనా మీరు నోటీసు ఇచ్చింది?

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, స్పీకర్‌గారి మీదనే ఇచ్చినాము. దానిని అమలు చేయలేదు కాబట్టి అంతిమంగా ఇది కాంగ్రెస్ పార్టీ కుట్ర కాబట్టి ఈ మొత్తం సన్నివేశం చెబుతున్నాను. ఇది ఒక స్పీకర్‌తో ముడిపడలేదు. స్పీకర్‌గారిని ప్రభుత్వ పరంగా ఆదేశించి, ప్రభుత్వ పరంగా వారిని ఇన్‌ఫ్లుయన్స్ చేసి, మాకళ్లలో మట్టికొట్టిన సందర్భంగా, ఇది అంతా ఇంటర్‌లింక్ అయింది తప్ప కేవలం స్పీకర్‌గారు ఒక్కరే అనేటటువంటి

పద్దతి లేదు. 2004 ఎన్నికల్లో పోటి చేశాము. ఆ పోటీ చేసిన సందర్భంలో మేము వాళ్లను అనర్హులుగా ప్రకటించమని చెప్పి మేము వాళ్ల పేర్లు అన్ని కూడా ఇచ్చాము. ఆ నాడు కె.సి.ఆర్. స్వయంగా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి సంబంధించిన బి.ఫార్మ్ వాళ్లకు ఇవ్వలేదా? వాళ్లు పోయి నామినేషన్ వేయలేదా? అక్కడ వున్న రిటర్నింగ్ అధికారి దగ్గర ప్రమాణం చేసింది సత్యం కాదా? వాళ్లు కారు గుర్తు మీద పోటీ చేసింది నిజం కాదా? 2004లో మే 4 తేది నాడు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ జండా మీద ఎన్నిక అయినట్లుగా వాళ్లకు సర్టిఫికెట్ ఇచ్చింది వాస్తవం కాదా? ఆ సర్టిఫికెట్ ఆధారంగా ఎలక్షన్ కమీషన్ గెజిట్ ప్రకటించింది వాస్తవం కాదా? ఆ గజిట్ ఆధారంగా ఇక్కడ సభ్యులను మీరు నిర్ణయించినప్పుడు 26 మందిని తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులని చెప్పి సీట్లు యాలకేట్ చేసిన మాట వాస్తవం కాదా? ఇవాళ మీరు సమాచారం కోసం సభ్యులకు పుస్తకం ఇస్తారు, ఆ పుస్తకంలో 294 మంది సభ్యులు ఏ ఏ పార్టికి చెందిన వాళ్లు, ఎక్కడి వాళ్లు ఏమేమి చెప్పి, వాళ్ల బయోడేటాలో ఇస్తున్న సందర్భంలో ఏ విధంగా ఇచ్చారని నేను ప్రశ్నిస్తున్నాను. ఇవాళ ఎంత బాధాకరం, ఈ విధంగా ఎన్ని ఎవిడెన్సులు, ఎన్ని నగ్నసత్యాలు ఇంత కళ్లముందు కనపడుతున్నప్పటికి, స్పీకర్‌గారు నాళ్లు మేము తెలంగాణా రాష్ట్ర సమితి పార్టికి సంబంధించిన వాళ్లం కాదని చెప్పి అర్గ్యూమెంటు పెడతావుంటే, తను ఎంటర్‌టైన్ చేస్తున్నాడు, తాను కొనసాగిస్తున్నాడు అంటే, ఈ స్పీకర్‌గారి ఉద్దేశ్యం నిజంగా వాళ్లను తొలగించే ఉద్దేశ్యం ఉందా, లేదా, పార్టీ ఫిరాయింపులు చట్టాన్ని ఆచరించే ఉద్దేశ్యము, ఉందా? లేదా? మాకు అర్ధం కావడంలేదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: కంప్లీట్ చేయమని చెబుతున్నాను, మీరు కోపరేట్ చేయండి. నేను ఎన్ని సార్లు బెల్ కొట్టాను, ఓరల్‌గా చెప్పాను. రెండు సార్లు బెల్ కొట్టాను. మీరు కన్‌క్లూడ్ చేయాలని ఓరల్‌గా చెప్పాను.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, ఇది అంతా ఈ నిండు సభలో జరుగుతున్నప్పటికి కళ్లు వుండి చూడనట్లు, చెవులు వుండి విననట్లు నటించడాన్ని ఏమి అనుకోవాలి? ఫిరాయింపుల నిరోధక చట్టం, బలమైన శక్తుల ఆగడాలకు ముకుతాడు వేసి, చట్ట సభలో ప్రజలందరి భాగస్వామ్యం పెంచే లక్ష్యంతో వచ్చిన పార్టీ మీద ఫిరాయింపులు నిరోధక చట్టం అమలుచేసి వుంటే ఇంత గొడవ జరిగేదా? తెలంగాణా ఉద్యమానికి ఇంత అన్యాయం జరిగేదా? అందుకని అదికారం వైపు నిలబడి ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు తెలంగాణా ప్రాతినిధ్యం అణచడం కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప, తెలంగాణా ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం తప్ప తద్వారా తెలంగాణా రాష్ట్ర సమితిని పల్చనచేసి మొత్తం తెలంగాణా ప్రాంతానికి సంబంధించినటువంటి నిధులను, నీళ్లను, ఉద్యోగాలను దోచుకొనేటటువంటి దుర్మార్గమైన ప్రయత్నం ప్రభుత్వం చేసింది తప్ప వేరే కాదు ఇవి అన్నీ సాక్ష్యం . ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఒకగొప్ప జడ్జిమెంటు ఇచ్చింది ఎంత గొప్పగా వున్నదో వారు అర్ధం చేసుకోవాలి. It is to be noted that the 10th schedule does not confer any direction on the Chairman or the Speaker of the House. Their role is only in the domain of ascertaining the relevant facts. Once the facts gathered are placed showing that a Member of the House has done any such act, which comes within the purview of sub paragraph 1,2,3 and para 2 of the 10th Schedule...... క్లియర్‌గా ఏ మాత్రం అనుమానం వచ్చినా, ఏ మాత్రం ఉల్లంఘన దొరికినా అని చెప్పినారు. ఇవాళ ఏమిటి వాళ్లు స్వయంగా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టికి సంబంధించిన ఎంఎల్ఏలం కాము అని చెప్పి 9 మంది ఎంఎల్ఏలు ఇక్కడ కౌన్సిల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో సంతకాలు పెట్టి.............

మేడమ్ డిప్యూటి స్పీకర్: రాజేందర్‌గారూ సభలో ఎన్ని సార్లు రిపీట్ చేస్తారు, అది రాదండి సభలో, ఈ సమస్య చర్చకు ఇక్కడ రాదండి. Anti defection law is a judicial function. The House has no role in this. The Member is requested not to go into the minutes of the case. దయచేసి కోపరేట్ చేయండి, అర్థం చేసుకోండి. మీరు ఇచ్చిన రిజల్యూషన్ మీద కన్‌ఫైన్ కాండి, మీరు సమయం తీసుకొని ఈ విధంగా మాట్లాడితే ఎట్లా అండీ?

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, దేశ చరిత్రలో యాంటీ డిఫెక్షన్ లా వచ్చిన తరువాత 1985 నుంచి ఇప్పటివరకు అనేక సందర్భాలలో అనేక శాసన సభలు, పార్లమెంటులో ఈ విధంగా ప్రవర్తించిన సందర్భంలో ఎట్లా రిమూవ్ చేశారో అనేక ఉదంతాలు మీకు తెలుసు. దాంట్లో కొన్ని మాత్రం నేను ఉదహరించదల్చుకున్నాను. బిఎస్‌పికి సంబంధించిన ముగ్గురు ఎంపిలు ఆ రోజు ములాయం సింగ్‌గారి ఇంటికి వెళ్లి మాయావతిగారి మీద అంటే తను ఏ పార్టీ మీద గెల్చిన నాడే ఆ పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో స్పీకర్‌గారు వాళ్లను తొలగించిన సందర్భంలో సుప్రీం కోర్టు దానిని సమర్థించింది. నారాయణప్రసాదు విషాద్ బిజెపి, రాజ్యసభ సభ్యులు, ఎంతో చిన్న కారణం వున్నప్పటికి పార్టీ నుంచి తీసివేశారు. సమాజ్‌వాది పార్టీ తరపున పోటి చేస్తున్న తన కొడుకు పక్షాన ఓట్లు వేయమని చెప్పి పత్రికా ప్రకటన ఇచ్చినందుకే బిజెపి పార్టీ కంప్లైంటు ఇస్తే వారిని తొలగించింది. ఇంత క్లియర్‌గా ఇన్ని రకాలుగా వుంటే ఈ స్పీకర్‌గారు ఏమి చేశారు? మాయా చంద్రప్రసాద్, బీహార్ కౌన్సిల్ లో కాంగ్రేస్ పార్టీ సభ్యుడు. 2004లో కాంగ్రేస్ పార్టీ కౌన్సిల్ సభ్యుడై వుండి ఇండిపెండెంటుగా ఎంపిగా పోటిచేస్తే, వాళ్లు కంప్లైంట్ ఇచ్చిన మేరకు తక్షణమే ఆయన్ను రిమూవ్ చేశారు. సంజయ్‌బండేకర్, రత్నాకర్ పెడేకర్, వాళ్లు మహారాష్ట్రగోమంతక్‌పార్టీ నుంచి గెల్చి వాళ్లు పిడిఎల్‌ఎఫ్ సపోర్టు చేసిన సందర్భంలో, ఆ పార్టీ ఇచ్చిన కంప్లైంట్ మేరకు తక్షణమే గోవా అసెంబ్లీలో రిమూవ్ చేశారు. ఈ విధంగా విశ్వనాథం కేసు, మద్రాసులో కాని, లేకపోతే రాజన్‌నరసింగ్‌రాణే, మీకు తెలుసు, 11 మంది ఎంపిలను పార్లమెంటులో కొశ్చన్‌లు వేయడం కోసం పైసలు తీసుకున్నారని చెప్పి వాళ్లను రిమూవ్ చేశారు. నిన్న గాక మొన్న పార్లమెంటు ఇద్దర్ని తక్షణమే డిస్‌క్వాలిఫై చేశారు. ఇంత చరిత్ర కళ్లముందు వుంటే ఆ చరిత్రను అర్థం చేసుకొని తను ఆచరించాల్సింది పోయి ఉల్టా మాట్లాడడం ఈ పార్లమెంటరీ డెమోక్రసీని నాశనం చేయడం తప్ప దానిని అపహాస్యం చేయడం తప్ప ఇంకొటి కాదని నేను చెబుతున్నాను.

మ.1.40

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, స్పీకర్ గారికి తెలియంది కాదు, అన్ని తెలుసు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః రాజేందర్ గారు మీరు కూర్చోండి. నేను కన్‌క్లూడ్ చేయమని బెల్లు కొట్టాను. ఓరల్‌గా చెప్పాను. రాజేందర్ గారు రెండు నిమిషాలలో కన్‌క్లూడ్ చేయండి. ఈసారి బెల్ కొట్టేటప్పటికి ముగించాలి.

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, కాంగ్రేస్ నాయకత్వం ఆదేశాల మేరకే స్పీకర్‌గారు ఉద్దేశపూర్వకంగానే చట్టాన్ని ఉల్లఘించారు. ఉదాత్తమైన పార్లమెంటరీ సాంప్రదాయాలను తుంగలో తొక్కారు. మరొకసారి తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో అర్థవంతమైన ప్రాతినిధ్యం సాధ్యం కాదని రుజువు చేశారు. మేము పెట్టిన అభిశంసన తీర్మానాన్ని ఓడించవచ్చును గాక, కానీ, చరిత్రలో మాత్రం చరిత్ర హీనులుగా మిగిలిపోకతప్పదని

నేను హెచ్చరించుతున్నాను. అధ్యక్షా, నేను మీకు ఒకటి విన్నవించదలుకున్నాను. ఈ నాలుగున్నర సంవత్సరాల మా అనుభవములో, ఈ శాసన సభలో ఏనాడు కూడా కేవలం మా సమస్యల మీద చర్చలకే పరిమితం అయ్యారు తప్ప, ఏ సమస్యను కూడా ఆచరణలో అమలు కానందుకు అనేక ఉదంతాలు వున్నాయి. దాంట్లో ముఖ్యమైన ఉదంతాలు అధ్యక్షా, మేము కృష్ణ జలాలను మా మహబూబ్‌నగర్ జిల్లాకు ఇవ్వాలి నల్గొండ జిల్లాలో లక్షలాదిమంది ఫ్లోరైడ్ బారినపడి కాళ్లు కదప లేకుండా ఉంటున్నారు. వాళ్లకు నీళ్లు ఇవ్వమని అడిగితే, అది ఏనాడు కూడా అమలు కాలేదు. పోతిరెడ్డిపాడు మీ హక్కు కాదు. కృష్ణా జలాల అవసరం తీరిన తర్వాత పోతిరెడ్డిపాడుకు మీరు మళ్లించుకొని పోమ్మని చెప్పి, మేము నికర జలాలను తీసుకొనిపోవద్దని చేస్తే అది ఆగలేదు. గోదావరి జలాల మీద పెట్రోల్ మరియు చమురులో వాటా వుంటే, మీరు పోలవరం ప్రాజెక్టును కట్ట వద్దని అడిగితే, ఆగకపోతే చివరికి సుప్రీం కోర్టుకు కూడా వెళ్లడం జరిగింది. కాని, మీరు సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా కాదని, మా ప్రాంత ప్రజల కళ్లలో మట్టికొడితే, మొత్తం గోదావరి జలాలను, పోలవరం ప్రాజెక్టు ద్వారా కట్టుకొని రెండు పంటలను పండించుకొని, మూడవ పంటకు కూడా తీసుకొని వెళ్లడం ఎంత దుర్మార్గమైనదని ఆరిచినా అది ఆగలేదు. ఈ రోజు పులిచింతల ప్రాజెక్టు విషయంలో మీకు తెలుసు. మీ సభ్యులే ఆనాడు ప్రతిపక్షంలో వుండి ఇది ఆగవల్సిందే, ఇది కట్టవద్దు అని చెప్పి, ఆపిన వాళ్లు. ఇవాళ ఈ రోజు మళ్లీ అదే ప్రాజెక్టు కడుతున్నప్పుడు ఇది ఆపండనీ చెప్పిన సందర్భంలో అది అమలు కాలేదు. ఈ రోజు హైదరాబాదులో మొత్తం వక్ఫ్ భూములు అన్ని కూడా అమ్ముకుంటూ వున్నారు. మా ముస్లిం మైనార్టీల బ్రతుకులు శిధిలమైపోయినాయి. వాళ్ల ఆస్తులను అమ్మకండి . ఒకవేళ అమ్మినా కూడా ఈ రాజధాని అభివృద్ధి కోసం, వాళ్ల అభివృద్ధి కోసం ఖర్చుపెట్టమని చెప్పితే, దానిని ఆపలేదు. యథేచ్ఛగా ఇక్కడ భూములు అమ్మిన డబ్బును, మీ కడప జిల్లా అభివృద్ధి కోసమో, విశాఖపట్నం జిల్లా అభివృద్ధి కోసమో ఖర్చు పెట్టింది తప్ప, ఇంకొకటి కాదు. అంతేకాదు నాలుగున్నర సంవత్సరాల కాలంలో, సభా సంఘాన్ని వేసి 610 జీవోను అమలు చేస్తామని చెప్పి, ఇప్పటికి కూడా అమలు చేయలేకపోగా, మా కంట్లో మాయలు_చేసే పద్ధతిలో తెలంగాణ ప్రాంతమునకు సంబంధించిన వాళ్లను ట్రాన్స్‌ఫర్ చేశారే తప్ప, ఒక్క ఆంధ్ర ప్రాంతం వారిని కూడా ఇక్కడ నుంచి పంపలేదు. ఇప్పటికైనా మేము ఒకటే అడుగుతున్నాము, ఈ రోజు నిజాయితీ వుంటే, చిత్తశుద్ధి కనుక వుంటే, స్పీకర్ గారికి, నేను ఈవేళ ఒకటి డిమాండు చేస్తున్నాను. ఇప్పటికైనా తప్పు అయిందని చెప్పి చెంపలు వేసుకొని, ఈ ప్రభుత్వం వాళ్లను వెంటనే డిస్‌మిస్ చేయవలసిన అవసరం వుందని, డిస్‌క్వాలీఫికేషన్ చేయవలసిన అవసరం వుందని...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః రాజేందర్ గారు మీరు కూర్చోండి. మైక్ కట్‌చేస్తున్నా కూడా మీరు మాట్లాడితే ఎట్లా? బెల్ కొట్టినప్పుడు మీరు ఆపాలని నేను చెప్పానండీ. జనార్దన్ రెడ్డి గారు మీకు ఇంకా రెండు నిమిషాలు ఇవ్వమని అన్నారు. సీనియర్ సభ్యులు మీకు మర్యాద ఇచ్చి సపోర్టు చేశారు. మీరు నాకు సపోర్టు ఇవ్వాలి కదండీ. మీరు నాకు సహకరించాలి కదండీ. ఒక్క నిమిషమే మీరు మాట్లాడాలి. ఈసారి బెల్ కొట్టినప్పుడు మీరు మళ్లీ ఇంకా నిలబడకూడదు. కూర్చోవాలి.

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, ఈవేళ వాళ్ల టైమ్ వల్ల 2004వ సంవత్సరంలో 26 మంది ఎంఎల్‌ఏలము గులాబీ దండ వేసుకొమని వీళ్లకు మొత్తం ఆగము, ఆగమైపోయింది. ఎక్కడ వీళ్ల ప్రాతినిధ్యం పెరిగి, ఎక్కడ వీళ్లు తమను ప్రశ్నిస్తారేమోనని కుట్రపూరితమైనటువంటి వైఖరితో, కుట్రపూరితమైనటువంటి బుద్ధితోటి ఈ పార్టీని ఎట్లా అయిన చేసి dislodge చేయలనే కుట్రలో భాగమే ఈ ప్రయత్నం అంతా కూడా ముఖ్యమంత్రి గారి ఆఫీసు కేంద్రంగా జరిగిందని చెప్పి నేను తెలియజేసుకుంటున్నాను. ఇంత గొప్ప పార్లమెంటరీ వ్యవస్థ

ఏర్పడిన ఈ రాష్ట్రంలో పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెళ్ల నాగిరెడ్డి వంటివారు ఈ సభలో గతంలో ఉన్నారు ఇంత నీచ్చాతి నీచమైన, ఇంత హేయమైన, ఇంత నికృష్టమైనటువంటి, ఇంత దౌర్భాగ్యమైన పద్ధతులు కొనసాగుతున్న ఈ సభలో హీనతీహీనంగా వ్యవహరించినందున సిగ్గుపడుతూ, ఇప్పటికైన వీటిపై చర్య తీసుకోమని కోరుతూ, తమ ద్వారా సెలవు తీసుకుంటున్నాను.

(టీఆర్‌యస్ పార్టీకి చెందినటువంటి అసమ్మతి ఎంఎల్‌ఏలు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండని డిప్యూటీ స్పీకర్ గారిని అడిగారు.)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: మీకు మాట్లాడానికి అవకాశం ఇస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: మేడమ్, ఈనాడు ప్రధానమైనటువంటి చర్చ ఒకే ఒక అంశం స్పీకర్ గారి పైన అవిశ్వాస తీర్మానం తెలుగు దేశం పార్టీ వారు ఒక తీర్మానం ఇచ్చారు. టీఆర్‌యస్ పార్టీ తరపున రాజేందర్ గారు కూడా మరొక తీర్మానం ఇచ్చారు. అయితే మొట్టమొదటి తీర్మానం ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం పార్టీది వారు కాబట్టి , వారు ఇచ్చినటువంటి తీర్మానాన్ని సమర్థించుకుంటూ జనార్దన్ రెడ్డి గారు మాట్లాడడానికి ప్రయత్నం చేయాలి. కాని జనార్దన్ రెడ్డి గారు జాతీయ, అంతర్జాతీయ విషయాల దగ్గర నుంచి అన్నీ కలిపి వారు ప్రసంగం చేశారు. నేను ఇందాక చదివి వినిపించాను. మరల కూడా చదివి వినిపిస్తాను. కౌల్ అండ్ షక్ధర్ బుక్‌లో చాలా క్లియర్‌గా వుంది. ' A speech on the Resolution is not permitted to exceed 15 minutes in duration.. Secondly, a Resolution for removal of the Speaker or the Dy. Speaker must be specific with respect to the charges and the Members should refer to specific points while speaking on such a Resolution". ఒకసారైనా దయచేసి ఆలోచించమని తమను, ఈ సభను కోరుతున్నాను. మాట్లాడినటువంటి ప్రసంగాలలో స్పెసిఫిక్‌గా స్పీకర్ గారి మీద కాదు. ఒక వేళ స్పీకర్ గారి మీద ఇచ్చి, స్పీకర్ గారిని ఏమి అనడానికి వీలు లేకపోతే, ప్రభుత్వాన్ని మీరు విమర్శించడానికి ప్రయత్నం చేయవచ్చు. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఈ అవకాశం, ఈ తీర్మానం అవసరం లేదే? ఇంత శ్రమ అక్కరలేదు కదా,

(శ్రీ కె. అచ్చన్నాయుడు మీరు వ్రాసి మాకు ఇవ్వండి అని అన్నారు.)

అచ్చన్నాయుడు గారు మీరు వ్రాసిస్తే, నేను చదివాలా? నేను ఒకసారి కాదు. అనేకసార్లు ఈ సభలో చెప్పాను. పద్ధతిగా నడుచుకుందాం. మీరు మాట్లాడుతుంటే ఓపికగా వింటున్నాము. ఇంత ఓపికలేకుండా, ఇంత అసహనంతో రగ్గిలిపోవడం ఇది మంచిది కాదయ్యా, మీ నాయకత్వానికి, మీ పెరుగుదలకు ఏ మాత్రం కూడా దోహదం కాదు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రన్నింగ్ కామెంటరీ వద్దు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: రన్నింగ్ కామెంటరీ ఎవ్వరూ మాట్లాడుతున్నా, ఏమి మాట్లాడుతున్న, చెత్త మాట్లాడడం తప్ప, అభ్యంతరకరమైన మాటలు మాట్లాడడం తప్ప వేరేమికాదు, మరొకసారి చెప్పుతున్నా, నేను పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను. మీకు పర్మిషన్ లేదు. మీరు రన్నింగ్ కామెంటరీ ఆపండీ. లేకపోతే మిమ్మల్లను కూడా బయటికి పంపించాల్సి వస్తోంది.

జనార్ధన రెడ్డిగారూ, చేతులు తీసేసే సంగతి ఏ సందర్భంలో అన్నానో దాని మీద చర్చ పెట్టి సభను....

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం)

సభ పంపిస్తుంది. సభలో తీర్మానం పెడితే, తీర్మానం పాస్ అయితే సభ నుండి బయటకు వెళ్లాలి. నువ్వు రాక ముందు చాలా మంది అక్కడ కూర్చున్న వాళ్లే వెళ్లారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మంత్రిగారూ, మీరు మాట్లాడండి. సభ్యులు, సభ్యులు మాట్లాడుకోవద్దు.

శ్రీ కె.రోశయ్యః నేను చాలా జాగ్రత్తగా మిగిలిన విషయాల జోలికి వెళ్లకుండా మాట్లాడుతుంటే, మిత్రులైనటువంటి అచ్చన్నాయుడు గారికి రోజూ ప్రాక్టీస్ అయిపోయింది....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మీకు మైక్ ఎందుకిస్తామండీ? మీకు మైక్ ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ కె.రోశయ్యః అచ్చన్నాయుడు గారూ, నేను పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను. నేను మీ మీద ఆరోపణ చేయలేదు. దయచేసి మీ రన్నింగ్ కామెంటరీ ఆపమని సవినయంగా మరొకసారి కోరుతున్నాను. అమ్మా, వారు రెండు మోషన్స్ ఇచ్చారు. ఒకటి, స్పీకర్ మీద నో కాన్ఫిడెన్స్ మోషన్. తెలుగుదేశం పార్టీకి సంబంధించినంత వరకు వారు చాలా సందిగ్దంలో ఉన్నారు. మోషన్ ఏదో ఉద్రేకంగా ఇచ్చారు. మోషన్ ఇచ్చిన తర్వాత, ఈ మోషన్‌ను సపోర్ట్ చేస్తూ ఏమి మాట్లాడాలని పొలిట్‌బ్యూరోలో ఒక చర్చా వేదిక పెట్టుకున్నారు. దాని తర్వాత హై లెవెల్ కమిటీ ఒకటి పెట్టుకున్నారు. కాని తీర్మానం మీద వారు డైరెక్ట్‌గా స్పీకర్ మీద ఏం మాట్లాడాలో వారికి కారణాలు కనిపించడం లేదు. రోశయ్య, ముఖ్యమంత్రి, కిరణ్ కుమార్ రెడ్డిని గురించి మాట్లాడదాం అనుకున్నారు. మా గురించి మాట్లాడడానికి సమయం ఎందుకు వృధా చేస్తారు? చంద్రబాబు గారూ, మీరు గుర్తు తెచ్చుకోండి. 31.03.2008 న మీరు ప్రభుత్వం మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారు. మూడు రోజులు మాట్లాడారు కదా. ఆరు నెలల తర్వాత గడువు తీరగానే మళ్లీ నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇవ్వండి. ఎన్ని కావాలంటే అన్ని మాట్లాడుకోవచ్చు. నా మీద కాని...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు స్పీకర్ గారి మీద పూర్తి సమాచారం లేదని మేము ఎప్పుడూ చెప్పలేదు. అది మీరు వూహించుకుంటే, మీరు కలలు కంటే దానికి మేము ఏమీ చేయలేము. రోశయ్య గారూ, నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను. మీరు ఈ సభలో వయస్సులో మా అందరి కంటే పెద్దలు. మొన్న పార్లమెంటులో ఒక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటులో క్వశ్చన్స్ వేయించడానికి 50,000 రూపాయల డబ్బులు తీసుకున్నారనే విషయం మీద 11 మంది పార్లమెంటు సభ్యుల్ని డిస్‌క్వాలిఫై, చేసి ఎన్నికలు పెట్టారు. రాజారామచందర్ మీద హైకోర్టులో జడ్జిమెంట్ వస్తే, ఈ

స్పీకర్ గారు ఆయనను ఇప్పటి వరకూ కాపాడుతూ వస్తున్నారు. రెండవది, యాంటీ డిఫెక్షన్ గురించి మాట్లాడారు. మొన్న పార్లమెంట్‌లో మీ పార్టీకి చెందిన సభ్యులే ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వినండి సార్ మేము మాట్లాడేది. మీరు మాట్లాడటం కాదు. స్పీకర్ గారి మీద ఆరోపణ చేయడానికి మేము ఏదో అనుమానంతో ఉన్నామని మీరు అనుకుంటున్నారు. మాకు అలాంటి అనుమానం ఏమీ లేదు. ఆయన చేసిన వాటికి చాలా క్లారిటీగా నోటీసు ఇచ్చాం. ఆయన చేసిన పనులకు ఒక్క నిముషం కూడా ఆయన స్పీకరుగా ఉండడానికి వీల్లేదనే ఉద్దేశ్యంతోనే మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చాం. ఇది అసాధారణమైనటువంటి తీర్మానం . నేను ఎక్కువ చెప్పడం లేదు. రెండు, మూడు పాయింట్లే చెపుతాను వినండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు నా పేరు తీసుకువచ్చారు కాబట్టి చెపుతున్నాను. అధ్యక్షా, వారు ఇంతకు ముందు లేచినపుడు మీరు sufficifient టైమ్ ఇచ్చారు. రోశయ్య గారూ, మొన్నే పార్లమెంటులో డబ్బులు తీసుకున్నారని, యూపీఏ ప్రభుత్వాన్ని డబ్బులతో కొన్నారని మేమందరం నోటీసు పెడితే, అక్కడ ఉన్న స్పీకర్ గారు ఇప్పటికే ముగ్గురుని డిస్క్వాలిఫై చేశారు. అదే పది మంది టిఆర్ఎస్ ఎమ్ఎల్ఏలు పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని, విప్‌ను ధిక్కరించారని వాళ్లు నోటీసులు ఇస్తే, రెండున్నర సంవత్సరాలు పట్టింది. దీనికంటే ఏం కావాలో మీరు ఆలోచించుకోవాలి. వాళ్ల విషయం వదలిపెట్టండి. మీ విషయమే మాట్లాడుతున్నాము. ఈ రాజకీయ అవినీతికి, నీతిమాలిన చర్యలకు అన్నిటికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ , దానికి కీలుబొమ్మ స్పీకర్‌గారు అని మేము ఆరోపించాము , అందుకే తీర్మానం పెట్టాము.

శ్రీ కె. రోశయ్య : కాదమ్మా, పాపం వారు ఏదో మధ్యలో ఒకసారి ఇంటర్‌ఫియర్ అవుతానంటే, వారిపైన గౌరవంతో, ప్రతిపక్షనాయకులుగా వారికి ఉన్న హోదా మరియు ప్రాధాన్యత దృష్ట్యా, తమరు ఆదేశిస్తే, ఈల్డ్ అయి నేను కూర్చొన్నాను. వాళ్లు మళ్లా ఉపన్యాసం చేస్తే ఎట్లా? జనార్దనరెడ్డిగారూ పెట్టారు శాపనార్థాలు. చంద్రబాబుగారు దయచేసి వినండి, ఆయన పెట్టవలసినవన్నీ పెట్టారు. మీరు ఎన్ని శాపనార్థాలకు వీలైతే అన్ని శాపనార్దాలు పెడుతూ సర్వనాశనం అయిపోతారు అని మీరూ పెట్టారు.....

(అంతరాయం)

పద్ధతి కాదు ఇది. చంద్రబాబునాయుడుగారు మీరు అనుకున్నంత బలహీనులు కాదండీ ! మీ సపోర్టు అక్కర్లేదు. వారు లేచారు, మాట్లాడారు, వారికి ఇవ్వవలసిన రీతిలో గౌరవం ఇచ్చాం. ఒక్కటే, వారికి సందిగ్ధం లేదన్నారు. సభలో అందరూ సాక్ష్యులే. సభే కాదు, ఆంధ్ర దేశంలో టి.వి. దగ్గర కూర్చొని ఈ కార్యక్రమాల్ని చూస్తున్న అందరికి, ప్రతి ఒక్కరికీ తెలుసు. పెద్దలు గౌ రాజేశ్వరరావుగారు ఏమన్నారు? స్పీకర్‌గారిని ఒక్క మాట కూడా అనడానికి వీల్లేదు, వారి మీద ఆరోపణే లేదు, ఆయనకు క్లీన్ చిట్ ఇస్తున్నాను అని మాట్లాడిన తర్వాత, పాపం, ఆయన గొంతు ఇటు రావడం మొదలయింది. పునరాలోచించుకుని, మళ్లీ సవరణ పేరుతో చివరకు ఒక మాట అన్నారు, స్పీకర్‌గారు కూడా నిష్పక్షపాతంగా ఉండి ఉండవలసింది అని వారు అన్నారు. అంటే స్పీకర్‌గారు నిష్పక్షపాతంగా లేరని. నేను మనవి చేసేది ఒక్కటే ఏ పార్టీ అయినా, ఒక తీర్మానం ఇచ్చేటప్పుడు కొన్ని కారణాలుంటాయి. మీరు చేసింది ఏమిటంటే, తీర్మానం ఇచ్చిన తర్వాత, కారణాలు వెతకడం మొదలుపెట్టారు. నేను మనవి చేసేది ఒక్కటే......

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఏం మాట్లాడుతున్నదీ వినపించడం లేదా? మైక్ పెట్టుకోండి.

శ్రీ కె. రోశయ్య : చంద్రబాబునాయుడుగారు మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను. కొంచెం ఆయన్ని కంట్రోలు చేయండి రన్నింగ్ కామెంట్రీ నుండి. సభ బాగా జరుగుతుంది. అంత కంటే ఏమి లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : పాయింటాఫ్ ఆర్డర్. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి..

మేడమ్ డిప్యూటీ స్పీకర్ రాజేశ్వరరావుగారూ, మళ్లీ ఎందుకు? ఏం మాట్లాడుతారు?

శ్రీ కె. రోశయ్య : నో క్వశ్చన్ ఆఫ్ పాయింటాఫ్ ఆర్డర్. నేను మాట్లాడుతున్నది, మీరు మాట్లాడిన దానికి తిరిగి పునశ్చరణ చేశాను తప్ప, ఇంకొక్క మాట కూడా ఎక్కువ మాట్లాడలేదు. మీరు మొట్టమొదట మాట్లాడిన మాటలో నేను క్లీన్ చిట్ ఇస్తున్నాను, ఆయన మీద ఆరోపణ లేదని అని ఉంటే మీరు ఆలోచించండి. అనకపోతే, నేను అని ఉంటే క్షమాపణ కోరుతాను. రికార్డు తిరగవేయమని చెపుతున్నాను. కావాలంటే, మీరు మరలా మాట్లాడండి. నేను అది కూడా చెప్పాను, చివరకు ఏదో సర్దుకున్నారు. కారణం ఏదైనా కావొచ్చు, అట్లా కాదు. స్పీకర్ కూడా సవ్యంగా నిర్వహించవలసి ఉండవలసింది కాని, అని ఆ తర్వాత కూడా కొంత మాట్లాడారు. నేను అది కూడా మాట్లాడాను కదా! దయచేసి కూర్చోండి.

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు ఇంకా నిలబడి తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రాజేశ్వరరావుగారూ మీకు ఇస్తాను కదా మధ్యలో ఎందుకు కూర్చోండి. మంత్రిగారు మాట్లాడుతున్నారు.

(డా. ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం)

మీరు అడిగినప్పుడల్లా చెపుతారా?

శ్రీ కె. రోశయ్య : మేడమ్ నా విజ్ఞాపన ఒక్కటే. రాజేందర్‌గారు మాట్లాడుతుంటే,

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు నుండి అంతరాయం)

I am not yielding. సభ ఎట్లా డిస్టర్బ్ అవుతున్నదో చూడండి. రాజేందర్‌గారు మాట్లాడుతూ, నాకు ఇంకా టైమ్ కావాలన్నారు. వారు అడగవచ్చు, టైమ్ ఉంటే మీరు ఇవ్వవొచ్చు. రెండుసార్లు నాకు ఇంకొక పావుగంట ఇవ్వండి, పది నిమిషాలు ఇవ్వండి అని అడుగుతూ వచ్చారు. అంటే సభను ఎవరు డిక్టేట్ చేస్తున్నారు? రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డిగార్లా స్పీకర్ ఛైర్‌ను డిక్టేట్ చేస్తున్నది? ఈనాడు ఇంత తీవ్రమైన అంశం మీద చర్చ జరుగుతుంటే, ఇంతకు ముందు మీరు ఎన్నిసార్లు ఇంటర్‌వీన్ అయి, పావుగంట ఇవ్వండి, పది నిమిషాలు ఇవ్వండి అని అడగలేదూ? మేము ఎవరమైనా నోరు విప్పామా? అలాగే, చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. గౌరవంతో నేను ఈల్డ్ అయ్యాను. రాజేశ్వరరావుగారు నా కన్నా

పెద్దవాళ్లు, వారంటే గౌరవం ఉంది. ప్రతి ఒక్కరికి నీ వత్తాసు ఏంటి? ఆయనకు టైమ్ ఇవ్వండి, ఈయనకు టైమ్ ఇవ్వండి. ఇదెక్కడి గోలండీ? సభ అంతా నీదేనా, ఇది పద్ధతి కాదు.
మ.2.00

అమ్మా, నేను ఒకటే మనవి చేస్తున్నాను, 2008వ సంవత్సరం మార్చి నెలలోనే నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చారు. ఆంధ్ర ప్రజానీకం ఇంకా మరచిపోలేదు, ప్రభుత్వంపైన నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద మూడు రోజులపాటు చర్చ జరిగింది. ఆరు మాసాలైన తర్వాత మరొకసారి నోటీసు ఇవ్వండి. చర్చించండి. డైరక్టుగా ప్రభుత్వాన్ని తప్పు పట్టే దానికి, ప్రభుత్వాన్ని అభిశంసించే దానికి మీకు తగినటువంటి హక్కు ఉంది. సరే, నిర్ణయం ఎట్లా ఉంటుందో మీకు తెలుసు, ప్రజానీకానికి తెలుసు. కాని తీర్మానం ఇచ్చే హక్కు మీకు ఉంది కదా ! కాకపోతే ఒకటే, మీరు పదే పదే తీర్మానం ఇస్తే, పాపం టిఆర్ ఎస్ ఫ్రెండ్స్ కూడా ఏదో ఒకసారి అంటే కలిసాము, ప్రతిసారీ మీతో ఎక్కడ వస్తామని సందేహపడితే, మీరు తర్వాత ఇచ్చే తీర్మానాలకు కూడా అవకాశం లేకుండా పోతుంది. అంతే తప్ప మరొకటి కాదు.

రెండవది, పదే పదే పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి, పార్లమెంటులో ఇటీవల జరిగిన సంఘటనల గురించి గౌ.సభ్యులు మాట్లాడారు. ప్రతిపక్షనాయకులు కూడా ప్రస్తావించారు. పార్లమెంటరీ ప్రొసీడింగ్స్ గురించి, దాని మంచిచెడుల గురించి నేను ఇక్కడ ప్రస్తావించే ప్రయత్నం చేయడం లేదు. ఒక్క మాట, రాజారామచందర్ గురించి అతన్ని డిస్క్వాలిఫై చేయమని హైకోర్టు చెప్పిందనే మాట కూడా విన్నాను. కాని దానిపైన కోర్టులో స్టే ఉంది అనే మాట కూడా వింటున్నాను. ఏమైనప్పటికీ, అది స్పీకర్గారు చూచి, హైకోర్టు తీర్పు ఏమిటి, స్టే ఉందా లేదా, ఏం చేయాలనే నిర్ణయాన్ని వారు తీసుకోవాలి. నేను ఒకటే మనవి చేస్తున్నాను. శాసనసభ సమావేశాలలో ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క రోజైనా నిబంధనలకు అనుగుణంగా నడిచే దానికి ప్రయత్నం చేశారా? స్పీకర్గా మీరు ఉన్నా, మరొకరు ఉన్నా, లేదూ చంద్రబాబునాయుడుగారు ఉన్నా, స్పీకర్ను అందరూ గౌరవించాలి అని మనమందరం చెపుతూ ఉంటాము. కాని ఏ ఒక్క రోజు అయినా నియమ నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు మొదలు పెట్టించారా? క్వశ్చన్ అవర్తో ....

శ్రీ కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్పూర్): ముందు మీరు నియమనిబంధనలు పాటిస్తున్నారా లేదా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చాప్టర్ 7లో **The Rules of Procedure & Conduct of Business in Andhra Pradesh Legislative Assembly.** ఈ పుస్తకం అందరి దగ్గర ఉంటుంది, తరుచుగా చదువుతుంటాము. చాప్టర్ 7లో 38వ పేజీలో **"Unless the Speaker other wise directs, the first hour of every sitting shall be available for asking the questions and answering the questions."** అది ఉన్నది. అందరికీ తెలిసిందే కదమ్మా ! నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను, ప్రజల చేత తిరస్కరింపబడిన తరువాత ఇక్కడ కూర్చొన్న మీరు అక్కడ కూర్చోవలసి వచ్చింది, అక్కడ ఉన్న మేము ఇక్కడకు వచ్చాము. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో, పాత కాలం నేను ఎత్తడం లేదు, చంద్రబాబునాయుడుగారూ మీరు మమ్మల్ని డైరక్టుగా అడిగారు కాబట్టి, నేను కూడా మిమ్మల్ని డైరక్టుగా అడుగుతున్నాను, ఏనాడైనా సభ ప్రారంభం కాగానే మనం క్వశ్చన్ అవర్తో మొదలుపెట్టామా? ....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రోశయ్యగారు మీరు వారిని డైరక్టుగా అడగమాకండి...

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలను చరిచారు)

శ్రీ కె. రోశయ్య : I stand corrected. మీ ద్వారా వారిని అడుగుతున్నాను. వారు నన్ను డైరక్టుగా అడిగినా, నేను ఆ చనువు తీసుకోను.

ఒకటి, వారు సభకు వస్తూనే, క్వశ్చన్ అవర్ మొదలుపెట్టడానికి వీల్లేదు అని అంటూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తున్నారు. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ కూడా ఏ విధంగా ఇవ్వాలో మనకు రూల్స్‌లో స్పష్టంగా ఉంది. (i) Not more than one such motion shall be made at the same sitting. (ii) Not more than one matter shall be discussed on the same motion. ప్రతి రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం, ఆనవాయితీగా మారిపోవడం, వారు ఇచ్చారు కదా అని వీళ్లు, వీళ్లు ఇచ్చారు కదా అని వాళ్లు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. నేను ఎవర్నీ అనడం లేదు. సభ ఎలా నడుస్తున్నదో మనవి చేస్తున్నాను. స్పీకర్‌గారిని తప్పు పట్టే ముందు మనం సభ్యులుగా స్పీకర్‌కు ఇవ్వవలసిన గౌరవం ఇస్తున్నామా? లేకపోతే మనం ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నామా? మనం నిబంధనలకు నీళ్లు వదలుతున్నామా? నిబంధనావళి ప్రకారం నడుస్తున్నామా? అమ్మా, స్పీకర్‌గారు స్పీకర్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ కూడా వారు కూడా రూల్స్ ప్రకారమే సభను నిర్వహిస్తారు తప్ప, ఈ రూల్స్ పుస్తకం అక్కర్లేదు, ప్రొసీజర్స్ అక్కర్లేదు, conventions అక్కర్లేదు, నేను స్పీకర్‌ని, నా ఇష్టం వచ్చినట్లు నడుపుతాను అనే అధికారం స్పీకర్‌కు లేదు. మన భారత రాజ్యాంగంలో లేదు. మనకు ఉన్న చట్ట సభల్లో ఎక్కడ కూడా లేదు. ప్రతి ఒక్క సభ కూడా కొన్ని నిబంధనలకు లోబడి నడవాలి. కాని ఈ నిబంధనలను పాటించిన పాపాన ఎప్పుడైనా పోయామా అని అడుగుతున్నాను. అమ్మా, బిఏసిలో ఎన్నో సందర్భాల్లో మాట్లాడుకుంటాము. బిఏసిలో మాట్లాడుకున్న వాటిని ఇక్కడ ప్రస్తావించవలసి వస్తుందని నేను అనుకోలేదు. కాని జనార్దనరెడ్డిగారు కొన్ని డేట్స్, టైమింగ్స్‌తో సహా అక్కడ జరిగిన డిస్కషన్స్ అన్నీ మెన్షన్ చేశారు కాబట్టి చెపుతున్నాను. బిఏసి 25వ తారీఖున జరిగింది. అందులో చంద్రబాబునాయుడుగారు, మిగిలిన వారి నాయకులు కూడా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, నేను, మా వాళ్లు కూర్చొన్నాము. ప్రజా సమస్యలు చర్చించుకునే దానికి పాత పద్ధతులు విడనాడి, కొంచెం కొత్త పద్ధతులు పెట్టుకుందాము, సమయం వృధా కాకుండా చూసుకుందాము, ఒక్కొక్క రోజు ఒక్కొక్క టాపిక్ తీసుకుందాం, ఆ టాపిక్ పూర్తయ్యేలా చూసుకుందాం అని అందరం అనుకున్నామా, లేదా? అనుకుని, నేను ఒక రిక్వెస్టు చేశాను, మీరు ప్రతి ఒక్క రోజు క్వశ్చన్ అవర్‌ను పొడిగించకుండా, దానికి ఒక ఫుల్ స్టాప్ పెట్టండి పలనా టైమ్‌కల్లా క్వశ్చన్ అవర్ అయిపోవాలి, దాని తర్వాత మిగిలిన ఇష్యూస్ టేకప్ చేయాలి....

(అంతరాయం)

ఇలా మాట్లాడం న్యాయం కాదు, గౌరవం కాదు, ఎందుకంటే మీరు మాట్లాడుతున్నప్పుడు మేము వింటూ కూర్చొన్నాము. నేను ఇప్పుడు ఈల్డ్ కావడం లేదు. చాలాసార్లు ఇప్పటికే ఈల్డ్ అయ్యాను. I am appealing to you that I am not prepared to yield. మామూలుగా తీర్మానాలు చేసుకునే దానికి ఒక పద్ధతి ఉండాలి కదా ! ఆనాడు బిఏసిలో మాట్లాడుకున్నప్పుడు మొదటి అంశం కింద ముఖ్యమంత్రిగారు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం గురించి డిస్కస్ చేసుకుందామంటే, ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడుగారు అలా కాదు, రైతులు చాల బాధల్లో ఉన్నారు, ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు నాశనం అయ్యాయి,

ఎరువులు దొరకడం లేదు, దాని గురించి చర్చించాలంటే, సరే అని చెప్పి వారి ఇష్ట ప్రకారమే అంగీకరించాము. రెండవ అంశంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుకున్నాము. మూడవ అంశంగా ధరలు పెరుగుదల గురించి అనుకున్నాము. ఆ విధంగా రోజుకు ఒక అంశాన్ని అయినా చర్చించుకున్నామా? ఏమిటి జరిగేది? మూడు రోజులు సాగదీసేది, మూడు రోజులు ఇలా కార్యక్రమాల్ని అడ్డగించేది, బయటకు వెళ్లి ప్రభుత్వం ఈ వైఖరి వల్ల సభ సజావుగా జరగడం లేదు అని ఆరోపించడం. మేము ఏం చేస్తున్నాం, మాకు ఇంత సంఖ్యా బలం ఉండి, సంయమనంతో సభను సజావుగా నడిపించుకోవలసిన బాధ్యత అందరి సభ్యులపైన ఉన్నా, ప్రభుత్వంలో ఉన్న మా మీద హెచ్చుగా ఉంటుందనే భావనతో మేము ఎంతో హుందాగా నడుచుకుంటున్నాము. కాని, సభా కార్యక్రమాలకు ప్రతి క్షణం అడ్డంకి కల్పిస్తూ, సభ సజావుగా జరగలేదని నిందించడం మంచి మాట కాదు. అంతేకాకుండా జనార్దనరెడ్డిగారు, చాలా ప్రసంగాలు చేశారు. టిఆర్ఎస్‌కు చెందిన రాజేందర్‌గారు కూడా ఒక మాట అన్నారు. కాంగ్రెస్‌తో టిఆర్ఎస్ పొత్తు గురించి చెప్పారు. నేను దానికి జవాబు చెప్పే దానికి ప్రయత్నం చేయడం లేదు. కాని ఒక మాటను నేను గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీలో ఒక భాగం. టిఆర్ఎస్ నాయకులు జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి నాయకత్వంతో నేరుగా కొన్ని ఒప్పందాల్లో లేక ఒక అంగీకారానికో వచ్చారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మాట తప్పలేదు. మా నాయకత్వానికి మీరు బాధ్యత అప్పగించారు. ఆవిడగారు పరిష్కరిస్తే, దాన్ని మేము కిమ్మనకుండా ఆమోదిస్తాము. సెపరేషన్ అని కాంగ్రెస్ హై కమాండ్ తీర్మానం చేస్తే, మాకేమి అభ్యంతరం లేదు. లేదూ కలిసి ఉందామని తీర్మానం చేస్తే అలాగే అంటాం. మేము ఎప్పుడూ ఇంకొక మాట అనం. ఇందాక జనార్దనరెడ్డిగారు వారిని సపోర్టు చేస్తూ కొన్ని మాటలు మాట్లాడారు. నిన్ననే భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులు అయిన అద్వానీగారు ఏం చెప్పారు?

మ . 2 . 10

తెలంగాణా ఇద్దామని మేము ఎన్‌డిఎ కాలంలో అనుకున్నాము . కానీ టిడిపి వారు అడ్డంపడుతున్నారు అన్నారు . దానికి మీరేమి జవాబు చెబుతారు ? అందుకని ........... నేను అద్వానీని కాను . అద్వానీస్థాయి వాడిని కాదు, మీస్థాయి వాడిని కాదు . నేను మామూలు మనిషిని .

శ్రీ కడియం శ్రీహరి : ఈ కొండెం మాటలు మాట్లాడవద్దు .

శ్రీ కె . రోశయ్య : ఈ కొండేలు బొండేలు మొన్నటిదాకా లేవు . ఇక్కడకు కొత్తగా వచ్చాయి . పూరుకోవయ్యా మాట్లాడొచ్చారు . నేను మాట్లాడితే కొండాలా ? టిడిపి అడ్డుపడినందువలన ఇవ్వలేకపోయాము, లేకపోతే ఇచ్చేవాళ్లం అని చెప్పారు . నేను చెప్పింది ఒకటే అందులో రెండు విషయాలు ఉన్నాయి . నేను నిర్ద్వంద్వంగా స్పీకరును కీలుబొమ్మను చేసి ముఖ్యమంత్రి, పాలకపక్షం నడిపిస్తున్నారనే మాటను తీవ్రమైన ఉచ్ఛస్వరంతో ఖండిస్తున్నాను.. మాభావన అది కాదు . స్పీకరుగారి పట్ల గౌరవం ఉంది . మీరంతాకూడా ఆలోచించమని మనవిచేస్తున్నాను . నేను స్పీకరుగారి గుణగణాల గురించి మాట్లాడే అవకాశం ఇతరత్రా రాదు . కానీ మిత్రులు కలిగించిన అవకాశం ద్వారా దానిని వినియోగించుకుంటున్నాను . స్పీకరు అత్యంత సంస్కారం కలిగినవారు . బాగా చదువుకున్నవారు . విచక్షణ ఉన్నవారు . భూమాతకు ఎంత ఓపిక ఉందో వారికి అంత ఓపిక ఉంది . ఎవరు ఎంత గందరగోళం చేస్తున్నా, ప్లీజ్ గో బ్యాక్ అనే పదాన్నే వారు వాడతారు . స్పీకరు పోడియంచుట్టూ ఎన్నిసార్లు వస్తున్నారు? పోడియం మాత్రమే కాదు, స్పీకరు టేబుల్‌చుట్టూ వచ్చి మనం ఎన్నిసార్లు

వ్యవహారం చేస్తున్నాము ? అదంతా కూడా మర్యాదేనా, స్పీకరుస్థానాన్ని గౌరవించడమేనా ? చెప్పండి. మనం అడ్డగోలుగా వ్యహారంచేసి, స్పీకరుగారిని .............

శ్రీ కడియం శ్రీహరి : ప్రస్తుత ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులుగా ఉన్నపుడు బల్ల ఎక్కారు. ఇంకా మేము ఎక్కలేదు. మీకు ఆ విషయం తెలియదు.

శ్రీ కె. రోశయ్య : శ్రీహరిగారూ, నాకు ఆ విషయం తెలియదు. నేను చూడలేదు. వారు బల్లెక్కి వుంటే, మీరు ఏదన్నా జాయింట్ ఎక్కి పైన కిటికీ పట్టుకుని వేలాడండి. ఎవరు కాదన్నారు ? మిమ్ములను వద్దంటే కదా, ఎంత గందరగోళం సభలో సృష్టిస్తున్నా కూడా, సభలో ఎలాంటి అలజడి సృష్టిస్తున్నా, వారు చాలా సంయమనంతో సభ నడిపించేదానికి ప్రయత్నం చేస్తున్నారు. భారతదేశంలో వున్న 34 రాష్ట్రాలలో చిన్నవయస్సు కలిగిన స్పీకరుగా వారు ఉన్నప్పటికీ, చాలా గౌరవనీయమైన స్పీకరుగా వారు ఉండి, అక్కడ సోమనాథ్ చటర్జీగారు ఏవిధంగా నడుపుతున్నారో, స్పీకరుగా ఎన్నికైన తరువాత పార్టీ సమావేశాలకు వెళ్లకుండా, మొన్నేదో చర్చ సందర్భంలో మాపార్టీనుండి తీసివేస్తున్నామని వారి పార్టీ వారు అన్నారు. ఈ రోజు చాలా దుర్దినం అనే మాట తప్ప ఇంకొకమాట వారు అనలేదు. ఇక్కడ సురేష్ రెడ్డిగారు కూడా స్పీకరుగా ఉన్నంతవరకు మా సమావేశాలకు రావడంగానీ, పార్టీ సమావేశాలలో పార్టిసిపేట్ చేయడంగానీ లేదు. వారు ఒక హుందాతనంగా నడిపిస్తున్నారు, అలాంటివారిని మనం రచ్చకీడ్చి వారి ప్రవర్తనను ఎండగట్టేదానికి, ఏదన్నా ఉంటే ఫరవాలేదు, మిత్రులు ఏదో అన్నారు మామీద ఎదురుదాడి చేస్తారు అన్నారు, దాడి ఉంటే ఎదురుదాడి ఉంటుంది. అసలు దాడి లేకపోతే ఎదురుదాడి ఎక్కడ ఉంటుంది ? ప్రతిదానికి మామీద ఎదురుదాడి చేస్తున్నారు అంటున్నారు, ఎవరు చేస్తున్నారు ? దాడి అటునుండి వస్తే మా ఆత్మరక్షణ కోసం మేము చేయి అడ్డం పెట్టవలసి వస్తుంది. అది ఎదురుదాడి అవుతుందా ? నేను మిమ్ములనే అడ్రస్ చేస్తున్నాను. రాత్రిపూట కూడా ఆయనను గుర్తు పెట్టుకునే సలహా మింత్రులు చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి నేనే కలలో వస్తున్నానని వారు చెప్పారు. నాకు అలాగే జనార్ధన రెడ్డి పగలురాత్రి ఎప్పుడు చూసినా కలలోకి వస్తుంటాడు. అలాగ ఆయనను చూస్తే కలలు తగ్గుతాయని చూస్తున్నాను. అంతకంటే ఏమీలేదు. డెప్యూటీ స్పీకరుగారి అనుమతితోనే మాట్లాడుతున్నాను. నేను అసభ్యంగాగానీ, నిబంధనలకు విరుద్ధంగా ఏమీ మాట్లాడడంలేదు. ఈ సభ అలాంటి స్పీకరును, యువకుడిని కలిగి వుండడం, నా మటుకు నేను వయస్సులో పెద్దవాడిగా నాకు అదృష్టం అనిపిస్తుంది. ఇంత చిన్న వయస్సులో సురేష్ రెడ్డిగారికి ఇంత ఓపిక ఉంది, నాకు ఓపికలేకుండా పోతుంది వాళ్లు ఏదన్నాచేసినా, కేకలువేసినా నేను కూడా ఉద్రేకపడవలసి వస్తుంది, ఆయనను అనుకరించాలి అని ఎన్నోసార్లు అనుకున్నా కూడా సాధ్యపడడంలేదు. అలాంటి మంచి సంప్రదాయం, సంస్కారం కలిగి చక్కగా సభను నిర్వహిస్తున్నవారు, దేశంలోని స్పీకర్లందరికంటే కూడా వయస్సుతో నిమిత్తం లేకుండా ఈయన సభను చక్కగా నిర్వహిస్తున్నారు, మంచిపేరు తెచ్చుకున్న స్పీకరును మనం బద్‌నాం చేయడం మంచి పద్ధతి కాదు. ఈ సందర్భంలో నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. టిఆర్ఎస్ నుండి రాజేందర్‌గారు ఆయనకు ఉన్న కారణాలన్నీ కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఎక్కడా డీవియేషన్ లేకుండా తెలంగాణా మూవ్‌మెంట్ అసలు ఏవిధంగా వచ్చింది, దాని స్వరూపం ఏమిటి అనేది మాట్లాడారు. వారు మాత్రం అటుఇటు కలిపి మాట్లాడారు, ఏది ఏమైనా సిపి ఐ, సిపిఎం, ఎం ఐ ఎం రిపబ్లికన్ బిజెపి వీరెవరూ కూడా దీన్లో కలిసి

ప్రయాణం చేయడానికి ఇష్టపడకుండా, వారికున్న స్థాయిని వారు చూపుకుంటూ, బహుశా వారు మాట్లాడే సందర్భంలో కొంచెం ఇటు వాయించవచ్చు, కొంచెం అటు వాయించవచ్చు, అది వారికుండే స్వేచ్ఛ, ఏమి మాట్లాడినా కూడా వారు పెద్దరికంతో స్పీకరుమీద తీర్మానం పెట్టడమనేది ఈ రాష్ట్రచరిత్రలో లేదు, భారతదేశంలో అక్కడక్కడా ఉన్నాయి, డెప్యూటీ స్పీకరుమీద ఉన్నాయి, లోకసభలో మూడుసార్లు జరిగినట్లు మనకు సమాచారం ఉంది . అయినప్పటికీ కూడా లిమిటెడ్ టైంలో, ఒకసారయితే రెండుగంటలే, మొత్తం లోకసభ సభ్యులు 545 మంది ఉన్నా కూడా రెండుగంటలలో చర్చ ముగించి వోటింగ్ తీసుకున్నారు . నేను కోరేది, దీనిని ఇంకా సాగదీయకుండా, సభ అభిప్రాయం తెలుసుకుని దీనిని ముగించడం సబబుగా, సవ్యంగా మనకు గౌరవప్రదంగా ఉంటుందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు చేసిన సుదీర్ఘ ప్రసంగం విన్నాను . నా గురించి రిఫర్ చేస్తూ, గౌరవ స్పీకర్‌గారి గురించి నేను చెప్పిన విషయాల గురించి వారు వివరించారు . అందులో కొంత అపార్థం వచ్చే అవకాశం ఉంది . నేను స్పీకరుగారికి సర్టిఫికెట్ ఇచ్చాను, స్పీకరుగారిమీద అవిశ్వాసానికి ఆస్కారం లేదనే విధంగా అభిప్రాయపడ్డట్లుగా, ఆ విధంగా స్ఫురించేవిధంగా చెప్పారు . నేను సంతకంపెట్టిన వారిలో ఒకడిని . రెండు పాయింట్లు, మా గౌరవస్పీకరుగారిని, వారు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడంలో విఫలం అయ్యారు . నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలం అయ్యారు, అని మా అభియోగంలో ఉన్నాయి . దీనికి కారకులు ఎవరు అనేదానికి నేను వివరంగా చెప్పాను.. స్పీకరుగారు, సురేష్ రెడ్డిగారు వ్యక్తిగా చక్కని స్నేహితులు, మంచి మర్యాదస్తులు, వారి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక మంచిమాట చెబితేకూడా మీరు సహించలేకపోయారే ? వారిని వ్యక్తిగతంగా గౌరవిస్తున్నాము కానీ స్పీకరుగా వారి విధ్యుక్తధర్మం నిర్వర్తించడంలో వారు విఫలం అయ్యారని కఠినంగా విమర్శిస్తున్నాము .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈరోజు మీ అధ్యక్షస్థానం నుండి ఈ రకమైన చర్చ అది స్పీకరుగారికి సంబంధించి అవిశ్వాసం మీద రావడమనేది అత్యంత బాధాకరం . చరిత్రలోనే మొట్టమొదటిది . ఇది మాసిపోవడం కోసం దానిని ఏరకంగానైనా సరే మాన్పుకోవడం కోసం అన్నిరకాలుగా ప్రయత్నం చేయాల్సి ఉంది . ఇందుకు సంబంధించి కొన్ని అంశాలు తమరిద్వారా సభదృష్టికి , ప్రజలదృష్టికి తేదలచాము .

మ.2.20

శాసన సభ మొట్టమొదటగా ఏర్పడినపుడు, మన మొట్టమొదటి సభాపతి అయ్యదేవర కాళేశ్వర రావు గారు. వారి కాలంలో, వారు చెప్పిన అనేక అంశాలు మన దగ్గర రికార్డెడ్‌గా వున్నాయి. వావిలాల గోపాల కృష్ణయ్య గారు, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు, తరిమెల్ల నాగిరెడ్డిగారు వంటి యోధానుయోధులు ఈ సభలో వున్నపుడు, శాసన సభ ప్రారంభమైన మొట్టమొదటి రోజున, ప్రారంభమైన మొదటి నిమిషంలోనే అధికధరలకు సంబంధించి ఒక వాయిదా తీర్మానాన్ని ఇవ్వడం జరిగింది. అటువంటిది వాయిదా తీర్మానం ఇప్పుడు కొత్తగా ఇవ్వబడిందనో, ఇప్పుడు చర్చిస్తున్నామనో మాట్లాడడం సరియైంది కాదు.

బివి సుబ్బారెడ్డి గారు 9 సంవత్సరాల కాలం సభాపతిగా వుండి ఒక రూలింగ్ ఇస్తే, దానికి వ్యతిరేకంగా సభా నాయకుడి వైపు నుంచి ఏదో చేసినపుడు స్పీకర్‌గారు రాజీనామా చేసి మళ్లీ ఎలక్ట్ అయిన పరిస్థితి ఆ స్థానానికి వుంది. అదే విధంగా స్పీకర్‌గా వున్న రామచంద్రారెడ్డి గారు, సిఎం గా వున్న చెన్నారెడ్డి గారు ఏదో అన్నారని మనస్తాపానికి గురయి రాజీనామాకు సిద్ధపడిన పరిస్థితి వుంది. అట్లాగే కే.శే. శ్రీపాదరావు గారు తెలుగుదేశం పార్టీని, అన్ని పక్షాల వారినీ కలుపుకొని పోయి సభను హుందాగా నడిపిన పరిస్థితి వుంది. అట్లాగే రామకృష్ణుడు గారి కాలంలో అన్ని పక్షాల వారినీ కలుపుకుని పోయారు, ఎతిక్స్ వంటి వాటికి ప్రాధాన్యం ఇచ్చారు, సభను అన్ని పక్షాల వారి సహకారం తీసుకుని హుందాగా నడిపిన చరిత్ర వుంది. కాంగ్రెస్‌లో 26 మంది మాత్రమే వున్నప్పటికీ, సరియైన పద్ధతులలో డెమాక్రటిక్‌గా సభను నడిపిన పరిస్థితి వుంది.

ఈ రోజు నేను తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, సభాపతిగా సురేష్ రెడ్డిగారు ఎన్నికైనపుడు, వారిని అన్ని పక్షాలు వారమూ తీసుకొచ్చి ఆ స్థానంలో కూర్చోబెట్టినపుడు వారు స్పష్టంగా చెప్పారు. అందరినీ అన్ని రకాలుగా గౌరవించవలసిన అవసరం వుంది, రాజకీయాలకు అతీతంగా నా విధి నిర్వహణ చేస్తానని అన్నారు. మేము నిజమేనని అనుకున్నాము. వారు కూడా అదే ప్రయత్నంలో వున్నారు. మరి ఆటంకం ఎక్కడ జరుగుతోందని గమనిస్తే, విషయం అర్థమవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ రోజైనా, ఈ రోజైనా, అనేక మంది మేధావులు, పెద్దలు సభాపతులుగా వున్న కాలంలో ప్రతిపక్షమనేది, అధికార పక్షమనేది, బండికి రెండు గిర్రలు లాంటివి. ఏ గిర్ర లేకపోయినాబండి నడవదు, కూలిపోతుంది. అదే విధంగా ప్రతిపక్షానికి సరియైన గౌరవం ఇచ్చి, వారు మాట్లాడే వాటిలోని సారాంశాన్ని స్ఫూర్తితో తీసుకుని, విశ్వాసంలోకి తీసుకుని కార్యక్రమాలను చేసిన సంఘటనలను మనం గమనించాలి.

మన స్పీకర్‌గారు సక్రమంగా విధులను ఎందుకు నిర్వహించ లేకపోయారంటే, అది సభానాయకుడి తప్పా లేక సభానాయకుడి వైపు నుంచి వున్నవారి తప్పా అనేది ఆలోచిస్తే కొన్ని విషయాలను సభముందు వుంచవలసిన అవసరం వుంది. 1999 నుంచి 2003 వరకూ రూల్ 74 క్రింద చర్చలు ఎన్ని జరిగాయో ఒకసారి ఆలోచిస్తే చాలా బాధాకరంగా వుంటుంది. అప్పుడు 74 జరిగితే, ఇప్పుడు అన్నీ కలిపి 13 మాత్రమే జరిగాయి. దాని తరువాత, ఇప్పుడు 344 కాని, అప్పుడు 304 కాని, అప్పట్లో మొత్తం 114 జరిగితే, ఇప్పుడు 25 మాత్రమే జరిగాయి.

కాని ఆ కాలమంతా కలిపి మొత్తం బిల్స్ 127 జరిగితే, ఇప్పుడు మొత్తం 171 బిల్స్ పాస్ చేయించుకున్నాము. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే, గవర్నమెంట్ బిజినెస్ అంటే ఏ రూపంలో కూడా ఆవగింజంత అబ్‌స్ట్రక్షన్ లేకుండా పూర్తవుతోంది. ప్రజా సమస్యలు అన్నీ ప్రక్కకు పోతున్నాయంటే మనం బాధపడాలా ? అన్ని రకాలుగా సిగ్గుపడవలసిన అవసరం వుంది.

అప్పటి ప్రతిపక్ష నాయకులు, ఇప్పటి అధికారపక్ష నాయకులు, సభా నాయకులుగా వున్న వారు 1999-2003 వరకూ 77 గంటల 09 నిమిషాల పాటు మాట్లాడారు. కాని ఈ రోజు వరకూ ఆ స్థానంలో వున్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడింది కేవలం 61 గంటలే. ఆ రోజు మేము ఇద్దరు సభ్యులం వున్నా కాని 61 గంటల సేపు మాట్లాడాము కాని ఈ రోజు 47 గంటలు మాత్రమే మాట్లాడాము. దీంట్లో ఒక ప్రధానమైన అంశం వుంది. ఈ రోజు సభా సమయం వృధా అవుతోంది, సమయాన్ని నాశనం చేసారని కబుర్లు చెబుతున్నారు. 1999 నుంచి 2003 వరకూ 135 గంటల 47 నిమిషాల సమయం వృధా అయింది.

ఇప్పుడు ఎంత లాస్ అయిందంటే, 1274 గంటల 43 నిమిషాలు లాస్ అయింది. అంటే వృథా ఏమీ లేనట్లేనా ? గవర్నమెంట్ బిజినెస్ మాత్రమే సజావుగా సాగిపోతోందంటే, వారు ఎట్లా మాట్లాడతారు ?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మేడమ్, ఒక చిన్న క్లారిఫికేషన్ ఇస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, ఐ యాం నాట్ ఈల్డింగ్. వారి వల్లనే ఇదంతా వచ్చిందనేది నా బాధ . స్పీకర్ సురేష్‌రెడ్డి గారు చాలా మిత భాషి, మృదుభాషి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మేడమ్, వారు చెప్పే ఫిగర్స్ కరెక్ట్ కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది సభలోని రికార్డ్, నా సొంత రికార్డు కాదు. నేను లెటర్ పెట్టి తీసుకున్నాను. తరువాత కరెక్షన్స్ ఏమైనా వుంటే చేసుకుంటాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : రికార్డుల గురించైనా సక్రమంగా మాట్లాడండి, వాటిని టార్నిష్ చేసి మాట్లాడితే ఎట్లా ? తెలుగుదేశం హయాంలో 1999-2000 సంవత్సరంలో మొత్తం వర్కింగ్ డేస్ 187 అయితే ఇప్పుడు 242. మొత్తం పని గంటలు 1999-2003 వరకూ 1248 గంటల 38 నిమిషాలు అయితే, 2004 నుంచి 2008 వరకూ 1274 గంటల 43 నిమిషాలు అయితే, 1100 గంటల టైమ్ వేస్ట్ ఎట్లా అవుతుంది ?

ఇక్కడ వేస్ట్ అయింది 118 గంటల 16 నిమిషాలు మాత్రమే, ఇందులో 64 గంటల 16 నిమిషాలు తెలుగుదేశం వల్లనే వేస్ట్ అయింది. ఇప్పుడు కేవలం రికార్డుల కరెక్షన్ కోసమే మాట్లాడాను కాబట్టి ఇంతటితో వదిలేస్తున్నాను., నేను తరువాత మాట్లాడేటపుడు డిటెయిల్డ్‌గా మాట్లాడతాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పింది కరెక్టే. 1274 గంటల 43 నిమిషాల టైమ్ వేస్ట్ అయింది. నాట్ టోటల్ అవర్స్. ఈ ఫిగర్స్ మన అసెంబ్లీ నుంచి తీసుకున్నవే. సబ్జక్ట్ టు కరెక్షన్ – అవసరమైతే కరెక్ట్ చేసుకుంటాను. ఆ రోజున 1999-2003 వరకూ మీరూ, మేమూ కలసి ఇక్కడ అనేక సమస్యలు తీసుకొచ్చిన సందర్భంలో 135 గంటల 47 నిమిషాలు మాత్రమే గొడవ చేసాము. ' రోల్ బ్యాక్ ', ' రోల్ బ్యాక్ ' అని మీరు అధికారంలోకి వచ్చారు. ఈరోజు మీరు చెబుతున్నారు. సభా సమయమంతా వృథా అయిపోతోందని మీరు రోజూ చెబుతున్నది 118 గంటలే. ఎవరు ఎక్కువ గొడవ చేసారు ? మీ కాలంలో ఎక్కువ గొడవ అయిందా, లేక వారి కాలంలో ఎక్కువ గొడవ జరిగిందా ? ఇది మొగుడ్ని కొట్టి మొగసాలకు ఎక్కినట్లు కాదా ?

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

నాకు అక్కలందరి మీదా అభిమానం వుంది, మీరు అటువైపు అడ్డు పడవలసిన అవసరం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో ......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీరు చెప్పిన సామెత – మొగుడ్ని కొట్టి మొగశాలకు ఎక్కడమనేది నిజమేనా ? మొగుడ్ని కొట్టడమనేది నిజమా ?

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ సామెతలు వట్టిగా పుట్టాయని నేను అనడంలేదు. పెద్దలు రాజశేఖరరెడ్డి గారు పదే పదే చెబుతారు. ఈ సామెతను మా ప్రాంతంలో ఎక్కువగా వాడతారు.
మ.2.30

సబ్జెక్ట్ టుది కరెక్షన్ అధ్యక్షా, ఇక్కడ ఆ మాటకి, ఏ అక్క అయినా, చెల్లె అయినా బాధ పడితే నేను ఆ మాటను వెనుకకు తీసికుంటాను. నా అక్కా,చెల్లెళ్ల మనోభావాలను దెబ్బతీయడానికి కాదు, ఇక్కడ చెప్పింది. వారు ప్రతిపక్షంలో చేసిన గొప్పతనం, ఇప్పుడు అధికారం పక్షంలో చేసిన గొప్పతనం గురించి పోల్చి చెప్పానుతప్ప మరొకటి కాదు. ఇక్కడ ప్రత్యేకమైన అంశం మరొకటి ఉంది. రోజా చెబుతున్నారు. ఈ సభ అంతా కూడా స్పీకర్ చాలా మెత్తటి వాడు, వయస్సులో చిన్న వారు. అందరికన్నా అనుభవజ్ఞులు అన్నారు. నిజమే. మేము కూడా కొద్ది రోజుల్లోనే ఎక్కువ మేధా సంపద ఉన్నవారని అనుకున్నాము. కొన్నింటికి కొన్ని అడ్డు ఉంటే అంటే, తెల్ల ఉసిరి పెడితే త్రాచుపాము పడకునే ఉంటుంది . వారి చూపులతో ఆ చూపులు మాటల రూపంతో శబ్దం చేస్తున్నాయి ఆ ఛైర్ మీద. కాదని అంటే నేను చాలా ఉదాహరణలు చెబుతాను. మైక్ నాకు ఇచ్చినప్పుడు నేను నిలబడి రెండు మాటలు మాట్లాడుతూ ఉంటే, మైక్ పోయింది, తరువాత సభ వాయిదా వేసి వెళ్లిపోయారు. చూపించాలా? తమ ద్వారా నేను చెప్పేదేమంటే, సురేష్‌రెడ్డిగారంటే అత్యంత గౌరవం ఉంది. వారు మెతకవారు అనడంలో ఏ మాత్రమూ ఆవగింజంత సందేహం కూడా లేదు. మృదుభాషిగ అనడంలో తప్పు లేదు. కానీ, వారి చూపుల చురకలతో ఆ ఛైర్ పాపం పక్కకు పోతోంది మేడమ్.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: వారి చూపులతో మారుతున్నారని అన్నారు. ఆ చూపులు వినకనే అక్కడ పార్లమెంట్ స్పీకర్‌ని సస్పెండ్ చేశారాఅని అడగుతున్నాను. పార్లమెంట్ స్పీకర్‌ని సస్పెండ్ చేసిన దుస్సాంప్రదాయం తెచ్చిన వారు కూడా స్పీకర్ అంటే బాధ్యత ఉండే మాట్లాడుతున్నారాఅని తమ ద్వారా అడుగుతున్నాను. అక్కడ వారు ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేస్తున్నారు. పార్టీకి సంబంధం లేదు, నా సంతకం చెల్లదు, వోట్ ఆఫ్ కాన్ఫిడెన్స్‌లో, నా అవసరం లేదని చెప్పిన వ్యక్తిని సస్పెండ్ చేసారు. నా జీవితంలో అత్యంత బాధాకరమైన రోజులని చెప్పుకున్నటువంటి పార్టీ వారు అన్నారు. వారు స్పీకర్ గురించి కామెంట్ చేస్తే ఎలా? స్పీకర్‌ని, ఆ ఛైర్‌ని పూర్తిగా గౌరవించేది మేము. స్పీకర్‌ని రక్షించేది, వారు ఏమి చెబితే అది వినేది కేవలం మా పార్టీనే. వారు మాట్లాడుతూ సమయం గురించి చెప్పారు. ఆ రోజు వారి సలహా మేము విన్నాము. మా సలహా వారు విన్నారు. అక్కడ వారు సలహాలు ఇచ్చినా ఎవరూ వినడానికి లేరు. అందుకే అక్కడ బిజినెస్ జరగడం లేదు. అందుకే డిస్టర్బెన్స్ ఉంది. వారి సలహాలు విన్నాము కాబట్టి బిజినెస్ జరిగింది. అక్కడ వారి సలహాలు ఎవరూ వినడం లేదు. ఇన్ని పార్టీలు ఉన్నాయి. ఒక పార్టీ అయినా వింటోందా అని ఆలోచన చేసుకుని వారిని మాట్లాడమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సరే, నా సలహా విన్నారు. ఫరవాలేదు. వారు అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం ప్రజా సమస్యలను చర్చకు రానివ్వడం లేదు. చిన్న మాట ఈ సందర్భంగా గుర్తుకు వచ్చింది. మా దగ్గర చెబుతూ ఉంటారు. ఒక నేరం చేసి ఒక మనిషి ఒక అడ్వకేట్ వద్దకు వెళ్లారు. ఏమి

చెప్పినా కూడా కన్విక్షన్ అయ్యేట్లు ఉందని ఏమి అడిగినా కూడా మాటలు రావని తెలియాలి కాబట్టి కోర్ట్‌లో ఏది అడిగినా, దయ అని అనమన్నారు. ఆ ప్రకారంగానే ఏమి అడిగినా కూడా దయఅని అనేవాడు. అప్పుడు జడ్జ్ అనుకున్నారు, వీడు ఎడ్డివాడు, ఫేక్ కేసు అన్నట్లుగా ఉందని, ఫాల్స్‌గా ఇంప్లికేట్ చేసినట్లుగా ఉందని కేసు కొట్టివేశారు. బయటకు వెళ్లిన తరువాత సదరు అడ్వకేట్ ఫీజుకి సంబంధించి చేయి చాచితే, అడ్వకేట్ 'బ్యార్' అన్నట్లుగా ఉంది. ఇక్కడ ప్రజా సమస్యలను చర్చించ లేదు. ఇది అన్యాయం కదా?

డా. కె. రోశయ్య: మిత్రులు నర్సింహయ్యగారు అడ్వకేట్‌గా పని చేశారు. ఇప్పుడు వారు చెప్పింది స్వీయ అనుభవమా లేక ఎవరయినా చెప్పిందా?

శ్రీ నోముల నర్సింహయ్య: రోశయ్యగారు చాలా అనుభవజ్ఞులు. నేను అప్పుడే చెప్పాను. మాట తప్పనివారు ఈసభలో ఉన్నారంటే, వారే. ఎందుకంటే ఆ రోజు నువ్వు చెప్పింది నేను ఊరుకోనుఅని ఆ రోజు రాఘవరెడ్డిగారితో అంటూ, తాడే తెచ్చారు. నాది స్వీయ అనుభవం కాదు. నేను 1973 నుండి విద్యార్థి రాజకీయాలలో ఉన్నాను. కాబట్టి భయపడను. నేను ఎప్పుడూ కూడా ముఖాముఖి పోరాడాను. ఆవగింజంత అయినా భయం లేకుండా పోరాడాను. నేను నా క్లైంట్‌కి కేసును బట్టి శిక్ష పడుతుంది, అపీల్ వరకూ పోతుందని కూడా చెప్పేవాడిని. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, పెద్దలు సభా నాయకులుగా ఉన్నా, మంత్రిగా ఉన్నా ఆలోచించవలసింది, డెమాక్రసీకి సంబంధించి అత్యున్నత ప్రజాస్వామ్య విలువలకు మనం, సభ ప్రతీక. దీని కోసం మనం నిలబడాలి. ప్రజాస్వామ్య విలువలు అంటే మాకు సభ్యులు ఎక్కువ మంది ఉన్నారంటే, నిజమే. ఓట్ల శాతం ఎంత ఎక్కువ వచ్చిందో కూడా చూడాలి. రెండు శాతం మాత్రమే. ఎంత మంది రాజకీయపార్టీలున్నా ఇది కాదు. ఈ పరిస్థితి ఉంది, ఈ విషయం ఆలోచించాలని అంటున్నాము. ఆలోచించడంలో లోపం చేస్తున్నారు. ఆ ఛైర్‌లో స్పీకర్ ఉన్నప్పుడు , ఒక మంత్రిగారు సమాధానం చెబుతూ , లేదండీ, కాదండీ, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదంటే కళ్లకు కట్టినట్లు, రైతులు అన్నమో, రామచంద్రా, మాకు నీరు ఉంది, ఎరువులు లేవని గోల చేస్తే, ఏమి చేస్తారు? లేదంటే ఇక్కడ హైదరాబాదులో లేదు. ఊళ్లలో ఉంది. రైతుల దగ్గర ఉంది. ఇంత అర్థం లేని విధంగా ప్రొసీడింగ్స్ నడుస్తూ ఉంటే, ఛైర్ నుండి డైరెక్షన్ రావాలి. మంత్రులను కరెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి పని చేయవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యత ఛైర్‌ది. ఛైర్ చేయవలసిన పని. అది వదిలేసి ఛైర్ నుండి ఆ విధమయినది రాకపోవడం వల్ల అత్యంత బాధాకరమయిన అంశం. స్పీకర్ వద్ద ఫైల్స్ పెట్టమని ఆ రోజు సభాపతిగా ఉన్న ప్రతిభా భారతిగారు అంటే అర్జున్‌రావుగారు, ఇతర సంబంధిత కార్యదర్శులు భూముల వ్యవహారాలకు సంబంధించి ఇక్కడ నుండి గొడవ చేసి ఫైల్స్ తెమ్మంటే తెచ్చారు, థరోగా చూసాము. కానీ ఇప్పుడు తెమ్మనమంటే తెప్పించారా? వారు స్పీకర్‌గా ఆ స్థానం నుండి చేయవలసిన పని ఏమిటి? ఇక్కడ వారు మృదుభాషి. మెత్తని వారు, స్పీకర్‌గా ఉన్నారు కాబట్టి వారు తోసేసుకుని పక్కకుపోయి మోహమాటంతో మాట్లాడని పరిస్థితిలో ఉన్నారు. దానికి వారి బాధ్యత లేదా, మాకు సంబంధం లేదని అంటారా? కాబట్టి వాటన్నింటికి సంబంధించి, అనేక మంది వృత్తిదారులు ఈరోజు అల్లాడుతుంటే, దానికి సంబంధించి ఏమీ లేదంటే, ఒక మాట అడగదలచాను. శుక్రవారం మెంబర్స్ డే. అ రోజు అనధికార తీర్మానం ఇస్తున్నాము, పోతున్నాయి, వాటికి సంబంధించి ఏ రోజయినా చర్చ జరిగిందా? ఎందుకు జరగలేదు? గత కాలం అంతా జరిగింది, 1/3 అయితే, ఇప్పుడు 1/4కి వచ్చాము. మా దగ్గర ఒక సామెత చెబుతారు. గూముల్లో సంసారం గంపల కొచ్చింది ఇంకేమి చేస్తాం మనమని అంటారు.. మనం 1/3 నుండి 1/4కి వస్తే, సిగ్గుపడవలసిన అంశం సభా పక్షానికి ప్రతిపక్షం నుండి ఉండదా?ఇది ఎందుకు ఆలోచించడం లేదు. ఛైర్ ఏ

విధంగా కంట్రోల్ చేస్తుంది. బిల్స్ పాస్ చేయడానికా? ప్రజా సమస్యలు చర్చించడానికి కంట్రోల్ చేయదా? శుక్రవారం ఏ రోజయినా చర్చ జరిగిందా? జీరో అవర్‌లో మంత్రిగారు సరైన జవాబు చెప్పకపోతే మంత్రిగారు చెప్పడంలో విఫలమవుతున్నారని చెప్పగలరా?స్పీకర్ ఆ పని చేయాలి. కిరణ్‌కుమార్‌గారు మాట్లాడుతూ సోమనాథ్ ఛటర్జీగురించి చెప్పారు. ముఖ్యమంత్రిగా చేసిన మోహన్ చక్రవర్తిని పార్టీ సస్పెండ్ చేసింది . మా పార్టీకి సంబంధించిన ప్రాథమిక సభ్యుడు మాత్రమే ఆయన. ఏ రకమయిన నిర్ణయంతో సంబంధం లేకపోవచ్చు. స్పీకర్‌గా పని చేస్తున్న సోమనాథ్ ఛటర్జీగారు చేసిన అనేక రూలింగ్స్ ఉన్నాయి.

**మ. 2.40**

కమ్యూనిస్ట్ కాబట్టే ఆ మేరకు చేయగలిగారు. కమ్యూనిస్ట్ కాబట్టే సస్పెండ్ చేయబడ్డారు. పార్టీ ఈజ్ ది సుప్రీం. మీ దగ్గర ఈ రోజు సస్పెండ్ అవుతారు. తెల్లారితే మరో రూపంలో జొరబడతారు. ఇవ్వాళ మీకు ఓటేస్తారు. రేపు టిటిడి ఛైర్మన్ లాంటివి అందుకుంటారు. ఇది అందరికీ అవుతుందా? అది గమనించండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇవన్నీ జరగకపోవడానికి ఎవరు కారణమో ఆలోచించాలి. పెద్దలు రోశయ్య గారిని దయచేసి అర్థం చేసుకోమని కోరేదేమంటే శాసనసభలో మా ఒక్క ప్రతిపక్షం పార్టీల వైపు నుంచే అలజడి జరగడం లేదు. ఇంతకుముందైనా సరే అధికారపక్షం వైపు నుంచి కావాలనే వాస్తవికాలను సప్రెస్ చేసినప్పుడు మరేం వస్తుంది? నీవు గేట్లన్నీ మూసివేస్తే కట్ట తెగిపోతుంది. చెరువులూ, కుంటలూ అందుకే తెగుతాయి. అది సహజ న్యాయం. సహజ సూత్రమది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ ఒక్క అంశం కూడా సజీవంగా ఉండడం లేదు. ఒక ఏరియాలోని వారిని వెనుకబడిన విద్యార్థులుగా గుర్తిస్తారు. లేదా ఫలానా దానికి పెంచుతున్నాము లేదా తీసుకుంటున్నాము అంటూ ఇక్కడ శాసన సభ జరుగుతూ వున్నా, దీనికి వున్న కనీస విలువల్ని కాపాడకుండా మీరు బైటికి వెళ్లి మాట్లాడుతుంటారు. మంత్రి వర్గంలో మాట్లాడుతూ వుంటారు. ఎవరి వారసులుగా చేస్తున్నారు మీరు ఇవి? ఏ రకంగా మీరు చేస్తున్నారు? ఇది ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం. పెద్దలు రోశయ్య గారు ఇప్పుడు మీరిచ్చిన 20 నిమిషాల టైంలో తొమ్మిది రోజులుగా సభ ఎందుకు నడవడం లేదో ఆ కథంతా చెప్పారు.అది నేను కాదనడం కూడా లేదు. అందులో ఆవగింజంత తప్పుందనడం లేదు. ఈ వారం రోజుల్లో ఒకరోజున బీసీ రిజర్వేషన్లపై చర్చ మధ్యలో తీసుకొచ్చారు. ఆ రోజంతా అదే చర్చించారు. అది అప్రధానం కాదు. కాని మనం చర్చించి అనుకున్న దానికి భిన్నంగా అది పెట్టారు. రెండవ రోజు పర్యావరణానికి సంబంధించి కొల్లేరు మీద చర్చ పెట్టారు. ఒక రోజు మొదటి ప్రశ్న విద్యుత్ మీద వచ్చింది. విద్యుత్ మీద ప్రశ్న అంటే నేను అనందపడ్డాను. ఎందుకంటే రాజశేఖర రెడ్డి గారు విద్యుత్ అంటే విద్యుత్ షాక్‌లాగా పైకి లేస్తారు.రైతు బిడ్డగా. దానికి సంబంధించి మేడమ్ గారిని, ప్రధానిని ఒప్పించి ONGCనుండి అదనంగా గ్యాస్ తెస్తానంటాడేమో అనుకున్నాను. కాని అది అనలా. రిలయన్స్ మెడలు వంచి గ్యాస్ అదనంగా తీసుకొస్తామంటారనుకున్నాను. అది కూడా అనలా. రెండు వేల మెగావాట్ల గ్యాస్ బేస్డ్ ప్రాజెక్ట్స్ రెడీగా వున్నాయి. పైగా విద్యుత్ కొరత వుంది. గ్యాస్ లేకపోతే కేంద్రంలోని సోనియాగాంధీ గారికి, ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి మన రాష్ట్రం నుండి అన్నిరకాల సహాయ సహకారాలు అందుతున్నాయి కాబట్టి, మన ముఖ్యమంత్రి గారికి వారి దగ్గరున్న పలుకుబడిని ఉపయోగించి ఇది రైతు రిలేటెడ్ ఇష్యూ కాబట్టి అవి సాధిస్తారనుకున్నాను. ఎట్లా అయినా మన రైతాంగానికి లాభం జరుగుతుందనుకున్నాను. మరి తీరా మేం మాట్లాడి నిరసన తెలిపి వాకౌట్ చేసి బైటికి వెళ్లిపోయాము. అప్పుడు ఛైర్ నుంచి "All the questions are deemed to have been answered" అని చెప్పి వెళ్లిపోయారు. అంటే ఇది మిగిలినట్లు కాదు కదమ్మా?వచ్చిన తరువాత మీరుచెప్పిందేమిటి? తరువాత మౌఖికమైన స్టేట్‌మెంటుకు రోజంతా పోతుందా? కాని మీరు బాధ పడ్డారా? రైతుల సమస్యలు,

మిగిలిన సమస్యలు చర్చింపచేస్తే ఆ చైర్‌కు గౌరవంపెరిగేది. సభా నాయకునికి గౌరవం పెరిగేది. సభకు కూడా గౌరవం పెరిగేది. ఈ విషయంలో సరిగా వ్యవహరించక మా తప్పే లేదంటే ఏంచేస్తామండీ? గురువింద గింజ మొత్తం ఎర్రగా వుండి తన కింద వున్న నలుపు గురించి మాట్లాడకుండా వుంటుందన్న సామెత చెబుతున్నారు మా గఫూర్ భాయి. ఈ తప్పేదో వన్‌సైడెడ్‌గా వచ్చిందని మా సైడ్ నుంచి లేదని మీరనుకుంటే అది మీ పొరపాటు. కచ్చితంగా మృదుభాషి కాబట్టే ఆస్పీకర్ గారు తప్పనిసరి పరిస్థితుల్లో ఈల్డ్ అయ్యారంటే దానికి మీరు కారణం కాదా? మీరు ఒక్కసారి కూడా రెక్టిఫై చేసుకోలేకపోయారు. అందుకనే ఇప్పుడున్న పరిస్థితుల్లో నేననేదేమంటే రైతాంగానికి సంబంధించిన ముఖ్యమైన చర్చ రాలేదు. ముఖ్యమంత్రి గారు హాల్లో కూర్చోబెట్టి ఆరోగ్యశ్రీ గురించి ఆయన డాక్టర్ కాబట్టి దానివల్ల కలిగే లాభాలేంటో చాలా చక్కగా చెప్పారు. కాని ఆరోగ్యశ్రీ వల్ల కార్పోరేట్ ఆసుపత్రులకు జరుగుతున్న లాభం గురించి సర్కారు ఆసుపత్రులకు జరుగుతున్న నష్టం గురించి మేం మాట్లాడాలనుకున్నాము. ఎందుకంటే పాము కరిస్తే ఆరోగ్యశ్రీలో మందు లేదంటున్నారు కార్పోరేట్ ఆసుపత్రుల వాళ్లు. కనపడితే చాలు సైనేడ్ లాగా చూస్తున్నారు. ఈ పైసలు ఇప్పుడే రావు వెళ్లిపొమ్మంటున్నారు. ఆ విషయాలన్నీ చెప్పాలనుకున్నాము. అధిక ధరల గురించి చెప్పడానికే వీలు లేదు. ఇలాంటి వాటి గురించి ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం. నా బాధంతా ........

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ముగించండి ...............

SRI NOMULA NARASIMHAIAH: Journals of People's Representatives - మా కిరణ్ కుమార్ రెడ్డి గారికి బాగా తెలుసు. ఎందుకంటే వారే ఆ సెమినార్ ఏర్పాటు చేశారు కాబట్టి - Rajiv International Institute of Public Affairs and Administration - "Seminar on effective Management of the Assembly Proceedings" వెనకటికి ఒకడు సర్వ తప్పులు చేసి భద్రాచలం వెళ్లి నెత్తి గొరిగించుకున్నాడట. శాసనసభ అన్నది సమస్యలు పరిష్కారమవడం కోసం చర్చించడానికా లేక సప్రెస్ చేయడానికా? ఆ సెమినార్‌లో జస్టిస్ జయచంద్రా రెడ్డి గారు కేటగా రికల్‌గా చెప్పారు. ఈసెమినార్‌కు మన గౌరవ స్పీకర్ సురేష్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సెమినార్‌లో మనందరం గౌరవించే జస్టిస్ జయచంద్రా రెడ్డి గారు ముఖ్యమైన విషయాలు చెప్పారు. ఆయన అన్నదేమంటే స్పీకర్ శాసనసభ నిర్వహణలో సర్వాధికారి అని, అధికార, ప్రతిపక్షాల పోటీలో అంపైర్ లాంటి వారని, అందువల్ల ఆయన సభా కార్యక్రమాలలో నిష్పక్షపాతంగా వుంటూ నిర్వహించాలని చెప్పారు. నేననేదేమంటే ఇంత పెద్ద సెమినార్ పెట్టి, నేషనల్, ఇంటర్నేషనల్ వ్యక్తుల్ని ఇన్‌వైట్ చేసి , ఇంత పెద్ద కార్యక్రమాలు చేసిన తరువాత , మనకు సంబంధించి హౌస్ ఈజ్ ది సుప్రీం అన్న తరువాత మీరు స్పీకర్ గారికి ఈ రకంగా ఏదో సైగలు చేస్తున్నారో, నోటి మాటలు చెబుతున్నారో , కంటి చూపులతో చెబుతున్నారో లేక రిమోట్ కంట్రోల్ చేస్తున్నారో మాకు తెలియదు. దేనికండీ? చిత్తశుద్ధి లేని శివపూజలేలరా, భాండశుద్ధి లేని పాకమేల అన్నట్లు ఈ రకమైన కబుర్లు చెబితే ఇది ఎంతవరకు న్యాయమౌతుంది? చైర్‌ను అగౌరవపరచడానికి కారణం అధికార పక్షం వైపు నుంచి వస్తున్న అన్నిరకాలైన సలహాలు, సూచనలు వాటి వల్ల మాత్రమే జరుగుతున్నది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ముగించండి ...............

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ రకమైన సూచనలు, సలహాలు, ఒత్తిళ్లు మీ వైపు నుంచి లేవా? మీరు హార్ట్‌ఫుల్‌గా చెప్పండి. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఎన్నికై మనం ఇక్కడున్నాము. మీరు హార్ట్‌ఫుల్‌గా ప్రమాణం చేసి చెప్పండి. మొదటి ప్రశ్న మొత్తం పోతే, కొన్ని ప్రశ్నలు డీమ్డ్ టు బి ఆన్సర్డ్ అయితే దొంగతనం చేసినట్లు కార్యనిర్వాహకవర్గం వైపు నుంచి తప్పించుకుపోతుంటే, వారి అడుగులకు మడుగులొత్తినట్లు

కొంతమంది ఇక్కడుంటే ఇంతకంటే బాధాకరమేముంటుంది మేడమ్? దీనిని ఛైర్‌కు సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం లేదా? దీనిని ఛైర్ కంట్రోల్‌చేయాల్సిన అంశంగా చూడాల్సిన అవసరం లేదా? అందుకే ఇది అత్యంత బాధాకరం. ఇక సభా సంఘాల విషయానికి వస్తే మన రాంనారాయణ రెడ్డి గారు మంత్రై అటు వెళ్లిన తరువాత ఆయన స్థానంలో ఇంకొకరిని నీరు మీరు కమిటీకి ఛైర్మన్‌గా వేశారనుకుంటాను. నీరు మీరు కమిటీ వున్నప్పుడు బీరు బీరు అనుకుంటూ తిరిగేది వీరు. ఇప్పుడేమైంది అది? నీరు విస్కీ అయ్యిందా? కామ్‌గా వున్నారెందుకు? ప్రజాధనం మీద మీకు బాధ్యత లేదా? వారు నిజంగా చేశారా? చెయ్యకుంటే మీరు బూస్టింగ్ చేసి అధికారంలోకి వచ్చారా? తేల్చి చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా? పనికి ఆహారం పథకం, ఏలేరు కుంభకోణం రకరకాల హౌస్ కమిటీలు వేశారు. That is the preliminary duty of the Speaker. సభా కమిటి పార్ట్ ఆఫ్ ది అసెంబ్లీ. ప్రతి సభా కమిటీ ఇచ్చే రిపోర్టులోని అంశాలన్నీ పార్ట్ ఆఫ్ ది అసెంబ్లీ ప్రొసీడింగ్స్.

మ.2.50

వాటికి సంబంధించి చూడమంటే ఒక్కరోజు కూడా ఆలోచించలేదే ! ఒక్క రోజు కూడా ఆ ఛైర్ నుంచి డైరెక్షన్ రాలేదే ! పోనీ ఛైర్ చెబితే వినడానికి సిద్ధంగా లేరే ఈ పెద్దమనుషులంతా . ఇది అన్యాయం కాదా? ఇది దారుణం కాదా? మీరే చెప్పండి మేడమ్. స్పీకర్‌గారి ఎడల ఎవరికీ ఏ రకమైన అనుమానాలు వుండవలసిన అవసరం లేదు. మీరు చెప్పిస్తున్నారు, మీరు ఇవన్నీ చెప్పించడం వల్ల ఏమీ విధిలేని పరిస్థితుల్లో ఒత్తిళ్లకు లోనై ఆవిధంగా చేస్తున్నారు. కొంతమంది చెబుతుంటారు, I am forced to do it అని . అదే విధంగా Chair is forced to do it. అందువల్ల మీరు చేస్తున్నటువంటి తప్పులను తప్పులుగా భావించండి. ఇప్పటికైనా ప్రజా సమస్యలను చర్చిస్తామని చెప్పండి. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఐదేళ్ల కరెంటు విషయం ప్రకటించారు, ఆరు నెలల్లో ఎన్నికలున్నాయి. ఈ పద్ధతుల్లో వుంటే మాత్రం ప్రజలు క్షమించరు. అందుకని మీ పద్ధతి మార్చుకుంటారా మార్చుకోరా? మీరు ప్రజా సమస్యలను చర్చిస్తారా చర్చించరా? ఇది మీరు ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు ఈ రకమైన తీర్మానం ఎవరి నుంచైనా రావచ్చు గాక . ఇక్కడ మేము కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యులుగా, సామాజిక స్పృహతో రాజ్యాంగ హక్కులు నిరాకరించబడుతున్న అన్ని వర్గాల ప్రజల ప్రతినిధులుగా మేము ఆవేదన చెందుతున్నాం, ఆందోళన చెందుతున్నాం . ఈరోజు కూడా చూశారు కదా మేడమ్, అటువైపు నుంచి వాదన, ఇటువైపు నుంచి వాదన . ఆ వాదనకు సంబంధించి మధ్యన మా అభిప్రాయం తీసుకోవడానికి కూడా సిద్ధంగా లేని పరిస్థితులు వున్నాయి. దేన్ని బట్టి మాకు 8నిముషాల సమయం కేటాస్తున్నారు రోశయ్యగారూ అని అడిగితే, మీకు టైము స్పీకర్‌గారు కేటాస్తున్నారు, అధ్యక్షుల వారు నిర్ణయించారని అంటున్నారు. ఓ.కె., ఎందుకంటే, అధ్యక్షుల వారి నిర్ణయం ముందు తల వంచుకునే వాణ్ణి నేను. మీరు చేసిన ప్రతి చర్యకు సంబంధించి ఒకసారి వెనక్కి తిరిగి ఆలోచించండి. ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచిస్తే ప్రతి ఒక్కరికి మనుగడ ఉంటుంది. లేకుంటే రెండు గిల్లలతో ముందుకు వెళ్లవలసింది ఒక గిల్లతో వెళ్లితే ఖచ్చితంగా అది పడిపోవడం ఖాయం . మీరు అనుకున్నట్లుగా ఏ చర్చ లేకుండా సారాంశాన్ని అన్ని రకాలుగా అమలు చేస్తున్నామని చెబితే, చర్చించనటువంటి సారాంశం విషయంలో రాజకీయ విశ్లేషకులు చాలా చెప్పారు, చర్చించనటువంటి సారాంశాన్ని ప్రజల మీద రుద్దితే – ఫిల్టర్ చేయనటువంటి raw water ను వారికిచ్చి తాగించిన వాళ్లవుతారని. అదంతా సభానాయకులుగా, ముఖ్యమంత్రిగా, డాక్టర్‌గా మీకు బాగా తెలుసు . అనేక రకాలైన జబ్బులకు కారణమవుతాయి ఈ raw water. అందుకే చర్చించకుండా, ప్రతిపక్షాల అభిప్రాయాలు తీసుకోకుండా, మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా, కనీసం ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోకుండా చేస్తున్న చర్య తప్పని ఈ సందర్భంగా తమరి

ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో చెప్పదేమంటే, సభాసంఘాలకు సంబంధించిన విషయాలను part of the Assembly proceedings గా ముఖ్యమంత్రిగారు తీసుకోవాలి. అనేక రకాలుగా ప్రభుత్వ తప్పులను ఎక్స్‌పోజు చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియానుద్దేశించి, గొట్టాల ముందు మాట్లాడుతున్నారని అన్నారు. 610 జీఓ విషయంలో మా ఉత్తమకుమార్ రెడ్డి, మా రంగారెడ్డి ఆ గొట్టాల ముందు చెప్పారు, ఏమీ కాలేదని, నిజమే. అందుకుని మీరు ఆలోచించండి. అవి గొట్టాలు కావు. బండికి వున్నటువంటి రెండు చక్రాలు ఏవిధంగా పోతున్నాయి, ఏ రకమైన ఇంప్లిమెంటేషన్ వుంది, ఏ రకమైన తీరు వుందని చెప్పే మన మౌత్ పీసులు అవి . ప్రతి గొట్టమూ mouth piece of the democracy. కనుక అటువైపు నుంచి కూడా ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఏదేమైనా ఇవన్నీ జరగకపోవడానికి కారణం ఛైర్ నుంచి సరైన ప్రెషర్ తెద్దామంటే, ఆ ప్రెషర్ కంటే మీ ప్రెషరే ఎక్కువగా ఉండడమే ననే విషయాన్ని మీరు గుర్తించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీ పరిపాలన ఎలా వుందో ఒక మాటలో చెబుతాను. 14 వ శతాబ్దంలో ఇటలీకి చెందిన మాఖియవల్లీ అనే పొలిటికల్ ఫిలాసఫర్ వుండే వాడు . ఎప్పుడో నేను చదివాను, గుర్తు వుంది. మన కిరణ్ కుమార్‌రెడ్డిగారు ఆర్ట్స్ స్టూడెంటో లేక సైన్స్ స్టూడెంటో తెలియదు కానీ , మాఖియవల్లీ ఏమి చెప్పాడంటే – "పరిపాలన చేసేవాడు చాలా క్రూరుడుగా వుండాలి, ఎవ్వరు చెప్పినా వినవద్దు, దుష్ట సాంప్రదాయం అనుకోవద్దు, ఏ సాంప్రదాయమైనా క్రియేట్ చేయవలసిందే, చేసే దాని గురించి చెప్పొద్దు, చెప్పేది చేయొద్దు " అని చెప్పాడు. మేము విద్యార్థి నాయకులుగా వున్నపుడు, ఇందిరాగాంధీగారు ఎమర్జన్సీ విధించినపుడు, ఇందిరాగాంధీని మాఖియవల్లీతో పోల్చే వాళ్లం . మాఖియవల్లీ పొలిటికల్ ఫిలాసఫీతో కాంగ్రెస్‌కు సంబంధం వుందనుకునే వాళ్లం . మీ రాజకీయ ఫిలాసఫీని ఒకసారి తిరిగి చూసుకుని ప్రజల విషయంలో ఎటువైపు పోతున్నారో చూడవలసిన అవసరం వుంది. అందువల్ల ఆ ఛైర్ నుంచి రావలసిన నిర్ణయాలు రావడం లేదన్నది గమనించాలి. యాంటీ డిఫెక్షన్ చట్టం క్రింద కొంతమంది మెంబర్స్ అనర్హులు కావలసి వుండగా కాలేదని చెబుతున్నారు. Yes, it is a judicial function of the Hon'ble Speaker. ఎప్పుడు? సకాలంలో నిర్ణయం వస్తే. రెండున్నర సంవత్సరాలైంది. న్యాయాన్ని ఆలస్యం చేస్తే న్యాయం నిరాకరించబడినట్లేని అనేక న్యాయశాస్త్రాలు చెబుతున్న ఒక ముఖ్యమైన విషయం . Justice delayed is justice denied. ఆ విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌గారికి ఏమి ఒత్తిడి వుందండీ? ఏమీ ఒత్తిడి లేదనుకోవాలా? చెవిలో ఏమైనా ఉల్లిగడ్డలో లేక పూలో అగుపడుతున్నాయా? వారికేదో రకమైన అభయహస్తం ఇచ్చి వున్నారు మీరు పాలకపక్షం వైపు నుంచి. అందుకోసమే ఆ దుర్మార్గం జరిగింది. పార్లమెంటులో కొంతమంది సభ్యులు ప్రశ్నలు అడగడానికి డబ్బులు తీసుకుంటే, మహా మేధావి లోక్‌సభ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీగారు , నిర్ద్వందంగా ఎవరి మాటా వినకుండా సదరు సభ్యులను disqualify చేశారు. అప్పుడు వాళ్లు సుప్రీంకోర్టుకెళ్లితే, సుప్రీంకోర్టు కూడా స్పీకర్ నిర్ణయాన్ని సమర్థించింది. Speaker is supreme అని చెప్పింది. ఏం, ఆ రకమైన నిర్ణయం చేయడానికి ఏమి నొప్పి లేచింది?

అధ్యక్షా, అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్న ప్రజల సమస్యలను మనం ఇక్కడ చర్చించాలి. ప్రజలకు సంబంధించిన అంశాలను మనం ఇక్కడ మాట్లాడాలి. మంత్రులు, సభానాయకుడు, ప్రతిపక్ష నాయకులు ఎవరిసైనా సరే సభలో ఆ ఛైర్‌నుంచి సమాన కోణం నుంచి చూడాలి. మేము తప్పు చేస్తున్నాం, తప్పు మాట్లాడుతున్నాం, ఆ ఛైర్ నుంచి వారించాలి. అటువైపు నుంచి తప్పు మాట్లాడుతున్న వారిని ఛైర్ వారించాలి. ఒకరిని వారించిన తర్వాత మరొక వైపున నివారించలేకపోతే ఎలా? ఆ ఛైర్ ఆ రకంగా నివారించలేకపోవడం అత్యంత బాధాకరమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమంటే, అన్ని సమస్యలు సభలో చర్చించారా? మేము అడ్డుపడ్డామా? జిల్లాపరిషత్‌లకు,

మండలపరిషత్‌లకు తాళాలు వేసి పది రోజులు అయిపోతోంది ఇప్పటికే. ఒక్కరు కూడా తాళాలు తీయలేదు. వాళ్లు అడిగిందేమీ గొంతెమ్మ కోరిక కాదు. మా రోశయ్యగారి ఖజానా మీద పైసా భారం పడదు. 010 – పద్దు క్రింద తమకు జీతాలు చెల్లించే పద్ధతిని వచ్చే ఏప్రిల్ నుంచి కాదు, వెంటనే అమలు చేయండి, నెలా నెలా జీతాలు ఇవ్వండి, లేదంటే మాకు లైసెన్సులు ఇచ్చి కొట్టుకతినమనైనా చెప్పండని అడుగుతున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నారు. ఈరోజు అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు, ఉపాధ్యాయులు అల్లాడుతున్న పరిస్థితులున్నాయి. ఈరోజు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. యస్సీ సబ్‌ప్లాన్ ఎవరు తయారు చేశారు మేడమ్? ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారే ఒప్పుకున్నారు . మహారాష్ట్ర తరహాలో ఇస్తామన్నారు. ఎంత కేటాయించారో మహాప్రభూ ఒకసారి దాని మీద చర్చ పెట్టండి. వారికి బడ్జెటులో రావలసిన రూ. 16 వేల కోట్లల్లో ఎన్ని వేల కోట్లు రిలీజ్ అయ్యాయి? యస్సీ కార్పొరేషన్ నుంచి ఎన్ని లోన్లు వచ్చాయి? ఒక్క యస్సీ, యస్టీ కూడా ఇళ్లు కట్టలేదు. ఈ సమస్య గురించి చర్చిస్తే నేరమా? అది మూడవ ప్రశ్న క్రింద వుంటే అది గాలిలో కలిసిపోతుందా? ఆ ఛైర్ మీద మాకు అపనమ్మకం వస్తే తప్పా? అది మా తప్పవుతుందా? సైగలు చేసి సాగదీసే వాళ్లది తప్పవుతుందా? అందుకే మేడమ్, మహా మహా మేధావులు ఇక్కడి నుంచి మాట్లాడిన వాళ్లు అక్కడ కూర్చొని వున్నారు. మన సొంత చట్టాలు కావు మేడమ్, మనకు కొన్ని precedents వున్నాయి. బ్రిటిష్ చట్టాలకు సంబంధించి తీసుకున్నటువంటి ఆనవాయితీలు చాలా వున్నాయి. వాటికి సంబంధించి కనీసం ప్రజల ఎడల కనికరించే పరిస్థితులే లేవు, ప్రజా సమస్యలను చర్చించడానికి అవకాశమే లేకుండా పోయింది. నా కన్‌క్లూజన్ ఏమంటే, డిఫెక్షన్‌కు సంబంధించి మీరెందుకు నిర్ణయం తీసుకోలేకపోతున్నారు? దానికి కారణాలేమిటో చెప్పవలసిన అవసరం వుంది. ఫైనల్‌గా నేను చెప్పదలుచుకున్నదేమంటే, సభా నాయకునికి గానీ, అధికార పక్షానికి గానీ , మీరు తప్పు చేశారు మీరు తప్పు చేశారంటే ఎలా? వాళ్లు (తెలుగుదేశం)తప్పు చేశారు కాబట్టే ఇక్కడికి వచ్చి కూర్చున్నారు. ఇప్పుడు మీరు అంతకంటె రెట్టింపు తప్పు చేస్తున్నారు కదా ! రెండు తప్పులను కలిపి, మేళవించి, రంగరించి ఎంత చేసినా అది ఒక ఒప్పు కాదు. తప్పు తప్పే అవుతుంది. మీదీ తప్పే, వారిదీ తప్పే . ప్రభుత్వ భూములను కారుచౌకగా అమ్ముతున్నారు, పేదవాడికి జాగా ఇవ్వడం లేదు పట్టణాలలో . దాని గురించి చర్చించడం నేరమా? మీరు తప్పు చేశారు కదా? విద్యుత్ కోసం కాల్చి చంపారని అంటున్నారు. మీరెప్పుడో తొమ్మిది గంటలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకూ పొలాలు ఎండిపోతూనే వున్నాయి. మీ వాళ్లంతా సబ్‌స్టేషన్లను స్కానింగ్ చేస్తున్నారు. సబ్‌స్టేషన్లను స్కానింగ్ చేసి ఈరోజు అధికారుల మీద చర్యలు తీసుకుంటున్న పరిస్థితిని గమనించవలసిన అవసరం వుంది.

మ.3.00

చెయిర్ యెడల మాకు అపారమైన గౌరవం ఉన్నప్పటికీ ఇటువైపు నుండి అధికారపక్షం, అటువైపు నుండి కొంతమంది పెద్దలు మాటలు చెప్పడం, దళితుల సమస్యలు చర్చించకుండా , ఎస్‌సి హాస్టల్ విద్యార్థుల సమస్యలు, ఆరోగ్యానికి సంబంధించి చర్చించకుండా అన్నిటికీ అడ్డుపడుతున్నారు. సిపిఎమ్ పార్టీగా మేము స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నాము. నేరం చేసిన వాళ్లు నేరస్తులు కాదు, నేరం చేస్తుంటే చూసి ఊరుకున్న వారు నేరస్తులు అవుతారు. మీరు నేరం చేపిస్తున్నారు. వారు నేరం చేస్తుంటే చూసి ఊరుకుంటున్నారు. తప్పని పరిస్థితులలో వారి మీద కూడా చెయిర్ మీద యాస్పర్షన్స్‌కు మీరు జాలి పడవలసిన పరిస్థితి ఉంది. అన్ని రకాలుగా బాధపడవలసిన అవసరం ఉంది. అది వదలివేసి మేము అన్ని రకాలుగా మంచి వాళ్లమంటే సరైంది కాదు. ఆ పరిస్థితి నుండి అధిగమించండి. దానిని నుండి అధిగమించి మేము నష్టం చేయగలిగాము

ఇటువంటి పరిస్థితి రానివ్వమని చెప్పి ఒక హామీ ఇవ్వండి సభా నాయకులుగా ఆ రకంగా ఉండాలని ఈ సంధర్భంగా తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మేడమ్, నేడు ఈ సభలో ఉండే రెండు పక్షాలవారు సభాపతిపైన అవిశ్వాస తీర్మానం పెట్టారు. అందువల్ల ఆ విషయమ్మై చర్చించడం, ఒక దురదృష్టకరమైనటువంటి సంఘటనగానే నేను భావిస్తున్నాను. నిజానికి సభలో ఉండే మెజారిటీ సభ్యులు , శాసనసభ ప్రొసీడింగ్సును చూస్తున్న కోట్లాది మంది ప్రజలకు శాసనసభ సభాపతిని అభినందించవలసిన సంధర్భంలో అభిశంసన తీర్మానానికి పూనుకోవడం దుర్మార్గం అనే భావన బయట ఉందని మనవి చేస్తున్నాను. శాసన సభాపతులుగా ఉన్న వ్యక్తులు ఇటువంటివి ఎదుర్కోవడంలో ఒక వైపు అంశాలను కొంతమంది పెద్దలు, ఇతర పార్టీల పెద్దలు చెప్పారు. రెండవ వైపు అంశాలను కూడా చూడాలి. ఈ సభ పన్నెండవ శాసనసభ. గడచిన 11 శాసనసభలకు ఒక భిన్నమైన సంఖ్యా పార్టీలతో ఈ సభ సమావేశం అయింది. గడచిన 11 సభలలో ఇన్ని పార్టీలు రిప్రజంట్ చేసిన సందర్భం లేదు. ఫ్లోర్ లీడర్స్ స్థాయి ఉన్నవి సుమారు ఐదు పార్టీలున్నాయి. టిడిపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎమ్, ఎమ్ఐఎమ్ ఫ్లోర్ లీడర్స్ స్టేటస్ ఉన్నాయి. బిజెపి, బిఎస్పి, ఎస్పి, జెపి, సిపిఐఎమ్ఎల్, ఇండిపెండెంట్ మొదలైన వారు రిప్రజంట్ చేస్తున్నారు. భారతదేశ వ్యవస్థలో మన కాన్స్టిట్యూషన్ పర్మిట్ చేస్తున్న ఒక వ్యవస్థకు దర్పణం పట్టే స్థితిలో ఈ సభ ఫార్మ్ అయింది. గడచిన 11 శాసనసభల్లో ఇలాంటి సంధర్భం ఎన్నడూ రాలేదు. ఇదొక ప్రత్యేకమైన పరిస్థితులలో వేరు వేరు పార్టీలు ఏర్పడ్డాయి. ఇది మనం గమనంలో ఉంచుకోవాలి. ప్రధానమైన ప్రతిపక్షంగా ఒకటి ఉన్నప్పుడు శాసనసభా పతికి సభను నిర్వహించడం చాలా సులువు అవుతుంది. ఆ పార్టీలో ప్రాధాన్యం గల అంశాలు ఉంటాయో, ఆ అంశాలను తీసుకుంటే ఏ డిస్ప్యూట్ లేకుండా సభ జరుగుతుంది. దానికనుగుణంగా వారు లేవనెత్తిన అంశానికి సమాధానం చెబుతారు. దానికనుగుణంగా ప్రజలు అల్టిమేట్గా తీర్పు ఇస్తారు. గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా చూస్తే ప్రతి రోజు అడ్జర్న్మెంట్ మోషన్ ఇస్తున్నారు. ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. అన్ని పార్టీల వారు అడ్జర్న్మెంట్ మోషన్ ఇస్తారు. దాని మీద చర్చ జరగాలని వాదోపవాదాలు జరుగుతాయి. ఉ.8.30కి సభ జరగడం అనే ప్రాధాన్యత పోయింది. దేని మీద చర్చించాలనే దాని మీద ఎవరి వాదనలు వారు వినిపిస్తుంటారు. యూనిట్గా అపోజిషన్లో అన్ని పార్టీల వారు ఒక ప్రధానమైన సమస్య మీద చర్చించాలని అభిప్రాయానికి రానప్పుడు స్పీకర్ స్థానం చాలా ఇబ్బంది పడ్డట్టుగా కనిపిస్తుంది. అటువంటి సందర్భాలలో స్పీకర్గారు నచ్చచెప్పే విధానం, వారిని ఊరడించి మార్గాలు చెబుతున్నప్పుడు చూస్తే , ఇది చాలా కష్టమైన పని , సురేష్ లేకపోతే ఇన్ని పార్టీలను, ఇంతమందిని శాటిస్ఫై చేసే ప్రయత్నం ఇంకొకరు చేసి ఉండలేరని సరైన వ్యక్తిని అందరూ కలిసి సభాపతిగా ఎన్నుకున్నామని నా మనసులో నేను అనుకున్నాను. అటువంటి అతనిని కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు ధర్మం? ప్రతిపక్షాలకు సంబంధించిన మిత్రులు కూడా అడుగుతున్నారు. మన పరిస్థితులు చూసిన తరువాత వేరు వేరు అంశాలకు మనం ప్రాధాన్యతలు ఇవ్వాలని అడుగుతున్నప్పుడు గౌరవ శాసనసభాపతి , ఫ్లోర్ లీడర్స్ అందరికీ ఉత్తరాలు వ్రాశారు. ఈ పరిస్థితి వల్ల టైమ్ లాస్ అవుతుంది. ఇష్యూలు చర్చకు రాకపోతే అందరూ ఇబ్బంది పడతారు. ఇష్యూ చర్చకు రావడం అనేది ఒక ప్రతిపక్షాలకు అడ్వాంటేజ్ అయిన విధంగా చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఇష్యూ చర్చకు రావడం వల్ల సమాధానం చెప్పే అవకాశం మాకు రావడం లేదని, ఆ విషయం గురించి ప్రజలకు తేటతెల్లం చేసే అవకాశం రావడం లేదని మేము కూడా ఆవేదన చెందుతున్నాము. ఉదాహరణకు రింగ్రోడ్ గురించి రెండు సంవత్సరాలు బయట ప్రచారం చేశారు. ఆరు నెలలు చిలవలు పలవలుగా చెప్పారు. ఒక ఘోరం జరుగుతుందని అన్నారు. శాసనసభలో డిబేట్ చేస్తే మీరు చెప్పిన అంశాలు ప్రభుత్వం చెప్పిన సమాధానం మీతో సహా ప్రజలకు చెప్పిన

తరువాత ఆ ఇష్యూ ఒక రాజకీయ పార్టీ, ఆందోళనకారుడు శాసనసభలో ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తరువాత ఆ సభ్యుడు మరల మాట్లాడడానికి సాహసం చేయలేదు. మీరు అనుకున్నట్టుగా ఇష్యూస్ లేవు. ప్రశ్న వేయడం అనే అంశం మీకేదో ప్రయోజనకరమైన విషయంగా మేము సాధిస్తున్నామని అనుకుంటున్నారు. మేము అంతకంటే ఆవేదన చెందుతున్నామని మనవి చేస్తున్నాను. ఇష్యూస్‌ను చర్చించడం ద్వారా సమాధానం చెప్పే అవకాశం వస్తుంది. ఆ విదంగా చాలా విషయాల గురించి ప్రభుత్వం తన సాధకబాదకాలను చెప్పుకునే అవకాశం ఉండాలి. మెజారిటీ ప్రజల అభిప్రాయం పొందాలని మేము కూడా ప్రయత్నం చేస్తూ ఉంటాము. దానికి అవకాశం లేకుండా పోతుంది. ఆ విధంగా గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా మేము కూడా ఆందోళన చెందుతున్నామని సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఈ సెషన్‌లో ఇటువంటి పరిస్థితులను ఎవాయిడ్ చేయడానికి స్పీకర్ గారు వ్రాసిన ఉత్తరం ఫ్లోర్ లీడర్స్‌కు అందరికీ అందింది కనీసం మీరు దానికి రిప్లై వ్రాశారా? దాని గురించి చర్చించడానికి వెళ్లారా? దీనికొక మార్గం ఆలోచిద్దామని ప్రయత్నం చేశారా? మనం నిజంగా సభ జరగాలని తద్వారా ప్రజా సమస్యలు చర్చించాలని అనుకున్నాము. స్పీకర్‌కు అయినా, మాకు అనిపించకపోవచ్చు. మేము మీ పట్ల వ్యతిరేకం అనుకుందాము. స్పీకర్‌గారి ఉత్తరానికి జవాబు ఇవ్వలేని పరిస్థితులలో , మీ ప్రయోజనాలను రక్షించడానికి మాకు వ్యతిరేకంగా మిమ్ములను యునైట్ చేయడానికి , చేద్దామని చేసిన ప్రయత్నాలకు మీరు దానికి రెస్పాండ్ కాలేదే. స్పీకర్ ద్వారా లబ్ధి పొందుతామనే ప్రయత్నం చేయడం తప్పని సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

మ. 3.10

చాలా సందర్భాలలో గంటల కొద్దీ డిబేట్ జరిగింది. మీరు ఏ రూల్ కోట్ చేసి అప్పుడు తీసుకున్నారు? ప్రాధాన్యతను బట్టి చాలా సందర్భాలలో స్పీకర్ ఎలౌ చేస్తున్నారు. అప్పుడు ఏ రూల్ కోట్ చేసి మీరు తీసుకోలేదు. నిబంధన కొన్ని సందర్భాలలో పర్మిట్ చేయకపోయినా అధికార పక్షానికి వ్యతిరేకంగా జరుగుతున్నా, మమ్ములను నొక్కి మీకు ఇచ్చిన సందర్భాలు కొన్ని వున్నాయి. ఉదా:- టిఆర్‌యస్ సభ్యులు రాజీనామా చేసి వెళ్లారు. వెళ్లినప్పుడు ఫుల్ డే చర్చ జరిగింది. తప్పని మేము అనుకోవడం లేదు కానీ ఎక్కడ రూల్స్‌లో వుంది? వన్ డే సెషన్‌కి ఎలౌ చేసి ప్రతి సభ్యునికీ అతని ఆవేదనను చెప్పే అవకాశం ఇచ్చారు. రిజైన్ చేశారు, రిజైన్ చేసిన సభ్యులు వారి ఆవేదనను చెప్పుకునేటటువంటి కనీస ధర్మం వుండాలి, మర్యాద వుండాలి అని చెప్పి వన్ డే ఎలౌ చేశారు. పూర్తిగా మీ అభిప్రాయాలను మీరు ప్రజలకు వివరించే ఈ వేదికను ఆయన ఏర్పాటు చేశారు. ఇవాళేమో మీరు ఆయన ఇష్టానుసారంగా విమర్శించి, నిర్దయగా విమర్శించి, ఆయనను అభిశంసన చేయడానికి తీర్మానం పెట్టినటువంటి సందర్భం ఇచ్చారు. ఇది ధర్మం కాదని మనవి చేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ టి. హరీష్‌రావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మీరు మాట్లాడినవి విన్నాను. నేను చెప్పేది మీరు వినండి. స్పీకరు కేవలం, స్పీకరు ఎన్నిక కావడానికి సభా నాయకులు గానీ, సభ్యులు గానీ పెద్దయెత్తున ఆయనను యునానిమస్‌గా ఎన్నుకోడానికి కూడా ఒక చరిత్ర వుంది. మీరు చూస్తే అతని బాల్యం హైదరాబాదులో ఒక పెద్ద కుటుంబము నుండి, వ్యవసాయ కుటుంబము నుండి వచ్చిన వ్యక్తి. హైదరాబాదులో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లోను, నిజాం

కాలేజీలోను చదువుకున్న వ్యక్తి. విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ప్రజా సేవలో మనం మన జీవితాన్ని అంకితం చేయాలనే ప్రయత్నంలో 1989వ సంవత్సరంలో అతను శాసనసభకు ఎంపికైతే .....

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

( అంతరాయం )

మీరు వినండి. 1989 తరువాత, 1989, 1994, 1999, 2004 నాలుగు ఎలక్షన్స్‌లో పెద్ద మెజారిటీతో డైరెక్ట్‌గా ప్రజల నుండి ఎన్నికైన వ్యక్తి. కొన్ని సందర్భాలలో ఈ ఎన్నికలలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక గాలి కూడా వచ్చింది. ప్రజలు ఇతర పార్టీలకు పెద్దయెత్తున తీర్పు ఇచ్చారు. ఆ సందర్భాలలో కూడా స్పీకర్ అలాంటి గాలిలో కూడా ఓడిపోకుండా గెలిచినటువంటి వ్యక్తి. ఉదా:- 1999లో జరిగినటువంటి ఎన్నిక మీకు తెలుసు. తెలంగాణా నుండి కేవలం ఇద్దరు వ్యక్తులు గెలిస్తే, ఇద్దరు వ్యక్తులలో స్పీకరు సురేష్ రెడ్డి గారు ఒకరు. మన రెడ్యా నాయక్ గారు, నా సహచరులు ఆయన ఒకరు. ఈ ఇద్దరు సభ్యులే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పెద్ద గాలి వచ్చిన రోజు కూడా ప్రజల మధ్య నుండి వచ్చిన నాయకులు అని మీకు మనవి చేస్తున్నాను. రెడ్యా నాయక్ గారు మరియు సురేష్ రెడ్డి గారు మాత్రమే తెలంగాణా ప్రాంతము నుండి గెలిచారు. ఇది ఒక వ్యక్తికి, విశాల ప్రపంచములో ఆయన గురించి తెలియకపోవచ్చు, స్థానికంగా వుండే ప్రజలు వారి బిహేవియర్‌ను, వారి సిన్సియారిటీని, వారి విలువలను అర్థం చేసుకొని ఇచ్చినటువంటి తీర్పు ఇది. మనం కేవలం రెండు రాళ్లు విసిరేసి ఒకరిని మలినం పట్టించేటటువంటి ప్రయత్నం మనం చేసినంత మాత్రాన ఇది అయిపోదని మీకు మనవి చేస్తున్నాను. ఇవాళ అలాంటి క్యారక్టర్‌కు పెద్దయెత్తున ఆమోదం వుందని మీకు మనవి చేస్తున్నాను. ఇవాళ అతను మనకు స్పీకరుగా వున్న తరువాత అతనిని గౌరవించే సందర్భాలు కూడా చాలా వున్నాయి. ఈ దేశం నుండి కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంఘానికి, అసోసియేషన్‌కు పంపించినటువంటి ముగ్గురు రిప్రజెంటేటివ్స్‌లో, 54 దేశాలు రిప్రజెంట్ చేసినటువంటి కాన్ఫరెన్‌కు, అసోసియేషన్‌కు భారత దేశం నుండి ముగ్గురు రిప్రజెంటేటివ్స్ మాత్రమే పంపించబడతారు, ఎంపిక చేయబడుతుంది. మన శాసన సభాపతి అలాంటి అసోసియేషన్‌కు, ఇండియా నుండి రిప్రజెంట్ చేసిన ఘనత వహిస్తే మనం ఈనాడు అతనిని **defame** చేస్తున్నాము. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర శాసన సభలో ఇంతకు ముందు ఎప్పుడూ కూడా ఇలాంటి తీర్మానాలు ఎవరూ పెట్టలేదు. స్పీకరుతో ప్రతి పార్టీ తనకు అనుకూలంగా ఒక నిర్ణయం తీసుకోలేదని ఆవేదన చెందినటువంటి సందర్భాలు వున్నాయి. కానీ సభాపతిని అగౌరపర్చడం అనేది చాలా పెద్ద నేరమని భావించినారు ఈ 12 శాసనసభలలో కూడా. కానీ మనం తెగించేశాము. తెగించేసి ఈ ఒక్క ఆయుధం కూడా ఉపయోగిద్దాం అనే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తుంది తప్ప ఇందులో ఏమి ఛార్జెస్ వున్నాయి? కరణం బలరాము కృష్ణమూర్తిని 6 మంత్స్ హౌస్ సస్పెండ్ చేసిందని. శాసన సభాపతి రోల్ ఏమిటి దానిలో? ప్రివిలేజెస్ కమిటీ ఇచ్చినటువంటి రికమెండేషన్స్‌ను హౌస్ ఆమోదించిన తరువాత శాసన సభాపతి తిరస్కరించగలడా అని అడుగుతున్నాను. ఇది మీకు తెలియదా అని అడుగుతున్నాను. డిఫర్ చేసే అధికారం స్పీకరుకు వుందా అని అడుగుతున్నాను. ఆ సభా నిర్ణయాన్ని తిరస్కరించమని మీరు చెబితే అది రూల్స్ పర్మిట్ చేస్తాయా అని నేను అడుగుతున్నాను. రెండవది, మీరు ఇచ్చినటువంటి వాదనలు ఎలా వున్నాయి? టిఆర్‌యస్‌లో గానీ, ఇతర సందర్భాలలో గానీ క్వాసీ జ్యుడీషియరీ అధికారి ఎవరైనా వుండి వుంటే మనం ఇలాంటి మోషన్ ఇచ్చి తన మీద వత్తిడి తెచ్చి మనకు అనుకూలంగా ఒక జడ్జిమెంట్‌ను తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కూడా ప్రజలు అర్థం చేసుకోరా? క్వాసీ జ్యుడీషియరీని ఈ విధంగా జడ్జిమెంట్ ఇవ్వాలని మనం వత్తిడి చేయడం ధర్మమా? ఇది. ఇలాంటి జ్యుడీషియరీ అథారిటీని మనం వత్తిడి చేసి, ఇలాగ ఇవ్వాలి, ఇలాగ ఇవ్వాలని అంటే మీకు యన్.సి.కు ప్రొవిజన్ మన రూల్స్‌లో అవకాశం వుంది. 50 మంది సభ్యులు వుంటే సరిపోతుంది కనుక మీరు ఒక 47 మంది, మీరొక 8 మంది కలసి మొత్తం సంఖ్య వుంది కనుక ఇచ్చేద్దామని

తయారైనారు తప్పు ఇది రాంగ్ సిగ్నల్ బయటకు వెళ్లదా? జడ్జిమెంట్ ఇవ్వలేదని తప్పుబట్టే ప్రయత్నం మీరు చేస్తున్నారు. జడ్జిమెంట్ మీకు అనుకూలంగా ఇచ్చేటటువంటి ప్రయత్నంలో ఇలాంటి ప్రయత్నం చేస్తూ వుండడం మాత్రం ప్రజలు తప్పుబట్టరా? మీరు ఎందుకు ఆలోచించలేదని అడుగుతున్నాను.

( అంతరాయం )

అందుచేత ఇది తప్పు అని మనవి చేస్తున్నాను. ఇలాంటి తీర్మానం ప్రతిపాదించిన సందర్భాలలో మీకు చెప్పవలసినటువంటివి స్పెసిఫిక్‌గా కొన్నిటి గురించి చెప్పాలి. ఈ హౌస్ డెకోరామ్ గురించి గానీ, డీసెన్సీ గురించి గానీ, సురేష్‌రెడ్డి వలన ఎప్పుడైనా తగ్గిపోయిందా? ఇది మీరు చెప్పదలచుకున్నారా ప్రజలకు? ఇదే మీ స్టాండ్ అయితే దాని మీద ఎప్పుడైనా ఓటింగ్ అడగండి. మీకు తెలుస్తుంది దాని మీద.

( అంతరాయం )

ఛైర్మన్ : మీరు మాట్లాడారు, అయిపోయింది, మీకు అవకాశం ఇచ్చాము అంతే.

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి : ఏమి సార్, ఏమి మాట్లాడుతున్నారు?

ఛైర్మన్ : ఆయన అయిపోయిన తరువాత మాట్లాడుదురు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను కొన్ని సందర్భాలు మాత్రమే ప్రస్తావనకు తెస్తాను. ఎక్కువ టైం లేదు దానిలో సుదీర్ఘ ప్రసంగాలు చేయడం కూడా ధర్మం కాదని నా అభిప్రాయం. నర్శింహయ్య గారు, జనార్ధన రెడ్డి గారు పెద్దలు మాట్లాడినప్పుడు ఇతర విషయాలకు వెళ్లారు. వేరే వేరే విషయాలకు వెళ్లారు. నేను వాటి జోలికి పోను. యన్. జనార్ధన రెడ్డి గారు మొన్న స్పీకరు గారి ఛాంబర్‌లో వారు ఏమీ అనుకోకపోతే ఒక విషయం నేను చెప్పదలచుకున్నాను. ఇటీవల చంద్రబాబు నాయుడు గారు '' మీ కోసం యాత్ర '' అనంతపురంలో ముగించినప్పుడు పెద్ద బహిరంగ సభ జరిగిందని జనార్ధన రెడ్డి గారు మాట్లాడారు. వారికి పెద్దయెత్తున ప్రతిస్పందన వచ్చిందని, ఆయన ప్రసంగం విని సంతోషం వ్యక్తం చేశారు. వారికి పెద్దయెత్తున ఆదరణ లభించింది అంటూ స్పీకరు గారితో ఆయన చెప్పడం జరిగింది. చెబుతూ నా గురించి తెలుసుకొనే అవకాశం శాసనసభలో అనేక సందర్భాలలో, అనేక విషయాలు మాట్లాడడం వల్ల ప్రజలకు తెలియడం, మా కార్యకర్తలకు తెలియడం వల్ల ఈనాడు నాకు అక్కడ ఆదరణ లభించినదని ఆయన చెప్పినప్పుడు అలాంటి అవకాశాలు ఇచ్చాను కదా, మరి నాకు కూడా కృతజ్ఞతలు చెప్పాలి కదా అని స్పీకరు గారు అన్నారు. మీకు కృతజ్ఞతలు సార్, మీ వల్లనే ఇన్ని రకాల అవకాశాలు వచ్చి నా యొక్క అభిప్రాయాలు ప్రజలకు చెప్పుకొనే అవకాశం వచ్చింది, మీకు ధన్యవాదాలు అని చెప్పారు. కానీ నేడు మా గొంతు నొక్కేస్తున్నాడు అని ఇక్కడ చెబుతున్నాడు. నేను జనార్ధన రెడ్డి గారిని అడుగుతున్నాను. ఇది ధర్మం కాదని మీకు మనవి చేస్తున్నాను. లోపల ఒక మాట, బయట ఒక మాట. ఇలాంటి వ్యక్తుల దగ్గర మీరు మాట్లాడితే మీరు చులకనైపోతారని మీకు మనవి చేస్తున్నాను. ఇది కరెక్ట్ కాదు. మీరు గొప్ప స్పీకర్ కావచ్చు. మీ తాలూకా అభిప్రాయాలు చెప్పుకొనే అవకాశం వచ్చిందని ఒక వైపు ప్రైజ్ చేస్తూనే, రెండవ వైపున ఇలాగ ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం ఎంత మాత్రం గౌరవంగా లేదు, ఇది తప్పు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( అంతరాయం )

ఈ శాసన సభలో టి.వి.లు, ఎలక్ట్రానిక్ మీడియా ఎలా చేస్తుందనే దాని గురించి ఒక ఇస్యూ గురించి మాట్లాడారని నేను మనవి చేస్తున్నాను.

( స్పీకరు పోడియంను తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు చుట్టుముట్టి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

మ. 3.20

ఛైర్మన్: మీరు కూర్చోండి. ఆయన స్పీచ్ అయిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. ఇది పద్ధతి కాదు. మీ సీనియర్స్‌ని అడిగి తెలుసుకోండి. I am sorry. నేను మీకు అవకాశం ఇస్తానని చెప్పాను. దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, ఎలక్ట్రానిక్ మీడియా గురించి ఇంతకు ముందు మాట్లాడారు. దాని గురించి రెండవ సారి చెప్పవలసిన అవసరం లేదు. ఎలక్ట్రానిక్ మీడియాని గౌరవనీయులు రామకృష్ణుడు గారు సభాపతిగా ఉన్న రోజున అనుమతించారు. అది అభినందించవలసిన విషయం. దానిని ఎవరూ కాదనడం లేదు. ప్రొసీడింగ్స్‌ను ప్రజలందరికీ చూపించే అవకాశం కలిగించారు. ఈ కెమెరాలు పార్టిజన్ యాటిట్యూడ్ పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఇవి మన శాసనసభాపతి పరిధిలో పనిచేస్తున్నటువంటి కెమేరాలు. దీని గురించి మనందరం అనుకొని, ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, అప్రూవ్ చేసి పెట్టుకున్నాము. రామకృష్ణుడు గారు కూడా ఇక్కడున్నారు. కెమేరాలు ఆనాడు లోపలకి వచ్చాయి, ఎలా వచ్చాయని అడుగుతున్నాను? ఎవరికి అనుమతి ఇచ్చారని అడుగుతున్నాను? ఈటీవి కెమారాలకు అనుమతిచ్చారు. దానికి ఒక పద్ధతి పాటించారా? ఈ రాష్ట్రంలో ఈటీవీ, ఈనాడు పనితీరు, వారి డైరెక్షన్స్, వారి శ్రమ దేనికోసం ఉపయోగిస్తారో మీకు తెలుసు. మేము రికార్డ్స్ అంతా వెతుకుతాము. ఎక్కడెక్కడ ఏ పద్ధతిని అనుసరిస్తున్నారో, ఏ పద్ధతి పై మీరు వారిని అనుమతిస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. దాని కంటే మెరుగైన పద్ధతిని ఎంచుకొని, ఒక కమిటీని ఏర్పాటుచేసి, స్పీకర్ పరిధిలో కెమేరాలను పెట్టి, ప్రొసీడింగ్స్‌ను ప్రజలకు చూపించే ప్రయత్నం ఒక ప్రయత్నం. ఒక పార్టిజన్ యాటిట్యూడ్‌తో ఒక రాజకీయపార్టీకి కొమ్ముకాసి , ఒక పార్టీ కెమేరానూ లోపలకి పిలిపించి ప్రజలకు ప్రొసీడింగ్స్‌ను చూపించడం గొప్పా? దానికి స్పీకర్‌ను తప్పుబట్టారు. ఏ పద్ధతిన మీరు ఈటీవిని allow చేశారో మీరు ఆలోచించుకోండి. ఈటీవి ఎవరిది? ఎవరి పార్టీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ అది? నేరుగా శాసనసభలో allow చేశారే ఆ పద్ధతిని అతను కట్ చెయ్యడం వల్ల మీకు ఆవేదన కలిగిందా? మీకు ఎందుకు కోపం వచ్చింది? ఈనాడు రాష్ట్రంలో 23 ఛానల్స్ ఉన్నాయి. వాళ్లందరికీ కూడా అవకాశం ఇవ్వాలి కదా ! స్పీకర్ అనుసరించిన పద్ధతిలో తప్పు ఎక్కడ ఉంది? నరసింహయ్య గారు మాట్లాడుతూ కనీసం హౌస్ కమిటీ రిపోర్ట్స్ ఇవ్వడం లేదని అన్నారు. నరింహయ్య గారు స్పీకర్‌ని తప్పుపట్టకుండా, మమ్మల్ని తప్పుపట్టే విధంగా మాట్లాడారు. ఆయన నిర్ణయం అయిపోయింది కనుక మమ్మల్ని తప్పుపడుతున్నారు. రేపు ఎవరితో పోటీ చెయ్యాలో సుమారుగా వారి అభిప్రాయం బయట చెప్పేసారు. ఆ విషయం ఆ పార్టీ చెప్పేసారు కనుక ఏదీ జరిగినా మా మీద దుమ్ము ఎత్తిపోద్దామని అనుకుంటున్నారు. స్పీకర్ గారి గురించి వారు ఆరోపణలు చెయ్యలేనందుకు వారిని అభినందిస్తున్నాను. ఆ

తీర్మానం పెట్టి చర్చలో పార్టిసిపేట్ చేసినప్పుడు స్పీకర్ గారి గురించి ఒక్క చెడ్డమాట కూడా మాట్లాడనందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. వారు ఒకటి, రెండు విషయాలు చెప్పారు. ఈ హౌస్ కమిటీ రిపోర్ట్స్ ఇవ్వడం లేదు, ఆ విషయం గురించి ఇన్‌సిస్ట్ చెయ్యడం లేదని చెప్పారు. స్పీకర్ గారు ఆల్‌రెడీ డైరెక్షన్స్ ఇచ్చారు. నవంబర్ నాటికి అన్ని హౌస్ కమిటీల రిపోర్ట్స్ సబ్మిట్ చెయ్యాలని ఆదేశించారు. మీరు కేవలం ఆరోపణలు చేసి వెళ్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ఇది కరెక్ట్ కాదు.

అధ్యక్షా, వారి వాదనలు విన్నతరువాత, ఏ కారణం చేత ఈ తీర్మానం పెట్టారని ఆలోచిస్తే, గత ఏప్రిల్ 2న ప్రభుత్వం మీద ఒక అవిశ్వాస తీర్మానం పై చర్చించారు. మూడు రోజులు చర్చ జరిగిన తరువాత కనీసం ఓటింగ్‌లో పార్టిసిపేట్ చెయ్యకుండా, ఓటింగ్‌ని కోరకుండా వెళ్లిపోయారు. అది ఒక రికార్డ్. ఎక్కడా ఇలాంటి సందర్భం లేదు. ఎందుకు డివిజన్ అడగలేదు? ఎందుకు చర్చించారో, ఏమి చర్చించారో అర్థం లేకుండా పోయింది. అలాంటి సందర్భాలకై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పూనుకోలేదు. ఇట్లాంటి మహా అరుదుగా ఉపయోగించే అవకాశాలను ఉపయోగించకూడదు, సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించకూడదనే పార్టీ కాంగ్రెస్ పార్టీ. అది ఉపయోగించారు. అయిపోయింది. 6 మాసాలలో మరొకసారి అవిశ్వాసతీర్మానం ఇచ్చే అవకాశం నిబంధనలలో ఎక్కడా లేదు కనుక, దానిని పర్మిట్ చెయ్యరు కనుక, స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ఇస్తే సరిపోతుందని స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. స్పెసిఫిక్‌గా ఏ విధమైన ఆరోపణలు చెయ్యగలరో చెప్పండి. దానిని అడ్డం పెట్టుకొని ప్రభుత్వం పై నాలుగు మాటల విసరాలని అనుకున్నారు. దానికి పత్రికలున్నాయి, బయట మనం మాట్లాడుకునే అవకాశం ఉంది. కాని, స్పీకర్‌ని దిగజార్చడం అంటే మనకు మనల్ని దిగజార్చుకోవడమే ! స్పీకర్‌ని అవమానపరచడం అంటే మనకు మనల్ని అవమానపరచుకోవడమే ! ఈ విషయాన్ని ఎందుకు మీరు ఆలోచించలేదు. చంద్రబాబు నాయుడు గారు ఆలోచించవలసిన అవసరం ఉంది. వారు రూలింగ్‌లో ఉన్నప్పుడు, మేము అటు వైపు కూర్చున్నాము. అప్పుడు అపోజిషన్ యునైటెడ్‌గా ఉండేది. రోజుకొక అంశం పై చర్చించేవాళ్లము. రూల్. 304, రూల్. 74 లపై చర్చలు ఏ విధంగా జరిగాయి? అపోజిషన్ స్ట్రాటజీ తప్పు అని నేను మొదట్లోనే చెప్పాను. మీరు సరిగ్గా హౌస్‌లో వ్యవహరించడం లేదు. సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు. భిన్నమైన అభిప్రాయాలతో కన్‌ఫ్యూజన్‌లోకెళ్తున్నారని ఆనాడే అనుకున్నాను. బిల్స్ పాస్ చేసుకున్నారని నర్సింహయ్య గారు అన్నారు. అనేక నిర్ణయాలు మేము తీసుకున్నాము. ప్రాక్టికల్ అప్రోచ్ ఉన్న గవర్నమెంట్‌కి అనేక సవరణలు చట్టాలలో అవసరం వస్తాయి. ప్రాక్టికల్ అప్రోచ్‌తో వెళ్తున్న ప్రభుత్వానికి అడ్డు వచ్చే చట్టాలను సవరించే బాధ్యత ఉంటుంది కనుక అది నిదర్శనమని మనవిచేస్తున్నాను. పనిచేసే ప్రభుత్వానికి చట్టాలలో అవరోధాలున్నప్పుడు, ఆ చట్టాలను సవరించుకుంటూ ముందుకు సాగడానికి ఎక్కువ చట్టాలను సవరించే అవకాశం వచ్చింది. దీనిని తప్పు పడుతున్నారు. ఎక్కువ చట్టాలపై చర్చించామంటే అది మా విజయమని మనవిచేస్తున్నాను. అనేక అంశాల పై చర్చించడానికి, స్పీకర్‌ని గౌరవించుకుంటూ, స్పీకర్‌ని ఒప్పించుకుంటూ, సమయాన్ని తీసుకొని అటువైపు నుండి చర్చించుకున్నాము. అది మా విజయం. ఈనాడు మీరు ఆ పనిచెయ్యలేకపోయారని మనవి చేస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాలుగా మీరందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని తీసుకొని, స్పీకర్ ముందు పెట్టి సమయాన్నే కోరలేదు. ఒకొక్క ప్రాంతానికి సంబంధించి ఒకొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఒకొక్కరికీ ఒకొక్క అంశం పై ప్రాధాన్యత ఉంటుంది. ఉన్నటువంటి పది ప్రశ్నలలో ఒకొక్క క్వశ్చన్‌పై ఒకొక్కరికీ ప్రాధాన్యత అనిపిస్తుంది. ఈ క్వశ్చన్‌కి సంబంధించిన ఆన్సర్ రావాలని పట్టుదల ఉంది. ఏ స్పీకర్ కూడా ఇంత సహనంతో ఉండరు. మనందరినీ ప్రేమించి, గౌరవించి, మన తాలుక హక్కులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి మా అందరి అభిప్రాయం ఏమిటంటే, మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు ప్రజా

సమస్యలను ఈ విధంగా చర్చిస్తే బాగుంటుందని స్పష్టంగా చెప్పేవాళ్లము. ఆనాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఉచిత విద్యుత్ పై మీరు పట్టించుకోలేదు. ఆనాడున్న పరిస్థితులకు ఆ వర్గాలను ఓదార్చమంటే మీరు వినలేదు. ఎన్నికలు వచ్చాయి. మేము అధికారంలోకి వచ్చాము. వాటిని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు అమలు చేసే ప్రయత్నం చేశారు. ఉచిత విద్యుత్‌ను మీరు అమలు చెయ్యలేదు, మేము అమలు చేసాము. ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇచ్చాము. మరుసటి రోజు నుండే పనులు ప్రారంభించాము.

మ.3.30

మేం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం. మీరు మొదటి సంవత్సరం శాసనసభలో ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు ఒక విషయం చెప్పడానికి ప్రయత్నం చేశారు. మొదటి సంవత్సరం మీరు మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డిగారు అవగాహనా లేమితో నిర్ణయం తీసుకున్నారు తప్ప అవి అమలయ్యేవి కావని చెప్పారు. మేం అమలు చేయలేమని చెప్పడంతో ప్రజలు మమ్మల్ని అపార్థం చేసుకున్నారు, నా కార్యక్రమాలను ప్రజలు అర్థం చేసుకోలేకపోయారు, అందుకే నన్ను ఓడించారని చెప్పడానికి ప్రయత్నం చేశారు. రెండో సంవత్సరం మేం చేపట్టిన కార్యక్రమాల గురించి మాట్లాడుతూ అవి జరగవని, తాత్కాలిక ప్రయోజనాలకోసం తీసుకొన్న కార్యక్రమాలని, అవి అమలవడానికి కావలసిన డబ్బులు ఎక్కడున్నాయని, రాజశేఖరరెడ్డిగారికి అవగాహన ఎక్కడ ఉందని, అవి సాధ్యం కావని చెప్పారు. మూడవ సంవత్సరంలో సభలోకి వచ్చినపుడు స్వరం మార్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అమలవుతున్నాయని, ఆ కార్యక్రమాలకు మచ్చు పెట్టకపోతే మేం అసమర్థులమని తేలుతుందని చెప్పి, రాష్ట్రంలో అవినీతి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పడం ప్రారంభించారు. మీరు ప్రస్తావించిన ప్రతి సందర్భంలో ప్రభుత్వం స్పందించి సమాధానం ఇచ్చింది. అవసరమైతే ప్రాజెక్టులవద్ద చర్చలు పెట్టాం. దానితో మూడవ సంవత్సరం పూర్తయింది. నాల్గవ సంవత్సరంలో మీరు ఏమి చెప్పారంటే ఈ కార్యక్రమాలను మేం కూడా చేయాలనుకున్నాం, నా అలోచనలవల్లే ఇవన్నీ జరిగాయని చెప్పారు. ఈ నాలుగు సంవత్సరంలో మీ స్టాండ్ చూడండి. మొదటి సంవత్సరం రాజశేఖరరెడ్డిగారికి అవగాహన లేదని, ప్రజలు అపార్థం చేసుకున్నార ని చెప్పడానికి ప్రయత్నం చేశారు. రెండో సంవత్సరం కార్యక్రమాలు సక్రమంగా అమలుజరుగుతుంటే అవగాహన లేకుండా చేశారన్నారు. మూడవ సంవత్సరం జరుగుతున్నాయని.......

ఛైర్మన్ : మంత్రిగారూ, మీరు అవిశ్వాస తీర్మానంమీద మాట్లాడండి. Please confine to subject.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది దానికి సంబంధించిన అంశమే. వారు ఎందుకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారనే దానిమీద చెప్పకపోతే సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు తెలియదు. ఇవాళ నాల్గవ సంవత్సరం పూర్తి అయిన తరువాత తాను అధికారంలో ఉన్నప్పుడు సాధ్యం కాదని చెప్పిన అంశాలు మేం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తుంటే, మరలా మేం అధికారంలోకి వస్తే అంతకంటె మెరుగ్గా చేస్తానని చెబుతున్నారు. నాలుగు సంవత్సరాలలో నాలుగు రకాలుగా ఇంత విరుద్ధంగా చెప్పిన పరిస్థితి చూస్తే ప్రధాన ప్రతిపక్షం వైఫల్యం చెందిందని అనుకుంటారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒక సంవత్సరం కూడా మాట మీద నిలబడకపోతే వారు ప్రతిపక్షంగా ఘోరంగా విఫలమయ్యారనే మాట రాదా? ఆ విషయం నేడు స్పష్టంగా కనిపిస్తుంది. బయట తెలుగుదేశం పార్టీ నుంచి పారిపోతున్న నాయకులను, కార్యకర్తలను చూసినా ఆ విషయం మనకు అర్థమవుతుంది. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి మొన్న

ప్రభుత్వంమీద అవిశ్వాస తీర్మానం పెట్టారు. మరలా ప్రభుత్వంమీద అవిశ్వాస తీర్మానం పెట్టలేరు కాబట్టి, ఆ పరంపరలో స్పీకర్‌గారిమీద అవిశ్వాస తీర్మానం పెట్టారు తప్ప దీనిలో పెద్ద ఆంతర్యం ఏమీ లేదని మనవిచేస్తున్నాను. మీ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి అరుదుగా ఉపయోగించాల్సిన అవకాశాన్ని శాసనసభాధిపతిని అగౌరవపరచే విధంగా మీరు చేయడం ధర్మం కాదు. ఇప్పటికైనా మీరు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పి పక్కకు తొలగడం మంచిదని, ప్రజలలో మీకు గౌరవముంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సమయం చాలా తక్కువగా ఉండడంవల్ల ఎక్కువ విషయాలు మాట్లాడడం ధర్మం కాదు. మీరు స్పీకర్‌గారిమీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి. ఇది మీ వైఫల్యాలను, మీ అసమర్థతను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం తప్ప వేరొకటి కాదని మనవిచేస్తూ, అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావుగారు రెండు విషయాలు చెప్పారు. ఒకటి లైవ్ టెలికాస్ట్ గురించి. I want to correct him. లైవ్ టెలికాస్ట్‌ను దేశంలో మొట్టమొదట మన రాష్ట్రంలోనే మొదలుపెట్టాం . అది వాస్తవం . ముందు ఏదో టీవికి ఇచ్చారని చెప్పారు. నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు ప్రత్యక్ష ప్రసారాలకోసం మొదట సిటీ కేబుల్‌కు అనుమతివ్వడం జరిగింది. సిటీ కేబుల్‌వారు క్యాసెట్లు తీసి దగ్గరున్న మండలాలకు, పట్టణాలకు పంపించేవారు. అందుకోసం వారికి చెల్లింపులు కూడా చేశాం . తరువాత రెండో దశలో........

(అంతరాయం)

Hear me. You have no patience, I can't help. ముందు సిటీ కేబుల్‌కు ఇచ్చాం . భారతదేశంలో అటువంటిది అంతకు ముందు ఎక్కడా లేదు. ప్రపంచంలో రెండు చోట్ల అనగా అమెరికా, బ్రిటన్‌లలో తప్ప ఎక్కడా లేదు. అప్పుడు మేం చారిత్రాత్మకంగా నిర్ణయం చేశాం. డైరక్ట్‌గా లైవ్ తీసుకోవడానికి వీలుపడదు కాబట్టి సిటీ కేబుల్‌కు పర్మిషన్ ఇచ్చి షూట్ చేసి, కాపీలు తీసి మండలాలకు, పట్టణాలకు పంపంచేవారు. అందుకయ్యే రవాణా ఛార్జీలను కూడా చెల్లించేవారం . రెండో దశలో తేజ టీవీని అనుమతించడం జరిగింది. వారు కూడా రికార్డు చేసి పంపించేవారు. మూడవ దశలో మిగిలిన టీవీ ఛానల్స్‌లో ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముందు బహిరంగంగా శాసనసభలో ప్రింట్ మీడియాను అనుమతించినట్లుగా ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఎలాంటి పరిమితులు లేకుండా అనుమతించాలని, కమిటీ సభ్యులందరూ సార్ట్ ఔట్ చేసి అన్ని టీవీలు పెట్టమని చెప్పారు. నేను శాసనసభాపతిగా ఉన్నప్పుడు ఆ విషయం పెట్టలేదు. తరువాత ప్రతిభా భారతిగారు స్పీకర్‌గా వచ్చినపుడు అక్కడ ఉంటే రూల్స్ మానిటరింగ్ సిస్టం పెట్టి వారు తీసుకోవాలని చేశాం. మేం దశలవారీగా చేసుకుంటూ వచ్చాం . ఇప్పటికీ కూడా ఆనాడు మేం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం. ఆ తరువాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల్లో ఇదే విధానాన్ని అనుసరించడం జరిగింది. దాంతో శాసనసభా కార్యకలాపాలు ప్రజలు చూసే అవకాశం కలిగింది. ఆ అవకాశాన్ని కల్పించిన ఘనత మన రాష్ట్ర పదవ శాసనసభకు దక్కింది. దానిని తప్పుగా చిత్రీకరించడం భావ్యం కాదు. అప్పుడు సభలో ఈటీవీ కెమెరా, ఇతర ఛానళ్ల కెమెరాలతోబాటు దూరదర్శన్ కెమెరాలు కూడా ఉండేవి. కావాలంటే వెరిఫై చేసుకోవాలి.

గత సమావేశంలో మేం స్పీకర్‌కు ప్రభుత్వంమీద అవిశ్వాస తీర్మానం పెట్టాం. మరలా ఆరునెలలలోపు అవిశ్వాస తీర్మానం పెట్టకూడదని ఇందాక శాసనసభా వ్యవహారాల మంత్రి రోశయ్యగారు, రెవిన్యూ మంత్రిగారు మాట్లాడారు. అదే సమావేశంలో రెండవ అవిశ్వాస తీర్మానం పెట్టకూడదు కానీ, తరువాత సమావేశాల్లో

ప్రభుత్వంపై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చు . దానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ మన రూల్స్‌లో లేవు. ప్రభుత్వ వైఫల్యాలమీద ఇంతకు ముందు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. We are at liberty to move again against the Government. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలయొక్క పాత్రకు అడ్డు తగులుతున్నారనే ఉద్దేశంతో స్పీకర్ మాకు సరైన న్యాయం చేయడంలేదనే ఉద్దేశంతో అవిశ్వాప తీర్మానం పెట్టాం . దానికీ, దీనికీ లింకు పెట్టి తప్పించుకుందామనే ప్రయత్నం చేయడం, వారి సమస్యలు చెప్పడం కరెక్ట్ కాదు. మేం ఈ విషయంలో నోటీసు చాలా స్పష్టంగా ఇచ్చాం . చాలా స్పెసిఫిక్‌గా ఛార్జెస్ పెట్టాం . దానికి స్పీకర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వం వారి కథలు చెప్పుకోవడం కరెక్ట్ కాదు. మా మిత్రులు జనార్ధనరెడ్డిగారు చాలా స్పష్టంగా ఆరోపణ చేశారు. దానికి ఎవరు సమాధానం చెబుతారు? ప్రభుత్వం చెబుతుందా? లేక స్పీకర్‌గారు చెబుతారా? ప్రభుత్వం చేసే ఘన కార్యాలను డిఫెండ్ చేసుకోవడానికి చెబుతారో, లేదో వారు తేల్చాలి తప్ప, మేం ఘనకార్యాలు చేశామని చెప్పుకుంటున్నారు. మీకు అవకాశం లేకపోవడంతో స్పీకర్‌గారిమీద పెట్టారని చెప్పడం సరికాదు. కావాలనే తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి కొన్ని అంశాలమీద అవిశ్వాస తీర్మానం పెట్టాం . అది తప్ప మా మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి మీకు అధికారం లేదని చెప్పడం సరికాదు. ఆరు నెలలు కాదు. కావాలంటే రూల్స్ వెరిఫై చేసుకోండి. ఒక సెషన్‌లో రెండు మోషన్స్ పెట్టకూడదు కానీ, ప్రతి సెషన్‌కు ఒక అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశముంది.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను ప్రసంగంచేయడానికి కాదు. I want to straighten the record. రామకృష్ణుడుగారు మాట్లాడుతూ సిటీ కేబుల్‌కు అనుమతిచ్చామని చెప్పారు. ఆ విషయం రికార్డులలో ఉంది. అది కాకుండా వారికి రవాణా ఖర్చులకు గానీ, దేనికైనా గానీ డబ్బులు కూడా చెల్లించామని చెప్పారు. కానీ మరొక కెమెరా ఇక్కడ సభలో పనిచేస్తుండేది. మూడవ కెమెరా, నాల్గవ కెమెరా లేవు. రెండో కెమెరా మాత్రమే ఉండేది. ఆ రెండో కెమెరాకు ఎవరు పర్మిషన్ ఇచ్చారని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మీడియా అడ్వైజరీ కమిటీ సమావేశంలో అడిగాం . ఆ సమావేశంలో మీడియావారు మాట్లాడుతూ గతంలో రెండు కెమెరాలు పెట్టారు, మమ్మల్ని కూడా కెమెరాలు పెట్టుకోనివ్వమని అడిగితే, దాని గురించి అడిగితే, రికార్డులు వెతికితే, రెండవ కెమెరాకు అసలు ఎవరు అనుమతిచ్చారని అడిగితే, స్పీకర్‌గారి ఆఫీసునుంచి ఏరకమైన అనుమతిచ్చిన దాఖలాలు లేవు. ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందా అంటే ప్రభుత్వానికి ఆ హక్కు ఉండదు. ఆ విషయం ఎవరికీ తెలియదు. రెండో కెమెరా ఎలా పనిచేసిందో నాకు తెలియదు. వారెలా పని చేశారో, అనుమతి ఎవరిచ్చారో తెలియదు. రికార్డులలో రెండో కెమెరాకు అనుమతిచ్చినట్లుగా లేదు. మరలా ఒకసారి స్పీకర్‌గారికి చెప్పి రికార్డు చూసుకోమని రామకృష్ణుడుగారిని కోరుతున్నాను. వారిని చూడనివ్వండి. వారికి కూడా క్లియర్ అవుతుంది. ఏదో జ్ఞాపకంతో ఒక మాట అన్నారు. అయినా ఒకసారి దయచేసి రామకృష్ణుడుగారిని రికార్డు చూడమనండి. రెండో, మూడో కెమెరాకు గానీ, దూరదర్శన్ కెమెరాకు గానీ అక్కడ అనుమతి లేదు. ఒక్కటే కెమెరాకు అనుమతిచ్చారు, దానికి డబ్బు ఇచ్చారు. రెండో కెమెరా ఎలా పనిచేసిందో తెలియదు. ఉన్నతాధికారి అయినా శాసనసభకు రావాలంటే పాస్ కావాలి.
మ.3.40

శాసనసభ లోకి రావడానికి ఒక పెద్ద ఆఫీసరుకి కూడా పాస్ ఉండాలి. అలాంటిది ఆ కెమెరామెన్‌కి పాస్ ఎలా వచ్చిందో తెలియదు. రోజూ ఎట్లా తీసుకునే వాళ్లో తెలియదు. ప్రభుత్వం ఇచ్చిందా అనుకోవడానికి ప్రభుత్వానికి దీని మీద రైట్ ఉండదు. కానీ స్పీకర్ గారు ఉండగా, స్పీకరు గారు అనుమతించకుండా రెండవ కెమెరా ఎలా వచ్చింది? అది కొంచెం విచారణ చేయాలి. అందువలన బహుశా పాత రోజుల్లో స్పీకరు గారు ఎలా

వ్యవహరించే వారో అలాగే అందరూ ఉంటారనుకోకండి. అదేదో జరిగింది. దయచేసి మీరు మీ రికార్డులను ఒకసారి చూసుకోండి.

శ్రీ డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, రోశయ్య గారిని ఒకసారి రికార్డులను వెరిఫై చేసుకోమనండి. లాబీలలో కూడా ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించకుండా మొదటిరోజే మీరు నిషేధించింది వాస్తవం కాదా? లాబీల్లో ఎలక్ట్రానిక్ మీడియాకు అనుమతి ఇవ్వలేదు. రెండు రోజులు పోరాడిన తరువాత ఇచ్చారు. మీరు ఎంత శుద్ధ పురుషులో అర్థమైపోతున్నది. మీరు ఏం మాట్లాడతారు రోశయ్య గారూ. మీకు మాట్లాడే హక్కు లేదు. ప్రజాస్వామ్యంలో ఈనాడు ఫోర్త్ ఎస్టేట్ కి చెందిన ఈ ఎలక్ట్రానిక్ మీడియాను గానీ, ప్రింట్ మీడియాను గానీ కంట్రోల్ చేసేందుకే మీరు జీఓ నెం.38 ఇచ్చి మీడియాకు వాత పెట్టిన వారు మీకు మాట్లాడే అధికారం ఎక్కడిది అని అడుగుతున్నాను. సార్, గొట్టాలోళ్లు అనడానికి వీళ్లకేమి అధికారం ఉంది? గొట్టాలు అన్న మీ ముఖ్యమంత్రికి ఫోర్త్ ఎస్టేట్ గురించి మాట్లాడే హక్కు ఎక్కడ ఉంది? సార్, స్పీకర్ గారు, మా కార్యకర్తలనో లేకపోతే నాకీరాష్ట్రంలో ఏదో పేరొచ్చినందుకు వారు దోహదపడాలని వారు చెప్పలేదు.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ కె.రోశయ్య గారు తమ సీట్లో లేచి నిలబడ్డారు)

సార్, వారిని కూర్చోమనండి. సభ ఆర్డరులో ఉండాలి సార్. సార్, నేను రోశయ్య గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను, కూర్చోండి. నిజం చెప్పాలంటే నేను గర్వపడుతున్నాను. నేను పార్టీ తరపున పోరాడాను. అసెంబ్లీలో సమస్యల మీద పోరాడాను. ప్రజల సమస్యల మీద పోరాడాను. మైకు కోసం స్పీకర్ గారితో పోరాడి ప్రజల్లో నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాను. ఒక ప్రత్యేక స్థానాన్ని నేను పదిలంగా ఏర్పాటు చేసుకొన్నాను గానీ ఇది స్పీకర్ గారి దయాదాక్షిణ్యాలతో కాదు. సార్, ధర్మాన ప్రసాదరావు గారి యొక్క మునిసిపల్ ల్యాండ్సు గురించిన భూమి గురించి స్పీకర్ గారితో deemed to have been answered అని చెప్పించారు. నేనెందుకు చెబుతున్నానంటే ఇవాళ ఆయన నీలి కొండలను మింగాడు. ఆ మింగిన వ్యక్తికి ఈ అసెంబ్లీలో మాట్లాడే అధికారం ఎక్కడ ఉంది? వందెకరాల కొండను మింగిన ఈ ధర్మానకు మాట్లాడే హక్కు ఎక్కడిదని అని అడుగుతున్నాను.

ఛైర్మన్ : మీకు అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. దుర్వినియోగం చేసుకోకూడదు. రోశయ్య గారూ మాట్లడండి.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, ధర్మాన గారిని స్పీకర్ గారి ఛాంబరులో కూర్చుని ఉంటే నేను అడిగాను. ఫ్లడ్స్ గురించి సమాధానం చెప్పమంటే నేను కౌన్సిల్‌కు వెళుతున్నానని చెప్పారు. తరువాత రోజు వచ్చి దాని మీద సమాధానం కూడా చెప్పలేదు. ఇంకొక విషయం నేనడుగుతున్నాను. హైకోర్టులో సిబిఐ ఔటర్ రింగు రోడ్డు గురించి ఒక రిపోర్టు ఇచ్చింది. ధైర్యముంటే ఆ రిపోర్టు పెట్టమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఇప్పుడు చర్చలో ఆయన ఇంకో కొత్త విషయాన్ని చెప్పారు. నేను మునిసిపాలిటీ భూములను తీసుకొన్నానని. ఆ వివాదం మీద ఈనాడు పేపరు ఒక పెద్ద ఐటమ్ రాసింది. మీరు చూసే ఉంటారు. నా బొమ్మ వేసి ఈటీవిలోనో, దేంట్లోనో పెట్టారు. వాళ్ల పార్లమెంటరీ నేత ఈ అంశాన్ని లేవనెత్తాడు. శాసనసభ దాకా ఎందుకు? శాసనసభ క్వశ్చన్‌కి నేను జడిసి పోవడమేమిటి? అక్కడే నేను జిల్లా హెడ్ క్వార్టరులో ఉండే పాత్రికేయులను, ఎలక్ట్రానిక్ మీడియాను, లాయర్లను, అన్నీ పొలిటికల్ పార్టీలను,

పట్నంలో ఉండే మునిసిపాలిటీలలో పనిచేసే పెద్దలను అందర్నీ పిలిచి, పార్లమెంటరీ నేతను కూడా పిలిపించాము. మీరు రండి మనిద్దరం కలసి ప్రజల ముందు మాట్లాడదాము. ఎవరు తప్పు చేశారో కేవలం ఆరోపణలు చేస్తున్నది ఎవరో తేలుతుంది అని చెప్పడం జరిగింది. ఆ సందర్భంగా వాళ్ల పార్లమెంటరీ నేత కింజరాపు ఎర్రన్నాయుడు చెప్పినది ఏమిటంటే మేము ఆరోపణలు చేస్తుంటాము. నేనూ, చంద్రబాబునాయుడు గారు రోజూ రాజశేఖర్‌రెడ్డి గారు డబ్బు తినివేస్తున్నారని చెబుతున్నాం అది నిజమా ఏమిటి? ఊరికినే అలా అంటుంటాము అని చెప్పారు. ఇది పత్రికల్లో వచ్చింది. అయినా ఆయన రాలేదని నేను సమావేశాన్ని విడచి పెట్టలేదు. ఆయన రాకపోయినా నేను ఆ ప్రాంతానికి రిప్రజెంటేటివ్‌గా ఉన్నాను. దీన్ని నేను ప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. పట్టణంలో ఉన్న పెద్దలందరినీ పిలచి వారి ముందు పేపర్లు పెట్టాము. ఆ పర్టికులర్ ల్యాండు 1995 లో చంద్రబాబు నాయకత్వంలో పనిచేసిన మునిసిపల్ శాఖామంత్రి మోహన్‌రెడ్డి ఇది not fit for appeal అని చెప్పి ఆనాడు అడ్వొకేట్ జనరల్ రామచంద్రరావు ఇచ్చిన రిపోర్టు మీద ప్రభుత్వం ఆ భూమిని further litigation అవసరం లేదని నిర్ణయం తీసుకొంటే తెలుగుదేశం పార్టీకి చెందిన మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ మోహన్‌రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం మీద లిటిగేషన్ చేసిన పెద్దలు. అందుచేత దాంట్లో మా ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నం ఎవరు చేసినా శాసనసభే కాదు, బహిరంగంగా మా నియోజక వర్గంలో కూడా మీతో చర్చకు మేము సిద్ధం. ఒక క్వశ్చను కాదు, ఒక రోజంతా డిబేట్‌కు మీరు ఎలో చేయించండి. మేము చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. దాంట్లో vengeance తో ఉన్న పద్ధతుల్ని కూడా బహిర్గతం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీని, మా పార్లమెంటరీ లీడరుని తీసుకొని వచ్చారు కాబట్టి ఈ క్వశ్చను వచ్చింది. 2nd September, 2008 వచ్చింది. ఆ క్వశ్చను ఏమి చేశారంటే deemed to have been answered క్రింద వేరే క్వశ్చను చెప్పి, సమాధానం రానీయకుండా సింగిల్ సప్లిమెంటరీ రానీయకుండా చేశారు. ఇప్పుడు మంత్రి గారు చెబుతున్నారు. మోహన్‌రెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడే ఇది appeal కి ఫిట్ కాదన్నారు అని.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను చెప్పింది వాస్తవం కాదా?

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అదే చెబుతున్నాను. నువ్వు మంత్రి అయిన తరువాత ఆ ల్యాండుని నువ్వు రిజిస్ట్రేషన్ చేసుకొని హైకోర్టులో కొట్టేస్తే సుప్రీం కోర్టుకి అప్పుడు వెళ్లినప్పుడు మేము సుప్రీంకోర్టుకి వెళ్లేదానికి కూడా మేము వెళ్లాము. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఒక డిస్ప్యూట్ ఉన్న ల్యాండుని అందులో కూడా ప్రభుత్వ ఆస్థులను కాపాడవలసిన బాధ్యత మీ పైన ఉంటే ప్రైవేటు వ్యక్తులతో లిటిగేషన్‌లో మీరు కొల్యూడ్ అయ్యి.....

శ్రీ ధర్మాన ప్రసాదరావు : వాస్తవాలు చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : వాస్తవాలను ప్రూవ్ చేస్తాము. ఆ ల్యాండు మీరు తీసుకోవడానికి వీలు లేదు. మీరు తీసుకుంటే సుప్రీం కోర్టు వరకైనా వెళ్లి పోరాడి తప్పకుండా ఆ భూమిని కాపాడతాం. మీ ముఖ్యమంత్రి గారికి సిన్సియారిటీ ఉంటే ఫైల్ స్పీకర్ గారి దగ్గర పెట్టమనండి. ఎవరు న్యాయమో, ఎవరు అన్యాయమో ప్రూవ్ చేస్తాం. మేమిచ్చామా మీరిచ్చారా అనేది తేలిపోతుంది. అధ్యక్షా, నేను ఒక్కటే ఛాలెంజ్

చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి అప్పీల్ చేస్తున్నాను. మునిసిపల్ ఆస్తులను కాపాడుతారా? అదే మునిసిపల్ ఆస్తులను ఈ మంత్రికి తాకట్టు పెడతారా ముఖ్యమంత్రి గారు నిర్ణయించుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడున్నా డిస్ప్యూట్ ఉంటే ఆ డిస్ప్యూట్ ఉన్నప్పుడు ప్రభుత్వం తరపున ఈ ప్రభుత్వం పోరాడాలి. మీరు ప్రభుత్వం తరపున పోరాడడం లేదు. మునిసిపాలిటీ తరపున పోరాడడం లేదు. ప్రైవేటు వ్యక్తుల తరపున పోరాడుతున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మీ ముఖ్యమంత్రి గారిని రమ్మనమనండి. నేను కూడా వస్తాను. శ్రీకాకుళంలోనే పబ్లిక్ మీటింగు పెట్టి ఎవరిది న్యాయమో, ఎవరిది అన్యాయమో తేలుస్తాం.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, వారు చాలా సీరియస్‌గానే మాట్లాడారు. నేను ఆహ్వానిస్తున్నాను. ఈ సమస్యకు ముఖ్యమంత్రి గారెందుకండి? మీరు రండి, డేట్ ఫిక్స్ చేయండి. స్పీకర్ గారిని డేట్ ఫిక్స్ చేయమనండి, మీరు శ్రీకాకుళం రండి. రండి దమ్ముంటే. ముఖ్యమంత్రి గారెందుకు. మీరు వెయ్యెకరాల భూమిని రు.25000/- కి కారుచౌకగా ఆంధ్రప్రదేశ్‌ని ఢిల్లీలో ఉన్న వ్యక్తికి అమ్మేసిన మీరా రాష్ట్ర ప్రజల ఆస్తులను రక్షించేది. ముఖ్యమంత్రిగా ఉండి ఇష్టానుసారం రాష్ట్ర ప్రజల ఆస్తులను అమ్మేసిన మీరా మమ్మల్ని ఆరోపించేది. మీరు రండి, డేట్ మేము ఫిక్స్ చేస్తాం, లేదా మీరు డేట్ ఫిక్స్ చేయండి, డాక్యుమెంట్లతో సహా, అడ్వొకేట్ జనరల్‌తో సహా మేము వస్తాం. మీరు కావాలనుకుంటే అడ్వకేట్లను తీసుకొని రండి. మేము వెనక్కు వెళ్లే సందర్భమే లేదు. మీ పార్లమెంటరీ నేత చెప్పారు. ఇలాంటి ఆరోపణలు చేస్తుంటాము, ప్రతి రోజు నేను, మా లీడరు కూడా రాజశేఖర్‌రెడ్డి గారు డబ్బు తినేశారని అంటుంటారు. అందులో వాస్తవం ఏముంటుంది? ఎవరు రుజువు చేస్తారు? ఇవన్నీ ఊసుపోక మాట్లాడే మాటలు అని చెప్పే మీరా మళ్లీ శాసనసభలో మమ్మల్ని అడిగేది. మీరు మీ ఇష్టమొచ్చిన డేట్ ఫిక్స్ చేయండి. దానికి మేము సిద్ధంగా ఉన్నాం.

మ.3.50

అందులో వాస్తవమేముంటుంది? ఎవర్ని చూసి వేస్తారు, ఇవన్నీ ఊసుపోక అనేటువంటి మాటలు. మీరా, మళ్లీ శాసనసభలో మమ్మల్ని అడిగేది. మీరు మీ ఇష్టమొచ్చిన డేట్ ఫిక్స్ చేయండి, మీరు రండి, మేం దానికి సిద్ధపడతాం.

ఛైర్మన్ : చాడా వెంకట్‌రెడ్డి గారూ.... మాట్లాడండి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు. గౌరవ సభ్యులు శ్రీ చాడా వెంకట్‌రెడ్డి గారు మరియు శ్రీ టి. హరీష్‌రావు గార్లు తమ స్థానాల వద్ద నిలబడి మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు )

ఛైర్మన్ : వెంకట్‌రెడ్డి గారూ... వన్‌మినిట్... హరీష్‌రావు గారూ.. మాట్లాడండి. మీరు (ప్రధానప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) దయచేసి కూర్చోండి. హరీష్‌రావు గారూ... మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మేము ఉపన్యాసాలు చేయడం లేదు. మంత్రి గారు మాట్లాడుతూ, కొన్ని అవాస్తవాలు చెప్పారు. ఆ రికార్డులను సరిచెయ్యడం కోసం, మేము మీ పర్మిషన్ అడిగాము. మన మంత్రి గారైన ధర్మాన ప్రసాదరావు గారి పేరులో ధర్మాన అని వుంది గాని, పాపం దురదృష్టమేమిటంటే, ఈ రోజు ఆయన మాట్లాడినవి చాలా అధర్మంగా, అవాస్తవాలు మాట్లాడారు. నేను ఆ రెండు, మూడు విషయాలను

క్లారిఫై చేయదలుచుకున్నాను. ముఖ్యంగా ఈ రోజు, టిఆర్ఎస్ పార్టీకి సంబంధించి మంత్రి గారు మాట్లాడుతూ, ఆనాడు టిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు రాజీనామా చేసే సందర్భంలో స్పీకర్ గారు ఒక రోజంతా టైమిచ్చారు, అడిగిన వారందరికీ ఇచ్చారని చెప్పారు. అది పూర్తిగా సత్యదూరమైన విషయం. ఆనాడు, స్పీకరు గారి ఛాంబర్‌కు ఉదయం 8 గంటలకే మేమెళ్లి, ఈ రోజు మేము రాజీనామా చేస్తున్నాము, రాజీనామా చేసే ప్రతిఒక్క సభ్యుడికి తమ ఆవేదన చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని మేమెంత రిక్వెస్ట్ చేసినా, బ్రతిమిలాడినా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు. స్పీకర్ గారు, కేవలం మీకు 45 నిమిషాలు టైం మాత్రమే ఇస్తామని చెప్పి, నలుగురంటే నలుగురికే ఇచ్చి, అది కూడా నిర్మోహమాటంగా, నిష్కర్షగా గంటసేపటిలోనే మా అవకాశాలను ముగించి, ఆ రోజు మాకు అవకాశం ఇవ్వలేదు. కానీ, మంత్రిగారు మాట్లాడుతూ, అందరికీ అవకాశమిచ్చారు, మొత్తం ఒక రోజంతా ఇచ్చారన్నది తప్పు అన్నది ఒక విషయం. మరొక విషయం, ఈ రోజు స్పీకరు గారికి జ్యుడీషియరీ పవరుంది, వారి మీద టిఆర్ఎస్ సభ్యులు మేం చెప్పిందే చెయ్యాలనిచెప్పి, మేమంతా ఏదో వారి మీద ఒత్తిడి తెస్తున్నట్లు అంటున్నారు. ఈ రోజు మేమంటున్నది, వారిని అనర్హులుగా ప్రకటించండి అనడం లేదు. మీ నిర్ణయాన్ని వెంటనే, త్వరగా ప్రకటించండి. ఈ రోజు మనకు అపెక్స్ బాడీగా వున్నటువంటి పార్లమెంటు, మన కళ్లముందే నిర్ణయాలు ప్రకటిస్తూ, అనర్హతా వేటు వేస్తావుంటే, మన శాసనసభలో సంవత్సరాలు గడిచినా నిర్ణయం తీసుకోకపోవడాన్ని మేము తప్పుపడుతున్నాము. మీరు ఒకవేళ అనర్హతా వేటు వేస్తే, వేయండి. వేయకపోతే, కనీసం మేము ఉన్నత న్యాయస్థానానికి అప్పీలుకు పోయే అవకాశం వుంటుందనే దానిమీదే ఈ రోజు టిఆర్ఎస్ పార్టీ, ఈ అవిశ్వాస తీర్మానం మీద చర్చ పెట్టింది.

ఒక్క నిమిషం అధ్యక్షా. ఈ రోజు చాలా దురదృష్టకరమైన విషయమేమంటే, మంత్రి గారికి మా ఆవేదన తెలవక పోవచ్చు ఎందుకంటే ఈ ప్రాంతం వాడు కాదు. తెలంగాణాలో వుండే మా కడుపునిప్పేంది, మా బాదేంది, ఈ ఉద్యమమేంది, ఎంత కష్టంతో వచ్చిందనేది మాకు తెలుసు. ఎందుకంటే, ఈ రోజు దురదృష్టకరమైన విషయమేమంటే, మన స్పీకరు సురేష్‌రెడ్డి గారి నియోజకవర్గమైన బాల్కొండలో కూడా టిఆర్ఎస్ పార్టీ నాలుగు జడ్‌పీటీసీలు, నాలుగు ఎంపీపీలు గెలిచినా, ఆ రోజు సిట్టింగ్ సభ్యుడిగా, వారి మీదున్న గౌరవంతో టిఆర్ఎస్ పార్టీ వారి సపోర్టుతో వారు గెలిచారు. మరి మా ఉద్యమం సపోర్టుతో గెలిచి, ఇవాళ తెలంగాణా ఉద్యమాన్నే దెబ్బతీస్తుంటే, మేము తప్పుపడుతున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాము.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా. నాగం జనార్థనరెడ్డి గారు ' సార్, వాళ్లను (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) ఫైల్ పెట్టమనండి, ఫైలు పెడితే తెలుస్తుంది' అని అనసాగారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మన శాసనసభలో గౌరవ సభాపతిపైన అభిశంసన తీర్మానానికి సంబంధించినటువంటి చర్చ సందర్భంగా, నాకంటే ముందు వివిధ పార్టీలకు చెందిన నాయకులంతా కూడా అనేక అంశాలను ప్రస్తావించారు. 12 వ శాసన సభ అంటే... ఈ 12 వ శాసన సభ కంటే ముందు, 11 శాసన సభలు జరిగాయి. గతంలో అనేకమంది శాసనసభాపతులు కూడా పనిచేసి, వారు తమ ప్రతిష్టను, తమ గౌరవాన్ని ఎలా నిలబెట్టుకున్నారనే విషయాన్ని పెద్దగా నేనిక్కడ చెప్పాల్సిన అవసరముందని భావించడం లేదు. అయితే, సభాపతి స్థానమనేటువంటిది ఒక ఉన్నతమైనది, రాజ్యాంగబద్ధమైనటువంటిది. అలాగే, మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 8 కోట్ల ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను, వాళ్ల సమస్యలను ప్రస్తావించడానికి, ప్రతిబింబింపచేయడానికి, ఈ సభ ప్రధానంగా తన బాధ్యతలను గుర్తించి పనిచేయాల్సి వుంటుందని నేను ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను.

అయితే, ఈ సభలో జరుగుతున్నటువంటి చర్చల తీరుతెన్నులు, సభా నిర్వహణకు సంబంధించి ఇప్పటిదాకా ఏ రకమైనటువంటి సాంప్రదాయాలు 11 వ శాసన సభ వరకు కొనసాగాయి, ఇప్పుడు 12 వ శాసన సభ వరకు ఎలా కొనసాగుతున్నాయనేటువంటిది కూడా చూడాలి. ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించి లేదా ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి గౌరవ సభాపతిగా వున్నటువంటి సురేష్‌రెడ్డి గారు... వారు ఒక యువకుడిగా, మేధావిగా వారు ఎన్నికైనటువంటి సందర్భంగా అందరం కూడా అభినందించాం, వారు ఈ సభను సజావుగా, సక్రమంగా నిర్వర్తించగలరని భావించాం. అయితే, ఈ 12 వ శాసన సభలోనే మనం 2006 వ సంవత్సరంలో స్వర్ణోత్సవాలను కూడా జరుపుకున్నాం. ప్రత్యేకంగా, ఆ సందర్భంగా ఒక బుక్‌లెట్‌ను కూడా ప్రింట్ చేసాం. దాంట్లో గౌరవ సభాపతి గారు, చాలా స్పష్టంగా తన తొలిపలుకును ప్రస్తావన చేస్తూ "పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా, మత ధర్మాలకు, విశ్వాసాలకు భంగం వాటిల్లకుండా, ఒక ధర్మాధికారిగా, ప్రజల పట్ల వాత్సల్యపూరితంగా వుండాల్సి వుంటుంది. ఏ పక్షం కోసం గాని, ఏ పక్షానికి కోపం తెప్పించకుండా సభను నడపడమన్నది అత్యంత సమర్థతతో కూడిన క్లిష్టమైన వ్యవహారం. సభ్యుల నుండి, పార్టీల నుండి, స్వవర్గం వారి నుండి అనేక రకాలైన ఒత్తిడులు వస్తుంటాయి. వాటన్నింటినీ అధిగమించి, కేవలం ప్రజా సంక్షేమమే పరమావధిగా, దూరదృష్టితో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సి వుంటుంది" అని వారే స్వయంగా తన తొలిపలుకులో వ్రాసినటువంటి విషయాన్ని నేనిక్కడ ప్రస్తావిస్తున్నాను. అయితే, ఈ 12 వ శాసనసభలో ఏ రకంగా ప్రజల సమస్యలు ప్రతిబింబించడానికి ప్రతిపక్షాలకు అవకాశాలు లభించాయి? సభాపతి నిజంగానే, మెజారిటీ వున్నటువంటి పక్షానికే ప్రాధాన్యతనివ్వాలా? లేదా, ఈ సభలో వున్నటువంటి ప్రతిపక్ష పార్టీలకు, అన్ని పక్షాలకు ఏ రకమైనటువంటి పద్ధతుల్లో ఆయన ప్రాముఖ్యతనివ్వాలనేటువంటిది ఒక చర్చ వచ్చింది.

మరి ఇప్పుడే, రెవిన్యూ శాఖామంత్రి గారు మాట్లాడుతూ, ఈ సభలో అనేక పార్టీలున్నాయి, స్పీకర్ గారిపైన అనేక రకాలైన ఒత్తిడులున్నాయి, అందువల్ల ఆయన ఎంత ప్రయత్నించినా సభ సజావుగా నడపబడలేదనే అభిప్రాయాన్ని వారే చెప్పారు. అయితే, ఒక రకంగా, ధర్మాన ప్రసాదరావు గారు కూడా స్పీకర్ తన ధర్మాన్ని నిర్వహించకపోవడానికి, తన పాత్ర సరిగ్గా పోషించకపోవడానికి ప్రతిపక్ష పార్టీలే ప్రధానకారణమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. నేనీ సందర్భంగా చెప్పదలుచుకుందేమంటే, బిఏసీలో అనేక సందర్భాల్లో, అనేక నిర్ణయాలు తీసుకున్నాం. మరి, ఆ నిర్ణయాలను ఎవరు తప్పారు, ఎక్కడ తప్పారు, ఎందుకు అమలు చేయలేదు, ఎవరి వల్ల లోపం జరిగింది? అనేటువంటిది కూడా ఓపెన్‌గా చర్చించేటువంటిది కూడా శాసనసభలో జరగాల్సినటువంటిది జరగలేదని ఓపెన్‌గానే మేము తమ ద్వారా చెప్పదలుచుకున్నాం.

ఓ వ్యక్తిగా సురేష్‌రెడ్డి గారి పట్ల మాకే దురుద్దేశం లేదు. కానీ, ఈ స్థానంలో వుండి, వారు అనుసరించినటువంటి విధానం, అమలు చేసిన తీరుతెన్నులు, సభను నడిపినటువంటి స్థితిగతులు లేదా ప్రజా సమస్యలు చర్చించడానికి అవకాశం లేనటువంటి అనేక సంఘటనలు, ఉదంతాలు, వాటన్నింటిపైనే మాకు ప్రధానమైనటువంటి వ్యతిరేకతున్నది, ఆవేదన వున్నది, బాధ వున్నది. ఎందుకంటే, ఇక్కడ ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులంతా కూడా ప్రజల చేత, ప్రజల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం చేయడానికి ఒక ప్రజా ప్రభుత్వంలో, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైనటువంటి వాళ్లం. అయితే, ఈ సభలో దాడులు లేదా ఎదురుదాడులు, విమర్శలు లేదా ప్రతివిమర్శలు, ఆరోపణలు లేదా ప్రత్యారోపణలు జరుగుతూ వుంటే, స్పీకర్‌గా తన బాధ్యతేమిటి, తన కర్తవ్యమేమిటి, తన విధివిధానమేమిటి, ఎంతవరకు ఆయన సరైన పద్ధతిలో నిర్వర్తించారనేటువంటిది ఇవాళ చర్చనీయాంశంగా వుంది. ప్రధానంగా పదే, పదే ఛీఫ్ విప్ గారు చెబుతూ

వుంటారు.  మాకు పెద్ద సంఖ్య వుంది, మెజారిటీ వుందని.  ఔను.. మీకు మెజారిటీ వుంది కాబట్టే, మీరు ప్రభుత్వంలో వున్నారు.  మీకు మెజారిటీ వుంది కాబట్టే, ఇవాళ సభను పూర్తిగా మీరే నడుపుతారా? ఇవాళ ప్రతిపక్ష పార్టీలున్నాయి.  వాళ్లకు కూడా,  ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వున్న అనేక రకాల లోపాలను ఎత్తి చూపడానికి అవకాశం వుండదా? ఆ విధంగా లోపాలను ఎత్తిచూపడానికి అవకాశం లేకపోతే ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది?

సా. 4.00

ప్రతిపక్షాలను గౌరవించనటువంటి సభ సభ అవుతుందా? ప్రతిపక్షాల అభిప్రాయాలను గమనంలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరిస్తే అది  ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చినట్లవుతుంది. తద్వారా  ప్రజాస్వామ్య ప్రాముఖ్యత తగ్గుతుందని నేను ప్రధానంగా ఇక్కడ చెప్పదలచుకున్నాను. సభలో ఏ పార్టీ, ఏ అంశాన్ని లేవనెత్తినా దానికి అధికార పక్షం సరైన పద్ధతుల్లో  రిసీవ్ చేసుకొని, విని, స్పందించి, సరైన పద్ధతుల్లో పరిష్కారము చేయడానికి ప్రయత్నం జరగలేదని, ఎదురు దాడి జరిగే ప్రయత్నం, తప్పులు పట్టే ప్రయత్నం జరిగిందని నా ఆవేదన, బాధ. ఒకటి, రెండు ఉదాహరణలు ఇక్కడ చెపుతాను. ప్రధానంగా ఎరువుల కొరత వుందని రాష్ట్రమంతా కోడై కూస్తూ  వుంటే, మంత్రి గారు ఎరువుల కొరత లేనే లేదని  ఈ నిండు సభలో చెప్పారు. అప్పుడు స్పీకరు గారు ప్రేక్షక పాత్ర వహించారు.  వారు చూస్తూ వున్నారు.  మంత్రి గారు సరైన సమాధానం చెప్పలేదని వారికి తెలుసు. మంత్రులు సరైన సమాధానం చెప్పకపోతే వారిని మందలించాలి.  సరైన సమాధానం చెప్పమనాలి. రోజుకు 10 ప్రశ్నలు పోస్టింగ్ అయితే ఒక రోజు ఒక ప్రశ్నతోనే సభా సమయం అంతా వృథాగా పోయినటువంటి పరిస్థితి ఆనేక సందర్భాల్లో  చూస్తున్నాం. నా ఒక్కరిదే తప్పు కాదు కదా అందరు బాధ్యులే దీనికి అని స్పీకర్ గారు అనవచ్చు. కాని, అందరి తరపునా అత్యున్నతమైన, సముచిత స్థానంలో స్పీకర్‌ను కూర్చోపెట్టినప్పుడు ఆయన నిర్మొహమాటంగా, క్లియర్ కట్‌గా ఎవ్వరు ఏ రకంగా వేదిస్తున్నారనేది చెప్పడానికి ప్రయత్నించకపోతే తన బాధ్యతను గుర్తించినట్లు కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఏ ఒక్క రోజు కూడా  సరైన పద్ధతిలో ప్రశ్నలపై చర్చ జరగనటువంటి పరిస్థితి వుంటే ఎవ్వరిని తప్పు పట్టాలి, ఎక్కడ తప్పు పట్టాలి, ఎట్లా తప్పు పట్టాలి అనే మీమాంసతోనే నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. కాబట్టి, ప్రధానంగా స్పీకర్ గారి పైననే గురుతరమైన బాధ్యత వుంది. ఏ రోజు ఎజెండాను ఆ రోజే పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో బీఏసీలో కాని, బయట కాని మా పార్టీ తరపున ప్రస్తావించాం. 12 వ శాసనసభలో ఏ ఒక్క రోజైనా, ఏ రోజు ఎజెండా ఆ రోజు ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నిస్తున్నాను? దానికి సంబంధించి స్పీకర్ గారి బాధ్యత లేదా? స్పీకర్ గారి బాధ్యత లేకపోతే ప్రభుత్వానిదే  బాధ్యత అని నేను అంటున్నాను.  ప్రభుత్వ పక్షానికి అవసరమున్నప్పుడు మూడు , నాలుగు గంటల వరకు సభను నడిపిస్తారు. ప్రభుత్వ పక్షానికి సభను నడిపించాలని వుంటే నడిపిస్తారు లేకపోతే ఒకటిన్నరకే క్లోజ్ చేస్తారు. అంటే ఒక రకంగా స్పీకర్ తనకున్నటువంటి అభిప్రాయాలను లేదా బాధ్యతలను సరిగా నిర్వర్తించడానికి ప్రభుత్వం పక్షం సహకరించదా  అనే దాని మీద కూడా ఈ రోజు చర్చించాలి.  అధికార పక్షం వైపు నుండి  స్పీకర్ గారికి ఇన్–డైరక్ట్‌గా, పరోక్షంగా సైగలు చేస్తూ లేదా టైం అవుతుందని గడియారం చూపిస్తూ సభను వాయిదా వేయించిన సందర్భాలు అనేకం వున్నాయి. స్పీకర్ గారు తన విద్యుక్త ధర్మాన్ని ఖచ్చితంగా, నిక్కచ్చిగా, రాజ్యాంగ బద్ధంగా నిర్వర్తిస్తానని  ప్రమాణం చేసి కూడా ,  బాధ్యత కలిగిన పదవిలో వున్నటువంటి వారు,  పదవికి న్యాయం చేస్తానని చెప్పినటువంటి  వారు సరిగా నిర్వర్తించడం లేదని మేము అభిప్రాయపడుతున్నాం. చట్టాలున్నాయి. రూల్స్ బుక్స్ వున్నాయి. కౌల్ అండ్ షక్దర్ బుక్ వుంది.  అన్ని వున్నా కూడా సభ ఎందుకు సక్రమంగా నడవలేకపోయింది?  చట్టాలు ఎందుకు

అమలు చేయబడలేదు? అధికార పక్షమేమో ప్రతిపక్ష పార్టీదే బాధ్యత అంటుంది. అధికార పక్షమే ప్రతి నిమిషం, ప్రతి సందర్భంలో స్పీకర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి సభను సజావుగా నడవకుండా చేసిందని ప్రతిపక్షాల వాళ్లం అంటున్నాం. ఈ సభా కార్యక్రమాలు టీవీలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతోంది. ఎవ్వరు ఏమి మాట్లాడుతున్నారో , సభను ఎవ్వరు హైజాక్ చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారు. మరొకవైపున, స్పీకర్ చాలా మంచి వాడు, ఉత్తముడు, ఉదార స్వభావం కలవాడు, తెలివి కలవాడు, అన్ని విధాల చాకచక్యం వున్న వాడు అని, అధికార పక్షం చాలా బ్రహ్మాండంగా స్పీకర్ గారికి సహకరిస్తుందని అంటున్నారు. వ్యతిరేకించేది ప్రతిపక్ష పార్టీలేనా? ఒక ప్రశ్న వేస్తే లేదా ఒక విమర్శ చేస్తే ప్రతి విమర్శలు ఎలా వున్నాయో ఈ రోజు సభలో చూస్తున్నాం. లేక అటువైపు నుండి విమర్శ వస్తే ఇటువైపు నుండి ఎలా ప్రతి విమర్శలు వస్తున్నాయో చూస్తున్నాం. ప్రధాన ప్రతి పక్ష పార్టీకి చెందిన వారు గతంలో అధికారంలో వుండవచ్చు. ఇప్పుడు వారు ప్రధాన ప్రతిపక్షంగా వున్నారు. మీరు అధికార పక్షంలో వున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టామని చెపుతున్నారు. కాని, ఆ కార్యక్రమాల విషయంలో చర్చ వచ్చినప్పుడు గత ప్రభుత్వ హయాంలో జరిగిన వాటిని పదే పదే తీసుకు వచ్చి పోల్చి చెప్పడం, లేదా ప్రశ్న అడిగితే దానికి సంబంధించి ఎదురు దాడి చేయడమనేది సరైనది కాదు. స్పీకర్ గారు ఇలాంటి సందర్భాల్లో నిక్కచ్చిగా, కఠినంగా వ్యవహరించలేదనీ, ఎవ్వరు డీవియేషన్‌కు పోతే వారిని కంట్రోల్ చేయలేదనీ ఈ సందర్భంగా చెపుతున్నాను. అలా కంట్రోల్ చేయనందువల్లనే సభా సమయం వృథా అవుతూ, ఒక రకంగా ప్రజా సమస్యలను చర్చించనటువంటి పరిస్థితి ఈ 12 వ శాసనసభ చరిత్రలో నిలచిపోతుందనే ఆవేదనతో నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. గతంలో ఎన్నడు లేనటువంటి విధంగా ఎజెండా పూర్తి గాని పరిస్థితి ఇప్పుడున్నది. అలాగే 304 నిబంధన క్రింద చర్చకు ఎన్ని వచ్చాయి? 304 క్రింద సీపీఐకి ఒక్క అవకాశం కూడా రానటువంటి పరిస్థితి వుంది. 74 వ నిబంధన క్రింద చర్చ ఎందుకు రాలేదు? షార్ట్ డిస్కషన్ పేరుతో సభ ఎన్ని రోజులు నడిచింది? ఈ రకంగా జరుగుతూ వుంటే స్పీకర్ గారికి బాధ్యత ఏమీ లేదా? సభకు తాను పూర్తి బాధ్యుడుగా లేదా అందరిని సమన్వయం చేసుకొని సమన్వయ కర్తగా వ్యవహరించనటువంటి వారు ఈ సభాపతి. పార్లమెంట్ స్పీకర్ శ్రీ సోమనాథ్ చటర్జీ గారి గురించి ఇక్కడ ప్రస్తావించాలి. వారి మీద అభిశంసన తీర్మానం వస్తుందని తెలిసి ఆ పార్టీ వారిని పిలిపించి ఏ రకమైన లోపాలు నా వల్ల జరిగాయని ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడినటువంటి సందర్భం వుంది. ఇక్కడ కూడా అలాంటి సంప్రదాయం ఎందుకు జరగలేదు? ఎప్పటికప్పుడు స్పీకర్ గారు జ్ఞప్తికి ఎందుకు తెచ్చుకోలేకపోయారు? సభాపతిగా, సభలో జరుగుతున్నటువంటి తీరుతెన్నులపై ప్రతిపక్షాల అభిప్రాయాలను గమనంలోకి తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు లేకుండా ప్రజాస్వామ్యమే కాదు. ఏకపక్ష పార్టీ పరిపాలన మనది కానే కాదు. అనేక రాజకీయ పార్టీలున్నటువంటి వ్యవస్థ మనది. ప్రపంచ దేశాల్లో ఇలాంటి ప్రజాస్వామ్యయుతంగా వున్నటువంటి చట్టసభల్లో, శాసనసభల్లో ప్రధానంగా ఏ ఒక్క రోజైనా ఎజెండాను పూర్తి చేసుకునే పరిస్థితి లేదంటే చాలా బాధగా వుంది. ఫ్రైడేకి సంబంధించి చూస్తే ,అనధికార తీర్మానాలు పోస్టింగ్ అవుతాయి కాని ఒక్క అన్‌–అఫిషియల్ రిజల్యూషన్ కూడా చర్చకు రాదు. దానికి సంబంధించి మంత్రి గారి అన్సర్ రాదు. ఒక్క అన్‌–అఫిషియల్ రిజల్యూషన్ మీద చర్చ జరిగి కంక్లూడ్ అయిన పరిస్థితి లేదంటే ఈ సభ ఎటువైపు నడుస్తోంది, ఏ రకంగా ప్రజా సమస్యల మీద చర్చ జరిగిందనే విషయం అర్థమవుతోంది. అలాగే సబ్జెక్ట్ డీవియేషన్ జరిగినప్పుడు, తప్పు దారి పోయినప్పుడు ఎందుకు దానిని కంట్రోల్ చేయలేక పోయారు? ఎందుకు దానిని నివారించలేకపోయారని తమ ద్వారా స్పీకర్ గారికి ప్రత్యేకంగా తెలియపరుస్తున్నాను.

సా. 4.10

ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాము - ఒక వైపు అధికార పక్షానికి ఎంతైనా టైం ఇవ్వడానికి అవకాశం ఉంది మరోవైపు ప్రధాన ప్రతిపక్షానికి సంఖ్యాబలం ఉంది కాబట్టి వారు పోడియం వద్దకు వెడితే వారికి సమయం ఇస్తారు. మాలాంటి వాళ్లకు సంబంధించి మాత్రం మా గొంతు నొక్కే పరిస్థితి ఉంది. ప్రజా సమస్యలు చర్చిద్దామంటే మాకు సమయం కేటాయించరు. అనేక ఉద్యోగ సంఘాలవారు అనేక రిప్రజెంటేషన్లను ఇస్తారు. ఎంతోమంది కాంట్రాక్టు ఉద్యోగస్తులు, మెడికల్‌కు సంబంధించినవాళ్లు, వివిధ డిపార్టుమెంట్లకు సంబంధించిన వాళ్ల సమస్యలు, మొన్నటికి మొన్న పశువైద్యులకు సంబంధించిన సమస్యలు, అలాగే పంచాయితీరాజ్ శాఖలో పదిరోజులుగా సమ్మెలో ఉన్నటువంటి గ్రామ పంచాయితీ, మండలులకు సంబంధించిన సమస్యలగురించి ప్రస్తావించడానికి ఎప్పుడైనా అవకాశం వచ్చిందా అధ్యక్షా? అలాంటి అవకాశాలు రావు. మీరు కూడా మమ్మల్ని కంక్లూడ్ చెయ్యమంటారు. మేము మాట్లాడేదాంట్లో డీవియేషన్ ఉంటే చెప్పాలి తప్ప ఈ విధంగానే మా గొంతు నొక్కివేయబడడం చాలా అన్యాయంగా ఉంది. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పరిస్థితి ఈ సభలో ఉందని నేను ప్రధానంగా చెప్పదల్చుకున్నాను.

ఛైర్మన్ : 15 నిముషాలు అయిపోయింది.

శ్రీ చాడ వెంకటరెడ్డి : టిఆర్ఎస్‌కు సంబంధించిన శాసనసభ్యులకు సంబంధించి రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ క్రింద ఫిరాయింపుల నిరోధక చట్టం క్రింద అప్పీలు వస్తే సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టుకొన్నారు. డిస్పోజల్ చెయ్యడంలో జరుగుతున్నటువంటి కాలయాపనకు కారణాలు ఏమిటి? దాని వెనక గల బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? న్యాయబద్ధంగా ఉండేటువంటివారి హక్కులను కాపాడరా? వాస్తవాలవైపు ప్రయాణం చేసేవారి సమస్యలను వినరా? ప్రజా సమస్యలను వెలికితీసుకువచ్చే పార్టీలకు అవకాశమివ్వరా? అలాంటప్పుడు స్పీకరుగా మీ పదవికి ఏవిధంగా న్యాయం చేస్తున్నట్లు? ఏవిధంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడినట్లు? రాజ్యాంగాన్ని ఎక్కడ మీరు పరిరక్షించినట్లు అవుతుంది అని ప్రశ్నిస్తున్నాను. కరణం బలరాం గారి సస్పెన్షన్ గురించి ప్రస్తావిస్తే - ఆయన సభలో మాట్లాడలేదు కానీ బయట మీడియా ముందు స్పీకరుపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలిసి ప్రివిలేజెస్ కమిటీ ముందు పెట్టారు. ఆఖరుకి మేము ఆ సందర్భంగా మాకు మా ఒపీనియన్ చెప్పడానికి కూడా సమయం ఇవ్వకుండా ఏకపక్షంగా తీర్మానం పాస్ చేసుకుని వెళ్లిపోవడం అంటే మెజారిటీ ఉంది కాబట్టి మేము ఏం చేసినా చెల్లుతుంది, మాకు అన్ని రకాల హక్కులు ఉన్నాయి, రాజ్యాంగ అధికారమంతా మాకే ఉంది అనే పద్ధతిలో ఉంటే ఓడలు బండ్లవుతాయి, బండ్లు ఓడలవుతాయి. అధికార పక్షం ప్రతిపక్షం కావచ్చు, ప్రతిపక్షం అధికారపక్షం కావచ్చు. ఇది ఒక దగ్గర స్థిరంగా ఉండేదికాదు. ప్రజలు న్యాయనిర్ణేతలు. ప్రజా సమస్యలకు సంబంధించి మేము చాలా విషయాలను చర్చకు తీసుకువచ్చాము. వరదలకు, ఎరువుల కొరతకు సంబంధించి, విద్యుత్తుకు సంబంధించి, అధిక ధరలకు సంబంధించి భూ కుంభకోణాలకు సంబంధించి ఇలా అనేక రకాలుగా మేము చర్చకు తీసుకువచ్చాము. ఈ నాడు ఏజెన్సీ ప్రాంతాలలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి వాటి గురించి, స్థానిక సంస్థల అధికారాల బదలాయింపునకు సంబంధించి, 610 జీవో గురించి, ప్రాజెక్టులలో నాణ్యతా ప్రమాణాల లోపాల గురించి అనేక సమస్యలగురించి ప్రస్తావనకు రాలేదు. బీఏసీలో స్పీకరుగారు 10గంటలకు ప్రశ్నోత్తరాలు పూర్తి చేస్తాము, 10.30 గంటలకు ఎస్ఎన్‌క్యూలు పూర్తి చేస్తాము అని చెప్పారు. ఒకరోజు అట్లా నడిపారు, మేము

సహకరించాము. రెండవరోజు, తరువాత మిగిలిన రోజులు ఎందుకలా నడపలేదు? అలా నడపకపోవడానికి కారణాలు ఏమిటి? స్పీకరువెనక అదృశ్య హస్తం ఎక్కడనుండి వస్తోంది? ఈ రకమైన పద్ధతులలో సభను సైగల ద్వారా నడపడం, రిమోట్ ద్వారా నడపడం గురించే మా ఆందోళన. అంతేగానీ, స్పీకరుపై మాకు వ్యక్తిగతంగా ఏవిధమైన దురభిప్రాయము లేదు. స్పీకరు స్థానానికి ఉండవలసిన గౌరవం కోల్పోతున్నటువంటి పరిస్థితులలో, అనేక ప్రజాసమస్యలను చర్చించడానికి అవకాశం లేని పరిస్థితులలో ఈ రోజున స్పీకరుపై అవిశ్వాస తీర్మానంలో ప్రత్యేకంగా పాల్గొనవలసి వచ్చింది. అందువల్ల ఇక్కడ నేను కొన్ని అంశాలను ప్రస్తావించదలుచుకొన్నాను. ప్రధానంగా 1994-99 వ సంవత్సరంలో 304 కింద 1052 అంశాలు చర్చకు వచ్చాయి. కాంగ్రెస్‌కు 36 వచ్చాయి. 1999 -2003 వ సంవత్సరంలో 304 కింద 114 అంశాలు వచ్చాయి. ఇందులో 28 అంశాలు కాంగ్రెస్‌కు వచ్చాయి. 2004-08 వ సంవత్సరంలో 304 కింద కేవలం 24 మాత్రమే వచ్చాయి. అంటే ఈ సభ అంతా కూడా 304 నిబంధన కింద కేవలం 24 అంశాలు మాత్రమే వస్తే సభ సజావుగా నడిచినట్లా? అని నేను ప్రశ్నిస్తున్నాను. నేను సబ్జెక్ట్ నుండి డీవియేట్ కావడం లేదు. ఇందులో స్పీకరుగారి పాత్ర లేదా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ సభ సజావుగా నడవకపోతే రెండవసారి బీఏసీలో కూర్చుండి ఫ్లోర్ లీడర్స్ కూర్చుని ఎక్కడ లోపం ఉంది? ఎలా రెక్టిఫై చెయ్యాలి, ఇందులో ఎవరి ప్రమేయం ఉంది అనేది చర్చించాలి. అత్యవసర ప్రజా సమస్యలు ఉంటే డైరెక్షన్ ఇవ్వాలి అవసరమనుకుంటే ప్రభుత్వానికి కూడా డైరెక్షన్ ఇవ్వాలి.

ఛైర్మన్ ః త్వరగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అలాగే. మరి అలాంటి సందర్భాలలో స్పీకరుగారు చాలా ఉదారంగా వ్యవహరించారు. ఇదికాదు మనకు కావలసింది – ప్రజా సమస్యలకు పరిష్కారం కావాలి. గుడ్డి వాడికి కలలాగా కాకూడదు. ఆరోగ్యశ్రీకి సంబంధించి చర్చిద్దామనుకున్నాము. కానీ అవకాశం రాలేదు. ఆరోగ్యశ్రీ ద్వారా అనేకమంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టెస్టులపేరుతో ఐదువేలు, పదివేలు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు చెల్లించుకోవలసి వస్తోంది. ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజలు అప్పుల పాలవుతున్నారు. ఈ 12 వ శాసనసభలో స్పీకరుగా సమన్వయం చేసుకోవలసిన పరిస్థితులలో ఆయన విఫలమయ్యారు. ఒకవైపు ఆయన దగ్గర ఉన్న ఫైల్స్ ఆయనకు ఇష్టముంటే త్వరగా డిస్పోజల్ చేయడం లేకుంటే చేయకపోవడం ఇలాంటివన్నీ కూడా పక్షపాతంగా ఉంటున్నాయి. స్పీకరు అంటే పక్షపాత రహితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మేము బీఏసీలో స్పీకరుగారిని తమ బాధ్యతను తప్పనిసరిగా నిర్వర్తించమని చెప్పడం జరిగింది. క్వశ్చన్ అవర్‌లో మరియు మిగతా సమయంలో ఎజెండా ప్రకారం పూర్తి చెయ్యమని, సీరియస్‌గా ఉండండి, నిక్కచ్చిగా ఉండండి, వాస్తవాలవైపు ఉండండి అని కూడా చెప్పడం జరిగింది. పేద ప్రజల కడగండ్లను తీర్చవలసిన అవసరం ఉంది అందుకు స్పీకరు కస్టోడియన్ అని అనేకసార్లు చెప్పినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం, ఈ సభ ఈ రకంగా కొనసాగడం చాలా దురదృష్టకరం. అందువల్ల వారు సభాపతిగా వారి బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికైనా విమర్శ, ప్రతివిమర్శ కాకుండా ప్రజలపట్ల బాధ్యతలను గుర్తించి వారికి జవాబుదారీగా ఉంటే బాగుంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.20

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఈ సభలో ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ , కె.ఆర్. సురేష్‌రెడ్డిగారి మీద నో కాన్ఫిడెన్సు మోషన్ మూవ్ చేసిన తెలుగుదేశం పార్టీ, టి.ఆర్.ఎస్. వాళ్లు ఏమి మాట్లాడతున్నారో మార్నింగ్ నుంచి చూస్తున్నాము. తెలుగుదేశం పార్టీ వాళ్లు విమర్శలు చేయాలి, వాళ్లది రొటీన్ రికార్డు అది. ఏ మంచి పనిచేసినా ఏమన్నాఅంటే అది నేను చేశాను అని చెప్పే అలవాటు చంద్రబాబునాయుడుగారిది. ఏదన్నా తప్పు జరిగితే దానికి బాధ్యత మేము అంటారు. ఉదహరణకు నేను ఎనర్జి మంత్రిని, నేను ఏమి మంచి పనిచేసినా అది నేను చేసినట్లే, నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్ నిండింది అంటే నా వల్ల నిండింది అంటారు. వర్షం రాలేదు అంటే ఏమయింది వర్షం రాలేదు. అలాంటి మాటలు చెప్పే అలవాటు ఆయనిది. ఈ తెలుగుదేశం పార్టి మిత్రులు, వాళ్లు అపోజిషన్‌లో ఉన్నారు, మాట్లాడుతున్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ మిత్రులు మాట్లాడుతూ తెలంగాణాకు సంబంధించిన స్పీకర్‌గారు, ఆయన మా నిజామాబాదు జిల్లాకు చెందిన వ్యక్తి, ఎలాంటి మచ్చలేని నాయకుడు, ఆయన రాజకీయ జీవితంలో 4 సార్లు వరుసగా బాల్కొండ నియోజకవర్గం నుంచి శాసన సభ్యుడిగా గెలుస్తూ వచ్చారు. ఎలాంటి ఆరోపణలు లేని వ్యక్తి, గౌరవ స్పీకర్ పదవి అంటే గౌరవ ముఖ్యమంత్రి పదవి లాంటి పదవి. తెలంగాణా వాళ్లకి పదవిలేదని చెప్పేవాళ్లు తెలంగాణాలో ఇంతపెద్ద పదవి ఉన్నతరువాత ఆ వ్యక్తి మీద విమర్శలు చేస్తే నాకు చాలా బాధ అనిపిస్తుంది. ఒక తెలంగాణా వ్యక్తి మీద ఇలాంటి ఆరోపణలు చేశారు. తెలుగుదేశం పార్టీ సంబంధించిన నారా చంద్రబాబునాయడుగారు, చేసిన విమర్శలు ఒకసారి మీరు ఆలోచనచేస్తే, ఇదే సభలో ఉచిత కరెంటు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెబితే ఆయన ఏమి అన్నారు, ఉచిత కరెంటు సాధ్యం కాదు. ఒకవేళ ఉచిత కరెంటు ఇస్తే ఈ వ్యవస్థ కూలిపోతుంది.

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

విద్యుచ్ఛక్తి కాకుండా, వెల్ఫేర్ స్కీమ్స్ పేద వాళ్లకు ఇళ్ల విషయంలో కాని, పెన్షన్సు విషయంలో కాని, ఏదన్నా ఇస్తామంటే ఏమి అన్నారు. సబ్సిడి వ్యవస్థ మానివేయండి. రాష్ట్రం కుంటుపడిపోతుంది రాష్ట్రం అభివృద్ధి చెందదు.

(అంతరాయం)

మీకోసం యాత్రకు వెళ్లి నేను 9 గంటలు కరెంటు కాదు 12 గంటలు కరెంటు ఇస్తానని అన్నాడు. ఎక్కడ నుంచి కరెంటు తెచ్చిఇస్తాడు? గతంలో సాధ్యం కాదని చెప్పిన వ్యక్తికిఈ రోజు ఎలా సాధ్యం అవుతుంది? అలాగే 50 రూపాయలు, 75 రూపాయలు పెన్షన్ ఒక్క పెన్షన్ అదనం చేయమంటే సాధ్యం కాదు చెప్పిన వ్యక్తి. మేము 200 రూపాయలు పెన్షన్సు ఇస్తావుంటే లక్షల అదనపు పెన్షన్సు ఇస్తావుంటే, దానికి నేను ఇంకా ఎక్కువ మొత్తం ఇస్తాను అని చెప్పి ఇలాంటి మోసాలు చేసే ఈ నాయకుడు మాట్లాడుతున్నాడు. స్పీకర్‌గారి మీద ఒక్క ఆరోపణ కూడా రుజువు చేయలేదు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అద్యక్షా, ఈ రోజు వున్న ఎజండా ఏమిటి? ఉచిత కరెంటు 7 గంటలు, 9 గంటలు కరెంటు, ఈ రోజు మేము మాట్లాడింది కేవలం స్పీకర్‌గారు మీద అవిశ్వాస తీర్మానం మీద మాట్లాడినాము. చంద్రబాబునాయడు ఇట్లా మాట్లాడినాడు, వీళ్లు ఇట్లా చెప్పినారు. అవిశ్వాస తీర్మానం మీద

మాట్లాడడానికి సమాచారం వుంటే ఈ యొక్క ఎజండా మీదనే మాట్లాడమని చెప్పండి, ఎజండా మీద నుంచి డివియేట్ కావద్దని మంత్రిగారిని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: సబ్జెక్టు మీద మాట్లాడండి మంత్రిగారు.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, ఎంత చక్కగా చెప్పినారు? ఇదే ఆయన ఉపన్యాసంలో, పదే, పదే, పెద్దలు రోశయ్యగారు చెప్పినారు. మీరు ఎజండా మీద మాట్లాడకుండా, నో కాన్ఫిడెన్సు మీద మాట్లాకుండా ప్రపంచమంతా తిప్పినారు. ఇప్పుడు నేను మాట్లాడితే అలా ఎలా మాట్లాడుతారు? మీరు ఏదైనా మాట్లాడవచ్చా, మేము మాట్లాడ కూడదా? మీరు ఏమి మాట్లాడినారో ఒకసారి రికార్డు చూసుకోండి ఎన్నో ఆరోపణలు చేసినారు, మీరు ఒకసారి ఆలోచన చేయండి. మీరు ఎన్ని సత్యదూరమైన మాటలు చెప్పినారో ఒకసారి చూడండి. ఆయన నా జిల్లా వ్యక్తి, మేము ఇద్దరం కలసి 1986లో మండల కాంగ్రేస్ అధ్యక్షులం అయినాము. అప్పటి నుంచి తెలుసు, ఆయన ఎలాంటి వ్యక్తో గతంలో మీకు తెలియదు. ప్రతి బిజినెస్ అడ్వైజరీ కమిటిలో నిర్ణయాలు తీసుకొని ఇక్కడకు రాగానే నిర్ణయాలు మారిపోతాయి. అప్పుడు స్పీకర్‌గారు ఏమి చేయాలి? ఎంత ఓపికతో ఈ సభను నడిపిస్తున్నారు ఆయన. కాబట్టి ఇన్ని దినాలుగా సభను నడిపించినారు. వీళ్లకు సభలో చర్చలు రావాలని ఎప్పుడు లేదు. ప్రజలకు మంచి జరగాలని కోరుకోవాలని ఎప్పుడులేదు. లొల్లి పెట్టుకోవాలి, బయటకుపోవాలి, గడబడచేయాలి, బయటకుపోవాలి, దానికి తప్ప ఇంకా ఏమి వున్నది వాళ్లకి, గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ప్రజలకు కావలసిన బి.సి.,ఎస్.సి., ఎస్.టి. మైనారిటీస్ విషయంలో, విద్యార్థులు స్కాలర్‌షిప్పు, ఇందిరమ్మ హౌసింగ్, పావలా వడ్డీ, అలాంటి ఎన్నో పథకాలువల్ల ఈ రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతావుంటే, వాళ్లు ఓర్వలేక ఇలాంటివి అన్ని చెప్పేసి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు స్పీకర్‌గారు మాకు సమయం ఇవ్వలేదని మాట్లాడడం సరైనది కాదు. మళ్లీ ఒకసారి మీరు ఆత్మపరిశీలన చేసుకోండి. స్పీకర్‌గారు మంచి వ్యక్తి, తెలంగాణాకు సంబంధించినటువంటి వ్యక్తి అని తెలియచేస్తున్నాను. టి.ఆర్.ఎస్. వాళ్లేమో తెలంగాణా అంటున్నారు. మీకు తెలుసో తెలియదో కాని మీకంటే ముందే గౌరవ స్పీకర్‌గారు ఎంఎల్ఏగా ఉన్నప్పుడు ఆయన శ్రీమతి సోనియాగాంధీ గారికి, తెలుగుదేశం పార్టీ హయాంలో తెలంగాణా అభివృద్ధి చెందడంలేదు, కాబట్టి మాకు తెలంగాణా అభివృద్ధి కావాలి అవసరం అయితే మాకు సపరేట్ తెలంగాణా కావాలని చెప్పి సంతకం పెట్టిన ఘనత ఇవాళ కె.ఆర్.సురేష్‌రెడ్డిగారికి వున్నది. అలాంటి వ్యక్తి మీద, మీరు నిన్న, మొన్న, వచ్చి సురేష్‌రెడ్డిగారి మీద ఆరోపణలు పెట్టడం ఎంతవరకు వాస్తవం ? వీళ్లు, ఏమి డిసిషన్ తీసుకున్నారని మా ట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను మీ ద్వారా వాళ్లకు ఇక్కడ అసలు టిఆర్ఎస్ ఎవరు? వాళ్లు ఏమో 10 మంది అయిపోయినారు, మీరేమో 7గురు అయిపోయినారు. ఇప్పుడు జడ్జిమెంటు తీసుకోవాలని, వాళ్లేమో సంఖ్యలో 10మంది ఉన్నారు. వీళ్లు ఏమో సంఖ్యలో 7గురు వున్నారు. ఎవర్ని గురించి చెప్పాలి, వాళ్లు ఇప్పుడు 10 మంది ఉన్నారు, సంఖ్యలో ఎక్కువ ఉన్నారు. కొట్లాట ఏమైనా కాదు, మాకు సంబంధం లేదు. కాని సందర్భం చెబుతున్నాను. మీరు తెలంగాణా అని మాట్లాడేముందు తెలంగాణా గురించి చెబుతున్న వాళ్లు.................

(అంతరాయం)

వాళ్లు ఉపన్యాసం ఇచ్చేటప్పుడు నేను విన్నాను. ఇవాళ 17 మంది ఉన్నారు. ఈ 17 మందిలో 10 మంది టిఆర్ఎస్ వాళ్లు మేము ఒర్జినల్ టిఆర్ఎస్, ఈ 7గురు అంటున్నారు,మేము ఒర్జినల్ టిఆర్ఎస్ అంటున్నారు. స్పీకర్‌గారిని ఏమి చేయమంటారు? ఎవరు అసలు వాళ్లు, ఎవరు నకిలీ వాళ్లు అనేది ఎలా తేల్చాలి? అందుకని

ప్రజలలోకి వెళ్లి అడుగుదాము. 16 మంది రిజైన్‌చేసి తెలంగాణా అని పోయారు. ఏమి వచ్చింది 7గురు గెల్చివచ్చినారు. తెలంగాణా ఎవరి జాగీరు కాదు. మేము కూడా తెలంగాణాలో పుట్టిన వాళ్లం వున్నాము.
సా.4.30

అధ్యక్షా, మాకు కూడా తెలంగాణ గురించి మాట్లాడే హక్కు వున్నది. స్పీకర్ కూడా తెలంగాణ వాడే కాబట్టి, ఈ రోజు తెలంగాణ అభివృద్ధి విషయంలో రండి. చర్చలకు రండి, ఎక్కడికి వస్తారో రండి. మా హయంలో తెలంగాణ ప్రాంతంలో ఎన్ని పవర్ స్టేషన్‌లు పెట్టించినాం, ఎన్ని సర్వీసు స్టేషన్స్ పెట్టించినాం. రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడంలో 51 శాతం పంపుసెట్లు తెలంగాణ ప్రాంతంలో వుంటే, ఈ రోజు తెలంగాణ ప్రాంతంలో వుండే రైతులకు లాభం అవుతుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మీరు సబ్జెక్టు గురించి మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, తెలంగాణలో జలయజ్ఞం ద్వారా ఒక నిజామాబాదు జిల్లాలో ఒక లక్ష నాలుగు ఎకరాల కొత్త ఆయకట్టు తీసుకొని వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజ శేఖర రెడ్డి గారికి వుందని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, స్పీకర్ గారు నిజామాబాదు జిల్లా అభివృద్ధికే కాకుండా, తెలంగాణ ప్రాంతం అభివృద్ధి కావాలని......

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మీరు స్పీకర్ గారిని సంబోధిస్తున్నారా? బెదిరిస్తున్నారా? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, మేము మంత్రులుగా వుండి. స్పీకర్‌గా వుండి. తెలంగాణ ప్రాంతం డెవలెప్‌మెంట్ గురించి చేస్తున్న కృషికి ధన్యవాదాలు చెప్పండి. కాని, ఇక్కడకు వచ్చి స్పీకర్ గారిని, ఒక తెలంగాణ వ్యక్తిని అగౌరవపరుస్తే మాత్రం తెలంగాణ ప్రాంత ప్రజలు సహించరు. మీరు ఏడుగురు వున్నారు. వచ్చే ఎన్నికలలో జీరో అవుతారని కూడా తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర సమితి ఎంఎల్ఏలకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను ఒకటే మనవి చేసుకుంటున్నాను. అసలు టీఆర్‌యస్ ఎవరిదో ముందుగా తెలుసుకోండి. ఒక దిక్కు 10 మంది వున్నారు. మెజార్టీ వాళ్లది. ఒక వైపు 7 మంది వున్నారు. వీళ్లది మెజార్టీ తక్కువ వున్నది. వీళ్లు మేమే టీఆర్‌యస్ అంటే ఎట్లా అధ్యక్షా? కాబట్టి మీరు తెలంగాణ వాదులుగా వుండి, మీరు తెలుగు దేశం పార్టీ వారితో పోతున్నారు. తెలుగు దేశం పార్టీ వారు ఏమన్నారు? ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాదని అన్నారు. అలాంటి వాళ్లతో ఎందుకు పోతున్నారు? కేవలం కాంగ్రెసు పార్టీని అగౌరవపర్చేందుకు గాని, ۹

جناب محمد علی شبیر: میڈم ڈپٹی اسپیکر صاحب! ٹی آر ایس کے یہ لوگ منھ پر نقاب ڈال کر تلنگانہ کو لوٹ رہے ہیں، یہ لوگ تلنگانہ کو برباد کر رہے ہیں، تلگو دیشم پارٹی والے جو تلنگانہ کے مخالف ہیں، آج یہ لوگ ان کو support دے رہے ہیں، لیکن اس کے باوجود بھی یہ علیحدہ تلنگانہ کی بات کر رہے ہیں۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ تم لوگوں کو کس نے یہ حق دیا ہے کہ تم ٹی ڈی پی کے ساتھ مل کر اسپیکر کے خلاف تحریک چلائیں، باوجود اس کے کہ سریش ریڈی ایک اچھا اور نیک انسان ہے۔

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి తీర్మానం గురించి మాట్లాడమని మంత్రి గారికి చెప్పండి అని అడిగారు. )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మంత్రి గారు తీర్మానం గురించి మాట్లాడండీ అని చెబుతున్నాను కదా, మీరు పోయి మీ స్థానాలలో కూర్చోండి. మంత్రి గారు మీరు తీర్మానం గురించి మాట్లాడండీ.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, నేను తీర్మానం గురించే మాట్లాడుతున్నాను.

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

నాకు తెలిసి మీరు తెలంగాణ వాదులు కాదు. తెలంగాణ ప్రాంతం డెవలెప్‌మెంట్ మీకు అవసరం లేదు. మీకు రాజకీయాలు అవసరం వుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మంత్రి గారు తీర్మానం గురించి మాట్లాడండీ.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, అందు గురించి పోయిన ఎలెక్షన్‌లో ప్రజలు గుర్తించారు. స్పీకర్ గారు మంచి వ్యక్తి వున్నారు. మీరు ఏదైతే తీర్మానం పెట్టారో అది విత్‌డ్రా చేసుకోమని, తెలుగు దేశం, టీఆర్‌అస్ వాళ్లకు మనవి చేస్తు, మరియు మీతో మనవి చేస్తున్నాను.

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద వుండి మంత్రిని సబ్జెక్టు గురించి మాట్లాడమని చెప్పండి అన్నారు.)

అసలు టీఆర్‌యస్ వాళ్లు 10 మంది వున్నారు. వీళ్లు 7 మంది వున్నారు. అది కూడా తేల్చవలసిందిగా మీకు మనవి చేస్తు, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః ఇప్పుడు మీకు ఏమి సమాధానం చెప్పాలండీ, పోయి కూర్చోండి. వినండి. ఛైర్ కంట్రోల్ చేస్తున్నది. సబ్జెక్టు మాట్లాడండీ అని చెప్పుతున్నాము. మీరు అక్కడికి పోయి మాట్లాడండీ. ఇక్కడ వుండి మాట్లాడడానికి మీకు రూల్ లేదు. మీరు మీ సీట్ దగ్గరకు పోయి పర్మిషన్ అడగండీ. ఛైర్ నిర్ణయం తీసుకుంటారు. మీరు ముందు సీట్‌లోకి పోయి కూర్చోండి.

( టీఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి వెళ్లి తమ తమ స్థానాలలో కూర్చున్నారు.)

రాజేందర్ గారు మీరు పాయింట్ ఆఫ్ అర్డర్ నగేష్ గారికి ఇవ్వమనంటారా? హరీష్ గారు ఏదో క్లారీఫికేషన్ అని అంటున్నారు. ఆయనకు ఇవ్వమనంటారా?

శ్రీ ఇ. రాజేందర్ః మేడమ్, హరీష్ గారికి ఇవ్వండి.

శ్రీ టి. హరీష్ రావుః మేడమ్, మా ఆవేదన మీరు అర్థం చేసుకోవాలి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః ఆ పాయింట్ ఏదో క్లారిఫికేషన్ మాత్రము మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావుః సభ పక్కదారి పట్టినప్పుడు మాకు ఆ ఆవేదనలో చేసేది తప్ప, వేరే ఉద్దేశం లేదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః ఆవేదన మేము అర్థం చేసుకుంటాము. చూసే వారు అర్థం చేసుకోరు. ఏదో స్పీకర్ గారి దగ్గరికి పోయి స్పీకర్ మీద తగువులాడుతున్నారని అర్థం చేసుకుంటారు. మన బాడీ లాంగ్వేజీ కూడా గౌరవప్రదంగా వుండాలండీ.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, మన ప్రముఖ కవి కళోజీ నారాయణ రావు ఏమన్నారంటే, ప్రాంతేతరుడు దోహ్రం చేస్తే, పొలిమెరలు దాక తరమి తరవి కొట్టండీ. ప్రాంతం వాడు దోహ్రం చేస్తే పాతర పెట్టండీ అని అన్నారు. ప్రముఖ కవి కళోజీ నారాయణ రావు గారు. ఈనాడు మా మంత్రి గారు మాట్లాడింది పూర్తిగా మా ప్రాంతం వారే, కన్న తల్లి పాలు త్రాగి రొమ్ముగుద్దే విధంగా పూర్తిగా వీరు మాట్లాడుతున్నారు. ఈ రోజు చర్చ జరిగేది ఒకటైతే మంత్రి గారు మాట్లాడేది పూర్తిగా దానికి విరుద్ధంగా అసలు టీఆర్‌యస్ ఏది? ఈ టీఆర్‌యస్ ఏది? అయ్యా, ఒకసారి మొన్న ఎన్ని ఓట్లు వచ్చాయో కాంగ్రెసు పార్టీకి చూసుకొండీ. 35 శాతం ఓట్లు టీఆర్‌యస్ పార్టీకి వస్తే, మీకు మీ అధికార బలం, మీకు వున్న డబ్బు, విచ్చలవిడిగా మద్యాన్ని చల్లితే, మీ పార్టీకి వచ్చిన ఓట్లు ఎన్నో ఒకసారి చూసుకొండీ అని నేను అడుగుతున్నాను. ముఖ్యంగా ఈ రోజు ఒక విషయం చెప్పదలుచుకున్నాను. స్పీకర్ గారి మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు. తెలంగాణ స్పీకర్, వీరికి ఎక్కడలేని ప్రేమ వస్తోంది. నేను అడుగుతున్నాను తెలంగాణ అభివృద్ధి బోర్డు, ఛైర్మన్‌గా మా ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి గారికి అది తెలంగాణ అభివృద్ధి బోర్డు అంటే మొత్తం తెలంగాణ ప్రజల పక్షాన పని చేయాల్సిన బోర్డుకే తాళం వేసి, నెల రోజుల పాటు ఆ బోర్డుకు కనీసం ఆఫీసు కూడా కేటాయించలేని ఘనత మీ అధికారులది, మీ పార్టీది. మీది. అందుకనే చివరికి టీఆర్‌యస్ పార్టీ వాళ్లం పోయి మేము ధర్నా చేసి, తెలంగాణ అభివృద్ధి బోర్డు ఆఫీసుకు తాళం వేశారు. దాన్ని ఒక ఆంధ్ర వాళ్లకు కట్టబెట్టారని ధర్నా చేస్తే, మరుసటి రోజు దానికి ఆఫీసు కేటాయించిన మీరు తెలంగాణ స్పీకర్ అని చెప్పి ప్రేమ ఒలకపోస్తే, నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు అధ్యక్షా. ఈ రోజు మేము స్పీకర్ గారిని దించివేయడానికి కాదు. మాకు అన్ని ఓట్లు లేవు. మాకు అంత బలం లేదు. కాని జరుగుతున్నటువంటి అన్యాయాన్ని వేలెత్తి చూపే ప్రయత్నం చేస్తున్నాము. ఈ రోజు అధికార పార్టీ వాళ్లకు వున్నటువంటి మంద బలాన్ని ఆసరాగా చేసుకొని, స్పీకర్ గారి మీద ఒత్తిడి తీసుకొని వచ్చి తెలంగాణ ప్రజల గొంతునొక్కే ప్రయత్నం చేస్తా వుంది.
సా.4.40

ఈ రోజు అధికార పక్షానికి ఉన్న మందబలాన్ని ఆసరాగా చేసుకుని, స్పీకర్‌గారి మీద ఒత్తిడి తీసుకుని వచ్చి తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యుల మీద అనర్హత వేటు వేయకుండా ఈరోజు పాలకపక్షం అడ్డు పడుతున్నది కనుక ఈ సభలో చర్చ జరగడం ద్వారా మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ముందు వాస్తవాలు పెట్టడం కోసమే ఈ చర్చ తప్ప, ఈరోజు స్పీకర్‌గారిని దించేస్తామని కాదు, దించేసే శక్తి లేదు, కాని, ఈ అన్యాయాలను ఈ సభ ద్వారా యావత్ రాష్ట్రానికి యావత్

తెలంగాణ ప్రజల దృష్టికి తీసుకునిపోవాలన్నదే మా ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. మంత్రిగారు అభివృద్ధి అని చాలా చెపుతున్నారు.....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్ అని చెప్పి, ఎంతసేపండీ?

శ్రీ టి. హరీష్‌రావు : తెలంగాణ అభివృద్ధికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఒక రోజు ప్రత్యేకంగా చర్చ పెట్టమనండి. వీళ్ల కాలంలో తెలంగాణ అభివృద్ధి అయిందా, వినాశనం అయిందా, తెలంగాణ భూములు అమ్ముకున్నారా? తెలంగాణలో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారు అనే అంశాల్ని చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కాబట్టి వీటి మీద సెపరేట్‌గా ఇంకొక రోజు చర్చ పెట్టండి. లేదూ, ఎక్కడ అయినా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీరు అనవసరంగా సభను పక్కదోవ పట్టించకండి. ఈరోజు చర్చ జరుగుతున్నది స్పీకర్‌గారి మీద అవిశ్వాస తీర్మానం మీద. దాని మీద మీరు ఏదైనా మాట్లాడలనుకుంటే మాట్లాండి, కాని మీరు అనవసరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు. ఈ సభను పక్కదోవ పట్టించవద్దని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : మేడమ్ .......

మేడమ్ డిప్యూటి స్పీకర్ : మీరు ఎందుకు లేచారు? మంత్రిగారు ఏదో అన్నారని టిఆర్ఎస్ పక్షాన క్లారిఫికేషన్ అడిగారు. మీరెందుకు లేస్తారు?

(ఈ దశలో శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా)

మంత్రిగారు మీరు ఎందుకు లేచారు? మీది ఇంకా అయిపోలేదా? మీది అయిపోయింది కదా, కూర్చోండి. ఇందాక రోశయ్యగారు చెప్పారు, వాదన ప్రతివాదన అని. వాదన ఉన్నప్పుడు ప్రతివాదన ఉంటుందని. మీరు ఏదో చెప్పారని, టిఆర్ఎస్ వాళ్లు దానికి సమాధానం చెప్పారు. మళ్లీ మీరెందుకు లేచారు?

(ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వనాలు చేశారు)

(ఈ దశలో మంత్రిగారు మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

నేను చెప్పలేదు. మీకు మైక్ రాదు.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మీరు చెప్పవలసిన అవసరం ఉందా? సరే మంత్రిగారు చెప్పండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను మాట్లాడినపుడు చెప్పిన విషయంలో ఎవరి మీద విమర్శలు చేయాలని కాదు. వాస్తవాలు చెప్పాను. వాస్తవం ఏమిటంటే, తెలంగాణ రాష్ట్ర సమితి పుట్టింది 2002వ సంవత్సరంలో. కాని 2000 సంవత్సరంలోనే తెలంగాణ విషయంలో మీకన్నా సీనియర్ నాయకుడైన స్పీకర్ కె.ఆర్. సురేష్‌రెడ్డి రిప్రజెంట్ చేశాడని నేను నేను గుర్తు చేశాను . ఆయన కంటే......

శ్రీ కడియం శ్రీహరి : మీరు ఇచ్చారు సరే. ఏమైంది?

(ఈ దశలో శ్రీ కడియం శ్రీహరి మరియు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ పరస్పరం వాదించుకోసాగారు)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : కూర్చో ఎం మాట్లాడుతావ్? తెలంగాణ గురించి నువ్వేమి మాట్లాడుతావు? తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడుందయ్యా? కూర్చో. స్పీకర్‌గారూ, 2000 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నేను కూడా తెలుగుదేశం హయంలో తెలంగాణ చాలా వెనుకబడిపోతోంది, అభివృద్ధి కుంటుపడిపోతున్నదని ....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : కాదండీ మంత్రిగారు తెలంగాణ ముందుకు పోయిందా వెనక్కి పోయిందా అన్నది కాదు ఇక్కడ ఇష్యూ. స్పీకర్‌గారి మీద ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరుగుతోంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మేడమ్, వారి కంటే ఎక్కువగా తెలంగాణ గురించి పోరాడిన వ్యక్తులం మేము ఇక్కడ ఉన్నాం. పోరాడుతున్నాము, డెవలప్ చేస్తున్నాం....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అది సబ్జెక్టు కాదండీ ! రిజల్యూషన్ గురించి మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : నేను ఎక్కడైనా ఏ చర్చకైనా రెడీగా ఉన్నాను. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. జిల్లాలోని రెండు సీట్లకు కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి గెలిపించినారు. కాంగ్రెస్ పార్టీ పైనే ప్రజలకు విశ్వాసం ఉందని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.....

శ్రీ కడియం శ్రీహరి : అమ్మా, పాయింటాఫ్ ఆర్డర్.....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఏమిటో చెప్పండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : హరీష్‌రావుగారు దేనిపైన ఛాలెంజ్ చేసినా, దానిపైన చర్చించడానికి నేను రెడీగా ఉన్నాను అని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా,

(ఈ దశలో శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వడం లేదని అనసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అది బాగుంది. ఆ విధంగా జరిగిందీ బాగుంది, ఇప్పుడు వచ్చిన సబ్జెక్టూ బాగుంది. స్పీకర్‌గారి మీద అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరుగుతోంది. దాన్ని వదిలిపెట్టారు. మిగతా సబ్జెక్టులన్నీ మాట్లాడుతున్నారు. దానికి స్పీకర్‌గారు ఏ విధంగా బాధ్యులు? రిజల్యూషన్‌కు సంబంధించి మాట్లాడండి అన్నాను. కాని టిఆర్ఎస్ సభ్యులు వచ్చి మీరు కంట్రోలు చేయటం లేదన్నారు. ఇప్పుడు ఇందులో ఎవరిది తప్పండీ? పోయి కూర్చోండి అంటే, వాళ్లు వినల్లేదు. సబ్జెక్టు గురించి మాట్లాడండీ అంటే వీళ్లు విన్లేదు. మధ్యలో ఎవరికి వచ్చింది? మైక్ కట్ చేస్తున్నాను అని లక్షసార్లు చెప్పాను. ఉదయం నాగం జనార్దన రెడ్డిగారికి చెప్పితే, కూర్చొన్నారా? మళ్లా మీరంతా లేచి, రెండు నిమిషాలు, అయిదు నిమిషాలు

అంటూ రికమెండ్ చేశారు. మళ్లా మైక్ ఇచ్చాను. కాబట్టి సందర్భాన్ని బట్టి జరుగుతాయని మీరు అనుకోవాలి. సభలో సందర్భాన్ని బట్టి స్పీకర్‌గారు వ్యవహరిస్తారని మీరు అనుకొని, మీరు సహకరిస్తే, సభ సజావుగా జరుగుతుంది,ఇటువంటి పరిస్థితులు తలెత్తవు అనే విషయం మీరు గుర్తిస్తే బాగుంటుంది. శ్రీహరిరావుగారు ఇప్పుడు చెప్పండి మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో.

శ్రీ కడియం శ్రీహరి : మేడమ్ మీరు అప్పుడే ఆవేశంగా మాట్లాడుతున్నారు, అప్పుడే నవ్వేస్తున్నారు. అయితే మీరు ఆవేశంగా ఉన్నారా, నవ్వుతూ ఉన్నారా అని చూసి మాట్లాడవలసి వస్తోంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : సందర్భాన్ని బట్టి మనం మౌల్డ్ చేసుకుని , సభ సజావుగా జరిగే విధంగా మనం వ్యవహరించాలి....

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సభ సజావుగా నడిచేందుకు సందర్భోచితంగా మనల్ని మనం మౌల్డ్ చేసుకోవాలి. మీరు పాయింటాఫ్ ఆర్డర్ అడిగారు, మాట్లాడండి.

శ్రీ కడియం శ్రీహరి : థాంక్యూ మేడమ్. మేడమ్, ఈ స్పిరిటే కావాలని మేం కోరుకుంటున్నాము. ~~ఈ~~ విషయం ఆ స్పీకర్‌గారికి కూడా తెలియచేస్తే బాగుంటుంది మేడమ్. మేం ఈ రోజు స్పీకర్‌గారి మీద ....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఆ స్పీకర్‌గారు నా కన్నా కూడా ఎక్కువ ఓపికతో, ఇంకా తెలివితో , చాలా నైపుణ్యంగా మాట్లాడే వ్యక్తి. మీరు అర్థం చేసుకోవాలి. మీరు అర్థం చేసుకోకుండా ఇటువంటి దురదృష్టకరమైన రిజల్యూషన్ తెచ్చారు.

శ్రీ కడియం శ్రీహరి : మా విషయంలో తప్పు. మేము స్పీకర్‌గారి మీద No confidence motion ఇచ్చాము. ఇచ్చింది తెలుగుదేశం పార్టీ, టిఆర్ఎస్ పార్టీ. మీరు రాగానే టైమింగ్స్ కూడా ఫిక్స్ చేశారు. మీరు చెప్పిన తర్వాత, మా వైపు నుండి ఇప్పటివరకు ఒక్కరే మాట్లాడారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వుండండీ. మీరు టైమ్ ఫాలో అయ్యారా?

శ్రీ కడియం శ్రీహరి : కాలేదు. వాళ్లు అయ్యారా మేడమ్?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఒక చేత్తో రాదండీ శబ్దం....

శ్రీ కడియం శ్రీహరి : రెండు చేతులతో వస్తుందండీ.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : సభలో ఉన్న సభ్యులు సహకరించాలి. ఎవరూ ఆచరణలో పెట్టలేదు.

శ్రీ కడియం శ్రీహరి : మేడమ్ ఒక్క నిమిషం. ఏ ప్రతిపక్షం అయితే మోషన్ మూవ్ చేశారో, ఆ పార్టీ నుండి ఒక్కరే మాట్లాడారు. మోషన్‌తో సంబంధం లేని వాళ్లు ముగ్గురు మాట్లాడారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు మీ పార్టీ నుండి ఇంకొకరికి అవకాశం ఇవ్వాలా?

శ్రీ కడియం శ్రీహరి : నా పాయింటాఫ్ ఆర్డర్ మీరు పూర్తిగా వినకపోతిరి? మా పార్టీ నుండి ఇద్దరికి అవకాశం ఇవ్వాలి మేడమ్. సమయం తక్కువ ఇచ్చినా పరవాలేదు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : సమయం ఎంత ఇవ్వమంటారు?

శ్రీ కడియం శ్రీహరి : నేను చెప్పను, మీరే చెప్పండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వద్దులే, మీరే చెప్పండి. నేను చెప్పితే మీరు వింటున్నారా? నేను చెప్పి లాభం ఏమిటి?

శ్రీ కడియం శ్రీహరి : వాళ్లకు ఇచ్చినంత సమయాన్ని మా పార్టీకి చెందిన ఇంకో ఇద్దరు సభ్యులకు ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఒకరికి ఇస్తాను, కూర్చోండి.

శ్రీ కడియం శ్రీహరి : థాంక్యూ

సా.4.50

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, for the first time in the annals of this august House, two Opposition Parties Telugu Desam and TRS have taken an unusual step of moving a resolution expressing lack of confidence in the Hon'ble Speaker. In fact the TRS further seeks removal of Hon'ble Speaker. Both the Parties have cited identical reasons for motion against the Hon'ble Speaker.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : పది నిమిషాల్లో ముగించండి.

SRI AKBARUDDIN OWAISI: Madam, I will finish in one minute. There is a provision in the Constitution. ……..

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : పది నిమిషాలే. ఇందులో బేరసారాలు లేవు.

SRI AKBARUDDIN OWAISI: When the Debate starts, it will prolong till 5'O clock. When our turn comes, you say only ten minutes whereas others speak ten hours.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : కాదండీ, అక్బరుద్దీన్‌గారూ, ఒక నిమిషం వినండి. ఉదయం నుండి మన అజెండాను పూర్తి చేసుకోలేకపోవడానికి కారణం సభ్యులు సహకరించకపోవడమే. టైమ్ ఫాలో కానందువల్ల, కంట్రోలు చేయలేనందు వల్ల, 1500 సబ్జెక్టులు మనం చర్చించలేకపోయామని పొద్దున నాగం జనార్దన రెడ్డిగారు అన్నారు. నోముల నర్సింహయ్యగారు కూడా స్టాటిస్టిక్స్ చెప్పారు. ఎందువల్ల? టైమ్ ఫాలో కానందు వల్ల. పొద్దుటి నుండి వాళ్లు అంతసేపు మాట్లాడారు, మేమూ మాట్లాడుతామంటే, నేనేమి కాదనడం లేదు, మైక్ కట్ చేయడం లేదు. చెప్పడం నా ధర్మం కదా? చెప్పకూడదంటారా? టెన్ మినిట్స్ అన్నాను. మీరు ఇంకొక అయిదు నిమిషాలు మాట్లాడండి. కానీ చెప్పవలసిన బాధ్యత నా మీద ఉందా లేదా? చెప్పండి గౌరవ సభ్యులు.

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, I am giving you an Assurance. The moment you feel that I am deviating from the topic, you just tell me to sit down, I will immediately sit down. I give you this assurance. I hope that there would not be any interference from any side because I am very much on the subject.

Madam, both the Parties have cited identical reasons for the Motion against Hon'ble Speaker, for, what they termed as failure to maintain the dignity and decorum of the House and failure to be impartial. The TRS grouse is on account of failure of the Hon'ble Speaker to implement Anti-Defection law under the 10th Schedule of the Constitution of India. If we go into details, Hon'ble Member Sri Kadium Srihari's Motion says that this House expresses lack of confidence in the Hon'ble Speaker for the failure to maintain dignity and decorum of the House. Madam, maintaining dignity and decorum of the House is not the responsibility of the Hon'ble Speaker alone, it is the equal responsibility of the Leader of the House, Leader of the Opposition and all Floor Leaders. It is also the equal responsibility of all the Legislators who have been sent here by the constituents. We can't just blame the Hon'ble Speaker.

Moreover, before going ahead, I would like to remind that Dr. Nagam Janardhan Reddy has quoted from the Constitution of India. My learned friend from TRS has also quoted some lines. In the same paragraph spoken by Mr. Pandit Jawaharlal Nehru on the occasion of unveiling of the portriat of Vithal Bai Patil. That paragraph reads, "Now, I am swearing on behalf of Government. May I say that we would like the distinguished occupant of the Chair. I always guard the freedom of liberties of the House from every possible danger, even from the danger of executive inclusion." Madam, here, we are taking this paragraph for our own convenience and blaming the Hon'ble Speaker. May I say that we are all distinguished Members of this House, not only the Chair. To guard the freedom and liberty of the House and to maintain dignity of the House depend on the Members of the House also Madam. The sentence further says that the Hon'ble Speaker represents the House. Madam, when the Hon'ble Speaker represents the House, Members equally represent the constituents in the House. We are also equally responsible Madam. But it is so sad that we are not at all feeling responsible towards the responsibility which has been entrusted to us. I would say that the Hon'ble Leader of Opposition when he was the Chief Minister was more magnanimous than now as an Opposition Leader. When he was moving a Resolution, had he taken all the Opposition Parties into confidence. No. They say that Communists and Comrades are the natural allies. I have heard their speeches. They have spoken about the proceedings of the House, but they never spoke that they are going to vote against or for favour of Motion moved by the TDP.

I will spell out what I have to say. I would appreciate that when the TDP was in power, they used to allow the debate to come on an issue and they used to allow the Opposition to expose the Government, and that's why, I think, they have lost the Power and the Congress has come into Power. But, now here Madam we see a sad state of

affairs. No issue is coming up for discussion. What is the Opposition doing? Are they giving a chance for other Opposition Parties to expose the Government on the irregularities of the Government. No. Because the debate itself is not coming. There is no chance for debate. If we have to see the details Madam, this House would be surprised. When I criticize Opposition - that does not mean that the Government is not responsible for the state of affairs in this House.

I will give an example of an incident which happened a few days back in the last Session. My question was there on Power. Hon'ble Chair had uttered a sentence 'All the Questions are deemed to have been answered and Tea Break for ten Minutes. Then, after the Hon'ble Chief Minister insisted upon giving a Statement - for his own reasons - I don't want to go into that. What happened? He wants to give a Statement. When it was pointed out that before Statement, the copy of the Statement should be circulated, the intelligence of Legislative Affairs Minister prevailed upon - he said 'No.' The Hon'ble Chief Minister gave a statement - oral statement. Fine. Policy Statement he said. Madam, anyhow we know what happened. Madam, one question the entire day we have debated. It is not that the Government is not responsible. The Government is also equally responsible. the two major Political Parties of the State - Congress and TDP are responsible for not honouring the dignity of this House.

Madam, when you came into the Chair at 11'O clock you said that the debate should be finished within two hours. Madam, you see - what is the time now? Now TDP and TRS will move No Confidence Motion against you also. In which way I am responsible Madam?

సాం.5.00

You tell me Madam, in which way are you responsible? It is the responsibility of all of us. It is not that I am not responsible. I am also part of this House and I am also equally responsible. I have that big heart to say that I also owe a responsibility. But it is very sad that we keep on telling and saying. But there is nobody to listen to us. There is nobody to understandand. This is how this House is going. We are discussing on the Resolution “That this House expresses lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House”. Madam, people are shouting and screaming and saying that they do not have confidence any more in the legislators because we are not maintainig the dignity and decorum of this House. It would have been happier had the Leader of the Opposition and the TRS and all of us had moved a motion and have called a Session not of one day but of two to three days and had discussions as to how to run this House, how to raise a question, how to raise an issue in the zero hour; how to move an Adjournment Motion; how to have a debate and how to have a very healthy discussion on an issue. But no. Madam, what we are doing is sitting here and blaming them and them (pointing towards the Treasury Benches and the TDP). What can a Speaker do Madam? What can the Chair do? You see today’s situation. This has been the state for the last 4 1/2 years. When the Leader of the House wants to speak, can the Speaker say no? The Speaker cannot say, no, I will not allow, you please sit down. He has to be quiet. I really salute to Mr.K.R.Suresh Reddy for his patience.

(Thumping from Treasury Benches)

He is a man with so much of patience. It is not easy to maintain a House of so many Members with so many political parties. One side, Congress, the party which he hails from; the other side, the major Opposition Party TDP; the third side CPI, CPI(M); TRS and then we have JP, SP, BSP, MIM, Independents and now we have another fraction of TRS.

(Laughter from all sides)

Imagine Madam, is it easy to run a House? Your kind self has been trying from 11.00 a.m. But still we are going on with the debate. We really deviate from the subject and start personal allegations. Now, the question comes wherein it has been said that the Major Opposition Party is not getting a chance. Sir, I am not blaming anyone. It is a history. You cannot deny this. When was this unconstitutional thing of not allowing the leader of an Opposition Party or the Ex-Chief Minister to speak started? It has been given birth by none other than the today's TDP President, Mr.Chandra Babu Naidu. I still remember that day, when late Sri N.T.Rama Rao had tears in his eyes in this august House. He was saying that let me speak for a minute. But he was not allowed.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

I still remember. We have seen it. Madam it is the history. A great leader, I would say, the first Non-Congress Chief Minister of the State had to leave this August House with tears in his eyes because he was not given a chance. And that day was the last day of that great leader. He never came back to this House. How did it start? Where is this House going? Since the formation of Andhra Pradesh 52 years ago, as many as 16 eminent Members have been elected as Speakers of this House. But none of the predecessors of the present Speaker have faced this kind of situation. Of the 16 Speakers so far, 11 were elected during the Congress ruling, 5 during the TDP regime. All the successive Speakers have shown due dignity and respect. In fact, the first 26 years Madam, if I am wrong I may be corrected by the seniormost Member sitting over here, Sri Ch.Rajeswara Rao. Of the first 26 years of the Andhra Pradesh Legislative Assembly, the 6th Assembly can be termed as the golden period in the annuls of history of State Legislature. However, with the passage of time, lot of degeneration got set in the Members from 1983 which incidentally coincides with the advent of Telugu Desam Party to power.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

I would say incidentally Madam Deputy Speaker. Hon'ble Speakers like Sri A.Kaleswara Rao, Sri B.V.Subba Reddy, Sri R. Dasarath Ram Reddy, Sri B.Kodanda Chowdary, Sri Kona Prabhakar Rao, Sri A. Eshwar Reddy were stalwarts in their days. Those who led this august House from 1983 onwards including Sri T.Satyanarayana, Sri Venkatratnam, Sri G.Narayana Rao, Sri B.Ramachandra Reddy, Sri D. Sripada Rao, Sri Yanamala Ramakrishnudu and Mrs.K.Pratibha Bharati presided over the Assembly during their tenure with decorum and dignity. But unfortunately, during the last 26 years or so, the quality of debates in this august House has come down. And we have witnessed more of what the media refers to as pandemonium, uproar, furore, unruly scenes, etc. Who is responsible for this Madam? It is not only we the Members, with all due respect, I would also call upon the people sitting in the galleries over there, the press and the media are also responsible. It is so sad that if one Member speaks on a subject without any gadbad or obstruction or any interference and without any personal allegation; that Member's place is not seen in the media. I say that the media should also change their stand. If anybody stands and create gadbad and galata over here and cast aspersions against another Member; tomorrow's newspapers are flashed with the news of that Member.

Madam Deputy Speaker, both the political parties are responsible for this. I was hearing Mr.Dharmana Prasada Rao saying that a letter was sent to all the Floor Leaders. I would request the Hon'ble Minister to please give me a copy of that letter. He said that not a single party has replied. Madam Deputy Speaker, I had replied to that letter. I had told the Hon'ble Speaker that it is a very nice initiative that he has taken and requested him to fix up a date and call for a meeting. I said that on behalf of my party, I will be the first to attend that meeting. Why was that meeting not called for Madam? When you talk about, see that you do not choose to pin point everybody. MIM had given our positive response. We talk about issues and when we talk about the decorum of this House, what happened Madam? This House would not disagree with me. During Zero

Hour, we raise questions. How many replies have been given Madam? In this August House, the Hon'ble Education Minister had promised and told me that he will call for a meeting. Did he call for a meeting? The Hon'ble Minister for Revenue said that he will call for a meeting on Wakf lands. With lot of persuasion, he called one. He said, again he will call for another meeting. Did he call for a meeting? The Hon'ble Minister for Municipal Administration in this House told that he will call for a meeting with regard to slaughter houses and municipal administration matters and for the city traffic. Has he called for a meeting? The Hon'ble Minister for Home said that he will call for a meeting. But no meeting has been called for. Where is the decorum of this House going? You say one thing in the House and you do not abide by it. You promise one thing in this House and you do not fulfil the promise. When you say in this House, people are listening. When you say you will call for a meeting, please, for heaven's sake, for God's sake, call for a meeting.

Madam, I would say my own experience. Four years ago, when I became the Floor Leader of my Party, I used to prepare myself before putting a question. After my question is admitted, I used to sit for hours and hours and study and take out all the information and come prepared. After so much of preparation, my question used to come. At least, it used to come. But now, I put a question. I do not know as to whether it will come or not. I used to prepare before. But now, I am preparing one hour before because I do not want to waste my time. I prepare, I put my efforts into it, put my energy and hard work into it and we, not only me, many youngsters like me are getting disappointed with the way this House is transacting its business. Please for heaven's sake, the Hon'ble Members sitting over here, the Hon'ble, the Leader of the House, the Hon'ble Minister for Legislative Affairs, Sri K.Rosaiah Sab, the Hon'ble Ministers, the Hon'ble, the Leader of the Opposition, I am speaking on behalf of all the youngsters of this nation. I am speaking on behalf of the youngsters of this State. Please change the way you are running the House. I am also responsible. I am not targetting only one. I am saying, I am also responsible. I am also part of this House. Please do not take me wrong. Let us all come together and do something good and see that this House really debates the issues. I have the data with me.

Coming to the present Assembly Madam, let me cite the statistics. The XII Assembly has had 14 Sessions so far with the sittings spread over 1,274 hours in 242 days. If we have to see from the year 1999-2003, the total sessions then, when Sri Nara Chandra Babu Naidu was the Chief Minister, we had 11 sessions. Now, uptill today, we have 14 sessions. Total number of days then was 187. Now, it is 242. Total number of hours the House met then was 1248 hrs and 38 minutes and now it is 1274 hrs and 43 minutes. Madam matters discussed under Rule 304 when Mr. Babu was the Chief Minister was 114 and now only 25. The matters discussed then under Rule 74 were 54 whereas now they are only 13. Total number of Bills passed then was 130 and now it is 171. However, the Government cannot take credit for introducing 171 Bills and passing of the same. The credit goes to the Opposition parties who have cooperated, came back in the evenings, sat in the late nights and saw to it that the Bills are passed. The Hon'ble Dharmana Prasada Rao was saying that it is the credit of the Government. What credit Madam? We all sat here. Where was the quorum? What was the quorum of the Ruling Party? The Ruling Party Members were less and the Members belonging to the Opposition Party were more when these 171 Bills were passed in this House. We are serious towards our work.

Madam Deputy Speaker, due to unruly scenes almost 118 hours of this august House have been wasted. What are we spending on one minute? On each minute when this Assembly sits, we are spending Rs.10,000/-. For one hour, it is Rs.6 lakh. For 118 hours, it comes to Rs.7.8 lakh. Whose money is this Madam? This is the money of the people of our State. It is the money of the taxpayers. It is the money of the people who have the confidence in the system, who have the confidence in Democracy and this is

the way we claim ourselves to be the champions of Democracy by wasting the money of poor people. We really need to look into this Madam.

Analysis of deviations and disturbances by various parties in all the 14 Sessions shows that TDP allied Parties wasted 64 hours 47 minutes. The precious time was wasted in between TDP and the Congress. It was only personal allegations. I had given a letter to the Librarian asking to furnish me the details party wise who had wasted the time. They gave me the details. But they gave me the details of the time wasted by all the Opposition Parties. They did not give me the details as to the time wasted by the Ruling Party. The reason is because the Congress Party is in the ruling. Nobody can deny this. It is the personal allegation and the personal allegation between the two major political parties, the Congress and the Telugu Desam Party, both put together wasted precious 64 hours of this House. They are answerable to the 64 hours. They are answerable to the people.

సాం.5.10

SRI N.KIRAN KUMAR REDDY: Madam, I have the official figures with me. The time taken by the Congress Party towards deviation is 4 hours 26 minutes. This is 200 force of the House. It shows how disciplined we are whereas the time wasted by AIMIM is 5 hours 3 minutes.

SRI AKBARUDDIN OWAISI: Sir, all my Opposition Party friends belonging to different parties sitting over here will agree with me that the major chunk of the time wasted by TDP was shared by the Congress also. Now, coming to the time wasted by TRS is 18 hours 22 minutes; CPI (M) 11 hours 52 minutes. CPI 7 hours 56 minutes and all the other parties like MIM, BJP, Janata, SP, BSP contribute to the remaining 11 hours; of which my party wasted 5 hours. Yes, I am not saying that I am not part of it. We are all part of this House. Net impact of the disturbances have been felt on the quality and quantum of the business transacted in the last 14 sessions. I do not have the statistics of number of days, the House was adjourned without transacting any business due to the disturbances from the main Opposition Party as also the TRS. I have seen the other Houses. Andhra Pradesh stands 4th in the country in suspending the Members for 55 times. Where are we heading to Madam? Let us all go back home, think as to why we are sent here. Also, the number of walk outs on all the sundry issues is as many as 283 times. For many days, the TRS did not allow the sitting of the House and transact its business. On the other hand, business of the House was seriously affected as the House sat for total 242 days leaving aside the first of each sitting, the House should have discussed at least 2 notices under Rule 74 and another two notices under Rule 344 earlier called 304. Only 13 issues had come. Similarly, on countless occasions, question hour could not be taken up and consequently, the questions were deemed to be answered and many Members did not get the opportunity to seek supplementaries. Likewise, many Short Notice Questions could not be taken up and the day's agenda was carried on to the next day. In the 5 Budget Sessions, most the demands were guillotined and even the Appropriation Bill was passed without discussion due to the frequent disturbances of the Assembly proceedings. Is it not sad Madam? We need to think as to how to run this House.

Madam Deputy Speaker, the House is meant for discussion of burning issues concerning the people. But most often, the issues got diverted to the acts and commissions and omissions of the Ruling Party and the main Opposition Party. Many a time, the House witnessed no hold bar words between Sri Chandrababu Naidu and Dr..Y.S. Rajasekhara Reddy. Sometimes comrades also frittered away the House time. All the parties are equally guilty of squandering away the time of the House by giving notices of Adjournment Motion on all the sundry issues. All the parties in the Assembly are entitled to be allotted time as per their relative strength. I think they have been given more time by the Hon'ble Speaker. Madam this is the example. First, I was given 5

minutes time. Now, your kind self has given me 20 minutes time. This is how, the Hon'ble Speaker had accommodated everybody. I would say that we would not get such a nice Speaker in this House who hails from Balkonda, Nizamabad District. He is such a learned man with lot of patience. The same patience and tolerance is needed to be developed among the leaders and Floor Leaders of the House. The Hon'ble Speaker believes in quality, justice and fair play to all parties represented in the august House. Out of 1074 hours, the Ruling Party got 546 hours, followed by TDP 313 hours, TRS 86 hours, CPI 107 hours, CPI(M) 69 hours, MIM, BJP, 53 hours each. Among the Floor Leaders, the Leader of the House got 67 hours for speaking followed by the Hon'ble, the Leader of the Opposition 61 hours.

సా.5.20

It is almost equal I would say. The CPM has got 47 hours, the CPI got 36 hours, the TRS Floor leader took 11 hours, and I myself took 37 hours. That is what I would say how the Hon'ble Speaker is working. The TDP and the TRS are unjustified in moving this unfortunate Resolution against the Hon'ble Speaker. They do not have the right to talk about the dignity and decorum of this August House because they are the ones who show disrespect towards the Chair. Rather than making allegations, they must introspect about their dubious role in brining down the prestige and the image of the House in the eyes of the people who have the opportunity to watch the proceedings on the TV or disturbances in the House on the live TV sets.

Madam, I am concluding with just one word. I would request all the Floor leaders and the Hon'ble Chief minister also to please consider once again about this live telecast. The day we started the live telecast the dignity and the standard of the debate started falling. Everybody wants to come in front of the TV. Please rethink about that. When the Members are shouting, when the Members are having personal allegations at least at that time, the audio and visual displaying should be stopped. People are looking at us , people are watching us. They are laughing at us. They are saying, what is this the Assembly? Are these the people who make laws for us? Are these the Legislators? I am also part of it. I request your kind self to reconsider and stop live telecast on the TV.

Madam, in this backdrop, my party expresses its faith and confidence in the Hon'ble Speaker. I request the TDP and the TRS to withdraw the no confidence motion on the Hon'ble Speaker immediately so as to uphold the dignity of the House and the August post of the Hon'ble Speaker. In any case, their motive would fail as the majority of the Members in the House have full faith in the Hon'ble Speaker.

I thank you very much for giving me this opportunity and I thank all the Floor Leaders, Leader of the Opposition and also the Leader of the House for giving me patient hearing. Thank you.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మందాడి సత్యనారాయణరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, హరీష్‌రావుగారూ అడ్డం రాకండి...

( ఈ సందర్భంలో గౌరవ టిఆర్ఎస్., తెలుగుదేశం, సిపిఐ., సిపిఎం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి వారికి ఏ పార్టీ నుండి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారని అనసాగారు )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః సభ్యుడిగా నాకు లెటర్ పెట్టారు. ఈ అంశం మీద మాట్లాడతామన్నారు. అనుమతి ఇచ్చాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. వారు 10 మంది సభ్యులున్నారు. వారు ఒక సబ్జక్ట్ మీద సబ్‌స్టాన్షియల్ మోషన్ ఇవ్వడం జరిగింది.

( అంతరాయం )

10 మంది సభ్యుల వాదన వినిపించడానికి మాట్లాడతామన్నారు. మనం అంతా సభ్యులం. వారూ అంతే. వారు 10 మంది ఉన్నారు. వారికీ మాట్లాడే అధికారం స్పష్టంగా ఉంది.

( శ్రీ కడియం శ్రీహరి నుండి తీవ్ర అంతరాయం )

ఆయన మొన్ననే వచ్చారు. వారికి తెలియదు. వారికి ఊరికే ఉండమనండి. వారు 10 మంది సభ్యులున్నారు. వారు మాట్లాడడానికి సమయం అడిగారు. ఒక సభ్యుడు ఉన్నా కూడా ఈ సభలో మనం ఎక్కువ సమయం ఇస్తున్నాము. నేను మాట్లాడేటప్పుడు ఎంత సమయం తీసుకున్నారో చెప్పడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI : You are giving them the opportunity as TRS rebels or as Independent candidates. Madam, that you should say?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః వారు మేము 10 మంది ఉన్నాము. మా తరఫున ఒకరు మాట్లాడతాము ఈ సబ్జక్ట్ మీదఅని వ్రాతపూర్వకంగా లెటర్ ఇచ్చారు. నేను దానిని ఆక్సెప్ట్ చేశాను. ఛాన్స్ ఇవ్వమని అడిగారు. ఇస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Madam, from which party you are giving them the opportunity? That needs to be decided.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ఎలెక్టడ్ మెంబర్స్‌గా వారున్నారు. నా పర్మిషన్ అడిగారు. నేను ఇచ్చాను.

( అంతరాయం )

నేను పర్మిషన్ ఇచ్చాను.

( ఈ సందర్భంలో గౌరవ టి.ఆర్.ఎస్., టి.డి.పి సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకుని వారికి మైక్ ఎలా ఇస్తారని అడగసాగారు )

శ్రీ కడియం శ్రీహరి : వారికి మైక్ ఎలా ఇస్తారు? పాయింట్ ఆఫ్ ఆర్డర్.....

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మేడమ్ డెప్యూటీ స్పీకర్: వారు సభ్యులుగా ఉన్నారు. వ్రాతపూర్వకంగా అనుమతి అడిగారు. నేను ఇచ్చాను. మీరు అందరూ కలిసి ఏమి మాట్లాడతారు? ఎంత మంది పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతారు? మీరు ఇద్దరూ తేల్చుకుని మళ్లీ చెప్పండి. నేను, ఈ సభలో మెంబర్‌గా వారికి అనుమతి ఇచ్చాను. మందాడి సత్యనారాయణరెడ్డిగారూ మాట్లాడండి.

( పోడియం వద్ద నుండి శ్రీ టి. హరీష్‌రావు టిఆర్ఎస్ పార్టీఅని వారు ఒప్పుకున్నారాఅని అనసాగారు )
వారు ఎలెక్టెడ్ మెంబర్‌గా అనుమతి అడిగారు. టిఆర్ఎస్అని వారు ఒప్పుకున్నారా? టిఆర్ఎస్., నుండి వారు విడిపోయారు. ఆ అంశం ఇంకా పెండింగ్‌లో ఉంది. డిసీషన్ తీసుకోవాలి. టిఆర్ఎస్.,అని నేను చెప్పలేదు. వారు ఒప్పుకోవాలికదా? వారు మేము టిఆర్ఎస్.,అని ఒప్పుకోలేదని చెబుతున్నారు. వారు టిఆర్ఎస్అని ఇవ్వలేదు. వారు సభ్యులుగా ఈ సభలో ఉన్నారు. వారి పార్టీ డిసీషన్ ఇంకా తీసుకోలేదు.

( అంతరాయం )

ఔను, మీ అనుమతి కాదు. వారు టిఆర్ఎస్అని ఒప్పుకున్నారా? వారు అసమ్మతిలో ఉన్నారు.

( అంతరాయం )

**సా.5.30**

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం, టిఆర్ఎస్ గౌరవ సభ్యులు పోడియం వద్దకు చేరుకొని "రక్షించండి రక్షించండి ప్రజాస్వామ్యాన్నిరక్షించండి" అంటూ నినాదాలు చేయసాగారు.సిపిఐ మరియు సిపిఎం సభ్యులు కూడా పోడియం వద్దకు చేరుకుని" చెయ్యొద్దు చెయ్యొద్దు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయ్యొద్దు "అంటూ నినాదాలివ్వసాగారు.)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: మీరు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి చెబుతాను.......

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం )

చెప్పేది వినండి....... వారు సెపరేట్‌గా వున్నామంటూ ఒక వ్యవహారం నడుస్తోంది. ఆ వ్యవహారం తేలలేదు. కాని వారు కూడా ఈ హౌస్‌లో సభ్యులుగా వున్నారు.

(మీ అసెంబ్లీ రికార్డుల్లోనే వారు సభ్యులుగా వున్నారంటూ పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు మేడమ్ డెప్యూటీ స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు )

("ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నకాంగ్రెస్‌పార్టీ డౌన్ డౌన్".......... " ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న సిఎమ్ డౌన్ డౌన్" అంటూ పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు )

"కాపాడండి కాపాడండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అంటూ పోడియం వద్దనున్న సిపిఎమ్‌సభ్యులు శ్రీ ఎమ్.ఎ.గఫూర్ నినాదాలు చేశారు)

"నొక్కకండి నొక్కకండి ప్రజాస్వామ్యం గొంతు నొక్కకండి" అంటూ పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు.)

శ్రీకె.రోశయ్యః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులకు నేను మనవి చేసేదేమంటే స్పీకర్ గారు సవ్యంగా నడపటం లేదనే మాట మనం అంటుంటాం. కాని ఈ పరిస్థితుల్లో ఎవరు అక్కడ చైర్‌లో కూర్చున్నా, వారే కాదు మీరెవరు కూర్చున్నా ఏ రకంగా కంట్రోల్ అవుతుంది? కంట్రోలింగ్ అంటే అది ఒకరి చేతిలోనే వుండదు. అక్బరుద్దీన్ ఒవైసి గారు చెప్పినట్లు మనందరం కోఆపరేట్‌చేసినప్పుడు మాత్రమే కంట్రోల్ చేయటానికి వీలుంటుంది. పార్టీలక్కర్లా........ స్పీకర్‌గా ఒక ఇండివిడ్యువల్ మెంబర్‌కి అవకాశమిచ్చినప్పుడు ఆ ఇండివిడ్యువల్ మెంబర్ స్పీకర్ గారి పర్మిషన్‌తో మాట్లాడటానికి అవకాశముంటుంది.దాని తరువాత ఎవరైనా ఆ ఇండివిడ్యువల్‌మెంబర్ ఏదైనా ఆరోపణలు చేస్తే తిరిగి సమాధానం చెప్పటానికి ఏ మెంబర్‌కైనా అవకాశముంటుంది. బట్, ఒకటి........ స్పీకర్ గారి రూలింగ్‌ని మనం గౌరవించి వారి రూలింగ్ ప్రకారం ఎవరు మాట్లాడమంటే వారే మాట్లాడి, అవసరమైతే మరొకరు కూడా సమయం తీసుకొని మాట్లాడటం ద్వారా సభను సక్రమంగా జరుపుకొనటానికి వీలుంటుంది. మనమే సభకు విఘాతం కలిగించి అయ్యో సభ సరిగా జరగటం లేదు, అర్థాంతరంగా ముగిసిపోతోంది, చర్చలు సరిగా జరగటం లేదు, స్థాయి పడిపోతోంది అని ఆవేదన పడితే అది అర్థం లేనటువంటిది అవుతుంది. వారే కాదు మీరెవరు కూర్చున్నా ఏ రకంగా కంట్రోల్ అవుతుంది?

("కాపాడండి కాపాడండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అంటూ పోడియం వద్దనున్న సిపిఎమ్‌సభ్యులు నినాదాలు చేశారు)

ఇది ఏదో మాటలు చెప్పటం కోసమే తప్ప ఆచరణలో మన ప్రవర్తన కూడా తదనుగుణంగా వుండాలి. కనుక నేను మనవి చేసేది స్పీకర్ గారిచ్చిన డైరెక్షన్‌ని మనందరం కూడా గౌరవిద్దాం. గౌరవించి సభను సవ్యంగా నడుపుకుందాం. కాని పక్షంలో తీర్మానం మూవ్ చేసిన మీరు అక్కడే నిల్చొన్నప్పుడు ఆ తీర్మానాన్ని ఓటింగ్ పెట్టుకుంటే ఏం బాగుంటుందో ఆలోచించండి.

(టిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం )

హరీష్ రావ్ గారూ, మేం నీతులు చెప్పటం కాదు. ఆచరిస్తున్నాం. నేను ఎవరికీ చెప్పలేదు. హరీష్ రావ్ గారూ, నేను నీతులు మీకు చెప్పటం లేదు. అందరం కూడా సభను సక్రమంగా నడుపుకోవాలని కోరుతున్నాం కాబట్టి నడుపుకోవటానికి కావలసిన వాతావరణాన్ని క్రియేట్ చేద్దామంటున్నాం.

(ఈ దశలో "సమైక్యవాదులతో టిఆర్ఎస్ చేతులు కలపడం సిగ్గు సిగ్గు " అంటూ టిఆర్ఎస్ అసమ్మతి సభ్యులు వెల్‌లో నిలబడి నినాదాలు చేశారు)

( టిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ఏ సభ్యుడైనా మాట్లాడాలని చెయ్యెత్తితే మాట్లాడడానికి పర్మిషన్ ఇస్తున్నాను కదా? మీ పార్టీ నుంచి హరీష్ రావ్ గారు, నగేష్ గారు ఇద్దరూ చెయ్యెత్తితే ఇద్దరిలో ఎవరికి పర్మిషన్ ఇవ్వమంటారని రాజేందర్ గారినడిగాను కదా?

(పోడియం వద్దనున్న వివిధ పార్టీలకు చెందిన సభ్యులు నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః మేడమ్‌స్పీకర్, ఆఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. నేను అందర్నీ దయచేసి కూర్చోమని కోరుతున్నాను. చాలా ఇంపార్టెంట్ డిస్కషన్ ఈ హౌస్‌లో జరుపబోతున్నాము.
సా.5.40

(స్పీకర్ పోడియం వద్ద నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి .. అంటూ పదేపదే పెద్ద పెట్టున టిడిపి మరియు టిఆర్‌యస్ సభ్యులు నినాదాలు చేస్తున్నారు. )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. మీరు కూర్చుంటే కదా ఏదైనా చెబితే వినడానికి . కిరణ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడతారు, దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ యన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు మీద డిస్‌కషన్ జరుగుతోంది. It is very unfortunate, ఇంత ఇంపార్టెంట్ డిస్‌కషన్‌ను మనం డీవియేట్ చేయడం మంచిది కాదు. I request all the Members to go back and resume their seats. గౌరవ సభ్యులకు నా రిక్వెస్ట్ ఏమంటే, give me five minutes time to explain.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ముందు చీఫ్ విప్‌గారు చెప్పేది వినండి, దయచేసి సహకరించండి. మీరు వెళ్లి కూర్చొని ఏదైనా చెప్పండి. ఏదైనా చెప్పాలన్నా మీరెళ్లి కూర్చోవాలి కదా .

శ్రీ యన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : ఇది చాలా ఇంపార్టెంట్ మ్యాటర్ . ఏదైతే టిఆర్‌యస్ పార్టీ వాళ్లు స్పీకర్‌గారిపై అభియోగం మోపారో అది అవాస్తవం . నేను కొన్ని డీటెయిల్స్ మీద్వారా క్లియర్ చేయదలుచుకున్నాను. I request the TRS and TDP Members to go back. ఏదైతే టిఆర్‌యస్ వాళ్లు రూల్-71 క్రింద నోటీసు ఇచ్చారో, దాంట్లో .. failure to implement the Anti-defection Law under X schedule of the Constitution of India అని ఇవ్వడం జరిగింది. దీంట్లో ప్రధానమైన విషయం ఏమంటే, ఎవరు ఈ కేసును వేశారు? అప్పుడు టిఆర్‌యస్ ఫ్లోర్ లీడర్‌గా వున్న డాక్టర్ జి. విజయరామారావుగారు 19.3.2007 నాడు ఈ కేసు వేయడం జరిగింది. అలాగే అప్పుడు శాసనసభ్యురాలిగా వున్న శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డిగారు 03.05.2007 నాడు కేసు వేశారు. ఈ విధంగా టిఆర్‌యస్ వాళ్లు రెండు కేసులు వేశారు. Unfortunately, ఈ కేసులు వేసిన వాళ్లు ఈనాడు సభలో లేరు. ఈ డీటెయిల్స్ హౌస్‌లో చెప్పవలసిన అవసరం ఎందుకు వుందంటే, యాంటీ డిఫెక్షన్‌పై స్పీకర్‌గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ దగ్గర దగ్గర 24 సార్లు హియరింగ్ ఇవ్వడం జరిగింది. దీంట్లో ఏడెనిమిది సార్లు టిఆర్‌యస్ పార్టీకి చెందిన కౌన్సెల్ ఎడ్జోర్న్‌మెంట్ తీసుకోవడం జరిగింది. ఎందుకు తీసుకున్నారంటే, స్పీకర్‌గారి ప్రక్కన Legislature Standing Counsel కూర్చోవచ్చునా లేదా అన్న దానికి సంబంధించి ఏడెనిమిది సార్లు ఎడ్జోర్న్‌మెంటు తీసుకోవడం జరిగింది.

(టిఆర్‌యస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు ఏవిధంగా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారో చెబుతాను. మీ డొల్లతనం బయటపెడతా . ఎన్నిసార్లు మీరు వాయిదాలు తీసుకున్నారు? స్పీకర్‌గారి ప్రక్కన స్టాండింగ్ కౌన్సెల్ కూర్చోకూడదని ఏడు సార్లు వాయిదా తీసుకున్నారు. మీ కౌన్సెల్‌కు పెళ్లి వుందని వాయిదా కోరారు. టి.వి. ఛానల్స్‌లో రావాలని అదే కౌన్సెల్ వాయిదా తీసుకున్నారు. 24 సార్లు స్పీకర్‌గారు హియరింగ్ ఇచ్చారు. మేడమ్, వీళ్లు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది 11.5.2007 న .

(అంతరాయం)

ఎందుకు భయపడుతున్నారు? వాస్తవాలు వినడానికి ధైర్యముండాలండీ. మీకు వినే ధైర్యముందా? మీకు వినే దమ్ముంటే వెళ్లి కూర్చొని వినండి.

(ఈదశలో అధికారపార్టీ సభ్యులు కూడా లేచి – పోడియం దగ్గర వున్న టిడిపి మరియు టిఆర్‌యస్ సభ్యులనుద్దేశించి ఏవో వ్యాఖ్యానాలు చేశారు. సభలో ఎవరేమి మాట్లాడుతున్నారో అర్థం కాని గందరగోళ పరిస్థితి నెలకొంది. )

మేము మాట్లాడే వాస్తవాలను ఎదుర్కొనే ధైర్యం మీకుందా? స్పీకర్‌గారికి ఎటువంటి సంబంధం లేదు. మీరు స్పీకర్‌గారిపై ఏవిధంగా బురదజల్లారో చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాం . మీరెన్నిసార్లు వాయిదాలు తీసుకున్నారు?

(ఈదశలో పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు – ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ నినదించారు. )

ఎందుకు భయపడుతున్నారు? వాస్తవాలు బయటకు వస్తాయనా? స్పీకర్‌గారి మీద అభియోగం మోపినపుడు ఖచ్చితంగా మీకు వాస్తవాలు వినే ధైర్యముండాలి. దయచేసి అందరూ వెళ్లి కూర్చోమని కోరుతున్నాను. ఇంత సీరియస్ ఇష్యూను సైడ్‌లైన్ చేయడం మంచిది కాదు. వాస్తవ పరిస్థితులను గమనించండి. వీళ్లు ఎప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు? 11.5.2007 న వెళ్లారు. స్పీకర్‌గారి దగ్గర ఎప్పుడు వీళ్లు పిటిషన్ వేశారు?

(అంతరాయం)

కేవలం స్పీకర్‌గారి హోదాను దిగజార్చే విధంగా టిఆర్‌యస్ వాళ్లు ప్రవర్తిస్తున్నారు. వాళ్లు సుప్రీంకోర్టుకు పోయిన తేది 11.5.2007 . వాళ్లు స్పీకర్ ముందు ఎప్పుడు రిప్లై ఫైల్ చేశారు? స్పీకర్‌గారు వారికి రెండు జాబులు రాశారు. 23.5.2008 నాడు ఒకటి రాశారు. అది I am to inform you that the hearing of the disqualification petition was held on 5th May. In that hearing you have promised to submit your written arguments for disqualification petition. But, we have not received. 5వ తేదీన సబ్‌మిట్ చేయవలసిన రిటెన్ ఆర్గ్యుమెంట్స్ మాకు రాలేదని లెటర్ రాయడం జరిగింది. తర్వాత టిఆర్‌యస్‌కు రిమైండర్స్ కూడా పంపించారు. 23.5.2008 మరియు 9.6.2008 తేదీలతో టిఆర్‌యస్ వాళ్లకు రిమైండర్స్ పంపించారు. డిస్‌క్వాలిఫికేషన్ పిటిషన్‌కు సంబంధించి రెండు లెటర్స్ పంపించినా కూడా వాళ్లు ఆన్సర్ చేయలేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మీరు ఇక్కడే నిలబడి సమాధానాలు రావాలంటే ఎలా కుదురుతుంది? దయచేసి మీరెళ్లి కూర్చోండి. చెప్పేది విన్న తర్వాత మీరు కూడా ఏదైనా మాట్లాడొచ్చు .

(ఉపసభాపతి సూచన మేరకు టిడిపి సభ్యులు పోడియం వదలి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు. కానీ టిఆర్‌యస్ సభ్యులు మాత్రం ఇంకా పోడియం దగ్గరే కూర్చొని వున్నారు. )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః రాజేందర్‌గారూ, మీ సభ్యులకు కూడా వెళ్లి కూర్చోమని చెప్పండి. ఇది పద్ధతేనా?

(టిఆర్‌యస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ ఈటెల రాజేందర్ సూచన మేరకు ఆ పార్టీ సభ్యులు పోడియం దగ్గర నుంచి వెళ్లి సీట్లలో కూర్చున్నారు.)
సా.5.50

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇది చాలా పెక్యులియర్ సిట్యుయేషన్. ఎందుకంటే ఇంకా నేషనల్ పార్టీల సభ్యులు మాట్లాడాలి. టిఆర్ఎస్ తరపున ఒకరు మాట్లాడారు. టిఆర్ఎస్ వారు యాంటీ డిఫెక్షన్ లా క్రింద నోటీస్ ఇచ్చారు. దానిలో స్పీకర్‌గారు సరిగా ఎక్స్‌పెడైట్‌గా స్పందించలేదని టిఆర్ఎస్ పార్టీ నోటీస్ ఇచ్చింది. అది స్పీకర్‌గారి వద్ద పెండింగులో ఉంది. వారు ఏ సభ్యులు? వారికి అవకాశం ఎలా ఇస్తున్నారో ఛైర్ చెప్పాలి. వారికి ఇండిపెండెంట్ మెంబర్స్‌గా అవకాశం ఇస్తున్నారా? లేక టిఆర్ఎస్ సభ్యులుగా అవకాశం ఇస్తున్నారా? వాళ్లు ప్రయివేటు సభ్యులు కాదు. వారు ఇండిపెండెంట్‌గా ఎలెక్ట్ కాలేదు. వారు టిఆర్ఎస్ సింబల్‌పై ఎన్నికయ్యారు. మీరు అన్ని పార్టీల వారికి ఒక సర్క్యులర్ ఇచ్చారు. దానిలో టిఆర్ఎస్ సభ్యులు పదిహేడు మంది అని ఇచ్చారు. ఏ పార్టీ అయినా మాట్లాడే ముందు వారి పార్టీలో ఎవరెవరు మాట్లాడుతారో సమాచారం ఇస్తారు. రాజేందర్‌గారు టిఆర్ఎస్ తరపున మీరు రికగ్నయిజ్ చేసిన లీడర్. వారి పార్టీ తరపున ఫలానా వాళ్లు మాట్లాడుతారని లిస్టు ఇవ్వాలి. దానికి సంబంధించిన కేసు స్పీకర్ వద్ద పెండింగులో ఉంది. వారిని ఏ పార్టీ సభ్యులుగా గుర్తించారు? మీరు టిఆర్ఎస్ సభ్యులుగా గుర్తించినట్టు సర్క్యులర్ ఇచ్చారు. వారు టిఆర్ఎస్ సభ్యులు కాదని వారు పిటిషన్ ఇచ్చారు. So far as Assembly is concerned వారు టిఆర్ఎస్ సభ్యులని మీరు బులిటన్ ఇచ్చారు. మాట్లాడే లిస్టు ఎవరు ఇచ్చారనేది ఒక పాయింట్. కేసు గురించి ఇచ్చిన నో కాన్ఫిడెన్సు మోషన్‌లో వారితో మాట్లాడించడం సరైన సందర్భంకాదు, సాంప్రదాయం కాదు. దాని మీద రూల్ 71 నోటీస్ ఉంది. రాజేందర్ మాట్లాడిన దాని గురించి తేల్చాలనేది వారి వాదన. ఎప్పుడు తేల్చాలనేది స్పీకర్‌గారి ఇష్టం . ఈ విధంగా గవర్నమెంట్ సపోర్టు చేయడం అనేది కరెక్ట్ కాదని వాళ్లు వాదిస్తున్నారు. అందుచేత వారు .........

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః అవునండీ, వారు ఏమి మాట్లాడుతారో తెలియదు కదా. ఎవరైనా చేయి ఎత్తితే మాట్లాడడానికి పర్మిషన్ ఇస్తాము కదా.

శ్రీ వై. రామకృష్ణుడుః డిస్ప్యూట్ వచ్చినప్పుడు ఆ పార్టీకి సంబంధించిన లీడుర్సుకు చెప్పాలి. మీరు ఫైనలైజ్ చేయాలి. వారు టిఆర్ఎస్ సభ్యులా, ఇండిపెండెంట్ సభ్యులా, అసోసియేటెడ్ సభ్యులా అనేది చెప్పిన తరువాత మాట్లాడిస్తే అభ్యంతరం లేదు. ఎవరు మాట్లాడాలనేది వాళ్ల లీడర్ చెప్పాలి.

ఇంతకుముందున్న సాంప్రదాయాలను ప్రక్కకు పెట్టి వేరే వెళ్లడం సరైన విధానం కాదు. ఇటువంటి సందర్భాలలో టిఆర్ఎస్ లీడర్‌ను మాట్లాడించి వారి అభిప్రాయం తెలుసుకొని మిగతా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తెలుసుకొని మాట్లాడిస్తే బాగుంటుంది. వారు ఇండిపెండెంట్ సభ్యులైతే మాట్లాడించవచ్చు. దానిలో డిస్ప్యూట్ లేదు. కాని ఇంకా నేషనల్ పార్టీలైన బిజెపి, బిఎస్‌పి, సిపిఐ, మొదలైన పార్టీల వారు మాట్లాడాలి. వారందరినీ వదిలివేసి డిస్ప్యూట్‌లో ఉన్న సభ్యులకు అవకాశం ఎలా ఇస్తారు? మా పార్టీ నుండి ముగ్గురు సభ్యులు మాట్లాడాలి. మాకు ఇంకా అవకాశం ఇవ్వలేదు. ఇటీజ్ ....... అందరి అభిప్రాయాలు తెలుసుకోండి. తరువాత ఏ విధంగా నిర్ణయం చేస్తారో చూడండి. అందరి ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తెలుసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్న చ ర్చ ఏ రెజల్యూషన్ మీద జరుగుతుందో మీకు తెలుసు. ఇప్పటి వరకు మేము మాట్లాడాము. ఇంకా రెండు జాతీయ పార్టీలు మాట్లాడడానికి మిగిలి ఉన్నాయి. వారంతా మాట్లాడాలి. రెండు, మూడు అంశాల మీద స్పీకర్‌ను అట్రిబ్యూట్ చేసి హౌస్‌లో మాట్లాడుతున్నారు. ఎవరి మీద అయితే , ఈ రెజల్యూషన్ పెట్టబడిందో ఛైర్‌కు తెలుసు, సభకు తెలుసు, ప్రజలందరికీ తెలుసు. కాని టిఆర్ఎస్ సభ్యులు 17 మంది ఉన్నారని లిస్టు ఇచ్చారు. టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా రాజేందర్‌ను గుర్తించారు. రాజేందర్‌గారు టిఆర్ఎస్ వైపు నుండి ఎవరిని మాట్లాడమంటే వారు మాట్లాడాలి. రాజేందర్‌గారు పది మందికి వ్యతిరేకంగా యాంటీ డిఫెక్షన్ బిల్ అప్లై అవుతుందని అన్నారు. కాని మీరు 17 మంది ఉన్నారని అంటే ఎలా? విప్ జారీ చేసి ఉన్నారు. ఆ విషయం తేలినట్లయితే మాట్లాడించడానికి ఛైర్‌కు యాంపుల్ పవర్స్ ఉన్నాయి. వారు కనుక సెపరేట్‌గా గుర్తించబడితే ఆ విధంగా మాట్లాడించవచ్చు. కాని ఆ విధంగా గుర్తించబడలేదు. మనం అనుకుంటున్న డీసెన్సీకి, డెకోరమ్‌కు, నైతిక విలువలకు వ్యతిరేకంగా ఉంది. పార్లమెంటులో, అసెంబ్లీలో ఎక్కడైనా కొనడం, అమ్మడం అనే పరిస్థితి ఉంది. అంతకంటే హీనమైన పరిస్థితి ఇంకొకటి లేదు. ఎవరేమిటనే ప్రశ్న వేస్తే ఇదే హౌస్‌కు సంబంధించిన అంశం కదా. ఈ పరిస్థితులలో టిఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వండి. వారు కూడా వన్ ఆఫ్‌ది మూవర్స్. ఎవరు మాట్లాడాలనేది వాళ్లు నిర్ణయించుకుంటారు. బలరామకృష్ణ మూర్తి విషయంలో రెజల్యూషన్ అడాప్ట్ చేసే ముందు ఆయన మాట్లాడాడు. అటువంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు మాట్లాడమనండి ఇప్పుడు కాదు. ఇది వారికి సంబంధించిన అంశం కానేకాదు. వ్యక్తిగతంగా ఒకరి పేరుతో కూడా మాట్లాడలేదు. అది సరైంది కాదు. ఇటువంటి పరిస్థితులలో డీసెన్సీ, డెకోరమ్ మెయింటెయిన్ చేయాలని, నైతిక విలువలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. రామకృష్ణుడుగారు, నర్సింహయ్యగారు మాట్లాడారు. నేను మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు. వారి వాదనలు వారు చెప్పారు. నాకు తోచింది చెప్పాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. హౌస్ ఆర్డర్‌లో ఉంటే ఎన్ని కార్యక్రమాలైన చేయవచ్చు. వారు తీర్మానం ఇచ్చారు. సత్యనారాయణ రెడ్డిగారికి మాట్లాడడానికి మీరు అవకాశం ఇచ్చారు. స్పీకర్ పోడియం చుట్టూ ప్రతిపక్ష సభ్యులు చేరి గొడవ చేస్తే ఎలా?

సా 6.00

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మీరు ఒక మెంబర్‌ను మాట్లాడమని చెప్పారు. మాట్లాడమని చెప్పిన దానికి ఏమైనా అభ్యంతరము వుంటే ప్రజాస్వామిక పద్ధతులలో, గౌరవనీయులైనటువంటి పెద్దలు వున్నారు, వారు చెప్పవచ్చు. ముందు మీరు ఒకరిని మాట్లాడమని అనుమతి ఇస్తే అది సబబు కాదు, మీరు ఇవ్వకూడదు

అని చెప్పి పోడియం చుట్టూ చేరి ఇంతమంది గందరగోళం చేస్తూ వుంటే సభను ఎలా నిర్వహించగలుగుతారు ఏ సభాపతి అయినా? పెద్దలు జనార్ధన రెడ్డి గారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ, మరొకరు గానీ. ఒక పిల్లవాడు గోల చేస్తూ వున్నాడు......

( '' కథలు వద్దు '' అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి సభకు అంతరాయం )

వద్దా, ఏమైనా కష్టంగా వుంటుందా? అంటే కథ చెబితే సరిగా అర్థమవుతుందని.

( '' చెప్పండి '' అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి కామెంట్ )

ఒక పిల్లవాడు గోల చేస్తున్నాడు. పిల్లవాడిని కూడా సర్దుబాటు చేయలేవా అని ప్రక్కింటావిడ అంటే అమ్మా, నాకు చేతకావడం లేదు, నువ్వు సర్దుబాటు చేయమని అంటే అబ్బెబ్బే, నాకు రాదు, నువ్వే సర్దుబాటు చెయ్యి, పిల్లలు సర్దుకోకపోతే ఎట్లా అని అన్నారంట. దానికి ఉదాహరణగా ఒక ఆయన వచ్చి నేను పిల్లవాడిని అనుకోండి, నన్ను సర్దుబాటు చెయ్యాలి, నాకు చంద్రుడిని తీసుకొని వచ్చి ఇవ్వమని అన్నాడు. కాసేపు అనుకోండి. నాకు చంద్రుడిని తీసుకొని ఇవ్వమని అన్నాడంటే ఏ తల్లి ఏ పిల్లవాడికి చంద్రుడిని తీసుకొని వచ్చి వాకిట్లో కట్టేస్తుందండీ? అలాగే ఒక్క మాట.

( అంతరాయం )

వారికి అలవాటు అది. వారు మాట్లాడడం అందరూ వినాలి, మేము మాట్లాడేటప్పుడు వినకూడదు. సభను గందరగోళం చెయ్యాలి, పరిగెత్తుకు రావాలి, స్పీకరు పోడియం చుట్టూ మూగాలి. మీరు సభను సరిగ్గా నడపడం లేదు, మీరు సభను సరిగ్గా నడపడం లేదు అని మాట్లాడాలి, ఇదండీ సంస్కారం? వెనకటికి ఒక పెద్దమనిషి ఇలాంటి వారే రేయ్, తల్లిని తిట్టమాకు, అమ్మను తిట్టమాకురా అని ఇదేదో అన్నాడంట. ఆ రకంగా గానీ ........

( '' నీలాంటివాడే '' అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

నాలాంటి వాడా, అంత కుసంస్కారం, అంత నీచమైన సంస్కారాన్ని ఇంకా నేను నేర్చుకోలా. నేను ఇప్పటి వరకూ, ఇన్నేళ్లలో పోడియం దగ్గరకు వెళ్లి బల్లలు గుద్దడం నేను నేర్చుకోలేదు. అది మీకు ఆరితేరిన విద్య. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. స్పీకరు గారి ఆదేశం శిరసావహించాలి. మీకు ఏదైనా అభ్యంతరం వుంటే ప్రజాస్వామికంగా మీరు చెప్పాలి. అమ్మా, ఇది సబబు కాదు, ఈ రకంగా చేయండని మిమ్ములను కోరాలి తప్ప, అలా కాకుండా బలప్రయోగం లాగా వచ్చి చివరకు నింద ఏమిటి? మీరు సరిగా నడపడం లేదు, మీరు సరిగా నడపడం లేదు, మీ మీద అవిశ్వాస తీర్మానం. ఇది పద్ధతి కాదు. జనరల్‌గా సభను నడుపుకోవాలంటే సమయం చాలా అయింది. ప్రశాంతంగా మాట్లాడండి. ఓటింగ్ వుంది. ఓటింగ్ కూడా జరుపుకొని వాస్తవాలు ఏమిటో, విశ్వాసం వుందో, అవిశ్వాసం వుంటుందో తేల్చుకొని వెళితే బాగుంటుంది కానీ, అది తేల్చుకొనే దానికి వాతావరణాన్ని కలుషితం చేసుకొని కేకలు, రంకెల మధ్య తీర్మానం వీగిపోయింది, వీగుతుందని మీకూ తెలుసు. ఇందాక మిత్రులు చెప్పారు. మాకు తెలుసు, తీర్మానం నెగ్గదని. కానీ మేము తీర్మానం పెట్టమని చెప్పాము, జరగబోయేది కూడా అంతే. అయితే గందరగోళం మధ్య జరగడం వాంఛనీయం కాదు. దయచేసి ప్రశాంతమైన వాతావరణంలో మీరు మాట్లాడండి. మీరు ఏ తీర్పు ఇస్తే ఆ తీర్పు ఫైనల్. తీర్మానాన్ని ఓటింగ్‌కు పెడదామండి.

( అంతరాయం )

ఓటింగ్‌కు పెట్టండి. లేదమ్మా, మీరు ఎవరినైనా మాట్లాడించాలంటే మీకు సంపూర్ణమైన హక్కు వుంది, మేము అడ్డగించం. మీ హక్కును మీరు వినియోగించి సభాపతిగా మీరు ఎవరినైనా మాట్లాడించండి. అయితే సభా నాయకుడు ముఖ్యమంత్రి గారు వున్నారు. నేను బయటకు వెళ్లినప్పుడు మిత్రులు అక్బరుద్దీన్ చాలా చక్కటి నిర్మాణాత్మకమైనటువంటి సూచనలు చేశారు, ఎక్సెలెంట్. నేను అనడం కాదు, అక్కడ కూర్చున్నటువంటి పదిమంది కూడా అన్నారు. అయ్యా, మాకు ఈ బెడద తప్పిపోతుంది, అక్బరుద్దీన్ మాట వినండి. నేను కూడా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మా మాట వినద్దు, కనీసం అక్బరుద్దీన్ చెప్పిన మంచి సలహా అయినా విని కొన్నాళ్లు అయినా ఈ సభను సవ్యంగా నడుపుకొనే దానికి ప్రయత్నం చేద్దాం. మీరు '' లైవ్ కవరేజ్ '' ఆగిందని అనండి, ఎటువాళ్లు అటు వచ్చి కూర్చుంటారు. కవరేజ్ వుంటే పరిగెత్తడమే పని. ఇలాంటి పద్ధతులలో కాదు. సభలో హుందాతనం ప్రదర్శించడమే కాదు. సభను, మనలను మనమే పలుచన చేసుకోవడం, చులకన చేసుకోవడం దయచేసి జాగ్రత్తగా ఆలోచించమని కోరుతున్నాను.

( అంతరాయం )

అరవక్కర లేదు అయ్యా.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు అలా అంటే ఎట్లా అండీ? మాకు పర్మిషన్ ఇవ్వండి, మేము మాట్లాడతాము, వాళ్లు మాట్లాడితే ఇదేంటి మేడం అంటావు. అక్కడ అయిపోక ముందే ఇవ్వమంటారా? ఇస్తానని చెప్పాను కదా? అంటే అయిపోయిందనేది నాకు తెలియదా? కాదండీ, అక్కడ అయిపోయిన తరువాత ఇస్తానని వారికి చెప్పాను. ఇస్తానుండండీ.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : మా హక్కులు కాపాడండీ.

శ్రీ ఈ. రాజేందర్ : ఇది స్పీకరు గారి పైన వుంది.

మేడం డిప్యూటీ స్పీకర్ : ఇస్తానండీ, అందరికీ ఇస్తాను.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : మేడం గారూ, మేము రిక్వెస్ట్ చేసేదేమిటంటే స్పీకరు గారి పైన ఇంత తీవ్రమైన ఆరోపణలు చేయడం అనేది......

( అంతరాయం )

ఇది కనీసం వినే ఓపిక వుండాలి. దయచేసి నేను స్పష్టంగా కోరుతున్నాను. అమ్మా, అన్ని ఫ్యాక్ట్స్ మీ ద్వారా తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. ఫస్ట్, మన టిఆర్‌యస్ సభ్యులు వేసిన పిటీషన్ పైన ఖచ్చితంగా కొన్ని వాస్తవాలు, ఇంతవరకూ ఏ సభ్యుడు మాట్లాడని వాస్తవాలు కొన్ని ఖచ్చితంగా తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది, వినండి.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : ఏదో ఒకటి వినండి, పర్మిషన్ ఇచ్చాము. అట్లా కాదండీ, అన్ పార్లమెంటరీ అయితే నేను రిమూవ్ చేస్తాను.

( అంతరాయం )

శ్రీ యం.ఏ. గఫూర్ : పాయింట్ ఆఫ్ ఆర్డర్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అంటారు. మాకు కూడా హక్కు వుంది. పాయింట్ ఆఫ్ ఆర్డరో, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ ఏమి మాట్లాడుతున్నారో తెలియాలి.

మేడం డిప్యూటీ స్పీకర్ : పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ యం.ఏ. గఫూర్ : అది పాయింట్ ఆఫ్ ఆర్డరా? వాళ్లు ఏమి చెబితే అది ఈ హౌస్‌లో వినాలి.

SRI N. KIRAN KUMAR REDDY : Yes, that is Point of Order to rectify the records.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : అన్‌పార్లమెంటరీ అయితే నేను రిమూవ్ చేస్తాను. కాదండీ, అన్‌పార్లమెంటరీ అయితే నేను రిమూవ్ చేస్తాను. మీరు ఏది మాట్లాడినా అట్లాగే చెబుతున్నారు. అన్‌పార్లమెంటరీ అయితే నేను రిమూవ్ చేస్తాను. మీరు వినకనే, సభ్యులు ఏమి చెబుతారో......

( అంతరాయం )

కాదండీ, సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డరని చెప్పారు, వినండి. అన్‌పార్లమెంటరీ అయితే నేను రిమూవ్ చేస్తాను, దయచేసి కూర్చోండి. ఏమిటది అంటే పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : నేను ఒక్క నిమిషం చెబుతాను. మీరు కూర్చోండి గఫూర్ గారు. ఎందుకు అంత ఎక్సైట్ అవుతున్నారు? ఎందుకు అంత కోపం వస్తుంది? కొన్ని వాస్తవాలు ఈ హౌస్‌కు చెప్పాలి అమ్మా. ఎందుకంటే అవాస్తవాలు, సత్యదూరమైనవి, పూర్తిగా ప్రత్యేకించి ఆ కేసు గురించి వాస్తవాలు ఖచ్చితంగా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. పూర్తి అవాస్తవాలు ఇంతవరకూ సత్యదూరమైనవి చెప్పడం జరిగింది. ఈ కేసు అమ్మా, విజయ రామారావు గారు 19.3.2007లో ఒక పిటీషన్ ఫైల్ చేశారు. ఇంకొక పిటీషన్......

( అంతరాయం )

డా.యన్. జనార్ధన రెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్ అమ్మా.

SRI N. KIRAN KUMAR REDDY : Yes, I am very clear. ఏవైతే సత్యదూరమైనవి చెప్పారో, అభియోగాలు మోపారో స్పీకరు గారి పైన అది స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. రికార్డు చేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. ఎవరి వల్ల ..

( అంతరాయం )

ఇది చాలా అన్యాయం, దురదృష్టకరం. అభియోగాలు మోపింది మీరు, వినే ధైర్యం లేక. ఇది మంచి పని కాదు. వాస్తవాలను వాస్తవంగా a person who cannot defend himself. మీరు స్పీకరు గారి ఆఫీసుకు సంబంధించిన ఎలిగేషన్స్ చేసి మేము వాస్తవాలను వినమండీ అంటే ఇది మంచి సాంప్రదాయం కాదు, ఇది మంచి పద్ధతి కాదని కోరుతున్నాను. మేడం రెండవ పిటీషన్ పద్మా దేవేందర్ రెడ్డి గారు.......

( అంతరాయం )

ఎందుకండీ, మీరు భయపడుతున్నారు. కూర్చోని వినండి. ఇవన్నీ రికార్డు మాట్లాడుతున్నాను నేను. పద్మా దేవేందర్ రెడ్డి గారు ఫైల్ చేశారు 3.4.2007న స్పీకరు గారి దగ్గర. వీళ్లు 24 హియరింగ్స్ ఇచ్చారు అధ్యక్షా. 24లో వాళ్ల అడ్వకేట్ 6 నుండి 7 హియరింగ్స్‌కు........

( అంతరాయం )

You may clarify the records.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడేదానికి అవకాశం వుంది, అప్పుడు మాట్లాడుదురు.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి : ఒక్క నిమిషం, రికార్డు క్లారిఫై చేయవలసిన అవసరం వుందమ్మా.

సా. 6.10

ఆరేడుసార్లు వాళ్ల అడ్వొకేట్ వాయిదా తీసుకోవడం జరిగింది.

(అంతరాయం)

ఎందుకండీ భయపడుతున్నారు? వాస్తవాలను వినే ధైర్యం మీకు లేదు. 11.05.2007 లో సుప్రీంకోర్టులో ఫైల్ చేశారు. స్పీకర్ గారికి వాళ్లు ఆర్గ్యుమెంట్స్ ఫైల్ చెయ్యలేదు. కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో సుప్రీంకోర్టులో ఫైల్ చేశారు.

(అంతరాయం)

యస్, ఎందుకు భయపడుతున్నారు? కుర్చోండి చెబుతాను. వాస్తవాలు చెబుతాను. స్పీకర్ గారి పై ఇంత పెద్ద ఎత్తున అలిగేషన్స్ చేసినప్పుడు నేను చెప్పేది వినడానికి ధైర్యం ఉండాలి, సాహసం ఉండాలి. వాస్తవాలను వినడానికి ధైర్యలేదు. స్పీకర్ గారి పై అభియోగం మోపడం మంచి పద్ధతి కాదు. తెలంగాణా వ్యక్తి స్పీకర్ పదవిలో ఉంటే ఓర్వలేక మీరు ఈ పని చేస్తున్నారని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం, టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీకు తరువాత అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: ఇది మంచి పద్ధతి కాదు. ఇది సీరియస్ ఇష్యూ. సీరియస్ అలిగేషన్స్ చేశారమ్మ. వాస్తవాలను తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. ఎందుకు వాళ్లు భయపడుతున్నారు? వాస్తవాలను వినే ధైర్యం వారికి లేదు. సుప్రీంకోర్టులో పిటీషన్ ఎప్పుడు వేశారు? సుప్రీంకోర్టులో 11.05.07న పిటీషన్ వేశారు. అప్పటికీ వీళ్లు కనీసం ఆర్గ్యుమెంట్స్ స్పీకర్ ముందు పెట్టలేదు. వాళ్ల అడ్వొకేట్ 9 సార్లు ఛాన్స్ తీసుకున్నారు. 24 సార్లు హియరింగ్ అయ్యింది. సుప్రీంకోర్టు ఏమి చెప్పింది? సుప్రీంకోర్టు 29.8.08 న వాళ్ల పిటీషన్‌ని డిస్‌మిస్ చేసింది. స్పీకర్ గారే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. రెండు సార్లు, స్పీకర్ గారి ఆఫీసు నుండి వాళ్లకు కమ్యూనికేషన్ పంపించడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

ఇది చాలా దురదృష్టమమ్మా. వాస్తవాలను వినే ధైర్యం వారికి లేదు. కేసు సెటిల్ చెయ్యాలి, మీరు రిటన్ ఆర్గ్యుమెంట్స్ ఫైల్ చెయ్యండని రెండు సార్లు స్పీకర్ గారు జాబు రాశారు. మీరు 5వ తేదీన సబ్మిట్ చేస్తానన్నారు, చెయ్యలేదు, సబ్మిట్ చెయ్యండని లెటర్ రాసారు. ఆర్గ్యుమెంట్స్ సబ్మిట్ చెయ్యండని 9వ తేదీన మళ్లీ లెటర్ రాసారు. వీళ్లు 16.06.2007న ఆర్గ్యుమెంట్స్ సబ్మిట్ చేశారు. దయచేసి, ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, 2008 జూలైలో ఇది పూర్తి అయ్యింది. 30.07.2008 నుండి 05.08.08 వరకూ స్పీకర్ గారు కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కి వెళ్లడం జరిగింది.

(ఈ సందర్బంగా తెలుగుదేశం, టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్: పోడియం వద్ద మాట్లాడిన మాటలు రికార్డ్స్ నుండి తొలగించబడును.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: కేవలం 20 రోజులలో ....... వీళ్లు ఆర్గ్యుమెంట్స్ ఫైల్ చేసిన తరువాత .........

(అంతరాయం కొనసాగింపు)

వారు అవాస్తవాలను, సత్యదూరమైన విషయాలు చెప్పి, ఈ హౌస్‌నే కాక ప్రజలను కూడా మభ్యపెట్టి స్పీకర్ కుర్చీలో కూర్చోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇది పొరపాటు. ఈ కేసును పక్కదారి పట్టించారు. డిస్‌క్వాలిఫికేషన్ పిటీషన్‌కు సంబంధించి స్పీకర్ గారికి 20 రోజులు మాత్రమే టైం ఉంది. ఇది ఎంతవరకూ సమంజసం అని అడుగుతున్నాను. వాస్తవాలను వినే ధైర్యం వారికి లేదు, సాహసం లేదు. ఆ కుర్చీ పై బురదజల్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ విషయానికొస్తే ....

(అంతరాయం కొనసాగింపు)

వారికి వాస్తవాలను వినే ధైర్యం లేదు. స్పీకర్ గారి పైన మాట్లాడిన మాటలకు మేము చెబుతున్న వాస్తవాలను వినే ధైర్యం మీకు లేదు. మీరు గొడవ చేస్తారు.

(అంతరాయం కొనసాగింపు)

మీరు ఏడు మందే మిగిలారు. ఈ విధంగా తెలంగాణా వ్యక్తి అయిన స్పీకర్ పై అభియోగం చేస్తే వచ్చేసారి మీరు ముగ్గురే ఉంటారని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: కిరణ్‌కుమార్ రెడ్డి గారు, దయచేసి కూర్చోండి.

(INTERRUPTIONS)

Now, the question is:

" That this House expresses lack of confidence in the Speaker for his failure to maintain the dignity and decorum of the House and failure to be impartial in conducting the business of the House."

" That this House resolves to remove the Speaker for his (1) failure to implement the Anti- Defection Law under X Schedule of the Constitution of India, (2) failure to maintain the dignity and decorum of the House and (3) failure to be impartial in conducting the business of the House."

(PAUSE)

The motions were negatived and the Resolutions were lost.

MADAM DEPUTY SPEAKER: With the permission of the House, the House is adjourned sine die.

(Then the House adjourned sine die at 06.19 PM)